సాహితీ గత వారంరోజుల్లో విడుదలైనవి
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

శ్రీకాకుళం

: fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

3-4-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 61 పేజీలు: 14 వెల: 6.50

విదేశీ విద్యార్థులపై అమెరికా ఎఐ నిఘా

భారతీయ బిలియనీర్ మహిళగా సావిత్రి జిందాల్

5లో

# తిరుమలలో 100% ప్రక్షాళన

## ఏ స్థాయిలోను ఎవ్వరికీ మినహాయింపుల్లేవు..

## అభివృద్ధి పనుల పేరుతో డబ్బు యధేచ్ఛగా ఖర్చు చేయొద్దు

## టిటిడిలో మనం ధర్మకర్తలం, నిమిత్తమాత్రులం

## అలిపిరిలో భక్తుల కోసం బేస్‌క్యాంప్ నిర్మాణం: సిఎం చంద్రబాబు



బుధవారం సచివాలయంలో సిఎం చంద్రబాబుకు ప్రసాదం అందిస్తున్న టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు,ఇఒ శ్యామలరావు, ఎఇఒ చౌదరి

**విజయవాడ,ఏప్రిల్2,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం భక్తులకు అందించే సేవలు, సౌకర్యాల్లో 100 శాతం మార్పు కనిపించాలని, భక్తుల మనోభావాలకు, ఆలయ పవిత్రతకు పెద్దపీట వేసేలా ప్రతి కార్యక్రమం, నిర్ణయం ఉండాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. తిరుమల తిరుపతి దేవస్థానంపై సీఎం చంద్రబాబు సచివాలయంలో సమగ్రంగా సమీక్ష చేశారు. భక్తులకు అందించే సౌకర్యాలు మెరుగుపరిచేందుకు గత 9 నెలల కాలంలో తీసుకున్న చర్యలపై టీటీడీ అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. పెరుగుతున్న భక్తుల రద్దీ నేపథ్యంలో భవిష్యత్‌లో చేపట్టే చర్యలపై సీఎం సమీక్షించారు. దర్శనాలు, వసతితో పాటు వివిధ సేవలపై భక్తుల నుంచి సేకరించిన అభిప్రాయాలపైనా సమావేశంలో చర్చించారు. బ్రహ్మోత్సవాలు, రథసప్తమి, వైకుంఠ ఏకాదశి వంటి ప్రత్యేక సమయాలతో పాటు చేపట్టిన చర్యలు, వాటి ఫలితాలపై అధికారులు నివేదించారు. 9 నెలల కాలంలో శ్రీవారి లడ్డూ ప్రసాదం, అన్న ప్రసాదంలో తీసుకువచ్చిన మార్పులపై అధికారులు వివరించారు. గ్యాలరీల్లో సౌకర్యాల పెంపు, మరింత మంది భక్తులకు అవకాశం కల్పించేలా మాఢవీధులలో ఏర్పాట్లు, అలిపిరిలో భక్తుల కోసం బేస్ క్యాంప్ నిర్మాణం, శ్రీ పద్మావతీ అమ్మవారి దేవాలయం అభివృద్ధి ప్రణాళిక, అమరావతిలోని శ్రీవారి దేవాలయం అభివృద్ధి పనులు వంటి అంశాలపై సమీక్షలో సుదీర్ఘంగా చర్చించారు. తిరుమల ప్రతిష్ట పెంచడం, తిరుమల క్షేత్రాన్ని భక్తులకు మరింత దగ్గర చేయడం, సులభమైన, సౌకర్యవంతమైన సేవలకు సంబంధించి సీఎం పలు సూచనలు చేశారు. సమీక్ష సందర్భంగా టీటీడీ బోర్డు తీసుకున్న పలు నిర్ణయాలను, పలు ప్రతిపాదనలను అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. అలిపిరిలో భక్తుల కోసం బేస్ క్యాంప్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. 25వేల మందికి సౌకర్యవంతంగా ఉండేలా ఈ బేస్ క్యాంప్ నిర్మాణం చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. అదే విధంగా 60 అనుబంధ దేవాలయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్న విషయాన్ని,రాష్ట్రం వెలుపల ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న శ్రీవారి ఆలయాల పురోగతిని వివరించారు. శ్రీవారి సేవకుల విషయంలో కొత్తవారు 90 శాతం మంది ఉంటున్నారని అధికారులు చెప్పగా సగం మంది పాతవారిని నియమించుకోవడం ద్వారా నాణ్యమైన సేవలు అందించవచ్చని తెలిపారు. తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి రోజుకు 25 వేల మంది వరకూ భక్తులువస్తారని అధికారులు తెలపగా దీనికి మరింత >>2



# ఎండియు వాహనాల కొనుగోలులో భారీ స్కాం

## గత ప్రభుత్వ హయాంలో జరిగిన భారీ కుంభకోణం

## ప్రమాణాలకు అనుగుణంగా వాహనాలు లేవు: మంత్రి నాదెండ్ల

**విజయవాడ ఏప్రిల్ 2 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెప్‌పార్టీ ప్రభుత్వ హయాంలో ఎండీయూ వాహనాల కొనుగోలులో పెద్ద కుంభకోణం చోటు చేసుకుందని ఆయా సంస్థల ప్రమాణాలకు అనుగుణంగా వాహనాలు లేవని పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. గత ప్రభుత్వం తెచ్చిన ఈ వ్యవస్థ కారణంగా రాష్ట్రంలో పేదల బియ్యం ఎటు వెళ్తుందో, ఎంత వెళ్తుందో లెక్క తెలియని పరిస్థితి ఉందన్నారు. రేషన్ మాఫియాకు ఇదే ప్రధాన కారణమని వివరించారు. అక్రమాలవు జరుగుతున్నాయని తెలిసినా ఎలాంటి నిర్ణయంతీసుకోలేని పరిస్థితికి వైకాపా హయాంలోని ఒప్పందాలే కారణమని ఇప్పటికీ ఒక్కో వాహనానికి నెలకు రూ.27వేలు చెల్లిస్తున్నామని ఆయన ధ్వజమెత్తారు. బుధవారం సచివాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాదెండ్ల మనోహర్ మాట్లాడారు. రేషన్ కార్డులకు ఈ కేవైసీ ప్రక్రియ ఏప్రిల్ నెలాఖరుకు పూర్తవుతుంది. ఆ తర్వాత క్యూఆర్ కోడ్‌తో ఏటీఎం కార్డు తరహాలో కొత్త రేషన్‌కార్డులు ఇస్తాం. గత ప్రభుత్వంలో రేషన్‌కార్డుపై అప్పటి సీఎం జగన్ ఫోటో వేసుకున్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చే కార్డుపై సీఎం, ఇతరుల ఫోటోలేని ఉండవు అని చెప్పారు. పౌరుగుసేవల ఉద్యోగులకు రేషన్‌కార్డుల వ్యవహారంపై మంత్రివర్గ సమావేశంలో చర్చించామని దీనిపై త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు. 2023-24 ఖరీఫ్‌లో వైకాపా ప్రభుత్వం 29 లక్షల టన్నుల ధాన్యం మాత్రమే సేకరించగా కూటమి ప్రభుత్వ హయాంలో 2024-25 ఖరీఫ్‌లో >>2

# అమరావతి చిత్రకళ వీధికి సిఎం మద్దతు

**విజయవాడ,ఏప్రిల్2,ప్రభాతవార్తప్రతినిధి:** రాజమండ్రిలో ఏప్రిల్ 4 న జరగనున్న అమరావతి చిత్రకళ వీధి కార్యక్రమానికి తన మద్దతును ప్రకటిస్తూ, అమరావతి" అంశంపై రూపొందిన చిత్రలేఖనానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన కుంచెతో రంగులు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కళను ప్రోత్సహించేందుకు, సాంస్కృతిక వారసత్వాన్ని సంరక్షించేందుకు ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. ఇదే విషయాన్ని అమరావతి చిత్ర కళావీధి ప్రతిబింబించిందన్నారు. ఎన్‌డిఏ ప్రభుత్వం హయాంలో కళాకారులు మరియు సాంస్కృతిక వారసత్వం పరిరక్షించబడతాయి, ప్రోత్సహించబడతాయి, అలాగే గ్లోబల్ స్థాయికి తీసుకెళ్లబడతాయి అని స్పష్టం చేశారు. అమరావతి చిత్రకళ వీధి వంటి వేదికల ద్వారా కళాకారుల ప్రతిభను ప్రదర్శించే అవకాశాన్ని అందించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయపడుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు >>2

# వచ్చే ఐదేళ్లలో 20వేల స్టార్టప్‌లు

## నూతన ఆవిష్కరణలకు ఎపిని వేదిక చేస్తాం

## రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లో భాగస్వాములు కండి

## పారిశ్రామికవేత్తలు, మేధావులకు సిఎం చంద్రబాబు పిలుపు

**విజయవాడ,ఏప్రిల్ 2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ని తీర్చిదిద్దేందుకు. వన్ ఫ్యామిలీవన్ ఎంట్రప్రెన్యూర్ సంకల్పాన్ని నిజం చేసేందుకు పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ సంస్థలు, ప్రొఫెసర్లు, మేధావులు ముందుకురావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ నుంచి కొత్తగా పారిశ్రామిక వేత్తలు రావాలని, నూతన ఆవిష్కరణలకు ఏపీ హబ్ కావాలని, అదే స్థాయిలో పెట్టుబడులు కూడా ఆశిస్తున్నామని అన్నారు. అందిరిలో స్ఫూర్తి నింపేందుకే ఇన్నోవేషన్‌కు హబ్‌కు రతన్ టాటా వంటి గొప్ప వ్యక్తి పేరు పెట్టామని చెప్పారు. బుధవారం సచివాలయంలో పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలు, విద్యావంతులతో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ గురించి ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు. ఆర్టీఐహెచ్ వైస్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న టాటా గ్రూపు, టాటా సన్స్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ సహా మరికొందరు ప్రముఖులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు.

నాటి సంస్కరణలతో సత్ఫలితాలు భారతీయులు దేశవిదేశాల్లో ఎంట్రప్రెన్యూర్లుగా ఎదిగారని, అలాగే తలసరి ఆదాయంలోనూ విదేశీయులు కన్నా ఎక్కువ ఆర్జిస్తున్నారని, వారిలో 30 శాతం తెలుగు ప్రజలు ఉన్నందుకు తనకు గర్వంగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. నిజానికి ఇప్పుడు తెలుగు ప్రజలు ఈ స్థాయికి చేరుకోవడానికి తాను మొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు తీసుకువచ్చిన సంస్కరణల ఫలితమని చెప్పారు. సీఐఐ సమావేశాలు నిర్వహించడం, ఇంజినీరింగ్ కాలేజీలు నెలకొల్పడం, మైక్రోసాఫ్ట్ సహా ప్రముఖ కంపెనీలు ఏర్పాటయ్యేలా చూడటంతో హైదరాబాద్ దశ దిశ మారిపోయిందన్నారు. నాడు హైదరాబాద్‌ను ఐటీ హబ్ చేసినట్టుగానే, ఇప్పుడు అమరావతిని క్వాంటమ్ వ్యాలీ చేయాలనేది తన సంకల్పంగా చెప్పారు. అలాగే వన్ ఫ్యామిలీ వన్ ఐటీ ప్రొఫెషనల్ అని గతంలో తాను చేసిన ప్రయత్నాలు మంచి ఫలితాలు ఇచ్చాయని గుర్తు చేశారు. భారతీయులు ఎక్కడ ఉన్నా ఆయా ప్రాంతాలను, అక్కడ పరిస్థితులను ఆకళింపు చేసుకుని ప్రతిభతో రాణిస్తున్నారని అన్నారు. దూరం అనేది ప్రపంచంలో ఒక సమస్య కాదన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపు అడుగులు వేశామన్నారు.

**పీ4లో భాగస్వాములు అవ్వండి:** గతంలో తమ ప్రభుత్వం పీ3 కార్యక్రమాన్ని చేపట్టిందని దాంతో కొన్ని కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకున్నాయని ఈసారి జీరో పావర్టీపీ4 కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్టు ముఖ్యమంత్రి చెప్పారు. సమాజంలో ఉన్నత వర్గాలు, అట్టడుగున ఉన్న పేదలకు అండగా నిలవడమేనని అన్నారు. అంబేద్కర్, అబ్దుల్ కలాం వంటి వారు ఇతరుల సహాయంతోనే పైకి వచ్చారని ముఖ్యమంత్రి వివరించారు. మీరందరూ కూడా సమాజంలో సమానతల కోసం, పేదరిక నిర్మూలనకు కదిలిరావాలని, అందరూ పీ4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు.

**ఇంటికో ఎంట్రప్రెన్యూర్ మంచి ఆలోచన:** వన్ ఫ్యామిలివన్ ఎంట్రప్రెన్యూర్, జీరో పావర్టీపీ4 కార్యక్రమాలు ఎంతో ఉన్నతమైనవని ముఖ్యమంత్రి ఆశయంపై సమావేశానికి హాజరైన పలువురు హర్షం వ్యక్తం చేశారు. మరోవైపు వచ్చే ఏడాది కల్లా అమరావతిలో బిట్స్ పిలానీ క్యాంపస్ ఏర్పాటు చేసి ఫస్ట్ బ్యాచ్ అడ్మిషన్లు చేపడతామని బిట్స్ పిలానీ వైస్ చాన్సలర్ వి.రామగోపాలరావు, అలాగే అమరావతి క్వాంటమ్‌వ్యాలీలో కూడా తాము భాగస్వామి కావాలనుకుంటున్నామని చెప్పారు. విశాఖపట్నంలో జీఎంఆర్ ఐటీఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటుచేస్తామని జీఎంఆర్‌సంస్థల అధినేత అన్నారు.

**వచ్చే 5 ఏళ్లలో 20,000 స్టార్టప్‌లు :** వచ్చే ఐదేళ్లలో 20,000 స్టార్టప్‌లు ఏర్పాటు అయ్యేలా చూడాలనేది ప్రభుత్వ లక్ష్యం. దీంతో లక్ష మందికి ఉద్యోగాలు లభిస్తాయి. 10 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లు వస్తాయి. రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌గా అమరావతి ఉంటుంది. దీనికి గ్రూపు లీడర్‌గా టాటా గ్రూపు ఉంటుంది. ఎల్ అండ్ టీ, ఎఎంఎన్‌ఎస్ పార్టనర్లుగా వ్యవహరిస్తాయి. అమరావతి హబ్‌కు రాష్ట్రంలో 5 స్పోక్స్ అనుబంధంగా ఉంటాయి. >>2

# పెరిగిన జిఎస్టీ నికర వసూళ్లు

## గతేడాది కంటే 8.3% అధికం

**విజయవాడ ఏప్రిల్ 2 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో జీఎస్టీ వసూళ్ళు పెరిగాయి. గత ఏడాదితో పోల్చితే, ఈ ఏడాది మార్చిలో జీఎస్టీ నికర వసూళ్ల 8.35% ఎక్కువగా నమోదైనట్లు రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ ప్రధాన కమిషనర్ బాబు.ఎ వెల్లడించారు. ఈ ఏడాది మార్చిలో జీఎస్టీ నికర వసూళ్ల రూ.3116 కోట్లకు చేరుకున్నాయి. గత 11 నెలల్లో ఇదే అత్యధికం. 2024 మార్చితో పోల్చితే, ఈ ఏడాది మార్చిలో జీఎస్టీ నికర వసూళ్ల 8.35% ఎక్కువగా నమోదైనట్లు రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ ప్రధాన కమిషనర్ బాబు.ఎ వెల్లడించారు. ఆర్థిక సంవత్సరానికి సంచిత నికర రెవెన్యూ వసూళ్ల 5.09% పెరిగాయి. వ్యూహాత్మక, మెరుగైన విధానాల అమలు ద్వారా 2025 మొదటి త్రైమాసికంలో జీఎస్టీ వసూళ్లలో మంచి వృద్ధి కనిపించింది. 2017 లో ఏపీ జీఎస్టీ చట్టం అమల్లోకి వచ్చినప్పటి నుంచి మార్చి నెలకు సంబంధించిన నికర జీఎస్టీ వసూళ్లలో ఈ ఏడాది మార్చిలోనే >>2

# గాలికి ఎగిరిన సూపర్ సిక్స్, సూపర్ సెవెన్



## రెడ్‌బుక్ రాజ్యాంగం అరాచకాలకు భయపడం

## పార్టీ నేతలతో మాజీ సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్2,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి పాలనలో సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ గాలికెగిరిపోయాయని ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో రెడ్ బూక్ రాజ్యాంగం పేరిట అరాచక పాలన సాగుతుందన్నారు. ఎవ్వరు భయపడవద్దు, మీ భరోసాగా నేనుంటానన్నారు. నాతో సహా నన్ను వెన్నంటి ఉన్నావారంతా వెన్ను చూపని వ్యక్తులన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో పార్టీ కేంద్ర కార్యాలయంలో సమావేశమైన మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మాట్లాడుతూ మేనిఫెస్టో హామీలు మోసాలుగా మిగిలాయి చంద్రబాబు ప్రతి అడుగులోనూ మోసం, అబద్దాలు కనిపిస్తున్నాయి విద్య, వైద్యం, ఆరోగ్య రంగాలను నాశనం చేశారు పారదర్శకతకు పాతరేశారు కూటమి పాలనపై ధ్వజమెత్తిన జగన్ ఇవాళ మీ అందరినీ చూస్తుంటే చాలా గర్వంగా ఉంది. కారణం రాజకీయాలలో ఎప్పుడూ విలువలు, విశ్వసనీయత ఉండాలని చాలా గట్టిగా నమ్మిన వ్యక్తిని నేను. నేను అలాగే ఉంటాను. పార్టీ కూడా అలాగే ఉండాలని మొట్టమొదట నుంచి ఆశించాను. మీ అందరూ చూపించిన తెగువకు, స్ఫూర్తికి మీ అందరికీ హేట్సాఫ్. మొన్న జడ్పీ,ఎంపీపీ, వైస్ ఎంపీపీ, కో ఆప్షన్ సభ్యులు, ఉప సర్పంచ్ స్థానాలు కలిపి దాదాపు 57 చోట్ల ఉప ఎన్నికలు జరిగితే 7 చోట్ల అధికార పార్టీకి గెలిచే పరిస్థితి లేక ఎన్నికలు వాయిదా వేశారు. మరో 50 చోట్ల వాయిదా వేసే పరిస్థితి లేకపోవడంతో ఎన్నికలు జరిపారు. అలా నిర్వహించిన 50 స్థానాలకు గానూ 39 చోట్ల వైయస్సార్సీపీ కార్యకర్తలు గొప్పగా తెగింపు చూపించి గెలిచారు. ఆశ్చర్యం కలిగించే విషయం ఏమిటంటే అసలు తెలుగుదేశం పార్టీకి ఎక్కడా కూడా కనీసం గెలవడానికి కావాల్సిన సంఖ్యాబలం లేదు. గెలవడానికి కావాల్సిన సంఖ్యాబలం లేకపోయినా సరే... ఈ మాదిరిగా మభ్యపెట్టి, భయపెట్టి, ఆందోళనకు గురిచేసి, ప్రలోభాలు పెట్టి.. ఏకంగా పోలీసులను వాడుకుని దౌర్జన్యాలు చేస్తూ ఎన్నికలు నిర్వహించారు. ఇన్నేళ్లు ముఖ్యమంత్రిగా చేశానని చెప్పుకునే చంద్రబాబుకు నిజంగా బుద్ధీ జ్ఞానం రెండూ లేవు. ప్రజాస్వామ్యంలో మనకు బలం లేనప్పుడు ఎవరైనా పోటీ చేయకుండా హుందాగా వదిలేయాలి. కానీ చంద్రబాబు అలా చేయకుండా నేను ముఖ్యమంత్రిని, నా పార్టీ అధికారంలో ఉంది కాబట్టి నాకు బలం ఉన్నా లేకపోయినా ప్రతి పదవీ నాకే కావాలి, ఎవరినైనా నేను భయపెడతాను, కొడతాను, చంపుతాను, ప్రలోభపెడతాను అని అహంకారంతో వ్యవహరిస్తున్న తీరును మనం చూస్తున్నాం. ఇది ధర్మమేనా? న్యాయమేనా? అన్నది రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలి. చంద్రబాబు పాలనలోకి వచ్చి దాదాపు 11 నెలలు అవుతుంది. ఎక్కడైనా నాయకుడు అనేవాడు ఎలా ఉండాలంటే తాను చేసిన మంచి పనిని చూపించి.. నేను ఈ మంచి పని చేశాను అని ప్రజల దగ్గరకు ధైర్యంగా వచ్చి, చిరునవ్వుతో వారి ఆశీర్వాదం తీసుకునేటట్టు ఉండాలి. కానీ చంద్రబాబు పాలనలో సూపర్ సిక్స్.. సూపర్ సెవెన్ గాలికి ఎగిరిపోయాయి. మోసాలుగా మిగిలాయి. ఎన్నికల మేనిఫెస్టోలో 143 హామీలతో కూటమి పార్టీలు ప్రజలను మభ్యపెట్టి ప్రతి ఇంటికి వాళ్ల కార్యకర్తలు పంపించి పాంప్లెట్లు పంచారు. ప్రతి ఒక్కరికి చంద్ర బాబు బాండ్లు పంపించాడని ప్రలోభపెట్టి ఎన్నికల్లో గెలిచారు. గెల్చిన తర్వాత చంద్రబాబు చెప్పిన సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ లు ఏమయ్యాయని ఎవరైనా అడగడానికి >>2

# ఆసుపత్రిలో పాక్ అధ్యక్షుడు జర్దారీ

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 2:** పాకిస్థాన్ అధ్యక్షుడు ఆసిఫ్ ఆలి జర్దారి ఆరోగ్యం క్షీణించింది. కరాచీలోని ప్రైవేటు ఆసుపత్రిలో ఆయన్ను చేర్పించారు. కరాచికి సుమారు 300 కిలోమీటర్ల దూరంలో ఉన్న నవాబ్‌షానుంచి జర్దారీని ఆసుపత్రికి తరలించారు. రెండురోజులక్రితమే ఆయన ఆసుపత్రిలో చేరినట్లు అక్కడి స్థానికులు చెపుతున్నారు. జర్దారి వయసు ప్రస్తుతం 69 ఏళ్లు, జ్వరం, ఇన్‌ఫెక్షన్‌నుంచి ఆయన బాధపడుతున్నారు. సోమవారం అర్థరాత్రి ఆయన్ను ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. పాకిస్థాన్ పీపుల్స్‌పార్టీ నాయకుడు అయిన జర్దారికి ప్రస్తుతం వైద్యపరీక్షలు చేస్తున్నారు. అలాగే ఆసుపత్రి వద్ద భద్ర తను కూడా పెంచారు. ఆదివారం నవాబ్‌షాలో ఉన్న జర్దారి >>2



బుధవారం ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేస్తున్న జనసేన నేత నాగేంద్రబాబు

# ఐదుగురు ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం

**సచివాలయం,ఏప్రిల్ 2,ప్రభాతవార్త:** ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలికి ఎంపికైన ఐదు గురు శాసనమండలి సభ్యులు సోము వీర్రాజు, బిటి నాయుడు, కొణిదల నాగేంద్రరావు (నాగ బాబు) పేరాబత్తుల రాజశేఖర్,ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌లచే బుధవారం రాష్ట్ర అసెంబ్లీ భవనం లోని చైర్మన్ చాంబర్‌లో రాష్ట్ర శాసన మండలి అధ్యక్షులు కొయ్యే మోషేక్‌రాజు సభ్యులచే శాసన మండలి సభ్యులుగా ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు,అసెంబ్లీ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్నకుమార్, ఉప కార్యదర్శి రాజ్‌కుమార్, ఇతర అధికారులు, పలువురు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇంటివద్దే 47 రకాల వైద్య పరీక్షలు

## ప్రజారోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం వినూత్న నిర్ణయం

## 104, 108 సేవలకు కొత్త సర్వీసు ప్రొవైడర్

**విజయవాడ,ఏప్రిల్2,ప్రభాతవార్తప్రతినిధి:** పజారోగ్య పరిరక్షణ కోసం కూటమి ప్రభుత్వం వినూత్న నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకూ సమస్యాత్మకంగా కొనసాగుతున్న 104, 108 సేవలకు జవసత్వాలు కల్పించి ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ సేవల్ని అందిస్తున్న ప్రస్తుత సర్వీస్ ప్రొవైడర్ స్థానంలో ప్రభుత్వం కొత్త ఏజెన్సీని గుర్తించింది. ఈ ప్రక్రియలో భాగంగా దేశంలో ఎక్కడాలేని విధంగా ప్రజల ఆరోగ్య స్థితి నిర్ధారణకు 47 రకాల డయాగ్నోస్టిక్ పరీక్షల్ని 104 వాహనాల ద్వారా ఉళ్లల్లోనే పరీక్షలు చేపట్టేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. M/s. భవ్య హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సారథ్యంలో M/s. SRIT ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌ను భాగస్వామిగా ఉన్న కన్సార్షియంను ఇకనుంచి ఈ సేవల్ని అందించే ఏజెన్సీగా టెండరు ప్రక్రియ ద్వారా ప్రభుత్వం గుర్తించింది. రాష్ట్ర ప్రజల వ్యక్తిగత ఆరోగ్య స్థాయి వివరణాత్మక ప్రొఫైలింగ్ ద్వారా ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డుల్ని(ఎబీఆర్) రూపొందించడానికి ఈ పరీక్షల్ని చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీని ద్వారా రాష్ట్రంలో ప్రస్తుత , భవిష్యత్తు వ్యాధుల భారాన్ని అంచనా వేయడం వీలవుతుంది. తద్వారా అవసరాలకనుగుణంగా ప్రభుత్వం తగు చర్యల్ని చేపట్టడానికి మార్గం ఏర్పడుతుంది. ప్రస్తుతం 104 అంబులెన్స్‌ల ద్వారా కేవలం మధుమేహం మరియు బీపీ వ్యాధుల్ని గుర్తించడానికి మాత్రమే ఖ్యాపిడ్ కిట్‌ఖీ పరీక్షలు చేస్తున్నారు. దీనికి భిన్నంగా నూతన విధానంలో నిర్ధిష్ట ఫలితాలనిచ్చే 47 రకాల పరీక్షలు చేయడం జరుగుతుంది. బ్లడ్ గ్లూకోజ్ టెస్ట్, కంప్లీట్ బ్లడ్ పిక్చర్, రీనల్ ఫంక్షన్ టెస్ట్‌లు, లివర్ ఫంక్షన్ టెస్ట్‌లు, కంప్లీట్ లిపిడ్ ప్రొఫైల్, యూరిన్ అనాలిసిస్, ఆర్టీరియల్ బ్లడ్ గ్యాస్ లకు సంబంధించి 20 పరీక్షలు లబ్ధి దారులకు చేయడం జరుగుతుంది నిర్దిష్ట వ్యాధులకు సంబంధించి మరో 27 పరీక్షల్ని చేస్తారు. కొత్తగా ఈ సేవల బాధ్యతలను స్వీకరించనున్న సర్వీస్ ప్రొవైడర్ సాధారణ 20 పరీక్షల్ని ఒక్కొక్కరికి రూ.195 ఖర్చుతో చేయడానికి అంగీకరించింది. అంతే కాక ఇతర వ్యాధి పరీక్షలకు కూడా మార్కెట్ రేట్లతో పోలిస్తే సహేతుకమైన ఛార్జీలను ప్రతిపాదించారు. ప్రతి 104 వాహనం ద్వారా రోజుకు దాదాపు 35 మందిని పరీక్షిస్తారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించే ముందు మొబైల్ మెడికల్ యూనిట్ల డేటా యొక్క విశ్వసనీయతను తనిఖీ చేసేందుకు ఈ నిర్ధారణ పరీక్షల్ని పైలట్ ప్రాతిపదికన ప్రభుత్వం చేపడుతుంది. ఈ పరీక్షలు నిర్వహించడానికి కొత్త ఏజెన్సీ ఆయా పరికరాల్ని ప్రతి 104 వాహనంలో సెమీఆటోమేటిక్ బయోకెమిస్ట్రీ ఎనలైజర్, సిబిసి మెషిన్ 3పార్ట్ ఎనలైజర్, మైక్రోస్కోప్ మరియు ఇంక్యుబేటర్ వంటి పరికరాలను ఏర్పాటు చేస్తారు. ప్రతి వాహనం >>2

3-4pg2exHMNWJQE.qxd:3-4pg2exHMNWJQE.qxd 1/1/02 7:16 AM Page 1





టీటీడీ అభివృద్ధి చర్యలు,అమరావతి వెంకటేశ్వరస్వామి ఆలయాల నమునాలను సీఎం చంద్రబాబుకు చూపిస్తున్న కార్యనిర్వహణాధికారి శ్యామలరావు

# తిరుమలలో 100% ప్రక్షాళన

>> అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. బర్డ్ ఆసుపత్రికి డైరెక్టర్ నియామకం, జేఈవో, సివిఎస్‌వో, ఎస్వీబీసీ చైర్మన్ నియామకాలను త్వరలో చేపడతామని సీఎం చెప్పారు. టీటీడీ నుంచి 15 రకాల సేవలు వాట్సాప్‌లో అందిస్తామని అధికారులు చెప్పగా...వెంటనే వాట్సాప్ సేవలు ప్రారంభం కావాలని సీఎం సూచించారు. ప్రతి సేవకు ఆధార్, సెల్ ఫోన్ నెంబర్‌ను లింక్ చేయడం ద్వారా ఎక్కడా అక్రమాలు జరగకుండా ఉండటానికి అవకాశం ఉంటుందని సీఎం చెప్పారు. మరోవైపు పారిశుధ్య నిర్వహణపైనా దృష్టి పెట్టాలని సిఎం అన్నారు. తిరుమలలో పేరుకుపోయిన చెత్తను తొలగించేందుకు ఉన్న అన్ని అవకాశాలను వినియోగిచుంకోవాలన్నారు. టీటీడీ పరిధి మొత్తం 2,675 హెక్టర్లలో విస్తరించి ఉండగా ఇందులో ప్రస్తుతం 68.14 శాతం పచ్చదనం ఉంది. దీనిని 80 శాతానికి తీసుకువెళ్లాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ "తిరుమల దేవాలయంలో సేవలు బాగుంటే ప్రభుత్వానికీ మంచి పేరు వస్తుంది. గత ప్రభుత్వానికి నేటికీ ఇప్పటికే మార్పు కనిపించింది. అయితే ఆ మార్పు 100 శాతం ఉండాలి. అప్పుడే భక్తుల, ప్రజల అంచనాలను మనం అందుకోగలం. పెరుగుతున్న రద్దీ నేపథ్యంలో వచ్చే 50 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా టీటీడీని తీర్చిదిద్దాలి. ఏ పనులు అవసరమో ఆ పనులు మాత్రమే చేయాలి. శ్రీవారి డబ్బులు ఇష్టారీతిన ఖర్చు పెట్టవద్దు...మనం దేవాలయానికి ధర్మకర్తలం, నిమిత్తమాత్రులం మాత్రమే. శ్రీవారికి భక్తులు ఇచ్చే కానుకల సొమ్మును ఇష్టారీతిన ఖర్చుపెట్టే అధికారం ఎవరికీ లేదు. ఏడుకొండల వాడి సొమ్ము ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం కాకూడదు. వందల కోట్ల నిధులను అనేక కార్యక్రమలకు టీటీడీ ఖర్చు చేస్తోంది..దీనిపై ఇంటర్నల్ ఆడిటింగ్ తో పాటు....కాగ్ ద్వారా ఆడిట్ జరిపితే మంచిది. భక్తులు ఇచ్చే వితరణ, విరాళాలు ప్రతి రూపాయి సక్రమంగా ఖర్చు అవ్వాల్సిన అవసరం ఉంది. జవాబు దారీతనం ఉండాలి" అని సిఎం స్పష్టం చేశారు. ప్రక్షాళన అనేది 100 శాతం జరగాల్సిందే...దీనిలో మినహాయింపులు లేవు" అని సిఎం అధికారులకు సూచించారు. టీటీడీ సేవలపై సంతృప్తి వ్యక్తం చేసారు. రథసప్తమి, వైకుంఠ ఏకాదశి వంటి ప్రత్యేక సందర్భాల్లో తిరుమలలో టీటీడీ అందించిన సేవలపై ఫీడ్‌బ్యాక్ సర్వేలో భక్తుల నుంచి అత్యధిక స్థాయిలో సంతృప్తి వ్యక్తమైందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రథసప్తమి రోజున భక్తుల రద్దీ క్రమబద్దీకరణ, అన్నప్రసాదం, పరిశుభ్రత, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అన్ని అంశాలపై 76 శాతం మంది భక్తులు ఏర్పాట్లు అద్భుతంగా ఉన్నాయని చెప్పగా, మరో 22 శాతం మంది బావున్నట్టు వెల్లడించారు. కేవలం 1 శాతం పర్వాలేదని, 1 శాతం మంది మాత్రమే బాగోలేదని తెలిపారు. వైకుంఠ ఏకాదశి రోజు 74 శాతం మంది భక్తులు ఏర్పాట్లు అద్భుతంగా ఉన్నాయని చెప్పగా, మరో 22 శాతం మంది బావున్నట్టు వెల్లడించారు. కేవలం 3 శాతం పర్వాలేదని, 1 శాతం మంది మాత్రమే బాగోలేదని తెలిపారు.

మార్చి 9 నుంచి 14 వరకు సాధారణ రోజుల్లో తిరుమల వచ్చిన భక్తుల నుంచి ఐవీఆర్ఎస్ విధానంలో చేసిన సర్వేలోనూ అత్యధిక స్థాయి సంతృప్తి వ్యక్తమైంది. క్యూలైన్ నిర్వహణ, సౌకర్యాలపై 65 శాతం మంది బాగుంది అని చెప్పగా, 28శాతం పర్వాలేదని, 7 శాతం మంది బాగోలేదని సమాధానం ఇచ్చారు. అలాగే వసతి, శుభ్రత బాగుందని 74 శాతం, పర్వాలేదని 19 శాతం, బాగోలేదని 7 శాతం మంది చెప్పారు. లడ్డు రుచినాణ్యత బావుందని 77 శాతం, పర్వాలేదని 17 శాతం, బాగోలేదని 6 శాతం మంది చెప్పారు. ఇంకా అన్నదానం, కల్యాణకట్ట, టీటీడీ ఉద్యోగుల ప్రవర్తన, లగేజ్ కలెక్షన్‌డెలివరీ వంటి అంశాలపైనా ఇదే స్థాయిలో అభిప్రాయాలు వెల్లడించారు. మొత్తంగా ఐవీఆర్ఎస్ సర్వేలో 61 శాతం మంది భక్తులు టీటీడీ సేవలు బావున్నాయని మెచ్చుకున్నారు. 27 శాతం పర్వాలేదన్నారు. 12 శాతం మంది భక్తులు బాగోలేదన్నారు. అమరావతి రాజధానిలోని వెంకటపాలెంలో నిర్మించిన శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానాన్ని మరింత అభివృద్ధి చేయనున్నారు.చుట్టూ ప్రాకారం నిర్మాణంతో పాటు ఒక రాజగోపురం, మూడు గోపురాలు నిర్మించనున్నారు.దీనికి సంబంధించి త్వరలోనే టెండర్లు పిలుస్తారు. అలాగే ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయాన్ని విస్తరణ పనులతో పాటు సుందరంగా తీర్చిదిద్దనున్నారు. కరీంనగర్, కొడంగల్, నవీ ముంబై, బాంద్రా, ఉలుందుర్పేట, కొయంబత్తూరులో చేపట్టిన శ్రీవారి ఆలయాల నిర్మాణంఅభివృద్ధి కార్యక్రమాలపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సమీక్షలో దేవాదాయ శాఖమంత్రి ఆనం రామ్ నారాయణ రెడ్డి,టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు,ఈవో శ్యామలరావు, అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి,చీఫ్ విజిలెన్స్ అధికారి, తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, టీటీడీ అధికారులు పాల్గొన్నారు.



పారిశ్రామికవేత్తలు, విద్యావంతుల సమావేశం రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ గురించి వివరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

# వచ్చే ఐదేళ్లలో 20 వేల స్టార్టప్‌లు

>> స్పోక్స్ లీడ్‌పార్టనర్లుగా అనంతపురానికి జెఎస్‌డబ్లు, తిరుపతికి అదానీ గ్రూపు, విజయవాడకు మేఘా గ్రూపు, రాజమహేంద్రవరానికిగ్రీన్‌కో, విశాఖపట్నానికిజీఎంఆర్ గ్రూపు వ్యవహరిస్తాయి. ఆర్టీఐహెచ్‌లో ఇంక్యుబేటర్, ఎంఎస్ఎంఈ ఫెసిలిటేషన్ సెంటర్, బ్యాంకింగ్ లింకేజ్, ట్రైనింగ్, వీసీ ఫండింగ్ హ్యాండ్ హోల్డింగ్, సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్, హైపెర్ఫార్మర్స్ కంప్యూటింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, మార్కెట్ లింకేజ్, రా మెటీరియల్ సోర్సింగ్ సపోర్ట్, ప్రోటోటైపింగ్ సెంటర్, ఔట్ డేటింగ్ టెస్టింగ్ ట్రాక్స్, హైస్పీడ్ ఇంటర్నెట్ ఉంటాయి.

# ఎండియు వాహనాల కొనుగోలులో భారీ స్కాం

>> 5.60 లక్షల మంది రైతుల నుంచి 35.93 లక్షల టన్నుల ధాన్యం సేకరించాం. ధాన్యం అమ్మిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో రూ.8279 కోట్లు జమ చేశాం. రబీ 10 లక్షల టన్నుల సేకరణ లక్ష్యంగా నిర్ణయించాం. ఏప్రిల్ 1 నుంచి కొనుగోలు చేపట్టాం అనిమనోహర్ తెలిపారు. దీపం -2 పథకం కింద రెండో ఉచిత సిలిండర్‌కు బుకింగ్ ప్రారంభమైందని మనోహర్ వెల్లడించారు. మార్చి 31వ తేదీ నాటికి రాష్ట్రంలో 99,03,000 మందికి ఉచిత సిలిండర్ అందించాం. రూ.760 కోట్లు ఖాతాల్లో జమ చేశాం. కొత్తగా 2 లక్షల కనెక్షన్లు ఇచ్చాం. రెండో సిలిండర్ లబ్ధిదారుల సంఖ్య కోటికి చేర్చాలని లక్ష్యంగా నిర్ణయించాం అని పేర్కొన్నారు. జూన్ నుంచి మధ్యాహ్న భోజనం, వసతిగృహ విద్యార్థులకు సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు వివరించారు.

# ఇంటివద్దే 47 రకాల వైద్య పరీక్షలు

>> లో ఒక ల్యాబ్ టెక్నీషియన్‌ను కూడా ఉంటారు. 108 మరియు 104 సేవలతో పాటు అత్యవసర ప్రతిస్పందన కేంద్రాన్ని (EMERGENCY RESPONSE CENTRE) నిర్వహించడానికి ప్రభుత్వం ప్రస్తుతం నెలకు రూ.28 కోట్లు చెల్లిస్తోంది. కొత్త టెండర్ కింద ఈ ఖర్చు నెలకు రూ.31 కోట్లకు చేరుతుంది. ఇది టెండర్ ధరలో కేవలం 11 శాతం లోపు మాత్రమే పెరుగుదల.ఈ పెరుగుదలకు ప్రధాన కారణం ప్రధానంగా కొత్త ఏజెన్సీ 190 కొత్త 108 వాహనాల్ని ఖరీదు చేసి ఏర్పాటు చేయడం. మొత్తమ్మీద 731 వాహనాలు 108 సేవల్ని అందిస్తాయి. సేవల ధర స్వల్పంగా పెరగడానికి పెరిగిన ఇంధన ధరలు, సిబ్బందికి వేతనాలు కూడా కొంతమేరకు కారణం. 2020 సంవత్సరంలో ప్రస్తుతం అమలులో ఉన్న టెండర్ ఖరారు చేసినప్పుడు డీజిల్ ధర లీటరుకు రూ.70 మాత్రమే ఉండగా, ఇప్పుడది లీటరుకు 97 రూపాయల 47 పైసలకు పెరిగింది ఉంది. 108 అంబులెన్స్‌ల డ్రైవర్లకు, నెలకు రూ.2,000 అదనంగా చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ద్రవ్యోల్బణంతో పాటు పెరిగిన పరికరాల ధరలు, వాహనాల నిర్వణా ఖర్చులు కూడా ఇతర కారణాలు108 సేవలకు సంబంధించి, సర్వీస్ ప్రొవైడర్‌కు రెండు కొత్త షరతులు పెట్టారు. ఇందులో ఒకటి కాల్ వచ్చిన ప్పటి నుండి రోగిని ఒక గంటలోపు ఆసుపత్రికి తీసుకెళ్లాలి. దీనిని ఖిగోల్డెన్ అవర్ఖి అని అంటారు. రెండోది ఎటువంటి అత్యవసర కాల్స్‌ను స్వీకరించకుండా వుండకూడదు. ఈ సేవల్ని అందిస్తున్న ప్రస్తుత సంస్థ రోజుకు దాదాపు 200ఎమెర్జెన్సీ కాల్స్‌ను నిర్లక్ష్యం చేసిన నేపథ్యంలో ఈ షరతుల్ని పొందుపర్చారు.

# ఆసుపత్రిలో పాక్ అధ్యక్షుడు జర్దారీ

>> హౌస్‌లో ఆయన ఈద్‌ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఆసిఫ్ ఆలీ జర్దారి ఆరోగ్యం ఇటీవల ఆందోళనకరంగా మారింది. 2024లో ఆయన ఒక విమానం దిగబోతూ కిందపడిపోయారు. ఆ సమయంలో ఆయన పాదానికి ఫ్రాక్చర్ అయింది. దానివల్ల ఆయన చైనా పర్యటనను కూడా రద్దుచేసుకోవాల్సి వచ్చింది.

# గాలికి ఎగిరిన

>> ధైర్యం చేస్తే.. ఆ స్వరం కూడా వినిపించకుండా చేయాలని తాపత్రపపడుతున్నారు. అంతే తప్ప ఆ హామీలు నెరవేర్చాలని కాని, ప్రజలకిచ్చిన మాట నెరవేర్చాలని కానీ చంద్రబాబు అడుగుల్లో కనిపించడం లేదు. ప్రతి అడుగులోనూ మోసం, పాలనలో అబద్దాలే కనిపిస్తున్నాయి. సూపర్ సిక్స్ లు, సూపర్ సెవెన్ లు గాలికెగిరిపోయి.. మోసాలుగా కనిపిస్తున్నాయి. చివరకు చంద్రబాబు ప్రభుత్వం రాక మునుపు మీ జగన్ పాలనలో వైయస్సార్సీపీ ప్రభుత్వం హయాంలో ప్రతి నెలా ఏదో ఒక బటన్ నొక్కే పరిస్థితి ఉండేది. ప్రతి ఒక్కరికీ ఏదో ఒక మేలు జరిగింది. నాలుగువేళ్లు నోట్లోకి పోయేయి. చంద్రబాబు వచ్చిన తర్వాత నాలుగు వేళ్లు నోట్లోకి పోవడం మాట అటుంచి.. ఉన్న ప్లేటును కూడా తీసేశాడు. 104, 108 ఆంబులెన్సులు గురించి చెప్పాల్సిన పనిలేదు. వ్యవసాయం గురించి అందరికీ తెలిసిందే. ఒక్క పంటకూ గిట్టుబాటు ధర లేదు. రైతన్న పూర్తిగా దళారులకు అమ్ముడుపోయి వ్యవసాయం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. పెట్టుబడి సహాయం కింద జగన్ పీఎం కిసాన్ తో కలిపి రూ.13,500 ఇస్తున్నాడు. మేం వస్తే పీఎం కిసాన్ కాకుండా రూ.20 వేలు ఇస్తామని నమ్మబలికాడు. చంద్రబాబు వచ్చిన తర్వాత జగన్ ఇచ్చిన అమోంట్ లేదు. బాబు ఇస్తామన్నది కూడా లేదు. మరోవైపు ఆర్బీకేలన్నీ నిర్వీర్యం అయిపోయాయి. ఉచిత పంటలబీమా పూర్తిగా ఎత్తివేశాడు. ఇన్ పుట్ సబ్సిటీ లేదు. రైతులకు పెట్టుబడి సాయం కింద డబ్బులు లేకపోగా.. వారు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేనిపరిస్థితుల్లో రాష్ట్రం ప్రయాణం చేస్తోంది. మరోవైపు వాలంటీర్ వ్యవస్థ లేదు. పారదర్శకత లేదు. స్కీములూ లేవు. ఉన్నదల్లా రెడ్ బుక్ రాజ్యాంగమే. విచ్చల విడిగా అవినీతి జరుగుతోంది. పోలీసులను అధికార పార్టీ కాపలాదారులుగా వాడుకుంటున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రజాస్వామ్యాన్ని దారుణమైన పరిస్థితుల్లో నడిపిస్తున్నారని విమర్శించారు.

తిరుపతి కార్పొరేషన్ లో 48 స్థానాలు మనం గెలిస్తే వాళ్లు ఒక్కటే గెలిచారు.అక్కడ ఈ మధ్య కాలంలో డిప్యూటీ మేయర్ ఎన్నికలు జరిగితే. మన కార్పొరేటర్లు ప్రయాణిస్తున్న బస్సును పోలీసులు అడ్డుకుని, కార్పొరేటర్లు, ఎమ్మెల్సీని పోలీసుల ఆధ్వర్యంలోనే కిడ్నాప్ చేశారు.ఇలా చేయడానికి సిగ్గు ఉండాలి. విశాఖపట్నంలో ఉన్న 98స్థానాలకు 56స్థానాలకు పైగా వైయస్సార్సీపీ గెలిచింది. ప్రజాస్వామ్యయుతంగా వైయస్సార్సీపీ మేయర్ ఉంటే, అక్కడా అవిశ్వాస తీర్మానం పెట్టారు. మన కార్పొరేటర్లను క్యాంపులోనికి తీసుకున్నాం. వారు క్యాంపులకు పోతే వాళ్ల ఇళ్లకు పోలీసులు వచ్చి.. మీ భర్తలు ఎక్కడున్నారో చెప్పకపోతే మిమ్మల్ని స్టేషన్ కి తీసుకుపోతామని బెదిరిస్తున్నారు. బుద్ధి, జ్ఞానం ఉన్నవాళ్లు ఎవరైనా పోలీసులను ఈ మాదిరిగా వాడుకుంటారా? అని జగన్ ప్రశ్నించారు.

# పెరిగిన జిఎస్టీ నికర వసూళ్లు

>> గరిష్ఠ ఆదాయం వచ్చింది. 2024 అక్టోబరులో రూ.2820 కోట్లు, నవంబరు-రూ.2843 కోట్లు, డిసెంబరు-రూ.2524 కోట్లు, 2025 జనవరి-రూ.2904 కోట్లు ఫిబ్రవరిలో రూ.2937 కోట్ల చొప్పున జీఎస్టీ వసూలైంది. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ప్రాథమిక ధరలో తగ్గుదల, విధానపరమైన మార్పుల కారణంగా పెట్రోలియం, ఉత్పత్తుల రెవెన్యూ తగ్గి, సవాళ్లు ఎదురయ్యాయి. అయినప్పటికీ మొత్తం పన్ను వసూళ్లు సానుకూలంగానే ఉన్నాయి. రాష్ట్ర రెవెన్యూకు గణనీయంగా దోహదపడే మద్యం రిటైల్ ధర తగ్గింపు కూడా ప్రభావం చూపిందని బాబు.ఎ వివరించారు. గత సంవత్సరాలకు సంబంధించి 2024-25 లో సెటిల్ చేసిన రూ.164 కోట్ల పరిహారాన్ని కూడా పరిగణనలోకి తీసుకున్నారు. జీఎస్టీ మార్చి నెల వసూళ్లలో తెలంగాణకు రూ.5401 కోట్లు, ఏపీకి రూ.4033 కోట్లు దక్కాయి. 2024 మార్చితో పోలిస్తే ఏపీ వసూళ్లు 1 శాతం తగ్గగా, తెలంగాణ వసూళ్ల యథాతథంగా ఉన్నాయి. కేంద్ర ఆర్థికశాఖ మంగళవారం విడుదల చేసిన గణాంకాలు ఈ విషయాన్ని వెల్లడించాయి. ఐజీఎస్టీలో ఎస్‌జీఎస్టీ విభాగం పరిష్కారం తర్వాత ఈ ఏడాది ఇప్పటివరకు ఏపీ ఖజానాకు రూ.33301 కోట్లు, తెలంగాణకు రూ.44025 కోట్లు వచ్చాయి. ఇందులో ఏపీలో 5% తెలంగాణలో 8% వృద్ధి నమోదైంది. గతేడాది ఏప్రిల్ నుంచి ఈ ఏడాది మార్చి వరకు కేంద్రం రాష్ట్ర ప్రభుత్వ పన్ను విభాగాలు కలిపి తెలంగాణ నుంచి రూ.62987 కోట్లు, ఆంధ్రప్రదేశ్ నుంచి రూ.44,825 కోట్లను సీజీఎస్టీ, ఎస్‌జీఎస్టీ, ఐజీఎస్టీ, సెస్ రూపంలో వసూలుచేశాయి. గతేడాదితో పోలిస్తే ఈ వసూళ్లలో తెలంగాణలో 5.1% ఆంధ్రప్రదేశ్‌లో 1.2% వృద్ధి నమోదైంది.

# అమరావతి చిత్రకళ వీధికి సిఎం మద్దతు

>> ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ నాయకత్వం లో కృషి చేస్తున్న సాంస్కృతిక కమిషన్ ఛైర్‌పర్సన్ తేజస్విని అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలు, బడుగు పిల్లలకు వారి కళను ప్రదర్శించే అవకాశాన్ని కల్పించాల్సిన అవసరం ఉందని ప్రస్తావించడంతో పాటు, ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కళాకారులకు ఆంధ్రప్రదేశ్‌కి ఆహ్వానం పలికారు.చిత్రాన్ని వేస్తున్న సమయంలో, చిన్నతనంలో చివరిసారి చిత్రలేఖనం చేసిన అనుభూతిని గుర్తుచేసుకుంటూ, మళ్ళీ ఆ అనుభూతిని పొందడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు.తేజస్వి మాట్లాడుతూ, కళాకారులకు ఇది బంగారు యుగం అని అభివర్ణించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కళలు, సాంస్కృతిక వారసత్వానికి విశేష ప్రోత్సాహం లభిస్తోందని పేర్కొన్నారు.

# ఆదిలాబాద్ విమానాశ్రయానికి ఎయిర్‌ఫోర్స్ సమ్మతి

## జాక్రన్‌పల్లికి అనుమతి లభిస్తే మారు మూల ప్రాంతాల అభివృద్ధికి దోహదం

### మామ్నూరు, ఆదిలాబాద్‌లకు వరుసగా ఆరునెలల్లో అనుమతులు సాధించాం : తెలంగాణ ఆర్అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్ 2,ప్రభాతవార్త:** ఆదిలాబాద్ విమానాశ్రయానికి భారత ఏయిర్‌ఫోర్స్ సమ్మతి తెలిపింది. నైజాం హయాంలోనే ఆదిలాబాద్‌లో ఎయిర్ పోర్టు నిర్మాణంకు పునాదులు పడ్డాయి.362 ఎకరాలలో డిఫెన్స్‌సంబంధించిన ఎరోడ్రమ్ అక్కడ ఉంది.దీనికి తోడు 1500వందల ఎకరాల భూములు సేకరించి ఎయిర్ పోర్టును అభివృద్ధిచేయాలని సర్వేను 2011,12లో చేసి ప్రభుత్వం నిర్ణయించింది. ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్టు నిర్మాణం జరగాలని అర్ధదశాబ్దం నుంచి డిమాండ్ వినిపిస్తున్నారు. దీనికితోడు నిజామాబాద్ జిల్లా జాక్రన్‌పల్లిలో కూడా ఎయిర్‌పోర్టు ఏర్పాటు కోసం స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల మామునూర్ ఎయిర్‌పోర్టుకు గ్రీన్ సిగ్నల్ రావడంతో మిగితా ఈ రెండు ఎయిర్‌పోర్టులపై కూడా ప్రజల నుంచి పాలకులపై ఒత్తిడి వచ్చింది. ఆదిలాబాద్ విమానశ్రయంకు ఎయిర్‌ఫోర్సు నుంచి అనుమతి రావడంతో ఇక పౌరయానం కోసం వీలుగా ఇక్కడ విమానాశ్రయం నిర్మాణంకు అవకాశం ఏర్పడిందని అనుమతి లేఖ కూడా తనకు అధికారికంగా అందిందని రాష్ట్ర రోడ్డుభవనాలుశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా ప్రజలతో పాటు తెలంగాణ,సమీపంలో ఉన్న విదర్భ ప్రాంతాలకు పౌరవిమాన సేవలు ఇక్కడ నుంచి అందే అవకాశాలు ఉంటాయి.

ఆర్అండ్‌బి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రజలందరికీ మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. కొద్ది రోజుల క్రితం మామునూర్ ఎయిర్‌పోర్టుకు అనుమతులు సాధించామని, ఇప్పుడుఆదిలాబాద్ ఎయిర్ పోర్టుకు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ నుంచి అనుమతులు సాధించామని ఆయన పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు. ఉత్తర తెలంగాణ,సమీపంలోని విదర్భ ప్రాంతాల్లోని ప్రజలకు ఈ విమానశ్రయం ఉపయగపడుతోందని కొమటిరెడ్డి వెంకటరెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఆరు నెలల వ్యవధిలోనే రెండు ఎయిర్ పోర్టులకు అనుమతులు సాధించడం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అవిశ్రాంత కృషికి దక్కిన ఫలితమని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. ఆదిలాబాద్ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేసి, పౌరవిమాన సేవలను అందుబాటులోకి తీసుకురావాలని తెలంగాణ ప్రభుత్వం చేసిన అభ్యర్థనకు భారత వాయుసేన అధికారులు సముఖత వ్యక్తం చేయడంతో పాటు అక్కడ భవిష్యత్తులో వాయుసేన శిక్షణా కేంద్రాన్ని నెలకొల్పే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు లేఖలో తెలిపారని మంత్రి వివరించారు.

ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టు కోసం భూసేకరణ చేయాల్సి ఉంటుంది. ఎయిర్‌పోర్టు కోసం డిపిఆర్ నివేదికను రూపొందించి కేంద్రానికి, సంబంధిత విభాగాలకు సమర్పిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో ఇటీవల మామునూర్, ఇప్పుడు ఆదిలాబాద్ ఎయిర్ పోర్టులకు అనుమతుల మంజూరీలో సహకరిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడుకి, రాష్ట్రంలో ఎయిర్ పోర్ట్‌ల ఏర్పాటుకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. భూసేకరణ చేసుకోవాలని ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకు ఎయిర్‌ఫోర్సు అధికారులు సూచించడంతో ఇక నిర్మాణపనులు వడివడిగా సాగుతాయని అంతా భావిస్తున్నారు.

ఎయిర్ పోర్ట్‌కు అవసరమైన అన్ని అనుమతులు పొందేందుకు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా "సమగ్ర నిర్మాణ ప్రతిపాదన నివేదికను " ను ఇండియన్ ఏయిర్‌ఫోర్సుకు సమర్పించాల్సిఉంటుంది. దానిని పరిశీలించి మిగితా అనుమతులు ఇస్తారు. తెలంగాణ ప్రభుత్వానికి పౌర విమాన సేవలను ప్రారంభించేందుకు కావాల్సిన ఎయిర్‌ఫోర్స్ అధికారులు అనుమతులు మంజూరు చేశారని మంత్రి తెలపడంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలతో పాటుయావత్‌మాల్,కిన్వట్ తదితర ప్రాంతాల్లో ప్రజలలో కూడా సంతోషం వెల్లివిరిసింది.. ఈ విమానాశ్రయాన్ని పౌర విమానయానానికి, ఎయిర్ ఫోర్స్ విమానాల రాకపోకలకు అనుగుణంగా ఒక జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్‌గా అభివృద్ధి చేయాలని వాయుసేన సూచించినట్లు వెంకటరెడ్డి తెలపడంతో అక్కడి ప్రజల సంతోషంకు హద్దులు లేకుండాపోయింది. పౌర విమానాల రాకపోకలకు అనువుగా రన్‌వే పునర్నిర్మాణం చేయడంతో పాటు, పౌర టర్మినల్ ఏర్పాటు, ఎయిర్‌క్రాఫ్ట్ ఎప్రాన్ వంటి ఇతర మౌలిక వసతులను అభివృద్ధి చేయడం వంటి పనులు చేయాల్సి ఉంటుంది..



బుధవారం పట్టాలు తప్పిన నాగావళి బోగీలు. పరిశీలిస్తున్న రైల్వే అధికారులు

# పట్టాలు తప్పిన 'నాగావళి'

## రైలు నెమ్మదిగా వెళ్లడంతో తప్పిన ప్రాణాపాయం

**విజయనగరం , ఏప్రిల్ 2 ప్రభాతవార్త ప్రతినిధి :** నాగావళి రైలు ప్రయాణీకులకు ప్రమాదం తప్పింది. విజయనగరం రైల్వే స్టేషన్‌కు కొద్ది దూరంలో నాందేడ్ నుంచి సంబల్పూర్ వెళుతున్న నాగావళి రైలు పట్టాలు తప్పింది. అదృష్టవశాస్తూ ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. నాందేడ్ నుండి సంబల్పూర్ వెళ్లే నాగావళి బుధవారం ఉదయం సుమారు పదకొండున్నర సమయంలో విజయనగరం రైల్వేస్టేషన్‌కి చేరుకుంది.అక్కడ నుంచి బయలుదేరిన నాగావళి కొద్ది వ్యవధిలో విజయనగరం రైల్వేస్టేషన్‌కు సమీపంలో రైలు వెనుక రెండు బోగీలు పట్టాలు తప్పాయి. ఆ సమయంలో రైలు నెమ్మదిగా ప్రయాణిస్తుండటంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. అప్రమత్తమైన రైల్వే అధికారులు తక్షణమే ఆ రెండు బోగీలను తప్పించారు. ప్రమాద స్థలాన్ని రైల్వే ఉన్నతాధికారులు సందర్శించి ప్రమాదానికి గల కారణాలను తెలుసుకుంటూ దర్యాప్తు చేపట్టారు. సంఘటన విషయం తెలియగానే విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు సంఘటనా స్థలాన్ని సందర్శించి, రైల్వే అధికారులను కారణాలు అడిగి తెలుసుకున్నారు.



వెంకటేశ్వరస్వామి ప్రతిమను నాగేంద్రబాబు దంపతులకు అందజేస్తున్న సీఎం చంద్రబాబు

# సిఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్సీ నాగబాబు

**విజయవాడ,ఏప్రిల్2,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ఎమ్మెల్సీ నాగబాబు మర్యాదపూర్వకరంగా కలిశారు. శాసనమండలి ఛైర్మన్ కార్యాలయంలో ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం నాగబాబు సచివాలయంలో సీఎంను కలిశారు.ఈ సందర్భంగా నాగబాబును చంద్రబాబు అభినందించారు.పట్టుదల,ఆకుంఠిత దీక్షతో మీరు ఈ స్థాయికి రాగలిగారు.ఇక మనమంతా కలిసి పట్టుదలతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిద్దామని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా వ్యాఖ్యానించారంటున్నారు.పవన్ మొక్కవోని ధైర్యం,ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానం అమలు చేయాలనే అభిలాష తనకు ప్రోత్సాహంగా ఉంటాయని చంద్రబాబు అన్నట్లు తెలిపారు.మన విజన్‌ను వివరించినప్పుడు మీతోనే మేమంటూ ముందుకు వస్తారన్నారు.పవన్ కల్యాణ్ మాదిరిగా పట్టుదలతో మనమంతా కలిసి ముందుకు సాగుదామన్నారు.నాగేంద్రబాబు చంద్రబాబు బాటలోనే తామని స్పష్టం చేసినట్లు సమాచారం.గతంలో నాగేంద్రబాబుకు క్యాబినేట్‌లో స్థానం కల్పిస్తామని చంద్రబాబు తెలిపారు.ఈ ప్రస్తావన వచ్చినప్పుడు మీరు ఎలా నిర్ణయం తీసుకున్నా గౌరవిస్తామని నాగేంద్రబాబు తెలిపినట్లు సమాచారం.ఈ విషయంలో జనసేన పదవుల కన్నా కూటమి నిర్ణయాలు,ప్రభుత్వ అభ్యున్నతిని ఆశిస్తుందని నాగేంద్రబాబు తెలిపినట్లు సమాచారం.
సీఎం చంద్రబాబును కలిసిన సందర్భంలో నాగబాబుతో ఆయన సతీమణి ఉన్నారు. నాగేంద్రబాబుకు ఆయన సతీమణికి సీఎం చంద్రబాబు వెంకటేశ్వరస్వామి ప్రతిమను అందించారు.

# మళ్లీ గంటపైగా శ్రవణ్‌రావు విచారణ

## ఫోన్ ట్యాపింగ్ కేసు కొత్తమలుపు

**హైదరాబాద్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మీడియా అధినేత శ్రవణ్ రావును సిట్ అధికారులు బుధవారం నాడు గం ట పాటు విచారించారు. గత శనివారం నాడు మొదటి సారి శ్రవణ్ రావు ఫోన్ ట్యాపింగ్ కేసును విచారిస్తున్న సిట్ అధికారులు ఆరున్నర గంటల పాటు విచారించడ ం తెలిసిందే. మొదటి దఫా విచారణలో సరైన సమాధానాలు చెప్పక పోవడంతో బుధవారం నాడు శ్రవణ్ రావును బుధవారం నాడు మరోసారి విచారణకు పిలిచారు. పోలీసుల నోటీసులకు సమాధానంగా శ్రవణ్ రావు జూబ్లీహిల్స్‌లోని సిట్ కార్యాలయానికి హాజరు కాగా సిట్ ఎసిపి వెంకటగిరి నేతృత్వంలోని ప్రత్యేక బృందం ఆయన ను అనేక ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేసింది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో మీరు వాడిన ఫోన్‌లను వెంటనే ఇవ్వాలని సిట్ అధికారులు శ్రవణ్ రావును కోరగా అ ప్పుడు వాడిన ఫోన్‌లు తన వద్ద ఇప్పుడు లేవని సమాధానం ఇచ్చారని తెలిసింది. అయితే శ్రవణ్ రావు సమాధానాలతో సిట్ అధికారులు సంతృప్తి చెందలేదు. దీంతో ఒక ఫోన్‌ను సిట్ అధికారులకు శ్రవణ్ రావు అప్పగించగా అందులో ఎలాంటి సమాచారం లేక పోవడంతో పోలీసులు షాక్‌కు గురయ్యారని సమాచారం. అనంతరం సిట్ అధికారులు శ్రవణ్ రావును ఫోన్ ట్యాపింగ్ కేసులో అప్పట్లో జరిగిన ఘటనలపై ప్రశ్నించి కొంత సమాచారం రాబట్టారని తెలిసింది. అయితే చాలా వరకు ప్రశ్న లకు శ్రవణ్ రావు సరైన సమాధానాలు ఇవ్వకుండా దాటవేశారని తెలిసింది. దీంతో సిట్ అధికారులు ఒకింత అసహనానికి గురై 2023లో రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఎ న్నికల సమయంలో మీరు ఉపయోగించిన రెండు ఫోన్‌లను తమకు అప్పగించాలని, ఇందులో అన్ని వివరాలు వుండాలని, లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరి ంచారు. నాటి ఎన్నికల సమయంలో వాడిన ఫోన్‌లతో పాటు తాము అడిగిన సమాచారం తీసుకుని ఈ నెల ఎనిమిదవ తేదీన మరోసారి విచారణకు రావాలని సిట్ అధికారులు శ్రవణ్ రావును ఆదేశించారు.

## వారం - వర్జ్యం

తేది : 03-04-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
శుక్ల షష్టి రా.9.47
రోహిణి ఉ.7.03, మృగశిర ఉ.11.17
వర్జ్యం రా.11.15 - 2.20
దు.ఉ.10.09 - 10.58
శుభసమయం : మ.3.04 - 3.53
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం** :చేపట్టిన కార్యక్రమాలలో ఆటంకాలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. ధనవ్యయం.

**వృషభం** :కుటుంబంలో బాధ్యతలు పెరిగినా సమర్థ వంతంగా నిర్వహిస్తారు. ఆరోగ్యం మందగిస్తుంది.

**మిథునం**:ప్రయాణాలు లాభిస్తాయి. నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కర్కాటకం** :ఋణవత్తిడులు తొలగుతాయి. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. వస్తువులు కొనుగోలు.

**సింహం**: ఉద్యోగాలలో మార్పులు వుంటాయి. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. శుభవార్తలు.

**కన్య** : దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం కొంత కలవర పెడుతుంది. నూతన ప్రయత్నాలు అనుకూలించవు.

**తుల** : వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురై చికాకులు పెడతాయి.

**వృశ్చికం**: ఋణ యత్నాలు ఫలిస్తాయి. సన్నిహితుల నుండి ముఖ్య సమాచారం అందుకుంటారు. విందు, వినోదాలు.

**ధనుస్సు**: వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. వస్త్రాలాభం.

**మకరం**: పనులలో విజయం సాధిస్తారు. ప్రముఖ వ్యక్తులనుండి విలువైన సమాచారం అందుకుంటారు.

**కుంభం**: దూర ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. భూ తగాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**మీనం** : ఉద్యోగులకు బాధ్యతలు పెరిగిన సమర్థవంతంగా నిర్వహిస్తారు. వృత్తి, వ్యాపారాలలో లాభాలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

03-04Pg3fVRS.qxd:03-04Pg3fVRS.qxd 1/1/02 7:33 AM Page 1



## 933 ఎకరాల వక్ఫ్ భూమి మూడేళ్లు లీజుకు

### ముస్లింలకు ఉచిత విద్య అందించేందుకు వక్ఫ్ బోర్డ్ నూతన పథకం- రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్

**విజయవాడ,ఏప్రిల్2,ప్రభాతవార్తప్రతినిధి:** ముస్లింలకు ఉచిత విద్య అందించేందుకు వక్ఫ్ బోర్డ్ నూతన పథకం ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్. అబ్దుల్ అజీజ్ తెలిపారు. విజయవాడలోని కాళేశ్వర రావు మార్కెట్ వద్ద గల ఏపీ వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన 3 వ బోర్డ్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రవేశపెట్టిన అజెండా లపై ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా పలు మ్యానేజింగ్ కమిటీలు, పలు ముతవల్లీలను నియమించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, ముస్లిం లకు ఉచిత విద్య అందించేందుకు నూతన పథకాన్ని ప్రారంభిస్తున్నామని అతి త్వరలో దాని వివరాలు తెలియచేస్తామని అన్నారు. వక్ఫ్ ఆస్తుల అద్దె ల సవరణకు రెంట్ రివ్యూ కమిటీ ను నియమించామని తెలిపారు. 202526 నుంచి 202728 సంవత్సరాలకు గాను డైరెక్ట్ మ్యానేజ్మెంట్ లో ఉన్న 933 ఎకరాల వక్ఫ్ ఆస్తులను లీజుకు ఇవ్వనున్నామని తెలిపారు. రాష్ట్రంలో వాణిజ్య ప్రయోజనాలకు ఉపయోగపడే వక్ఫ్ భూములను అభివృద్ధి చేయడానికి, జాతీయ, అంతర్జాతీయ స్థాయి డెవలపర్లను, సంస్థలను, పారిశ్రామిక వేత్తలను దీర్ఘకాలిక లీజు లేదా పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ ) ద్వారా ఎక్స్ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్ కింద ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఈ భూములపై సౌర విద్యుత్ ప్రాజెక్టులు, పారిశ్రామిక సంస్థలు, వాణిజ్య కాంప్లెక్సులు, విద్యా సంస్థలు, హాస్పిటల్‌లు, ఇతర వాణిజ్య ప్రాజెక్టులు అభివృద్ధి చేసే అవకాశం ఉందని వివరించారు. సమావేశంలో బోర్డ్ సభ్యులైన శాసనమండలి సభ్యులు మొహమ్మద్ రుహుల్లా, శాసనసభ్యులు మొహమ్మద్ నసీర్, ఖాజా, అక్రమ్, ఇస్మాయిల్ బేగ్, ఆఫియా, ముక్రం హుస్సేన్, దావూద్ భాషా బఖావి, బేపారి జాకీర్ అహమద్ సీఈఓ మొహమ్మద్ అలీ వక్ఫ్ అధికారులు పాల్గొన్నారు.

## విశాఖలో కామోన్మాది ఘాతుకంపై సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

### - బాధిత యువతికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశం

**విజయవాడ, ఏప్రిల్ 2,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖపట్నంలో యువతిపై కామోన్మాది దాడిలో ఒకరు ప్రాణాలు కోల్పోవడం, మరొకరు ప్రాణాపాయ స్థితిలో ఉండటంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దాడిని అడ్డుకునే ప్రయత్నంలో నిందితుడి చేతిలో యువతి తల్లి నక్కా లక్ష్మి ప్రాణాలు కోల్పోవడం విచారకరం అన్నారు. ఈ ఘటనపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు.

తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న యువతి ఆరోగ్య పరిస్థితిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. బాధిత యువతికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు సూచించారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు.



కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడుతో రాష్ట్ర మంత్రి టి.జి భరత్

## కర్నూలు విజయవాడ మధ్య విమాన సర్వీసులు ప్రారంభించండి

### కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడును కోరిన రాష్ట్ర మంత్రి టి.జి భరత్

**విజయవాడ,ఏప్రిల్2,ప్రభాతవార్తప్రతినిధి:** కర్నూలు విజయవాడ మధ్య విమాన సర్వీసులు ప్రారంభించమని పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును రాష్ట్ర మంత్రి టి.జి భరత్ కోరారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసిన టిజి భరత్ కర్నూలు నుండి విజయవాడకు విమాన సర్వీసులు ప్రారంభించాలని పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును కోరినట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తెలిపారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి కర్నూలు విజయవాడ విమాన సౌకర్యంపై చర్చించినట్లు పేర్కొన్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నానని కేంద్ర మంత్రి తెలిపినట్లు టి.జి భరత్ చెప్పారు. త్వరలోనే దీనికి సంబంధించి అడుగులు పడే అవకాశం ఉందని చెప్పారన్నారు. కర్నూలు విజయవాడ విమాన సౌకర్యం కల్పించేందుకు కేంద్ర మంత్రి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హాబ్‌లో పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇక్కడ అన్ని రకాల పరిశ్రమలు పెట్టేందుకు అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని ఆయన తెలిపారు. విమాన సర్వీసు కూడా అందుబాటులోకి వస్తే పారిశ్రామికవేత్తల రాకపోకలకు సౌకర్యంగా ఉంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో రక్షణ రంగానికి సంబంధించిన ప్రాజెక్టుల పనులు చురుగ్గా కొనసాగించాలని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌ను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ కోరారు. ఢిల్లీలో కేంద్రమంత్రిని కలిసి ఏపీకి సంబంధించిన ప్రాజెక్టులపై ఆయన చర్చించారు. పెండింగ్ ప్రాజెక్టులు వేగవంతం చేయాలని కోరినట్లు మంత్రి తెలిపారు. రక్షణ రంగానికి సంబంధించిన ప్రాజెక్టుల ఏర్పాటు విషయంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కేంద్ర మంత్రిని కోరినట్లు తెలిపారు. పెండింగ్ ప్రాజెక్టులపై కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ సానుకూలంగా స్పందించినట్లు టి.జి భరత్ చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేస్తున్నారని ఇరువురి మధ్య చర్చ వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఎన్నో ఏళ్ల నుండి ఉన్న అనుబంధాన్ని కేంద్ర మంత్రి గుర్తుచేశారని చెప్పారు.ఇక ఏపీకి సంబంధించిన ప్రాజెక్టులపై పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటానని రాజ్ నాథ్ సింగ్ హామీ ఇచ్చినట్లు మంత్రి టి.జి భరత్ తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒకసారి అధికారులతో సమీక్షిస్తానని రాజ్ నాథ్ సింగ్ చెప్పారన్నారు.

# సంచార జాతుల అభ్యున్నతికి ప్రభుత్వం సమర్ధవంతమైన కార్యాచరణ

### - వారి అభివృద్దే సిఎం చంద్రబాబు ధ్యేయం - బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత

**విజయవాడ,ఏప్రిల్2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎంబీసీ కులాల అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు చిత్తశుద్ధితో ఉన్నారని, ఇళ్ల స్థలాలతో పాటు ఆధార్ కార్డులు, గుర్తింపు కార్డులు అందజేస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఎంబీసీలకు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చనున్నట్లు తెలిపారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ఎంబీసీ కుల సంఘాల నాయకులతో మంత్రి సవిత భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆమె ఆ కులాల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, కూటమి విజయంలో ఎంబీసీ కులాలు ముఖ్యపాత్ర పోషించాయన్నారు. సంచార జాతులను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చేయాలన్నదే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. సమావేశంలో తన దృష్టికి తీసుకొచ్చిన ప్రతి అంశాన్నీ సీఎం చంద్రబాబుకు వివరిస్తానన్నారు. ఎంబీసీ సమస్యలపై సీఎం చంద్రబాబుకు పూర్తి అవగాహన ఉందన్నారు. గత ఎన్నికల సమయంలో సంచార జాతులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామని స్పష్టంచేశారు. సంచార జాతులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తామన్నారు. ఇళ్ల స్థలాలతో పాటు ఆధార్ కార్డులు, గుర్తింపు కార్డులు మంజూరు చేస్తామన్నారు. కుల ధ్రువీకరణ పత్రాల జారీలో ఉన్న ఇబ్బందులను తొలగిస్తామన్నారు. కళాకారులకు పెన్షన్ల మంజూరు విషయమై సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. సంచార జాతుల పిల్లలకు రెసిడెన్షియల్ స్కూళ్లో అడ్మిషన్లు కల్పిస్తామన్నారు. ఆదరణ పథకంలో భాగంగా సంచార జాతులకు అవసరమైన పరికరాలు సమకూర్చుతామన్నారు. బెగ్గింగ్ నిర్మూలనే చంద్రబాబు ధ్యేయంరాష్ట్రంలో బెగ్గింగ్ అనే మాటే వినబడకూడదని సీఎం చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకున్నారని మంత్రి సవిత తెలిపారు. అందుకోసమే ఎంబీసీకి చెందిన సంచార జాతులతో స్వయం ఉపాధి పథకాల్లో భాగంగా యూనిట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటి నుంచి ఒకరిని వ్యాపారవేత్తగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. 201419 మధ్య బ్యాంకులతో సంబంధం లేకుండా 90 శాతం సబ్సిడీతో సంచార జాతులకు సీఎం చంద్రబాబునాయుడు రూ.30 వేల మేర ఆర్థిక చేయూత అందించారన్నారు. అదే మాదిరిగా ఎంబీసీలకు కూటమి ప్రభుత్వం ఆర్థిక భరోసా అందజేయనుందన్నారు. గతంలో కంటే అదనంగా ఆర్థిక సాయమందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సంచార జాతుల్లో విద్యకు ప్రాధాన్యంనిరక్షరాస్యత కారణంగానే సంచార జాతులు అభివృద్ధిని నోచుకోలేకపోతున్నాయని మంత్రి సవిత ఆవేదన వ్యక్తంచేశారు. సంచార జాతుల వారు తమ పిల్లలను విద్యకు దూరం చేయొద్దని సూచించారు. విద్యతోనే ఆర్థికంగా, సామాజికంగా గుర్తింపు లభిస్తుందన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా పిల్లలను బడులకు పంపాలని, సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి లోకేశ్ అండగా నిలుస్తారని భరోసా ఇచ్చారు. రెసిడెన్షియల్ స్కూళ్లో సంచార జాతుల పిల్లలకు



నేరుగా అడ్మిషన్లు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇదే విషయమై మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల మాదిరిగా విద్యా సంస్థల్లో రాయితీపై సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళతానన్నారు. అర్హులైన సంచార జాతుల విద్యార్థులకు విదేశీ విద్యా పథకం కింద అవకాశం కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎంబీసీ నాయకులు మాట్లాడుతూ, గత టీడీపీ ప్రభుత్వ హయాంలోనే తమకు న్యాయం జరిగిందని, మరోసారి సీఎం చంద్బ్రాబునాయుడు అధికారంలోకి రావడంతో, తమ బతుకులకు భరోసా లభించిందని ఆశాభావం వ్యక్తంచేశారు. అనంతరం మంత్రి సవితను ఎంబీసీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జున, కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## వెంకన్న సేవలో ఆకాశ్ అంబానీ

**తిరుమల,ఏప్రిల్ 2ప్రభాతవార్తప్రతినిధి:** ధనవంతుడనే హంగు ఆర్భాటం అతనిలో కనబడలేదు..పైగా ఇష్టదైవం ఏడుకొండల వేంకటేశ్వరస్వామి సన్నిధిలో ఆద్యంతం భక్తిభావంతో స్వామివారి సేవలో తరించాడు ముఖేశ్‌అంబానీ కుమారుడు ఆకాశ్ అంబానీ. బుధవారం ఉదయం అనుచరులతో కలసి తిరుమలకు చేరుకున్న ఆయన విఐపి బ్రేక్‌లో ఆలయంలోకి వెళ్ళారు. తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనందనిలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో



వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయన స్వయంగా కాలినడకన వరాహస్వామిని, పుష్కరిణిని చూశారు. సామాన్యభక్తుడుగానే గజరాజుల ఆశీర్వాదం అందుకున్నారు. ఆలయం వెలుపలకు వచ్చిన ఆకాశ్‌అంబానీని చూడటానికి ,సెల్ఫీలు తీసుకునేందుకు భక్తులు ఉత్సాహం చూపారు. అయితే అత్యంత వ్యక్తిగత భద్రత నడుమ ఆయన తిరుమల యాత్ర సాగడం విశేషం.

## శ్రీవారి భక్తులకు ఇక వాట్సాప్ సేవలు

### - అలిపిరిలో బేస్‌క్యాంప్

**తిరుమల,ఏప్రిల్ 2ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం వస్తున్న లక్షలాదిమంది భక్తులకు మరింత సులభంగా....సౌకర్యవంతంగా ఆ దేవుని దర్శనభాగ్యం కల్పించేందుకు వాట్సాప్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. దీనిపై టిటిడి అధికారులకు సిఎం చంద్రబాబునాయుడు బుధవారం సమీక్షలో పునరుద్ఘాటించడంతో ఈ సేవలు పకడ్బందీగా అమలుచేసేందుకు ఐటి విభాగం వ్యూహాత్మకంగా వ్యవహరించనుంది. కోట్లాదిమంది హిందువుల పుణ్యక్షేత్రం తిరుమల తిరుపతి



దేవస్థానంలో వసతి కల్పన, దేవుని దర్శనం, లడ్డూప్రసాదాలు, వివిధ ట్రస్టులకు విరాళాలు,భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు,భవిష్యత్తులో మరింతమంది భక్తులు వచ్చినా చేపట్టే సౌకర్యాలపై పూర్తిగా వాట్సాప్‌ద్వారానే తెలుసుకునేలా వెసలూబాటు కలగనుంది. దీనిపై సిఎం చంద్రబాబు టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి స్పష్టమైన సంకేతాలిచ్చారు. టిటిడి నుండి 15 రకాల సేవలు వాట్సాప్‌లో అందించాలని సూచించారు. వెంటనే వాట్సాప్ సేవలు అమలుకావాలని తెలిపారు. అంతేగాక ప్రతి సేవకు ఆధార్,సెల్ ఫోన్ నంబర్‌ను లింక్ చేయడం ద్వారా ఎక్కడా అక్రమాలు జరగకుండా చూడాలనేది ఆయన అభిమతం. మరోవైపు స్వచ్ఛతిరుమలలో పారిశుధ్యనిర్వహణ, పేరుకుపోయిన టన్నులకొద్దీ చెత్తను తొలగించాలని ఆదేశించారు. 80శాతం పచ్చదనం పెంపొందించాలని స్పష్టం చేశారు. సాంకేతికతను వినియోగించి భక్తులకు సేవలను మరింత చేరువచేయాలనేది సిఎం సూచనలు . దేశవిదేశాల నుండి తిరుమలకు ప్రతిరోజూ లక్షమంది వరకు భక్తులు వస్తున్నారు. నెలవారీగా 23లక్షలమంది భక్తులు శ్రీవారిని దర్శించుకుంటున్నారు. ఇలా వచ్చిన భక్తులకు తిరుమలలో 50వేలమంది వరకు మాత్రమే వసతి సౌకర్యం ఉంది. దానిపై భక్తులు చేరినా వసతి పొందలేరు. ఈ నేపథ్యంలో తిరుమలకు ప్రధాన ప్రవేశద్వారమైన తిరుపతి అలిపిరిలో 25వేలమంది భక్తులకోసం బేస్‌క్యాంప్ సౌకర్యవంతంగా వుండేలా నిర్మాణం చేపడుతున్నారు. 60అనుబంధ ఆలయాల అభివృద్ధికి మాస్టర్‌ప్లాన్ రూపొందించడం, శ్రీవారి సేవకుల విషయంలో కొత్తవారు 90 శాతం మందిలో సగంమంది పాతవారే ఉండాలని సిఎం సూచించారు.

## మత్స్యకార మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా

### - ఒక్కో కుటుంబానికి ప్రభుత్వం నుంచి రూ.5లక్షలు
### - పాడైన బోటుకు రూ.50వేలు, ఇంజన్, వలలు అందజేసిన ఎమ్మెల్యే శిరీష

**శ్రీకాకుళం (వజ్రపుకొత్తూరు), ఏప్రిల్ 2 ప్రభాతవార్త** మత్స్యకారులకు ఎల్లవేళలా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరు మండలం మంచినీళ్లపేట గ్రామానికి చెందిన ఇద్దరు మత్స్యకారులు చేపల వేటకు వెళ్లి మృత్యువాత పడగా, వారి కుటుంబాలను ఎమ్మెల్యే శిరీష బుధవారం ఓదార్చి ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.

రేఖా సంఖ్య.1982/2024/జి1/తేదీ:08.01.2025. కలెక్టర్ వారి కార్యాలయం,శ్రీకాకుళం

ఫారం–VI (ఎ)

(2013 వ సంవత్సరం 30 వ చట్టం వలన భూ సేకరణ, పునరావాసం, పునః స్థాపనలలో న్యాయ పరమైన నష్ట పరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టం లో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 19, సబ్ రూల్ (1) ననుసరించి)

ప్రాథమిక ప్రకటన

మురుగు నీటి శుద్ధి ప్లాంట్ నిర్మాణం కొరకు దిగువ సుదహరించిన షెడ్యూల్ భూములు ప్రజా ప్రయోజనమునకై అనగా శ్రీకాకుళం జిల్లా, ఆమదాలవలస మండలంలో ఆమదాలవలస గ్రామం వద్ద నిర్మించు మురుగు నీటి శుద్ధి ప్లాంట్ నిర్మాణం కొరకుఆమదాలవలస మండలంలో ఆమదాలవలస రెవిన్యూ గ్రామంలో భూమి కావలయునని జిల్లా కలెక్టర్, శ్రీకాకుళం వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావించినందున, 2013 వ సంవత్సరం 30 వ చట్టం వలన భూ సేకరణ, పునరావాసం, పునః స్థాపనలలో న్యాయపరమైన నష్ట పరిహారం పొందే హక్కు మరియు పారదర్శకత చట్టం లో సెక్షన్ 11(1) నిబంధనలను అనుసరించి ఇందుకు సంబంధించిన యావన్మందికి ఇందుమూలంగా నోటీసు జారీ చేయబడినది.

పైన పేర్కొనిన చట్టం లో సెక్షన్ -12 క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించి శ్రీ రెవెన్యూ డివిజనల్ అధికారి, శ్రీకాకుళం వారికి, వారి సిబ్బందికిమరియు పనివారలకు ఆ భూముల సేకరణకై పై సెక్షన్ క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించుటకు అధికారము ఇవ్వబడినది.

పై చట్టం లోని సెక్షన్ 11(4) ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేది నుండి కలెక్టర్/ భూ సేకరణ అధికారి వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ప్రకటనలో తెలిసిన భూమిని ఏ విధమైన అమ్మకం/కొనుగోలు (క్రయవిక్రయములు)లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియజేయడమైనది.

పై చట్టం లో సెక్షన్ 15 ననుసరించి భూ సేకరణకై ఏమైనా అభ్యంతరములు/ ఆక్షేపణలు ఉన్న యెడల సంబంధించిన వ్యక్తి/వ్యక్తులు ఈ ప్రకటనలు ప్రచురించబడిన తేది నుండి 60 (అరవై) దినముల లోగా కలెక్టర్, భూ సేకరణ అధికారి/RDO,శ్రీకాకుళం వారి ఎదుట అభ్యర్ధనలు దాఖలు చేసుకొనవచ్చును.

షెడ్యూల్

మండలం పేరు : ఆమదాలవలస గ్రామం పేరు :ఆమదాలవలస

| వ రుస సంఖ్య | సర్వే నెంబరు | భూ వివరణ | పూర్తి విస్తీర్ణం (ఎ.సెం లలో ) | సేకరించబడిన విస్తీర్ణం (ఎ.సెం లలో) | పట్టాదారు పేరు మరియు చిరునామా | సరిహద్దులు ఉత్తర | తూర్పు | దక్షిణ | పడమర | చెట్లు, నిర్మాణం, మొదలగునవి వివరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 74-18B | పుంజ | 0.70 | 0.23 | బగాన సుజాత తండ్రి కృష్ణ, అమ్మినాయుడు, వెంకటరమణ | 74-18A | 74-19, 20 | 73 | 73 | - |
| 2 | 74-19 | పుంజ | 0.14 | 0.11 | పొన్నాడ దీప W/o లేట్ రామారావు, లక్ష్మణ | 74-18A | 74-21 | 74-20 | 74-18B | - |
| 3 | 74-20 | పుంజ | 0.16 | 0.14 | పొన్నాడ దీప W/o లేట్ రామారావు, లక్ష్మణ | 74-19 | 74-21 | 73 | 74-18B | - |
| Total Ac. | | | | 0.48 | | | | | | |

సం/-స్వప్నిల్ దినకర్ పుండ్కర్
జిల్లా కలెక్టర్, శ్రీకాకుళం.

# చంద్రబాబు పి - 4 కాన్సెప్ట్ అంతా ఓ నాటకం

### - ప్రజలను ఊహాలోకంలోకి తీసుకెళ్తున్న చంద్రబాబు - 8న వైఎస్ జగన్ రాక
### - వైఎస్సార్సీఅనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, ఏప్రిల్ 2 (ప్రభాతవార్త బ్యూరో)** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు అవుతోందని, కేవలం ప్రచార ఆర్భాటానికే చంద్రబాబు పరిమితం అవుతున్నారని, చంద్రబాబు నాయుడు ప్రభుత్వం చెబుతున్న పి 4 కాన్సెప్ట్ అంతా బూటకము.. నాటకమని ,, ఇది అంతా ఎప్పటినుంచో అమల్లో ఉందని సీనియర్ నేత, వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. బుధవారం వైసీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలతో పాటు జగన్ అందించిన సంక్షేమం కంటే రెట్టింపు సంక్షేమాన్ని అందిస్తామని ఎన్నికలకు ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రచారం చేశారన్నారు. ఈ 10 నెలల్లో ఒక్క పథకాన్ని కూడా పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. గ్యాస్ సిలిండర్లు మాత్రమే అరకొరగా అందిస్తున్నారని తెలిపారు. పాత సీసాలో కొత్త సారా అన్నట్లు కొత్త కొత్త పేర్లతో ప్రజలను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. ఉగాది రోజున పీ-4 అంటూ నినాదం తీసుకొచ్చారని, ధనవంతులు పేదలను దత్తత తీసుకోవడం కొత్తేమీ కాదన్నారూ .గతంలో చంద్రబాబు అధికారంలో ఉండగా ఎమ్మెల్యేలు గ్రామాలను దత్తత తీసుకున్నారని, ఆ తర్వాత గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. రాష్ట్రంలో పేదరికం లేకుండా చేస్తానని చంద్రబాబు ప్రగల్భాలు పలుకుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. 2029 నాటికి పేదరికం లేకుండా చేస్తానని, 2047 నాటికి కుటుంబ తలసరి ఆదాయాన్ని రూ.55 లక్షలకు చేస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. చంద్రబాబు భ్రమల్లో తేలిపోతూ ప్రజలను ఊహా లోకంలో తిరిగేలా చేస్తున్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబుకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సచివాలయాల పరిధిలో ఎంత మంది పేదరికంలో ఉన్నారో ప్రకటించాలన్నారు. జగన్ ఐదేళ్లలో నొక్కిన బటన్లన్నీ తాను పింఛన్ల కోసం నొక్కిన బటన్‌తో సమానం అని చంద్రబాబు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అనంత తెలిపారు. ఐదేళ్ల పాలనలో వైఎస్ జగన్ బటన్ నొక్కితే నేరుగా రూ.2.72 లక్షల కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లోకి వెళ్లాయన్నారు. ఎక్కడా దళారులు, మధ్యవర్తులు, అవినీతికి ఆస్కారం లేకుండా పాలన సాగించారని తెలిపారు. భవిష్యత్‌లో చంద్రబాబు అందించే పథకాలను ఎలా పంపిణీ చేస్తారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 66 లక్షల 34 వేల 742 పింఛన్ దారులు ఉండేవారని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు.



విలేకరులతో మాట్లాడుతున్న వైసిపి అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి

ఈ ఏడాది ఏప్రిల్‌లో 63 లక్షల 27 వేల మందికి మాత్రమే పింఛన్ మంజూరు చేశారని తెలిపారు. అంటే 10 నెలల వ్యవధిలోనే ఏకంగా 3 లక్షలకు పైగా పింఛన్లను కోత పెట్టారన్నారు. ఒక్క అనంతపురం నగరంలో మాత్రమే వెయ్యి మందికి పైగా పింఛన్లు తొలగించారని తెలిపారు. రీసర్వే పేరుతో దివ్యాంగుల పింఛన్లలోనూ కోతలు పెడుతు న్నారన్నారు. తల్లికి వందనం పథకం కింద ప్రతి విద్యార్థికి రూ.15 వేలు ఇస్తామని చెప్పిన చంద్రబాబు తొలి ఏడాది ఈ పథకాన్ని అమలు చేయలేదని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ ఏడాది మేలో తల్లికి వందనం అందిస్తామని చెప్పడం వెనుక లబ్ధిదారుల్లో కోత పెట్టే ఆలోచన ఉందని అనుమానం వ్యక్తం చేశారు. సాధారణంగా జూన్ మాసంలో స్కూళ్లు తెరిచాక ఆ నెలాఖరుకు ఎంత మంది విద్యా ర్థులు ఉన్నారన్నారు.

## పవన్ కల్యాణ్ కేసు ప్రత్యేక కోర్టుకు పంపే అవసరం ఏముంది? - హైకోర్టు

**విజయవాడ,ఏప్రిల్2,ప్రభాతవార్తప్రతినిధి:** డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వాలంటీర్లపై వ్యాఖ్యలు చేసేనాటికి ప్రజాప్రతినిధి కాదు కదా అని పిటిషనర్లను హైకోర్టు ప్రశ్నించింది. వారాహి యాత్ర సందర్భంగా జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ మాట్లాడుతూ అప్పట్లో వాలంటీర్లు సేకరిస్తున్న సమాచారం అసాంఘిక శక్తుల చేతుల్లోకి వెళ్లడం మహిళల అపహరణలకు కారణమవుతోందని చెప్పారు. ఈ వ్యాఖ్యలపై వైఎస్సార్సీపీ సర్కార్ గత సంవత్సరం ఫిబ్రవరిలో పవన్ కల్యాణ్‌పై క్రిమినల్ కేసు దాఖలు చేసింది. ఈ విషయంలో అఫిడవిట్లు ఇచ్చిన ఐదుగురు వాలంటీర్లు తాజాగా అఫిడవిట్లు దాఖలు చేస్తూ వైఎస్సార్సీపీ నాయకులు తమ నుంచి సంతకాలు తీసుకొని కోర్టులో పిటిషన్ వేశారని తెలిపారు. ఈ క్రమంలో పవన్ కల్యాణ్‌పై ప్రాసిక్యూషన్‌ను ఉపసంహరించుకునేందుకు అనుమతించాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ గుంటూరు కోర్టులో పిటిషన్ వేశారు. దానిపై విచారణ జరిపిన అక్కడి జడ్జి గత సంవత్సరం నవంబర్ 18న ప్రాసిక్యూషన్ ఉపసంహరణకు ఉత్తర్వులు జారీ చేశారు.వాటిని సవాల్ చేస్తూ హైకోర్టులో కె.సరళ మరో ముగ్గురు క్రిమినల్ రివిజన్ కేసు దాఖలు చేశారు. దీనిపై మంగళవారం జరిగిన విచారణలో పిటిషనర్ల తరఫున న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్ వాదనలు వినిపించారు. ప్రస్తుతం పవన్ కల్యాణ్ ప్రజాప్రతినిధి కాబట్టి ప్రజాప్రతినిధులపై కేసులను విచారించే ప్రత్యేక కోర్టుకు బదిలీ చేయాలన్నారు.

## 6న శ్రీరామనవమి

**తొట్టంబేడు, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** శ్రీరామనవమి హిందూవులకు ముఖ్యమైన పండుగ. శ్రీరాముడు వసంత ఋతువులో చైత్ర శుద్ధ నవమి, గురువారం నాడు పునర్వసు నక్షత్రం కర్కాటక లగ్నంలో సరిగ్గా అభిజిత్ ముహూర్తంలో అంటే మధ్యాహ్నం 12గంటల సమయంలో త్రేతాయుగంలో జన్మించాడు. ఈరోజునే ప్రతి ఒక్కరు శ్రీరామనవమి పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. పద్నాలుగు సంవత్సరాలు అరణ్యవాసం, రావణసంహారం తర్వాత శ్రీరాముడు సీతాసమేతంగా అయోధ్యలో పట్టాభిషిక్తుడైనాడు. ఈ శుభ సంఘటన కూడా చైత్ర శుద్ధ నవమినాడే జరిగిందని ప్రజల విశ్వాసం. శ్రీ సీతారాముల కళ్యాణం కూడా ఈరోజునే జరిగింది. ఈ మహాపర్వదినాన తెలంగాణాలోని భద్రాచలంలో సీతారామ కళ్యాణ ఉత్సవాన్ని వైభవోపేతంగా జరుపుతారు. రామయణంలో అయోధ్యకు రాజైన దశరథుడికి ముగ్గురు భార్యలు. కౌసల్య, సుమిత్ర, కైకేయి. ఆయనకు ఉన్న బాధ అంతా సంతానం గురించే. సంతానం లేకపోతే రాజ్యానికి వారసులు ఉండరని. అప్పుడు వశిష్ట మహాముని దశరథమహారాజుకు పుత్రకామేష్టి యాగం చేయమని సలహాఇచ్చాడు. రుష్యశృంగ మహామునికి యజ్ఞాన్ని నిర్వహించే బాధ్యతనను అప్పజెప్పమన్నాడు. వెంటనే దశరథుడు ఆయన ఆశ్రమానికి వెళ్లి ఆయనను తన వెంట అయోధ్యకు తీసుకుని వస్తాడు. ఆ యజ్ఞానికి తృప్తి చెందిన అగ్ని దేవుడు పాయసంతో నిండిన ఓపాత్రను దశరథుడికి ఇచ్చి భార్యలకు ఇవ్వమన్నాడు. దశరథుడు అందులో సగభాగం మొదటిభార్య కౌసల్యకూ, రెండోసగ భాగం చిన్నభార్యయైన కైకేయికి ఇచ్చాడు. వారిద్దరూ వారి వాటాల్లో సగం మిగిల్చి రెండో భార్యయైన సుమిత్రకు ఇచ్చాడు. కొద్దికాలానికే వారు ముగ్గురూ సంతాన భాగ్యానికి నోచుకున్నారు. చైత్రమాసం తొమ్మిదవరోజైన నవమినాడు, మధ్యాహ్నం కౌసల్య శ్రీరామునికి జన్మనిచ్చింది. అలాగే కైకేయి భరతునికి, సుమిత్ర లక్ష్మణ శతృఘ్నులకు జన్మనిచ్చారు. శ్రీరాముడు ధర్మ సంస్థాపనార్థం అవతరించిన మహావిష్ణువు యొక్క ఏడవ అవతారం. రావణున్ని అంతమొందించడానికి అవతరించిన వాడు శ్రీరాముడు.

వార్త

జీవితంలో ప్రతి నిముషాన్ని వ్యర్థం చేయక ఉపయోగించుకో. లేకుంటే నీవు వృథా చేసినట్టి కాలం భవిష్యత్తులో నీ అదృష్టాన్ని తారుమారు చేయగలదు.

-నెపోలియన్

# ఎండ ప్రచండం

దేశంలో ఎక్కడ చూసినా సాధారణ స్థాయి కన్నా అధికంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదై ఎండలు ప్రచండరూపం దాలుస్తున్నాయి. ఏప్రిల్ నెల మొదలు జూన్ నెలాఖరు వరకూ దాదాపు మూడు నెలలపాటు ఎండ వేడిమి ఎక్కువ ఉండే అవకాశం ఉంటుందని వాతావరణశాఖ ముందే హెచ్చరించింది. ఏప్రిల్ నుంచి ఉత్తర, ఈశాన్య భారతదేశంలోనే కాకసెంట్రల్ ఇండియా వాయవ్య భారతదేశంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని కేంద్ర వాతా వరణశాఖ చీఫ్ మృత్యుంజయ మహాపాత్ర హెచ్చరిస్తున్నారు. సాధారణంగా భారతదేశంలో వేసవి సీజన్‌లో నాలుగు నుంచి ఏడువరకు హీట్‌వేవ్ డేస్ నమోదవడం సామాన్యం. వాయవ్య ప్రాంతంలోనూ హీట్ వేవ్ అధిక స్థాయిలో ఉండబోతోంది. ప్రధానంగా తెలుగురాష్ట్రాలో ఎండల పరిస్థితి గతంలో ఎన్నడూ లేనట్టుగా తయారైంది. తేమశాతంలో మార్పులు కారణంగా జనం కొలిమిలో ఉన్నట్లుగా ఉంటుంది. రాజస్థాన్, గుజరాత్, హర్యానా, పంజాబ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ తెలంగాణలలో కూడా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. ఇలాంటి వాతావరణ పరిస్థితులు కారణంగా విద్యుత్ వినియోగం పెరిగే అవకాశం ఉంది. గత యేడాది మే 30వ తేదీన దేశవ్యాప్తంగా 250 గిగావాట్ల విద్యుత్ వినియోగం జరిగినట్లు కేంద్ర విద్యుత్‌శాఖ నమోదు వివరాలు చూస్తే తెలుస్తుంది. ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ఈ యేడాది ఇంత వరకు 10 గిగావాట్ విద్యుత్ వినియోగం సూచిస్తోంది. ఇప్పటికే గత రెండునెలల ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే ఎండలు వడగాల్పులకు దేశంలో అనేక ప్రాంతాలు అట్టుడికిపోతున్నాయి. రానున్న మూడునెలల్లో ఎండ తీవ్రత గతాన్నిమించి ఉంటాయని భారత వాతావరణశాఖ హెచ్చరిస్తోందంటేనే జనంలో గుబులు బయలుదేరింది. ఏప్రిల్ నుంచి జూన్ వరకూ పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణానికి మించి నమోదుకానున్నాయి. ఈ మూడు నెలల వేసవి సీజన్ బులెటిన్‌ను సోమవారం నాడు వాతావరణశాఖ విడుదల చేసింది. దక్షిణాది రాష్ట్రాలలో వడగాల్పులు ప్రభావంఎక్కువగా ఉంటుంది. ఉత్తరాదికన్నా దక్షిణాదిలో సగటు కంటే ఎక్కువ వడగాల్పులు వీచే అవకాశ ముంటుంది. ఈ యేడాది మూడు నెలల సీజన్‌లో ఐదు నుంచి ఎనిమిది రోజులు గాడ్పులు వీస్తాయని వాతా వరణశాఖ హెచ్చరిక. ఏప్రిల్ నెలలో దేశంలో 39.2మి.మీ వర్షపాతం నమోదు కావాలి. కానీ గడచిన రెండునెలల కాలంలో దేశంలోని అనేక ప్రాం తాలలో వర్షపు చినుకుపడలేదు. దాంతో నేల పొడిగా మారింది. ఆ కారణం చేతనే ఎండలు, వడగాల్పులు పెరిగాయని వాతావరణ నిపుణులు అంచనా లిస్తున్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితులను బట్టి హీట్ వేవ్ కోర్ జూన్‌లో 10, అంతకంటే ఎక్కువ రోజులు వడగాల్పులు వీచే అవకాశం ఉంది. మార్చిలోనే చాలా చోట్ల40 డిగ్రీలు దాటి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రానున్న మూడు నెలల కాలంలో 45డిగ్రీల దాకా, అక్కడక్కడ మరింత ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. ఆ రోజుల్లో ఎండలు వడగాల్పుల ప్రభావం నుంచి తట్టుకునేలా కేంద్ర, రాష్ట్రవిప త్తుల నిర్వహణ సంస్థలు వేసవి ఉపశ మన ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని తాజా బులెటిన్‌లో కోరింది. వృద్ధులు, చిన్నపిల్లల విషయంలో బాలింతలు, ఆరోగ్యపర సమస్యలను ఎదుర్కొనే వారు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ఎప్పటికప్పుడు వడగాల్పుల సమాచారాన్ని అందించడం, నగర ప్రాంతాల్లో అర్బన్ హీట్ ఐలండ్స్‌ను గుర్తించి చలవ కేంద్రాలను ఏర్పాటు చేయమని వాతావరణశాఖ ఆయా ప్రభుత్వాలకు సూచించింది. ఐఎండి హెచ్చరికల నేపథ్యంలో వేసవిలో పాటించాల్సిన జాగ్రత్తలను రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ విస్తృతస్థాయిలో ప్రచారానికిదింపుతోంది. గత వారం, పది రోజులుగా తెలుగు రాష్ట్రాలలో గాలిలో తేమ శాతంపడిపోయి, తీవ్రవేడిమితో జనం ఆపసోపాలు పడుతున్నారు. తేమశాతం పెరగడానికి కారణం భూతాపమేనని, చెట్ల సంఖ్య తగ్గిపోవడం, కాలుష్యం బాగా పెరిగిపో వడం నీటివనరులు ఎండిపోవడమే దీనికంతకూ ప్రధాన కారణంగా శాస్త్రజ్ఞుల విశ్లేషణ. మొన్నోరోజున ఆదిలాబాద్ పగటిపూట ఉష్ణోగ్రత 41.8 డిగ్రీలుగా నమోదయింది. సాధారణం కన్నా 2.9డిగ్రీల సెల్సియస్ పెరిగింది. మరి కొంతమేరకు ఎండలు, వడగాల్పుల సమయంలో బయట ప్రాంతాల్లో ప్రత్యేక పనులున్నా వాటిని వాయిదా వేసు కుని వీలైనంతవరకు ఇంట్లోనే కాలక్షేపం చేయాలని వారి ప్రధాన సూచనగా ఉంది. వేడి నుంచి ఉపశమనం కలిగించే ఫ్యాన్లు, కూలర్లు, ఎసిలు వాడుకోవడం అవసరం ఉంది. దాహం ఉన్నా లేకున్నా మంచినీరు బాగా తాగాలని, రాత్రివేళ చన్నీటితోనే స్నానం చేయాలి. ఉప్పు కలి పిన మజ్జిగ, గ్లూకోజ్, ఓఆర్ఎస్ ద్రావణాలను తరుచు సేవించాలి. కళ్లద్దాలు పెట్టుకోవడం శ్రేష్ఠం. ఎండలో ఒకవేళ బయటకు వెళ్లాల్సివస్తే చాలా జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుంది. ఇలాంటి సూచనలతో కూడిన కరపత్రా లను పబ్లిక్ కేంద్రాలలో ఉంచడమే కాకుండా వైద్యసేవల్ని అందుబాటులో ఉంచాలి. ఇలాంటి సూచనలతోపాటు వైద్యసేవా కేంద్రాలను సిద్ధం చేయాల్సి ఉంది. రాష్ట్రాల వారీ వర్షపాతం గతంలోని సాధారణం కన్నా తక్కువఉంటుంది. కనుక నీటిఎద్దడి ఏర్పడే అవకాశాలు కూడాఉన్నాయి. నీటి వనరుల నిర్వహణలో ఏమాత్రం లోపంఉన్నా వేసవివ్యాధుల తీవ్రత ఉంటుంది. వీటన్నిటి నుంచి ప్రజల్ని కాపాడేందుకు యుద్ధప్రాతిపదిక మీదచర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలు చేపట్టాలి.

మన వైఖరి సవరించుకోవడం ద్వారా జీవితాన్ని మెరుగుపర్చుకోవచ్చు.



స్వామి వివేకానంద

మాట్లాడిన మాట, వదిలిన బాణం, జరిగిన కాలం, వదులుకున్న అవకాశం ఈ నాలుగు వెనక్కిరావు.



ప్లినీ

# ప్రజావాక్కు



## పాలకులు వాస్తవాన్ని గుర్తిస్తారా?

అన్ని ఫ్రీఫ్రీ అంటూ ఓట్లకోసం జనాన్ని ఆకట్టుకుంటున్నారు. ఉద్యోగులకు జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితికి తెలుగు రాష్ట్రాలను తెచ్చారు. అప్పులుఅనేవి ఫ్రీగా రావనే వాస్తవాన్ని పాలకులు గుర్తించాలి. ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి మరీఅప్పులు తీసుకొస్తున్నారు. పరిధికి మించి అప్పులు చేస్తే అప్పులు కూడా పుట్టని స్థితికి వస్తారు. ఆయా రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిని చూసి అప్పులు చేసే విధానం రావాలి. ప్రజలకు ఉపయోగపడే ప్రాజెక్టులపై పాలకులు దృష్టిపెట్టాలి. భావితరాలగురించి ఆలోచించాలి. విద్య, వైద్యం తప్ప మరేదీ ఫ్రీగా ఇవ్వకూడదు. మన భవిష్యత్తుకు మనమే ఓటు వేస్తున్నామనే విషయాన్ని ప్రజలు గమనించాలని ఈ మధ్యనే విజయవాడలో నిర్వహించిన ఒక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఉపరాష్ట్రపతి యం.వెంకయ్యనాయుడుగారు అన్న ఈ మాటలు ఎంతో స్ఫూర్తినిచ్చి ఆలోచింపజేసే విధంగా ఉన్నాయి. ఇప్పటికైనా పాలకులుఈవాస్తవాన్ని గుర్తించాలి.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

## పాఠ్యాంశాల బోధనలో వ్యత్యాసం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్న విద్యార్థుల సంఖ్య 49శాతం ఉండగా ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలలో చేరుతున్న విద్యార్థులసంఖ్య 51శాతం ఉండడం ప్రమాదసూచిక. విద్య, వైద్యం, విద్యుత్తురోడ్డు, రవాణా, త్రాగునీరు నిర్వహించడం ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాల బాధ్యత. నిజానికి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడానికి గల కారణం గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు నివసించడానికి ఇష్టపడకపోవడం. రెండవ కారణం ప్రైవేటు పాఠశాలల్లో కళాశాలలో పాఠ్యాంశాలకు ప్రభుత్వ పాఠశాలల్లో కళాశాలలోపాఠ్యాంశాలకు చాలా బేధం ఉన్నది.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

## వ్యాయామంతో ఆరోగ్యం

ఆహారమే నిజమైన ఔషధం అని వైద్య శాస్త్ర పితామహుడు హిపోక్రేట్స్ చెప్పారు. వైద్యులు ఈ విషయాన్ని చెప్పకుండా రోగాలకు మందులురాస్తూ ప్రజలను మోసం చేస్తున్నారు. మంచి ఆహారం తీసుకోవడం, వ్యాయామం చేయడం, విశ్రాంతి తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చని ప్రజలు గుర్తించాలి.

-పుట్లూరి రాంనర్సింహా రెడ్డి, నల్లగొండ జిల్లా

## బ్లడ్ బ్యాంకులను ఏర్పాటు చేయాలి

కార్పొరేట్ హాస్పిటల్స్‌లో అత్యవసర వైద్యం కోసం చేరిన రోగులకు ఆపరేషన్ పడినప్పుడు ఫలానా గ్రూప్‌కు సంబంధించిన బ్లడ్ తీసుకురమ్మని రోగులవెంట వచ్చినవారిని తొందరచేస్తారు. ఏదో ప్రాంతం నుంచి హైదరాబాద్ వచ్చిన వారు లేదా ఇక్కడే నివసిస్తున్న వారు అర్జెంటుగా ఎక్కడికి వెళ్ళి తేవాలి. లేదా అదే బ్లడ్ గ్రూప్ ఉన్న మనుషులను సిద్ధం చేసిపెట్టుకోవాలి. అడిగినంత డబ్బు కట్టినప్పుడు అన్నీ అక్కడే సమకూర్చాలి. అంతేకాని రోగుల బంధువులో, మిత్రులో, లేదా తెలిసిన వారో ఎక్కడికో ఉరుకుల పరుగుల మీద వెళ్లి తీసుకురావడం మిక్కిలి శ్రమతో కూడిన పని. అందుచేత ప్రతీ కార్పొరేట్ హాస్పిటల్ లోనూ బ్లడ్‌బ్యాంకులను ఏర్పాటు చేయాలి. రోగులను ఇబ్బంది పాలు చేయడం సమ్మతం కాదు. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ఏర్పాటుకుహాస్పిటల్స్ మేనేజ్‌మెంటువారికి ఆదేశపూర్వక సలహా ఇవ్వాలి. కేంద్రప్రభుత్వం కూడా ఈవిషయంలోశ్రద్ధ వహించాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## బంగ్లా, భారత్ మధ్య సయోధ్య

బంగ్లా మధ్యంతర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ యూనిస్ ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నిక అయినవాడు కాదు అని గుర్తుంచుకోవాలి. ఆయన భారత్ నన్ను పట్టించుకోవడం లేదు అని చైనా పర్యటనలో వాపోవడం విడ్డురం. పైగా చైనా కి వెళ్లి భారత ఈశాన్య ప్రాంతానికి సముద్ర తీరం లేదని కావున చైనా ఈ అవకాశాన్ని వినియోగించుకొని ముందుకు వెళ్లాలి. ఇలాంటి వంకర మాటలు మాట్లాడి తనపాడుబుద్ధిని బయట పెట్టుకున్నాడు. కాని భారత్‌తో ఉన్న జల సంబంధాన్ని, సాంస్కృతిక సంబంధాన్ని యూనిస్ మరిచిపోతున్నాడు. ఒకవేళ గంగా నది జలాలు ఆపేసిన లేదా కుషియారా నది జలలపైన భారత్ ఆపీతే ఆ దేశానికి గుండెకాయ వంటి రహీంపూర్ కాలువ ఎండిపోతుందని, వ్యవసాయరంగం కుదేలు అవుతుందని యూనిస్ మరిచిపోతున్నాడు.

-భారత అవినాష్, జనగామ

## కల్తీని అరికట్టాలి

ఆహారభద్రతా నిబంధనలను పాటించని కల్తీరాయుళ్లను చైనా, బంగ్లాదేశ్‌లు మరణశిక్ష విధిస్తున్నాయి. స్పెయిన్, ఫ్రాన్స్, బ్రెజిల్, అమెరికా వంటివి నిరంతర తనిఖీలతో జనారోగ్య పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాయి. వారి స్ఫూర్తితో దేశీయంగానూ కల్తీరాయుళ్లపై ఉక్కుపాదం మోపి కల్తీని అరికట్టాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# నైపుణ్య విద్యకు ప్రాధాన్యత పెరగాలి

**భాష, సంస్కృతి వివిధ నేపథ్యాల వలన అభ్యసనలో వెనుకబడిన విద్యార్థుల సమస్యలను పరిష్కరించి వారినివయసు, తరగతి వారీ విద్యాసామర్థ్యాలు గడించేలా పాఠశాల యాజమాన్యాలు వ్యూహరచన చేసుకోవడం, ప్రాథమిక పాఠశాలల్లో బహుళ తరగతి, పిల్లల ఉపాధ్యాయుల నిష్పత్తి సమపాళ్లలో సమకూర్చుకోవడం, పిల్లల హాజరు తగ్గుదల, విద్యార్థుల సామర్థ్యాలను బేరీజు వేయకుండా సిలబస్ ఆధారిత బోధనవైపే దృష్టిపెట్టడం, సాంప్రదాయ బోధనా విధానాలకు స్వస్తిపలికి అనుభవాత్మక స్టెమ్ ఆధారిత విద్యద్వారా టీచింగ్ లెర్నింగ్ ప్రక్రియ లో పిల్లల భాగస్వామ్యాన్ని బలపరచడం ప్రధానాంశాలుగా గుర్తించినప్పుడే నూతన విద్యావిధాన స్ఫూర్తిని కాపాడగలం. నాణ్యమైన విద్యకు నగిషీ పెట్టగలం. తద్వారా ఉన్నత విద్యాస్థాయిలో అనగా 9,10 తరగతుల్లో ఎదురవుతున్న 12.6 శాతం డ్రాప్ అవుట్‌ని తగ్గించగలం.**



మల్లాడి శ్రీనగేష్

నూతన విద్యా విధానం 2020 దేశ విద్యావ్యవస్థలో ఓ విప్లవాత్మక మార్పును తీసుకురావాలని తద్వారా విద్యార్థుల పూర్తిస్థాయి ప్రతిభా పాటవాలను వెలికి తీసి సంపూర్ణమూర్తిమత్వంతో వికసించేలా తీర్చిదిద్దాలని, బహుళరంగ, పరిశోధనాత్మక విద్యా ప్రాధ్యానతను పెంపొందించాలనేది నూతన విద్యా విధాన ప్రధాన భూమికగా చెప్పవచ్చు. 34 సంవత్సరాల తర్వాత అనగా 1986 విద్యావిధాన రూపకల్పనను స్ఫూర్తిగా పరిగణించి 21వశతాబ్దపు నైపుణ్యాల పరిగణలోనికి తీసుకొని ఓ విప్లవాత్మక విద్యావిధానాన్ని రూపొందించి భారతదేశంలో ప్రతి ఒక్కరికి ఆర్థిక, సామజిక, వర్గ, మత, కుల లింగ లేదా దైవాంగులనే వివక్ష లేకుండా అందరికీ పరిపూర్ణమైన సమగ్రాభివృద్ధి దిశగా అనుభవాత్మక వృత్తిపరమైన విద్యా లక్ష్యాలను కూడా అనుసంధానం చేయడం ప్రధాన ఉద్దేశ్యం. ఈ దిశగా దేశ యువతను సత్ప్రయోజకులుగా తీర్చిదిద్దడానికి తద్వారా దేశప్రగతిని ఇనుమడింప చేయడానికి నూతన విద్యావిధానం 2020 రూపొందిందని నిపుణులు వక్కాణిస్తూనే వున్నారు. సాంకేతిక పోటీ ప్రపంచంలో యువత చేపట్టాల్సిన ఉద్యోగ వ్యాపారరంగాల నిడివిని అధ్యయనం చేసి తదనుగుణమైన విద్య వృత్తిపరమైన నైపుణ్యాల కల్పనలను పరిగణనలోనికి తీసుకొని విద్యార్థి దశ నుండి ఆయా కీలకాంశాలను కరికులంతో అనుసంధానం చేసి పాఠశాల ఉన్నత విద్యాస్థాయి ప్రమాణాలను మెరుగుపరచడం తద్వారా చదువును మరింత నిర్మాణాత్మకమైన దిశలో కొనసాగించడానికి నూతన విద్యావిధానం ఓ సమగ్ర రీతిన విద్యాప్రణాళికలు రచించేలా పూర్తివెసులు బాటు కల్పించింది. ఈ దిశగా విద్యార్థులను ప్రాథమిక ఉన్నత విద్యలో తీర్చిదిద్దినట్లయితే భవిష్యత్తరాల్లో కొత్త తరాల ఉద్యోగరంగాల్లో ప్రతివిద్యార్థి రాణించడానికి వెసులుబాటు కల్పించడం ఈవిద్యా విధాన ప్రధాన భూమికగా అవగతమోతోంది. అనగా 1964లో కొఠారి కమిషన్, 1952 సెకండరీ ఎడ్యుకేషన్ కమిషన్ , 1986, 2019 విద్యావిధాన ప్రతిపాదనలు నేషనల్ కౌన్సిల్ ఫర్ ఒకేషనల్ ట్రైనింగ్ సర్వీస్ సిఫార్సులు కూడా ఈ నూతన విద్యావిధాన రూపకల్పనలో పరిగణనలోనికి తీసుకున్నట్టు అవగతమోతోంది. దీనికితోడు నైపుణ్యాధారిత విద్యను ప్రోత్సహించడం తద్వారా విద్యాహక్కు చట్టం 2009లో పొందుపరచిన బడుగుబలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందుబాటులోనికి తీసుకురావడానికి మౌలిక వసతుల కల్పన, ఉపాధ్యాయుల వృత్తినైపుణ్యాల పెంపు కులవర్గ భాష, ప్రాంత, లింగ వివక్షలేని సమ్మిళిత అందరికీ సమాన విద్యను అందించడం అనే ప్రాథమిక సూత్రాన్ని దృష్టిలో ఉంచుకొని చదువుకే తొలితరమైన కుటుంబ విద్యార్థులకు పటిష్టమైన పునాది ఏర్పరచడానికి పూర్వప్రాథమిక విద్యను అందించడం, కరికులంలో స్థానికతను జోడించడం వంటి మూలసూత్రాలునూ తన విద్యావిధానానికి వెన్నెముకలుగా చెప్పవచ్చు. ఈ విద్యా విధానం విద్యార్థులను సాధికారత దిశగా ప్రోత్సహించడమేకాక విద్యాహక్కు చట్టాన్ని పూర్వ ప్రాథమిక విద్యా స్థాయి వయసును కూడా జోడించి 318 వయసువరకు ప్రతిపాదించి సుస్థిర అభివృద్ధి లక్ష్యం 4ప్రకారం 2030 సంవత్సరాంతానికి నిర్దేశించబడిన నాణ్యమైన విద్యాలక్ష్యాల సాధనలో మనదేశం పాత్రను కూడా ఒక ప్రధాన అజెండాగా రూపొందించిందని నిపుణులు చెబుతున్నారు. ఎందుకనగా ప్రతివిద్యార్థి ఈవిద్యావిధాన అమలుతో ఆధునిక ప్రపంచంలో ప్రామాణికాలుగా పరిగణించబడ్డ 21వశతాబ్దపు నైపుణ్యాలను పుణికి పుచ్చుకొనేలా విద్యావ్యవస్థను బలపరచాలనేదే మూలసూత్రంగా, ఉపాధ్యాయులను ప్రాతిపదికన నిరంతర శిక్షణా కార్యక్రమాల ద్వారా వారి వృత్తి



నైపుణ్యాలను పెంపొందించడం, కరికులంలో స్థానికతను జోడించడం, పుస్తకాంశాలే కాకుండా జీవననైపుణ్యాల ఒరవడిని కూడా పాఠశాల విద్య నుండి అభ్యసనా ప్రక్రియలో జోడించడం వంటి కీలకాంశాలు విద్యార్థుల్లో కిశోర దశకు చేరుకున్న యువతీయువకులకు వారిభవిష్యత్తు నిర్మాణంలో అనుసరించాల్సిన మార్గదర్శకాలను కూడాజోడించడం ఒక ప్రధాన భూమికయని చెప్పవచ్చు. గిరిజన, వెనుకబడిన ప్రాంతాలలో స్పెషల్ ఎడ్యుకేషన్ జోన్లఏర్పాటు ద్వారా పాఠశాల విద్యలో అడుగిడిన మొదటి జనరేషన్ కుటుంబాలకు పూర్వ ప్రాథమిక విద్యతోబాటు ఉన్నతవిద్యను ప్రోత్సహించడానికి కూడాప్రాధాన్యతను అందించింది. ఈలక్ష్యాల దిశగా ప్రస్తుతమున్న పరిస్థితులను విశ్లేషించి సంస్కరణ దిశగా అడుగులు వేయడం, ఈ విధాన అమలుకు చేపట్టిన కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేసే యంత్రాంగాలను ఏర్పరచడం, పూర్తి నిబద్ధతతో పాఠశాల విద్యకు క్రొత్తరూపును తీసుకురావడం అనేదీ మనందరికి ముందున్న సవాలు. ఈవిధానం విద్యార్థిజ్ఞానాన్ని పెంచడానికే కాకుండా సంపూర్ణ మూర్తిమత్వాన్ని సాధించడానికి ఉపకరించే 21వశతాబ్దపు నైపుణ్యాలను అనగా క్లిష్టమైన ఆలోచన, విశ్లేషణ , అనుభవాత్మక విద్య, సృజనాత్మకత, కమ్యూనికేషన్ వంటి విషయాలను ప్రత్యేకంగా యోచించి విద్యావిధాన రూపకల్పన దాని స్వరూప స్వభావాన్ని ఆమోదించడం జరిగింది. అంతేకాక విద్యార్థి తన మాతృభాషలో చదువుకొనే వెసులుబాటు కల్గించడం అంటే విద్యార్థి ప్రాథమిక ఉన్నత విద్య వరకు తాను మాతృభాషలో చదుకొనే అవకాశం ఏర్పరచింది. తద్వారా మాతృభాషలో చదువుకొనే వెసులుబాటు కల్పించడంవలన చదువుతో బాటు మనోబలాన్ని అందించడానికి చక్కటి వెసులుబాటు కల్గిస్తుంది. త్రిభాషా సూత్రం కొన్ని రాష్ట్రాల్లో వ్యతిరేకత కనబరచినా విద్యార్థులు మాతృభాషలో చదువుకున్నా స్థానికేతర భాషల్లో కూడాప్రావీణ్యం, ప్రవేశం సాధిస్తే మరిన్ని అవకాశాలు అందిపుచ్చుకోవడంలో అదనపు అర్హతగా కూడా భావించవచ్చుయనేది కూడా ఓప్రత్యేక అంశంగా చూడవచ్చు. ఈ విద్యావిధానం నిజమైన స్ఫూర్తితో రూపుదాలిస్తే దేశంలో పిల్లలు ఎదుర్కొంటున్న అభ్యసనా సామర్థ్యాల సవాళ్లకు ఒక సమాధానమేకాక ఉన్నత విద్యలో విద్యార్థులు సులభంగా తాము అనుకున్న విద్యా లక్ష్యాలను సాధించడానికి తద్వారా దేశం సమ్మిళిత విద్యాచక్రంలో వివిధ నేపథ్యాల నుండి పాఠశాలకు వచ్చేవిద్యార్థులకు అందరికీ నాణ్యమైన సమాన విద్యా సామర్థ్యాలు సమకూర్చడానికి సానుకూలత ఏర్పడుతుంది. దీనికితోడు విద్యార్థికి పటిష్టమైన పునాది ఏర్పరచడానికి ప్రాథమికస్థాయిలో ఫౌండేషనల్లిటరసీ అండ్ న్యూమరసీ కార్యక్రమాన్ని బలోపేతం చేయడంద్వారా ప్రాథమిక పాఠశాలల్లో 2026-27వ సంవత్సరానికి విద్యార్థి మూడవ తరగతికి చేరే నాటికీ అవగాహనతో చదవడం, రాయడం గణిత సామర్థ్యాలు సాధించడం తద్వారా ఎలిమెంటరీస్థాయికి విద్యార్థి చేరే నాటికి ప్రతివిద్యార్థీ తమ తరగతిస్థాయి విద్యాసామర్థ్యాలు సాధించడం, తదనుగుణంగా ఉపాధ్యాయులను అన్నిస్థాయిల్లోనూ తగిన నైపుణ్యాలతో సంసిద్ధం చేయడం వంటి కీలకాంశాలు సమ్మిళిత విద్యా లక్ష్యసాధనలో నూతన విద్యావిధాన ప్రధాన భూమికయని చెప్పవచ్చు. ఈప్రక్రియలో పాఠశాలలు తమపాఠశాలకు వచ్చే ప్రతివిద్యార్థి నేపథ్యాన్ని, పరిగణలోకితీసుకోవడం, అనువైన బోధనా వ్యూహాలను రచించుకోవడం, తరగతిని చైల్డ్‌ఫ్రెండ్లీ తరహాగా తీర్చిదిద్దడం, భారంలేని విద్యను అందించడం ద్వారా జాతీయ విద్యాచట్రం (నేషనల్ కరికులం ఫ్రేంవర్క్) ప్రధాన సూత్రాన్ని కూడా బోధనా విధానంలో తు.చ తప్పక పాటించడం కూడా నూతన విద్యావిధాన ప్రధాన లక్ష్యంగా చెప్పవచ్చు. మరోకవైపు, భాష, సంస్కృతి వివిధ నేపథ్యాల వలన అభ్యసనలో వెనుకబడిన విద్యార్థుల సమస్యలను పరిష్క రించి వారినివయసు, తరగతి వారీ విద్యా సామర్థ్యాలు గడించేలా పాఠశాల యాజమాన్యాలు వ్యూహరచన చేసుకోవడం, ప్రాథమికపాఠశాలల్లో బహు ళతరగతి, పిల్లల ఉపాధ్యాయుల నిష్పత్తి సమపాళ్లలో సమకూర్చుకోవడం, పిల్లల హాజరు తగ్గుదల, విద్యార్థుల సామర్థ్యాలను బేరీజు వేయకుండా సిలబస్ ఆధారిత బోధనవైపే దృష్టిపెట్టడం, సాంప్రదాయ బోధనా విధానాలకు స్వస్తిపలికి అనుభవాత్మక స్టెమ్ ఆధారిత విద్యద్వారా టీచింగ్ లెర్నింగ్ ప్రక్రియలో పిల్లల భాగస్వామ్యాన్ని బలపరచడం ప్రధానాంశాలుగా గుర్తించినప్పుడే నూతన విద్యా విధాన స్ఫూర్తిని కాపాడగలం. నాణ్యమైన విద్యకు నగిషీ పెట్టగలం. తద్వారా ఉన్నత విద్యాస్థాయిలో అనగా 9,10 తరగతుల్లో ఎదురవుతున్న 12.6 శాతం డ్రాప్‌అవుట్‌ని తగ్గించగలం. •

# అంధత్వ నివారణకు చర్యలు చేపట్టాలి

రామ కిష్టయ్య సంగన భట్ల

భారత దేశంలో ఏటా ఏప్రిల్ 1 నుండి 7వ తేదీ వరకు నిర్వహించబడే అంధత్వ నివారణ వారోత్సవాలు, దేశ ప్రజలందరి దృష్టిని ఒక ముఖ్యమైన ప్రజారోగ్య సమస్య వైపు మరల్చే ప్రయత్నం. అంధత్వం తీవ్రతను, దాని నివారణకు గల మార్గాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ వారోత్సవాల ప్రధాన ఉద్దేశం. ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ ది ప్రివెన్షన్ ఆఫ్ బ్లైండ్నెస్, నేషనల్ సొసైటీ ఫర్ ది ప్రివెన్షన్ ఆఫ్ బ్లైండ్‌నెస్, వంటి అంతర్జాతీయ జాతీయ సంస్థలు ఈ కార్యక్రమాలను సమన్వయ పరుస్తూ, అంధత్వరహిత సమాజంకోసం కృషి చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా చూస్తే దాదాపు 2.2 బిలియన్ మంది ప్రజలు ఏదో ఒకరూపంలో కంటి సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. వీరిలో చాలా మందికిసరైన సమయంలో చికిత్స అందిస్తే నయం చేయగల సమస్యలే ఉండటం గమనార్హం. కానీ, సరైన అవగాహన లేకపోవడం, వైద్య సదుపాయాలు అందుబాటులో లేకపోవడం వంటి కారణాల వల్ల ఈసమస్యలు ముదిరి అంధత్వానికి దారితీస్తున్నాయి. భారతదేశంలో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. దాదాపు 43 మిలియన్ మంది దృష్టిలోపంతో బాధపడుతుండగా, వీరిలో 90శాతం మందికి నివారించదగిన సమస్యలే ఉండటం విచారకరం. అంధత్వ నివారణ వారోత్సవాలు కేవలం ఒక లాంఛనప్రాయ కార్యక్రమం కాదు. ప్రజల్లో కంటి ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెంచడానికి ఒక గొప్ప అవకాశం. సకాలంలో కంటి పరీక్షలు చేయించుకోవడం ప్రాముఖ్యతను, కళ్లను సురక్షితంగా ఉంచుకోవాల్సిన అలవాట్లను ఈవారం సందర్భంగా విస్తృతంగా ప్రచారం చేస్తారు. దేశవ్యాప్తంగా ఉచిత కంటి పరీక్షల శిబిరాలు ఏర్పాటు




చేయడం, కంటి ఆరోగ్యంపై అవగాహన సదస్సులు నిర్వహించడం, ప్రజల్లో చైతన్యం నింపే ర్యాలీలు చేపట్టడం వంటి కార్యక్రమాలు జరుగుతాయి. అంతేకాకుండా, ప్రజారోగ్య ప్రదర్శనల ద్వారా అంధత్వ నివారణ చికిత్సా పద్ధతులను, అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞాన పరిష్కారాలను పరిచయం చేస్తారు. ఈ కార్యక్రమాలలో ప్రభుత్వ సంస్థలతోపాటు ఇతర స్వచ్ఛంద సంస్థలు కూడా భాగస్వామ్యం వహిస్తాయి. భారత ప్రభుత్వం 1976లోనే జాతీయ అంధత్వ నియంత్రణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రస్తుతం ఇది 100శాతం కేంద్ర ప్రభుత్వ నిధులతో కొనసాగుతున్న ఒక ముఖ్యమైన పథకం. ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం 2025 నాటికి దేశంలో అంధత్వం ప్రాబల్యాన్ని 0.3శాతానికి తగ్గించడం. దీనికోసం ప్రభుత్వం వివిధ రకాల చర్యలు తీసుకుంటోంది. కంటి శస్త్రచికిత్సలు అందుబాటులోకి తేవడం, కంటి వైద్య నిపుణులను తయారు చేయడం, ప్రజల్లో అవగాహన పెంచడం వంటి కార్యక్రమాలు ఈ పథకంకింద కొనసాగుతున్నాయి. అంధత్వనివారణ వారోత్సవాలు మనందరికీ ఒక ముఖ్యమైన సందేశాన్ని ఇస్తున్నాయి. కంటి ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించకుండా, చిన్నసమస్య వచ్చినప్పుడే వైద్యులను సంప్రదించడం చాలాఅవసరం. ప్రతిఒక్కరూ క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా అంధత్వాన్ని నివారించవచ్చు. ఈవారోత్సవాలు కంటి ఆరోగ్యంపై అవగాహన పెంచడంలోనూ, ప్రతిఒక్కరికీ స్పష్టమైన చూపును అందించాలనే లక్ష్యాన్ని చేరుకోవడంలోనూ ఒక కీలకమైన పాత్ర పోషిస్తాయి. రేపటి తరం అంధత్వ రహిత భారతదేశంలో జీవించేలా మనవంతు కృషిచేద్దాం. కంటిసమస్యలను ముందుగానే గుర్తించి, సరైన నివారణ చర్యలు తీసుకోవడం ద్వారా మనజీవితాల్లో వెలుగు నింపుకుందాం. •

# సామాన్యుల చెంతకు సంతోషం చేరేదెన్నడు!

ఐ.ప్రసాదరావు

ఈ సంవత్సరం వివిధ దేశాలకు ప్రపంచ సంతోష ర్యాంకులు ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీలోని వెల్ బీయింగ్ రిసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేలో భారతదేశం 118వ స్థానంలో ఉండుట పట్ల మన స్థాయి ప్రపంచానికి తెలియవచ్చింది. మనం ఎంతో అభివృద్ధి సాధించేసేము అని, త్వరలో 500 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందుతుంది అని తెలుపుతున్న నేటి పాలకుల మాటలకు అర్థాలే వేరులే అన్నట్లు ఈ సంతోషసూచిక ఒక మేలు కొలుపుగా మేల్కొల్పింది. మనదేశానికి స్వాతంత్రం వచ్చి, సుమారు 78 సంవత్సరాలు పూర్తి అవుతున్నా నేటికీ అందరికీ విద్య, నాణ్యమైన విద్య ఆమడదూరంలో ఉంది. కుల వివక్షత కొనసాగుతూనే ఉంది. ఆర్థిక అసమానతలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. మహిళల పట్ల చిన్నచూపు కొనసాగుతూనే ఉంది. అందుచేతనే మనం గతం కంటే కొన్ని విషయాల్లో మెరుగ్గా ఉన్నా, చాలా విషయాల్లో వెనుకబడి ఉండుటచే సంతోష సూచికలో చాలా వెనుకబడి ఉన్నామని తేటతెల్లం చేస్తోంది. ఆదాయ వ్యయాలు, వృద్ధి, వ్యక్తుల మధ్య సంబంధబాంధవ్యాలు, పరస్పర నమ్మకం, ఆత్మ సంతృప్తి, ఆయురారోగ్యాలు, సామాజిక మద్దతు, స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం, దానగుణం, అవినీతి స్థాయి వంటి వివిధ అంశాలను పరిగణనలోకి తీసుకుని సంతోష సూచికలు కేటాయిస్తారు. ఈ క్రమంలో మనం 118వ స్థానంలో నిలిచింది. మనకంటే పెద్ద దేశం అయిన చైనా 68వ స్థానంలో నిలిచింది. గొప్పగా చెప్పుకునే అమెరికా 24వ స్థానంలో ఉండుట గమనించదగిన విషయం. ఇక ప్రపంచంలోనే సంతోష సూచికలో మొదటి స్థానంలో' ఫిన్లాండ్' నిలువగా, తరువాత స్థానాల్లో డెన్మార్క్, ఐస్‌లాండ్, స్వీడన్ నార్వే వంటి దేశాలు ఉన్నాయి. దీనికి ప్రధాన కారణం ఆయా దేశాల్లో విద్యా వైద్యానికి, నైతిక విలువలకు ప్రాధాన్యత ఇవ్వడంతోపాటు ప్రభుత్వాలు నిధులు, శ్రద్ధ వహిస్తారు. దురదృష్టవశాత్తూ మనదేశంలో ఈ విద్యా వైద్యరంగాలను ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడం, అరకొర నిధులు మంజూరు చేయడం, లాభసాటి వ్యాపారంగా మార్చివేసి ప్రైవేటీకరణ ప్రోత్సహించడం వలనే మనం ఆర్థిక సామాజిక రాజకీయరంగాల్లో వెనుకబడి ఉంటున్నాం. అంకెలు, సంఖ్యలు, ర్యాంకులు చూసి మురిసిపోవడం తప్పా, వాస్తవికదృష్టితో చూడటం లేదు. ఇక మన ప్రభు



త్వాల ప్రాధాన్యత మారాలి. ఎన్నాళ్లు ఈ ఉచిత పథకాలు పెంచుకుంటూపోతారు.? అధికార కైవసం కోసమే నేటి పాలకులు పనిచేస్తున్నారు తప్ప, ప్రజలను స్వయంసమృద్ధి సాధించేందుకు కృషి చేయడం లేదు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77సంవత్సరాల అయినా, రోజు రోజుకు పేదరికం, నిరుద్యోగం పెరుగుతుంది. దిగుమతులు పెరగడం సర్వసాధారణం అయిపోయింది. కేవలం దేశంలో ఉన్న కార్పోరేట్ వ్యక్తులు, సంస్థలను పెంచి పోషించేందుకు ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయి. లక్షల కోట్ల రూపాయలు మాఫీ చేయడం జరుగుతుంది. ప్రజల సంపద దోచిపెడుతున్న పరిస్థితి. ఇటువంటి పరిస్థితుల్లో మన సంతోష సూచికలో మొదటి వరుసలో ఎలా చేరుకుంటాం అనే ప్రశ్నకు ఇకనైన సమాధానం వెతకాలి. ముఖ్యంగా మన దేశంలో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. రాజ్యాంగ ఆశయాలు లక్ష్యాలు చేరుకునేందుకు ప్రయత్నాలుచేయాలి. అవినీతిపై ఉక్కుపాదంమోపాలి. పర్యావరణాన్ని రక్షించాలి. ప్రకృతి వనరుల దోపిడికి అడ్డుకట్ట వేయాలి. సెక్యులర్ భావనతో పాలనచేయాలి. సామ్యవాద వ్యవస్థ ఏర్పాటుచేయడానికి సన్నాహాలు చేయాలి. మతోన్మాద శక్తులను నియంత్రించాలి. అందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు కృషిచేయాలి. ప్రజల్లో సమభావం కల్పించాలి. ప్రభుత్వ రంగసంస్థలను కాపాడుకోవడం కోసం పరితపించాలి. పాఠ్యాంశాల్లో నైతిక, మానవ విలువలు జోడించాలి. అక్రమాలను అరికట్టాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. ఓటుబ్యాంకు రాజకీయాలకు స్వస్తి పలకాలి. కనీస అవసరాలు తీర్చే ప్రయత్నం చేయాలి. నేటికీ ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో విద్యావైద్య సౌకర్యాలులేవు. త్రాగునీరు లేదు. రహదారులు లేవు. విద్యుత్, రవాణా సౌకర్యాలు లేవు అంటే అతిశయోక్తికాదు. ఇటువంటి పరిస్థితుల్లో 'సంతోషం' అందరికీ ఎలా చేరువవుతుంది. దాదాపుయేనభై కోట్ల మందికి సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. అయినా పేదరికం వెంటాడుతూనే ఉంది. కనీసం మూడు పూటలా తిండితినే పరిస్థితి నేటి పాలకులు అందించే విధంగా చర్యలు చేపట్టాలి. అంతేగానీ, అధికారం కోసంపాకులాడే పథకాలు అమలుచేస్తూ కాలం గడపరాదు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లు'అభివృద్ధి అంటే అద్దాల మేడలు, నాలుగు రహదారులు, ఆరుభవనాలు కాదు' అని ఇకనైనా పాలకులు గ్రహించాలి. ప్రజలు అందరికీవిద్య వైద్యం, కనీస అవసరాలు లభించేలా చేయడం ద్వారానే సంతోషం మన సొంతం అవుతుంది అని గ్రహించాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి, ప్రజలు స్వయం సమృద్ధి సాధించేందుకు ప్రభుత్వాలు ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. వివక్షతలు, అసమానతలు లేని సమాజ స్థాపనకు నేటి పాలకులు శ్రీకారంచుట్టాలి. అప్పుడే 'సర్వేజనా సుఖినో భవంతు' అనే నానుడి నిజం అవుతుంది. •

3-4Pg5.qxd:3-4Pg5.qxd 1/1/02 6:00 AM Page 1



# విదేశీ విద్యార్థులపై అమెరికా ఏఐ నిఘా

## అక్రమ వసలదారుల ఏరివేతకూ ఏఐ వినియోగం




**వాషింగ్టన్, ఏప్రిల్ 2:** క్యాంపస్ ఆందోళనల్లో క్రియాశీలంగా వ్యవహరించిన అమెరికాలోని విదేశీ విద్యార్థులకు అక్కడి విదేశాంగ శాఖ హెచ్చరికలు జారీ చేసిన విషయం తెలిసిందే. కేవలం ఆందోళనల్లో పాల్గొన్న వారినే కాకుండా అక్కడి దృశ్యాలను, జాతి వ్యతిరేక సందేశాలను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసిన వారిని స్వచ్ఛందంగా దేశం విడిచి వెళ్లిపోవాలంటూ ఈ మెయిల్స్ పంపినట్లు అధికారుల పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఓ కీలకమైన విషయం వెలుగులోకి వచ్చింది. హమాస్ అనుకూల ఉగ్ర వాద గ్రూపులకు మద్దతిస్తున్న విదేశీ విద్యార్థులను గుర్తించడానికి వారిపై నిఘా పెట్టడానికి అమెరికా ప్రభుత్వం ఏఐ సాంకేతికతను ఉపయోగిస్తున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఉగ్రవాద అనుకూల పోస్టులు, స్టోరీలకు ఇన్‌స్టాలో లైక్ కొట్టినా దొరకబుచ్చుకునేలా ట్రంప్ యంత్రాంగం సాంకేతికతను వినియోగిస్తున్నట్లు పేర్కొన్నాయి.

యుఎస్ విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో నాయకత్వంలో అధికారులు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ ఉన్నతాధికారులు పేర్కొన్నారు. 2023 అక్టోబరు 7న హమాస్ ఇజ్రాయెల్‌పై దాడి చేసిన నాటి నుంచి ఇప్పటివరకు వారికి మద్దతుగా ఎవరెవరు సోషల్ మీడియా ఖాతాల్లో పోస్టులు చేశారు, ఎవరు వాటిని లైక్, షేర్ చేశారనే విషయాలు తెలుసుకోవడానికి విదేశీ విద్యార్థుల సోషల్ మీడియా ఖాతాలను స్కాన్ చేస్తున్నట్లు యాక్సియోస్ అనే నివేదిక వెల్లడించింది. నివేదికలోని వివరాల ప్రకారం.. విదేశీ విద్యార్థుల సోషల్ మీడియా ఖాతాలపై కొంతకాలంగా ఏఐ నిఘా కొనసాగుతోంది. విద్యార్థులు వారు చేసిన పోస్టులను తొలగించినప్పటికీ ప్రభుత్వ విభాగాల వద్ద వారి స్క్రీన్‌షాట్‌లు ఉంటాయి.

బైడెన్ అధికారంలో ఉన్న సమయంలో బహిష్కరణ వేటు పడినప్పటికీ యుఎస్‌లోనే ఉంటున్న అక్రమ వలసదారులను (విద్యార్థులు) గుర్తించడానికి కూడా ట్రంప్ యంత్రాంగం వీటిని ఉపయోగిస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటి వరకు లక్షకుపైగా విదేశీయుల ప్రొఫైల్‌లను ఫెడరల్ అధికారులు స్కాన్ చేశారు. ఓపెన్ డోర్స్ నివేదిక ప్రకారం2023-24 విద్యా సంవత్సరంలో అమెరికా రికార్డుస్థాయిలో 1.1 మిలియన్‌ల అంతర్జాతీయ విద్యార్థులకు ఆతిథ్యం ఇచ్చింది. వీరిలో 3 లక్షలకుపైగా భారత్ నుంచి వచ్చారు. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అమెరికాకు వ్యతిరేకంగా ఉన్న అన్ని విషయాలపై ఉక్కుపాదం మోపారు. ఇందులో భాగంగానే జాతి వ్యతిరేక ప్రచారానికి పాల్పడుతున్న వారి సోషల్ మీడియా ఖాతాలను అమెరికా విదేశాంగ శాఖ జల్లెడ పడుతోంది. ఒకవేళ అదే నిజమని తేలితే ఆ విద్యార్థులకు అమెరికాలో చదువుకునే వీల్లేకుండా తక్షణమే స్వదేశానికి పంపించే యోచనలో ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఈ మేరకు అమెరికా విదేశాంగ శాఖ, కాన్సులేట్ అధికారుల సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెలువరించింది. ఈ మేరకు హెచ్చరిక సందేశాలు అందుకున్నారు. తమ స్వదేశాలకు వెళ్లేందుకు సిబిపి హోమ్ యాప్ ఉపయోగించుకోవచ్చని తెలిపింది.



# వక్ఫ్ బిల్లుకు ఓటింగ్ పెడితే బలాబలాల్లో ఎన్డీయేదే పైచేయి

## ఉభయసభలోనూ గెలవడం సులభం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:**వివాదాస్పద వక్ఫ్‌సవరణ బిల్లు లోక్‌సభ ముందుకు వచ్చింది. ఈ బిల్లును ఆమోదింపచేసుకోవాలని కేంద్రప్రభుత్వం పట్టుదలతో ఉండగా విపక్షాలన్నీ మూకుమ్మడిగా వ్యతిరేకిస్తున్నాయి. తొలుత దీనిపై సభలో చర్చనిర్వహించి అనంతరం ఓటింగ్ నిర్వహిస్తారు. ఈ క్రమంలోపార్లమెంటులో కూటముల బలా బలాలు చర్చకు వస్తున్నాయి. లోక్‌సభలో గట్టెక్కాలంటే బిజెపికు సాధారణ మెజార్టీ 272 ఓట్లు కావాలి. ప్రస్తుతం సభలో బిజెపికి సొం తంగా 240 మంది ఎంపిలున్నారు. మిత్రపక్షా లయిన టిడిపికి 16,జెడియుకు 12 మంది ఉన్నారు. ఇక ఎల్జెపీ రామ్‌విలాస్‌కు ఐదుగురు, ఆర్‌ఎల్డీపీకి ఇద్దరు,శివసేన శిండేకు ఏడుగురు ఎంపిలున్నారు.మొత్తంగా బిజెపికి 282 మంది ఎంపిల బలం ఉంది. ఉభయసభల్లోను బిల్లుకు మద్దతివ్వాలని ఎన్డీయే భాగస్వామ్య పార్టీలు ఇప్పటికే నిర్ణయించాయి. ఇక ఇతరచిన్నపార్టీల నుంచి కూడా మద్దతులభిస్తే తమకు 295 ఓట్లు అనుకూలంగా వస్తాయని ఎన్డీయే భావిస్తోంది. దీనివల్ల సులువుగానే బిల్లు ఆమోదం పొందడం ఖాయం. కాంగ్రెస్ విపక్షాలకు లోక్ సభలో 234 మంది ఉన్నారు. ఇండియా కూట మిలోని భాగస్వామ్య పక్షాలు మంగళవారం పార్లమెంట్ హౌస్‌లో ప్రత్యేకభేటీ నిర్వహించాయి. కాంగ్రెస్, సమాజ్‌వాది, ఎన్సీఈపీ ఎస్పీ, టిఎంసి, ఆప్, డిఎంకె వామపక్షాల నాయకులు వచ్చారు. వీరంతా బిల్లుపై క్రియాశీలకంగా చర్చలో పాల్గొంటూనే బిల్లును వ్యతిరేకించాలని నిర్ణయించాయి. బిజు జనతాదళ్‌వంటి కొన్నిపార్టీలు మాత్రం తటస్థంగా ఉన్నాయి. ఇక రాజ్యసభ విషయానికి వస్తే బిజెపికి అక్కడ కూడా మెజార్టీ ఉంది. 245మంది సభ్యులున్న ఎగువసభలో బిల్లు ఆమోదం పొందాలంటే 119మంది సభ్యుల మద్దతు అవసరం. ప్రస్తుతం బిజెపికి సొంతంగా 98మంది ఎంపిలున్నారు. మిత్రపక్షాలతో కలిసి ఎన్డీయే సంఖ్యాబలం 125గా ఉంది. ఈ వక్ఫ్‌సవరణ బిల్లు గురువారం పెద్దల సభకు వస్తుంది.

# బిలియనీర్ భారతీయ మహిళగా సావిత్రి జిందాల్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:** ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితా విడుదలయింది. ఆజాబితాలో అత్యంత సంపన్న భారతీయ మహిళగా సావిత్రి జిందాల్ నిలిచారు. టాప్‌టెన్ ఇండియన్ బిలయనీర్ల జాబితాలో ఆమె మూడోస్థానంలో ఉన్నారు. ఓపి జిందాల్‌గ్రూపు ఓనర్‌గా ఆమె ఉన్నారు. ప్రస్తుతం ఆమె హర్యానా ఎమ్మెల్యేగాక ఒనసాగుతున్నారు. ఫోర్బ్స్ బిలియనీర్స్ 2025 జాబితాలో బిలియనీర్ ఇండియన్ వుమన్‌గా నిలిచారు. ఆమె ఆస్తుల విలువ సుమారు 35.5 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు ఆజాబితాలో తెలిపారు. ముకేష్ అంబానీ, గౌతమ్ ఆదాని తర్వాత ఆజాబితాలో సావిత్రిమూడోస్థానంలో ఉన్నారు. టాప్ 10 భారత బిలియనీర్లలో ఏకైక మహిళ ఆమే కావడం విశేషం. ఉక్కు, విద్యుత్, సిమెంట్; మౌలికవనరుల రంగాల్లో జిందాల్ గ్రూపు వ్యాపారాలున్నాయి. ఆ గ్రూపునకు సావిత్రిఛైర్మన్‌గా ఉన్నారు. ఆమెభర్త ఓంప్రకాశ్ జిందాల్ కంపెనీ స్థాపించారు. 2005లో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో ఓపి జిందాల్ ప్రాణాలు కోల్పోయారు. ఆయన మృతి తర్వాత వ్యాపారాన్ని నలుగురు కుమారులకు విభజించారు. ముంబైలో ఉండే ఆమె కుమారుడు సజ్జన్ జిందాల్ జెఎస్‌డబ్ల్యుస్టీల్; సిమెంట్; పెయింట్స్, ఇన్‌ఫ్రా వ్యాపారం చేస్తున్నాడు. ఎంజి మోటారు ఇండియా విద్యుత్ వాహనాల కంపెనీలో 35శాతం వాటా తీసుకున్నారు. ఢిల్లీలో నివసించే నవీన్ జింజిల్ జిందాల్ స్టీల్‌పవర్ చూసుకుంటున్నారు. భారత్ బిలియనీర్ల జాబితాలో కొత్తగా ఐదుగురు చేసారు. భారతీయ బిలియనీర్లమొత్తం ఆస్తుల విలువ 941బిలియన్ డాలర్లు. గత ఏడాదితో పోలిస్తే ఇది తగ్గింది. స్టాక్, కరెన్సీ ఒడిదొడుకులతో విలువలు తగ్గినట్లు భావిస్తున్నారు.



# అస్వస్థతతో ఆసుపత్రిలో చేరిన లాలూ ప్రసాద్‌యాదవ్

**పాట్నా, ఏప్రిల్ 2:** బీహార్ మాజీ సీఎం ఆర్జేడిఅధినేత లాలూప్రసాద్ యాదవ్‌కు తీవ్ర అస్వస్థత సోకవడంతో ఆయన్ను ఆసుపత్రిలో చేర్పించారు. బుధవారం మధ్యాహ్నం తర్వాత ఆయన ఢిల్లీకి వెళ్లేందుకు పాట్నా విమానాశ్రయానికి బయలుదేరారు. ఈ క్రమంలో మార్గమధ్యలో అస్వస్థతకు గురికావడంతో ఆయన్ని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పాట్నాలోని పరాస్ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నారు. బుధవారం సాయంత్రం 4.05 గంటలకు ఎయిర్‌ఇండియా విమానంలో ఢిల్లీ వెళ్లాల్సి ఉండగా ఆయన ఆరోగ్యం క్షీణించడంతో ఆసుపత్రిలోచేరినట్లు తెలిసింది. లాలూప్రసాద్‌యాదవ్ గుండెసంబంధిత సమస్యలతో బాధపడుతున్నట్లు రక్తంలో చక్కెరస్థాయిలు పెరగడం వల్ల ఆయన ఆరోగ్యం క్షీణించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఆయనకు వైద్యపరీక్షలు అనంతరం ఢిల్లీ ఎయిమ్స్‌కు తరలించాలని కుటుంబసభ్యులు నిర్ణయించారు.

# లక్ష మంది అవామీ లీగ్ కార్యకర్తలు భారత్‌కు పరార్



## బంగ్లాదేశ్ సంచలన వ్యాఖ్యలు

**ఢాకా, ఏప్రిల్ 2:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాపై ప్రస్తుత తాత్కాలిక ప్రభుత్వ అడ్వైజర్ ఒకరు తీవ్ర విమర్శలు చేశారు. భారత్‌లో కూర్చొని ఆమె తన సొంత దేశానికి వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నారని బంగ్లా ప్రభుత్వ సమాచార సలహాదారు మహ్‌ఫుజ్ ఆలమ్ ఆరోపించారు. అంతేకాదు.. హసీనాతో పాటు ఆమె పార్టీ అవామీ లీగ్‌కు చెందిన దాదాపు లక్ష మంది కార్యకర్తలు భారత్‌కు పారిపోయి ఆశ్రయం పొందుతున్నారని సంచలన ఆరోపణలు చేశారు. రంజాన్ సందర్భంగా ఢాకాలో ఓ కార్యక్రమం ఏర్పాటు చేశారు. హసీనా ప్రభుత్వ హయాంలో అదృశ్యమైన లేదా ప్రాణాలు కోల్పోయిన బాధితుల కుటుంబసభ్యులతో సమావేశం నిర్వహించారు.ఇందులో పాల్గొన్న ఆలమ్ మాజీ ప్రధానిపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. 'తన తల్లిదండ్రుల హత్యకు ప్రతీకారంగా హసీనా దేశంలో పలు అక్రమాలకు పాల్పడ్డారు. ఎదురుతిరిగిన వారి ప్రాణాలు తీసేందుకు కడా వెనుకాడలేదు. 2013-14 మధ్య ఓటు హక్కు కోసం ప్రజలు పోరాడుతున్న సమయంలో పెద్దసంఖ్యలో మిస్సింగ్ ఘటనలు చోటుచేసుకున్నాయి. వారి ఆచూకీ ఇప్పటివరకు తెలియరాలేదు. ఎన్నికల వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు ఆమె ఎన్నో దారుణాలు చేశారు' అని ఆలమ్ మండిపడ్డారు. 'అవామీ లీగ్‌ను వ్యతిరేకించిన వారిని ఉగ్రవాదులు, మిలిటెంట్లుగా ముద్రవేసి వారిని కన్పించకుండా చేశారు. ఇప్పుడు కూడా భారత్‌లో కూర్చుని బంగ్లాకు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నారు. హసీనాతోపాటు దాదాపు లక్ష మందికిపైగా అవామీ లీగ్ కార్యకర్తలు ఆ దేశానికి పారిపోయారు. వారికి భారత్ ఆశ్రయం ఇవ్వడం దురదృష్టకరం' అని ఆలమ్ ఆరోపించారు.

బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా చోటు చేసుకున్న ఆందోళనకర పరిస్థితుల నేపథ్యంలో గతేడాది ఆగస్టు 5న దేశం వీడిన షేక్ హసీనా.. భారత్‌లో ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో హసీనాతోపాటు ఆమె మంత్రివర్గంలో ఉన్న నేతలు, సలహాదారులు, సైనికాధికారులపై నేరారోపణలు నమోదయ్యాయి. స్వదేశంలో హసీనాపై 100కు పైగా కేసులున్నాయి. ఇప్పటికే ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ (ఐసిటి) ఆమెకు అరెస్టు వారెంట్ జారీ చేసింది.



# సరిహద్దుల్లోకి చొరబడి పాక్ ఆర్మీ కాల్పులు

## దీటుగా బదులిచ్చిన భారత్ ఆర్మీ

**జమ్ము,ఏప్రిల్ 2:** భారత్ పాక్‌స రిహద్దు వద్ద అలజడిచోటుచేసుకుంది. దాయాది దేశ సైన్యం కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించింది. జమ్ముకాశ్మీర్‌లోని పూంచ్‌జిల్లాలో నియంత్రణ రేఖవద్ద పాక్ ఆర్మీ చొరబాట్లకు పాల్పడిందని భారత సైనిక వర్గాలు వెల్లడించాయి. ఏప్రిల్ 1న కృష్ణఘాటి సెక్టార్‌వద్ద పాక్ ఆర్మీ చొరబాట్లకు పాల్పడింది. ఆప్రాంతంలో మందుపాతర పేలిన ఘటన చోటుచేసుకుంది. తర్వాత పాక్‌సైన్యం కాల్పులుజరిపి ఒప్పందాన్ని ఉల్లంఘించింది. ఈ ఘటనపై మా ఆర్మీకూడా ధీటుగా జవాబిచ్చిందని,ప్రస్తుతం అదుపులో ఉందని ఆర్మీ వర్గాలు పేర్కొన్నాయి. అయితే ప్రాణనష్టం ఇతర వివరాలగురించి వెల్లడికావాల్సి ఉందన్నారు. పాక్ ఆర్మీ కాల్పుల్లో భారత బృందాల్లో ఎవ్వరూ గాయపడలేదని తేల్చింది. 2021లో ఇరువైపులా డిజి మిలిటరీ ఆపరేషన్స్ శాంతిస్థాపనకోసం పలు అంశాలను అంగీకరించారని, నియంత్రణ రేఖవద్ద కాల్పులవిరమణకుకూడా ఒప్పందం ఉందని ఆర్మీగుర్తుచేసింది. ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా అదుపులోఉందని భారత్ ఆర్మీ తెలిపింది.

# అసోం శాట్ టెక్నాలజీకి ఇస్రో అన్ని విధాలా సహాయం

## మంత్రి మహంత్‌తో సమావేశమైన ఇస్రో ఛైర్మన్



**శ్రీహరికోట (తడ), ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** అస్సాం రాష్ట్ర ప్రయోజనాల కోసం అక్కడి ప్రభుత్వం రూపొందించిన అసోం శాట్ ఉపగ్రహ సాంకేతిక పరిజ్ఞానం పెంచడానికి ఇస్రో నుంచి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ఛైర్మన్ వి.నారాయణన్ పేర్కొన్నారు. అస్సాం ప్రభుత్వానికి చెందిన రెవెన్యూ, విపత్తు నిర్వహణ, ఐటి సైన్స్ టెక్నాలజీ మంత్రి కేశబ్‌మహంత్‌తో ఇస్రోఛైర్మన్ వి.నారాయణన్ సమావేశమయ్యారు. అస్సాంఅభివృద్ధి కోసం అంతరిక్ష పరిజ్ఞానాన్ని ఉపయోగించుకునే అవకాశం ఉందని, దీనికి భారత అంతరిక్ష పరిశోధన సంస్థ సహకారం ఉంటుందన్నారు. స్పేస్ టెక్నాలజీ ఆధారిత అప్లికేషన్ల విని యోగాన్ని మెరుగుపరచాల్సిన అవసరాన్ని మంత్రి ఇస్రో ఛైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు. వ్యవసాయం, జలవనరుల నిర్వహణ, ఫారెస్ట్ అండ్ అకాలజీ, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ ప్లానింగ్, ప్రకృతి వైపరిత్యాలను పసిగట్టడం వంటివాటి కోసం ఇస్రో సహకారాన్ని మంత్రి కోరగా, వి.నారా యణన్ ఈ మేరకు హామీ ఇచ్చారు.

# ప్రతీకార సుంకాలతో పదేళ్లలో లక్షకోట్ల బిలియన్ డాలర్ల రాబడులు


## వైట్‌హౌస్ యంత్రాంగం భారీ అంచనాలు

## పన్నుల భారం పెరుగుతుందంటున్న అమెరికన్లు



**వాషింగ్టన్,ఏప్రిల్ 2:** భారత్‌తోసహా ప్రపంచంలోని అనేక దేశాలపై విధిస్తున్న ప్రతీకార సుంకాలవల్ల అమెరికాకు ప్రతి ఏటా భారీస్థాయిలో ఆదాయం సమకూరే అవకాశం ఉంది. శ్వేతసౌధం వర్గాలకథనంప్రకారం ఏటా 600 బిలియన్ డాలర్లనుంచి 700 బిలియన్ డాలర్ల రాబడులు వస్తాయని అంచనా. మరో పదేళ్లలో ఆరు లక్షల కోట్ల డాలర్ల రాబడులు రాగలవని వైట్‌హౌస్ అధికారులు చెపుతున్నారు. చైనా మెక్సికో కెనడా నుంచి దిగుమతిచేసుకునే కొన్ని వస్తువులపై 25శాతం సుంకాలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు గతంలోనే స్పష్టంచేసారు. మరికొన్ని వస్తువులపై ఇవి భారీగా ఉండనున్నాయనే సంకేతాలు ఇచ్చారు. వీటివల్ల అమెరికాకు ఏమేరకు ఆదాయం సమకూరు తుందనే విషయం ఆసక్తిగా మారింది. వీటిపై వైట్‌హౌస్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో మాట్లాడుతూ కొత్త ట్యారిఫ్‌ల వల్ల ఏటా 600 బిలియన్ డాలర్ల ఆదాయం సమకూరే అవకాశం ఉందని అంచనా వేసారు. ఆటో ట్యారిఫ్‌లవల్ల మరో 100 బిలియన్ డాలర్లు రాగలవన్నారు. చట్టసభ సభ్యులతో ఆర్థికమంత్రి స్కాట్ బెసెంట్ మాట్లాడుతూ ఈ సుంకాలపై పరిమితి ఉం టుందని, ఆ దేశాలతో చర్చల తర్వాత వీటిని తగ్గించే అవకాశం ఉందన్నారు. వౌట్‌హౌస్ మాత్రం వీటి విధానానికి సంబంధించి అధికారికంగా ఎలాంట ప్రకటనలు చేయలేదు. శ్వేతసౌధం వర్గాల అంచనాకంటే ఈ ఆదాయం తక్కువే ఉంటుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. 100 బిలియన్ డాలనుంచి 200 బిలియన్ డాలర్ల వరకూ వస్తే చాలా అదృష్ట మేనని మూడీస్ ప్రధాన ఆర్థికవేత్తమార్క్ జాం డీపేర్కొన్నారు. దిగుమతులపై సరాసరి 20శాతం పన్ను విధిస్తే ఒక్కో కుటుంబంపై అదనంగా 3400 డాలర్లనుంచి 4200 డాలర్ల భారంపడుతుందని యేల్‌యూనివర్సిటీ నిపుణులు అంచనా వేస్తున్నారు.

దేశీయంగా ఉత్పత్తులు పెంచడం వల్ల ఆరంగంలో ఉపాధి అవకాశాలు పెరుగు తాయని ట్రంప్ యంత్రాంగం అంచనావేస్తోంది. ఈక్రమంలో తమ అధ్యక్షుడు ట్రంప్ విధానాలు ఖచ్చితమైనవేనని ధీమా వ్యక్తంచేస్తున్నారు. ప్రజలు మిత్రదేశాలుమాత్రం ఈ సుంకాలు ఎప్పటికైనా ముప్పుగానే ఉంటాయని భావిస్తున్న సంగతి తెలిసిందే.



# రష్యాలో కొవిడ్ తరహా మిస్టరీ వైరస్?

**మాస్కో, ఏప్రిల్ 2:** రష్యాలో అంతుచిక్కని వైరస్ విజృంభిస్తున్నట్లు పలు వార్తాసంస్థలు పేర్కొంటున్నాయి. అక్కడి ప్రజలు తీవ్రమైన శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో దీర్ఘకాలిక జర్వంతో బాధ పడుతున్నారని తెలిపాయి. వైరస్ కారణంగా వారు దగ్గుతున్నప్పుడు రక్తం పడుతోందనే నివేదికలు ప్రపంచ దేశాల్లో ఆందోళనను రేకెత్తిస్తున్నాయి. రష్యాలో మిస్టరీ వైరస్ విజృంభిస్తోందని మార్చి 29న పలు నివేదికలు వెలువడ్డాయి. పలు నగరాల్లో ప్రజలు వారాల తరబడి జ్వరం, ఒళ్లు నొప్పులు, తీవ్ర దగ్గుతో బాధపడుతున్నారని ఈ వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతోందని అవి పేర్కొన్నాయి. అయితే కొవిడ్ టెస్టులు చేసినప్పుడు నెగిటివ్ వచ్చిందని ఇది మరో కొత్త వైరస్ అయి ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశాయి. రష్యాకు చెందిన అలెగ్జాండ్రా అనే మహిళ ఐదు రోజుల నుంచి జ్వరంతో బాధపడుతోందని.. కొన్ని రోజులకు దగ్గుతున్న సమయంలో రక్తం పడుతున్నట్లు తెలిపిందని నివేదికలు వెల్లడించాయి. ఎన్ని మందులు వాడినప్పటికీ తగ్గుదల కనిపించట్లేదని ఆందోళన వ్యక్తం చేశాయి. ఇటువంటి అనేక ఇతర కేసుల గురించి వివరించాయి. మరికొందరు నెటిజన్లు తాము తీవ్రమైన రక్తంతో కూడిన దగ్గుతో బాధ పడుతున్నట్లు సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు.

**అవన్నీ తప్పడు ప్రచారాలు:** కాగా ఈ నివేదికలను రష్యన్ అధికారులు ఖండించారు. తాము జరుపుతున్న పరీక్షల్లో దేశంలో ఎలాంటి నూతన వ్యాధి కారకాలు బయటపడలేదని.. కొత్త వైరస్ వ్యాపించినట్లు ఎటువంటి ఆధారాలు లేవని వెల్లడించారు. రకరకాల వదంతులు, తప్పుడు ప్రచారాలతో ప్రజలు ఆందోళన చెందుతున్నప్పటికీ అందులో నిజం లేదన్నారు.

నివేదికల్లో పేర్కొన్న మహిళకు పరీక్షలు నిర్వహించిన వైద్యులు ఆమెకు మైకోప్లాస్మా న్యుమోనియా ఉన్నట్లు నిర్ధారించారని తెలిపారు. ఒకవేళ కొవిడ్ తరహా వైరస్ వస్తే దానిని ఎదుర్కోవడానికి తగిన సదుపాయాలు ఉన్నాయన్నారు.



# ప్రజాస్వామ్య వ్యవస్థలో పాలనకు కార్యనిర్వాహక వ్యవస్థ ఒక్కటే..

## రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:** ప్రభుత్వం ఒక్కటే అంతిమ వ్యవస్థ అని ప్రజాస్వామ్యంలో పాలన అనేది కార్య నిర్వాహక వ్యవస్థద్వారా మాత్రమే సాగుతుందని రాజ్యసభ ఛైర్మన్‌జ గదీప్‌ధన్‌ఖడ్ అన్నారు. న్యాయస్థానాలవల్లకానేకాదన్నారు. నీట్ కేంద్రీకరణపై గతంలో సుప్రీంకోర్టు తీర్పును కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ప్రస్తావించిన సమయంలో రాజ్యసభ ఛైర్మన్ ఈ సంచలన వ్యాఖ్యలుచేసారు. రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో డిఎంకె సభ్యురాలు కనిమొళి ఎన్వీఎన్ సోమూ మాట్లాడుతూ జాతీయ అర్హత పరీక్ష నీట్‌ను వికేంద్రీకరించాలని డిమాండ్‌చేసారు. ఈ ప్రతిపాదనను కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్రప్రధాన్ తోసిపుచ్చారు. గతంలో దీనిపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ప్రస్తావించిన ఆయన కేంద్రీకృత విధానాన్ని న్యాయస్థానం కూడా సమర్థించిందన్నారు. ఈ క్రమంలో జోక్యం చేసుకున్న ఛైర్మన్ ప్రజాస్వామ్యంలో పాలన కేవలం కార్యనిర్వాహక వ్యవస్థ ద్వారానే సాగుతుందని అన్నారు. ఎందుకంటే ఎగ్జిక్యూటివ్‌అనేది పార్లమెంటుకు జవాబుదారీగా ఉంటుందన్న ఆయన ఇది ఇతర ఏజెన్సీలద్వారా ఎలాసాగుతుందని ప్రశ్నించారు.

# అధ్యక్ష ఎన్నికలపై అఖిలేష్ సెటైర్‌కు దీటుగా అమిత్‌షా జవాబు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:** వక్ఫ్ సవరణబిల్లుపై బుధవారం లోక్‌సభలో జరుగుతున్న చర్చలోభాగంగా సమాజ్‌వాదిపార్టీ అధినేత అఖిలేష్‌యాదవ్ కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వ్యంగ్యాస్త్రాలు గుప్పించుకున్నారు. బిజెపి అధ్యక్ష ఎన్నికపై అఖిలేష్ సెటైర్లు వేయగా అమిత్‌షా అంతే ధీటుగా స్పందించారు. వక్ఫ్‌సవరణ బిల్లుపై చర్చలో పాల్గొన్న అఖిలేష్‌న ప్రపంచంలోని అతి పెద్దపార్టీ తన అధ్యక్షుడిని ఎన్నుకోలేకపోతోందని బిజెపినుద్దేశించి ఎద్దేవా చేసారు. అఖిలేశ్‌జీ నవ్వుతూ ఒక విషయం వెల్లడించారు. నేను కూడా నవ్వుతూనే సమాధానం ఇస్తాను. కొన్ని పార్టీల నాయకత్వం ఐదుమందిచేతుల్లో ఉం టుంది. దీనితో ఆ ఐదుగురినుంచే అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. కానీ మేం ఒక ప్రక్రియను పాటించాలి. 12నుంచి 13కోట్ల పార్టీ సభ్యుల నుంచి ఒకరిని ఎంపిక చేసుకోవాలి. అందుకు సమయం పడుతుంది. మీకు సమయం పట్టదు. ఎందు కంటే మరో 25యేళ్లు మీరే పార్టీ అధ్యక్షు డుగా ఉంటారు. అందులో మార్పేమీ ఉండదని అమిత్‌షా ధీటుగా స్పందించారు.

# పునర్విభజనపై కలిసేందుకు మోడీ అపాయింట్‌మెంట్ కోరిన స్టాలిన్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:** లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై తమిళనాడు సీఎం ఎంకె స్టాలిన్ కేంద్రంపై పోరాటంచేస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా పునర్విభజనకు సంబం ధించిన మెమోను సమర్పించడానికి ప్రధాని నరేంద్ర మోడీని స్టాలిన్ సమయం కోరారు. ఈ మేరకు గతనెల 27న ఆయనమోడీకి ఒక లేఖరాసారు. ఆ లేఖను స్టాలిన్ బుధవారం ఎక్స్ వేదికగా పంచుకున్నారు. లోక్‌సభ నియోజ కవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనున్నదన్న విషయమై చర్చించేందుకు వివిధ పార్టీల నేతలతో స్టాలిన్ అఖిలపక్ష సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే. డీలిమిటేషన్‌పై పలు తీర్మానాలు చేసారు. ఈ క్రమంలో దీనికి సంబంధించిన మెమోను అందించేందుకు మోడీని సమయం కోరినట్లు స్టాలిన్ తెలిపారు. ఈ అంశంపైమా వినతిని వినిపించేందుకు అత్యవసరంగా సమయం ఇవ్వాలని ఆయన ఈసందర్భంగా అభ్యర్థించారు. స్పందన కోసం ఎదురు చూస్తామన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన 2026లో జరుగుతుంది. ఇందుకు అనుసరించే విధివిధానాలవల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం వాటిల్లుతుందన్న ఆందోళన రేగుతోంది. ఇటీవల డిఎంకె నేతృత్వంలో నిర్వహించిన సమావేశంలో జనాభా ఆధారిత పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు చట్టాలర ఉపకల్పనలో ప్రాతినిధ్యం తగ్గుతుం దని స్టాలిన్ ఆరోపించారు. సొంతదేశంలోనే మనం రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మిగిలిపో తామన్నారు. తమ నిరసన పునర్విభజనకు వ్యతిరేకం కాదని న్యాయ బద్ధంగా, పారద ర్శకంగా పునర్విభజన చేయాలని తాము డిమాండ్ చేస్తున్నట్లు తెలి పారు. ఈ సందర్భంగా కేరళ సీఎం పినరయి విజయన్ ఎలాంటిచర్చలు చేపట్టకుండానే నియో జకవర్గాల పునర్విభజన చేపట్టాలని కేంద్రం భావిస్తోందని అది మనకు ప్రమాద ఘంటి కల్లాంటి వేనన్నారు.

# మయన్మార్‌కు 625 మెట్రిక్‌టన్నుల భారత్ విపత్తు సాయం!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:** భారీ భూకంపంతో మైన్మార్ థాయిలాండ్‌లు వణికిపోతున్నాయి. అక్కడిప్రజల జీవనవిధానం అస్తవ్యస్తంగా మారింది. మైన్మార్‌లోమృతుల సంఖ్య ఇప్పటివరకూ 2719కిచేరింది. ప్రకృతి విపత్తుతో అల్లాడపోతున్న ఆదేశానికి భారత్ తన సాయాన్ని కొనసాగిస్తోంది. ఇప్పటివరకూ 625 మెట్రిక్ టన్నుల సహాయక సామగ్రిని భారత్ అందించింది. ఆపరేషన్‌బ్రహ్మలో భాగంగా 625 మెట్రిక్‌టన్నుల వరకూ మానవతాసాయం విపత్తునివారణ సామగ్రిని భారత్‌కు అందించామని విదేశాంగ శాఖ వెల్లడించింది. సహాయక కార్యక్రమాల నిమిత్తం 6 విమానాలు, ఐదు నేవీ నౌకలు వినియోగించామన్నారు. ప్రకృతి విపత్తు సంభవించినప్పటినుంచి భారత్ ఇప్పటివరకూ మూడు విడతలుగా తన సాయాన్ని పంపించినట్లు పేర్కొన్నారు. అందులో ఆహార పదార్థాలు తాత్కాలిక నివాసంకోసం టెంట్లు స్లీపింగ్ బ్యాగులు, వాటర్ ప్యూరిఫయర్లు,సోలార్ ల్యాంప్ జనరేటర్లు అత్యవసర వైద్యపరికరాలతోపాటు 80 మంది ఎన్డీఆర్‌ఎఫ్ సిబ్బంది కూడా ఉన్నారు. ఆపరేషన్‌బ్రహ్మ కింద ఐఎన్ఎస్ సాత్పూరా, ఐఎన్ఎస్ సావిత్రినౌకలు శనివారం యబయలుదేరి సోమవారం మైన్మార్‌కు చేరుకున్నాయి. అవి 50 టన్నుల సామగ్రిని యాంగూన్‌లో అందించాయి. మరో రెండు నౌకలు మంగళవారంచేరాయి. మైన్మార్‌లోని మాండలేలో 200 పడకల సామర్థ్యంతో ఒక తాత్కాలిక ఆసుపత్రిని కూడా భారత సైన్యం ఏర్పాటు చేసింది. అందులో 118 మంది సేవలందిస్తున్నారు. 442 టన్నుల సహాయక సామగ్రితో ఐఎన్ఎస్ ఘరియాల్‌నౌక మంగళవారం విశాఖపట్టణంనుంచి బయలుదేరింది. అందులో బియ్యం, వంటనూనెతోసహా ఔషధాలున్నాయి. ఈ సందర్భంగా మైన్మార్‌కు మరింత సాయం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉందని విదేశాంగశాఖ ప్రకటించింది. నిమిషాలవ్యవధితో వచ్చిన భూకంపాలతో మైన్మార్ కుదేలయిన సంగతి తెలిసిందే. బలమైన ప్రకంపనల ధాటికి పలునిర్మాణాలు, భారీ భవనాలు ఎక్కడికక్కడ పేకమేడల్లా కూలిపోయాయి. దీనితో సహాయక చర్యలకు పెనుసవాల్‌గా మారింది. ఇప్పటివరకూ మృతుల సంఖ్య2719కిచేరింది. వారిలో ఐదేళ్లలోపు చిన్నారులు 50 మంది ఉన్నారు. 4521 మంది గాయపడగా 441 మంది ఆచూకి తెలియాల్సి ఉంది. మృతుల సంఖ్య పెరుగుతుందని మరింతగా భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి.

03-04pg6exHMNWJQEP.qxd:03-04pg6exHMNWJQEP.qxd 1/1/02 7:19 AM Page 1



# హిందూ ధర్మాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి హిందువుపై ఉంది

## విశ్వహిందూ పరిషత్ విజయవాడ మహా నగర అధ్యక్షుడు సానా శ్రీనివాస్

**విజయవాడ, ఏప్రిల్ 2,ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధర్మాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి హిందువుపై ఉందని విశ్వహిందూ పరిషత్ విజయవాడ మహానగర అధ్యక్షులు సానా శ్రీనివాస్ అన్నారు. లోక కళ్యాణార్థం ఆది మహాలక్ష్మి ఆశీర్వాద యాత్ర చేపట్టిన అఖిల భారతీయ అగర్వాల్ సమ్మేళన్ జాతీయ కార్యదర్శి , యాత్ర దక్షిణ భారత సమన్వయకర్త చాంద్ మాల్ అగర్వాల్ బృందం చేపట్టిన దక్షిణ భారత యాత్రలో భాగంగా మహానగరానికి విచ్చేసిన సందర్భంగా బుదవారం వారిని విజయవాడ విశ్వహిందూ పరిషత్ కార్యాలయానికి ఆహ్వానించి గౌరవించారు. ఈ సందర్భంగా సానా శ్రీనివాస్ మాట్లాడుతూ సనాతన ధర్మ పరిరక్షణ లాక్ష్యంగా హిందువులను జాగృతం చేసేందుకు యాత్రలు ఎంతగానో దోహదపడతాయన్నారు. మన సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే రీతిలో మరెక్కడా లేనివిధంగా హర్యానాలో ఆది మహాలక్ష్మి అమ్మవారి ఆలయం నిర్మాణం పట్ల అందుకు కృషి చేస్తున్న ఈ బృందాన్ని విశ్వహిందూ పరిషత్ అభినందించింది. ఈ సందర్భంగా దక్షిణ భారత యాత్ర చేపట్టిన చాంద్ మాల్ అగర్వాల్ బృందాన్ని విశ్వహిందూ పరిషత్ విజయవాడ మహానగర కార్యవర్గం ఘనంగా సత్కరించింది. ఈ సమావేశంలో అఖిల భారతీయ అగర్వాల్ సమ్మేళన్ జాతీయ కార్యదర్శి , యాత్ర దక్షిణ భారత సమన్వయకర్త చాంద్ మాల్ అగర్వాల్ మాట్లాడుతూ లోక కళ్యాణార్థం ఆది మహాలక్ష్మి ఆశీర్వాద యాత్ర చేపట్టినట్లు తెలిపారు. ప్రజలందరికీ ఆది మహాలక్ష్మి ఆశీర్వచనాలు లభించాలని ఆయన పేర్కొన్నారు. తమయాత్రకు మద్దతుపలికి గౌరవించిన విశ్వహిందూ పరిషత్ ప్రముఖులను అభినందించారు. సత్కారం అందుకున్న వారిలో చాంద్ మాల్ అగర్వాల్, పీఎం గోయిల్, ఓం ప్రకాష్ అగర్వాల్, పురుషోత్తం కేజ్రీవాల్, అనిల్ కుమార్ గోయిల్, శ్యాంసుందర్ లిడ్మానీయ, యాత్ర మీడియా బృందం బడే ప్రభాకర్, జి ఎస్ ఎస్ రాజు, ఆవాల దుర్గాప్రసాద్, టీవీ రంగారావు, బద్దం సుమలత, వర్మ తదితరులు ఉన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రముఖులు పి రాఘవరాజు, కే. రామకృష్ణ, బి. వెంకట బాలకోటేశ్వరరావు, పేర్ల రవీంద్ర గుప్తా, కొంపల్లి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# ఆర్టీసిలో సరికొత్త విద్యుత్ బస్సులు

**విజయవాడ,ఏప్రిల్2,ప్రభాతవార్తప్రతినిధి:ఏపీ** ఆర్టీసీలో సరికొత్త విద్యుత్ బస్సుల రాకకు రంగం సిద్ధమవుతోంది. తొలి దశలో 750 బస్సులను రాష్ట్రానికి పంపేందుకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. బస్సుల టెండర్లు పూర్తి చేసిన కేంద్ర ప్రభుత్వం, కాంట్రాక్టర్ ను ఎంపిక పూర్తి చేసింది. ప్రస్తుతం బస్ బాడీలు సైతం సిద్ధం చేసిన కాంట్రాక్ట్ సంస్థ, రాష్ట్రానికి బస్సులు పంపే ఏర్పాట్లు చేస్తోంది. ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు చేయడమే తరువాయి రాష్ట్రంలోని నగరాల్లో విద్యుత్ బస్సులు పరుగులు పెట్టనున్నాయి. తొలి దశలో 10,000 ఎలక్ట్రిక్ బస్సులు: పట్టణ ప్రాంతాల్లో పట్టణ బస్సు కార్యకలాపాల కోసం "శిలీ నిబస్ సేవా" పథకాన్ని ప్రారంభించిన కేంద్ర ప్రభుత్వం, ఎంపిక చేసిన రాష్ట్రాలకు కొత్తగా విద్యుత్ బస్సులను పంపేందుకు రంగం సిద్ధం చేస్తోంది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోని పలు పట్టణాలు, నగరాల్లో 10,000 ఎలక్ట్రిక్ బస్సులను తొలి దశలో ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం టెండర్లు పిలిచింది. కాంట్రాక్టర్లను సైతం ఎంపిక చేసింది. పబ్లిక్, ప్రైవేటు, పార్ట్నర్షిప్ మోడల లో విద్యుత్ బస్సులు అందుబాటులోకి రానున్నాయి. తొలి దశలో దేశవ్యాప్తంగా 10,000 బస్సులను ప్రవేశపెట్టేందుకు 20 వేల కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం వెచ్చిస్తోంది. రాష్ట్రాల్లోని ఆర్టీసీలకు కాంట్రాక్టర్ల ద్వారా విద్యుత్ బస్సులను ఏర్పాటు చేసి తిప్పనుంది. గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ గోల్ సంయుక్తంగా పథకాన్ని పర్యవేక్షించనున్నాయి. రాష్ట్రంలోని అర్హతగల 11 నగరాల్లో పీఎం ఇ- బస్సు సేవా పథకం" కింద ఎలక్ట్రిక్ బస్సుల కోసం గతేడాది సెప్టెంబర్ 26న ప్రతిపాదనను సమర్పించగా కేంద్రం ఆమోదించింది. రెండు విభాగాల్లో విద్యుత్ బస్సులు: ఇందులో భాగంగా ఏపీలోని 11 నగరాల్లో 1050 బస్సులను ప్రవేశపెట్టాలని నిర్ణయించి ఆమోద ముద్ర వేసిన కేంద్ర ప్రభుత్వం, తొలుత 750 ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టడానికి చర్యలు తీసుకుంటోంది. కన్వర్జెన్స్ ఎనర్జీ సర్వీస్ లిమిటెడ్, విద్యుత్ మంత్రిత్వ శాఖ, గోల్, ఆధ్వర్యంలో తొలి దశలో రానున్న 750 ఈ బస్సుల కోసం టెండర్లు పిలిచి అర్హత కలిగిన సంస్థల కాంట్రాక్టర్లను ఖరారు చేసింది. టెండర్లలో పుణెకు చెందిన పిన్నాకిల్ మొబిలిటీ సెల్యూషన్స్ సంస్థ ఎల్1 గా నిలిచి రాష్ట్రంలో ఈ బస్సులు తిప్పే కాంట్రాక్టు దక్కించుకుంది.

నగరాల్లో 12 మీటర్లు, 9 మీటర్ల పొడవు ఉన్న రెండు విభాగాల్లో విద్యుత్తో నడిచే ఏసీ సిటీ బస్సులను ప్రవేశపెట్టనున్నట్లు కేంద్రం తెలిపింది 12 డిపోల పరిధిలో ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు చేస్తారు. తొలిదశలో రానున్న 750 బస్సుల్లో 9 మీటర్ల పొడవు కలిగిన ఏసీ బస్సులు 129 ఉన్నాయి. వీటికి కిలోమీటర్ కు 62 రూపాయల 17 పైసలు చొప్పున కాంట్రాక్ట్ సంస్థకు ఆర్టీసీ అద్దె చెల్లించాల్సి ఉంటుందని కేంద్రం తెలిపింది. 12 మీటర్ల పొడవు

కలిగిన ఏసీ బస్సులు 621 వస్తుండగా, కిలోమీటర్ కు 72 రూపాయల 55 పైసలు చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది.



యాదవ కార్పోరేషన్ పాలక వర్గంతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న మంత్రి అచ్చెన్ననాయుడు

# టిడిపితోనే యాదవుల అభ్యున్నతి,ఆర్థిక సమృద్ధి

## - మంత్రులు అచ్చెన్నాయుడు, సవిత, పార్థసారథి, రాంప్రసాద్ రెడ్డి

**విజయవాడ,ఏప్రిల్2,ప్రభాతవార్తప్రతినిధి:** టీడీపీతోనే యాదవుల ఉన్నతి సాధ్యమని మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, సవిత, కొలుసు పార్థసారధి, రాంప్రసాద్ రెడ్డి స్పష్టంచేశారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నర్సింహాయాదవ్ సహా డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కొలుసు పార్థసారధి, రాంప్రసాద్ రెడ్డితో కలిసి మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. ముందుగా అచ్చెన్నాయుడు తొలుత యాదవ కార్పొరేషన్ పాలక వర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆయపన మాట్లాడుతూ, అన్న ఎన్టీఆర్ రాకతోనే బీసీలకు రాజకీయ స్వాతంత్రం లభించిందన్నారు. వెనుబడిన కులాలకు సీఎం చంద్రబాబునాయుడు మరింత ప్రాధాన్యమిస్తున్నారన్నారు. అటు రాజకీయంగా, ఇటు సామాజికంగా బీసీలకు గుర్తింపు తీసుకొస్తున్నారన్నారు. యాదవ కార్పొరేషన్ చైర్మన్ గా గొల్ల నర్సింహయాదవ్ ఎంపిక సరైనదన్నారు. ఆయనెప్పుడూ పసుపు చొక్కాతోనే కనిపిస్తారన్నారు. సీఎం చంద్రబాబునాయుడికి అత్యంత సన్నిహితుడు నర్సింహయాదవ్ అని చెప్పారు. యాదవులను వ్యాపారులు చేస్తాం : మంత్రి సవియాదవులకు రాజకీయంగా, ఆర్థికంగా టీడీపీ ప్రభుత్వాలతోనే సాధ్యమని మంత్రి సవిత తెలిపారు. ప్రస్తుత కేబినెట్ లో 8 మంది బీసీలను మంత్రులుగా సీఎం చంద్రబాబు అవకాశమిచ్చారన్నారు. వారిలో సత్యకుమార్ యాదవ్, కొలుసు పార్థసారధి యాదవ సామాజిక వర్గానికే చెందినవారన్నారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలను పల్లా శ్రీనివాస యాదవ్ కు అప్పగించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగానూ యాదవ సామాజిక వర్గానికి చెందిన విజయానంద్ ను నియమించారన్నారు. యాదవులకు గొర్రెలు, మేకలు, గోవుల యూనిట్లు అందజేయడానికి స్వయం ఉపాధి పథకాలు అమలు చేస్తున్నామన్నారు. యాదవులను వ్యాపారులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో సీఎం చంద్రబాబునాయుడు ప్రణాళికలు రూపొందించారన్నారు. ఊరిలోనే ఉండి పశువుల మేత ఆర్థికంగా లబ్ధి కలిగేలా పశుగ్రాసం సాగుతో పాటు పశువుల ధాణా కూడా అందజేసేలా చర్యలు తీసుంటున్నట్లు మంత్రి సవిత వివరించారు. యాదవ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన నర్సింహా యాదవ్ కు మంత్రి సవిత శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబుతోనే బీసీలకు న్యాయం : మంత్రి పార్థసారధిసీఎం చంద్రబాబునాయుడితోనే బీసీలకు న్యాయం జరుగుతోందని రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు.

జగన్ అయిదేళ్ల పాలనలో వెనుకబడిన వర్గాలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. కార్పొరేషన్ల పాలక వర్గాలకు నిధులు లేవు సరికదా...కుర్చీలు కూడా సమకూర్చలేదన్నారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగానే జగన్ చూశారని మండిపడ్డారు.

# శ్రీకాళహస్తిలో కన్నుల పండువగా శ్రీనివాస కళ్యాణం



**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 2 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో బుధవారం శ్రీనివాస కళ్యాణాన్ని కన్నుల పండువగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. పట్టణానికి చెందిన వాసవి అర్యవైశ్యసంఘం సారధ్యంలో మహేష్ కళ్యాణ్ సదన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు పట్టణంలోని ఆర్యవైశ్యులే కాకుండా పట్టణానికి చెందిన ప్రముఖులు కూడా హాజరయ్యారు. పెనుగొండ మహిమాన్విత క్షేత్రానికి చెందదిన పీఠాధిపతులు శ్రీకాళహస్తికి వచ్చిన సందర్భంగా వాసవి ఆర్యవైశ్య సంఘం తిరుమల తిరుపతి వారి దేవస్థానం సహకారంతో పీఠాధిపతుల పర్యవేక్షణలో 'శ్రీ శ్రీనివాస కళ్యాణాన్ని' ఏర్పాటు చేసారు. చక్కటి కళ్యాణవేదిక: బుధవారం మహేష్ కళ్యాణ్ సదన్ అలంకారాలతో నిండింది. సంప్రదాయ బద్దంగా కళ్యాణ మండపాన్ని తీర్చి దిద్దారు. చక్కటి విద్యుత్ దీపాల కాంతితో దేదీప్యమానంగా ఆకర్షణీయంగా ముస్తాబు చేసారు. సంప్రదాయాన్ని అద్దంపట్టేటట్లు అరటి చెట్లతోనూ, మామిడి తోరణాలతో అలంకరించారు. వచ్చే వారికి స్వాగతాలను ఏర్పాటు చేసారు. కళ్యాణవేదికను ఎంతో చక్కగా అలంకరించారు. ధార్మిక క్షేత్రంగా ప్రసిద్ది చెందిన శ్రీకాళహస్తి దివ్యక్షేత్రంలో వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయాలు రెండు ఉన్నాయి. శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధికి సమీపసంలోని బజారువీధిలోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం, అలాగే బహాదూరుపేటలోని అమ్మవారి ఆలయాల్లో నిత్యం ధార్మిక కార్యక్రమాలు, ఆధ్యాత్మిక చింతనలు ప్రసంగాలు, సభలు జరుపుతున్నారు. ఈ నేపథ్యంలో శ్రీ వావసి కన్యకాపరమేశ్వరి దేవస్థానం పాలకమండలి ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో సంప్రదాయబద్దంగా కళ్యాణ వేదికను ఏర్పాటు చేసారు. నేడు మన సమాజంలో చోటు చేసుకున్న సంప్రదాయబద్దమైన రీతిలో కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా ప్రజ్ఞానంద సరస్వతి (బాలాస్వామి) సారధ్యంలో కళ్యాణోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన వారందరూ స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. స్వామి నుంచి పండ్లు ప్రసాదంగా అందుకున్నారు. ఈ కార్యక్రమాలను పాలకమండలి అధ్యక్షులు జూలుగంటి మురళీమోహన్ గుప్తా గౌరవాధ్యక్షులు ముచ్చేలి సురేంద్రబాబు(చిట్టి) గౌరవ సలహాదారు ఊటుకూరు రమేష్‌బాబు ముచ్చేలి మునిరాజా కార్యదర్శి జాలాది మోహన్, కోశాధికారి మురారి జే.స్వరూప్, ఉపాధ్యక్షులు పేర్ల రమేష్‌బాబు, పైడా బాలాజి సహాయ కార్యదర్శులు పొట్టి భాస్కర్ గుప్తా కుందాంనాగరాజు, పిఆర్ఓ చీదేళ్ళ మహేష్, కుందాం రవి కుమార్ సారధ్యంలో కళ్యాణోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. 46 మంది ఉభయదారులుగా వ్యవహారించారు. వారికి స్వామి ఆశీర్వదించారు.



# ముస్లింలకు రాజ్యాంగం ఇచ్చిన మత స్వేచ్ఛను హరించడానికే కేంద్రం కుట్ర

**విజయవాడ,ఏప్రిల్2,ప్రభాతవార్తప్రతినిధి:ముస్లివ ులకు** రాజ్యాంగం ఇచ్చిన మత స్వేచ్ఛను హరించడానికే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లు తెచ్చి మైనార్టీలను అణచి వేసే కుట్ర చేస్తోందని ఎపిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. దేశ వ్యాప్తంగా ముస్లిముల మనోభావాలు దెబ్బతీయడమే మోడీ అజెండా అని, పార్లమెంట్ ముందుకు సవరణ బిల్లు రావడం అంటే దేశానికి బ్లాక్‌డే అని అన్నారు. దేశ చరిత్రలో ఒక మాయని మచ్చగా మిగిలిపోయే చర్యగా ఆమె అభివర్ణించారు. వక్ఫ్ ఆస్తులను అన్యాక్రాంతం చేయడం కోసమే ఈ పన్నాగమని, వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ దేశంలో 20 కోట్ల మంది ముస్లిములు ఆందోళనలు చేస్తున్నా.. మోడీ పట్టించుకోలేదని విమర్శించారు. లౌకిక రాజ్యంగ పట్ల మోడీ ప్రభుత్వం చిన్న చూపుతో ఉందన్నారు, ఆయనకు ముస్లింలంటే వ్యతిరేకతతో అర్థం కాదన్నారు, వక్ఫ్‌బిల్లు సవరణను ఉపసంహరించుకోవాలన్నారు.

# దుర్గమ్మకు మందార పుష్పార్చన



దాతలకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 2, ప్రభాత'వార్త'** మందార కుసుమప్రియ అయిన దుర్గమ్మవారికి బుధవారం మందార, మల్లె, ఎర్ర కలువలతో ప్రత్యేక పుష్పార్చనలందుకుని దుర్గమ్మ వారు భక్తులను అనుగ్రహించారు. వసంత నవరాత్రోత్సవాల్లో భాగంగా బుధవారం పుష్పాలతో శ్రీ అమ్మవారి అర్చన ప్రాంగణానికి అధికారులు పండితులు, అర్చకస్వాములు తీసుకొచ్చి అక్కడ అమ్మవారికి పూజాదికాలు జరిపించారు.

- నిత్యాన్నదాన పథకానికి విరాళం:

దుర్గమ్మ వారి ఆలయంలో జరిపే నిత్యాన్నదాన పథకానికి బుధవారం విజయవాడకు చెందిన కిలారు ఫణిప్రసాద్ రు.1లక్ష 11వేల 116లను విరాళంగా అందించారు. దాతలకు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన తరువాత వారికి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

# రాష్ట్రాన్ని కరవు రహితంగా మార్చే కార్యక్రమం హంద్రీనీవాతోనే ఆరంభం

## - జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

**విజయవాడ,ఏప్రిల్2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చే కార్యక్రమంతో హంద్రీనీవాతోనే ఆరంభం కావాలని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. విజయవాడ క్యాంపు కార్యాలయంలో బుధవారం హంద్రీనీవా ప్రాజెక్టు పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృష్ణా, గోదావరి జలాలను రాయలసీమకు తరలించి రతనాలసీమగా మార్చాలనే మహత్తర ఆశయంతో ముందుకు వెళుతున్నారని చెప్పారు. ఆయన గొప్ప ఆశయానికి హంద్రీనీవా ప్రాజెక్టు పూర్తి



హంద్రీనీవా ప్రాజెక్టు పనుల పురోగతిపై జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సమీక్ష దృశ్యం

శుభారంభం కావాలని అధికారులకు సూచించారు. ఈ కారణంగానే మునుపెన్నడూ లేని విధంగా ఈ ఏడాది బడ్జెట్లో హంద్రీనీవా కు అత్యధికంగా రూ.3243 కోట్లు కేటాయించిన సంగతి మీరంతా గమనించాలన్నారు. ఆయన స్ఫూర్తిని మీరంతా అందిపుచ్చుకుని మీ, మీ పరిధిలోని పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. 2025 జూన్ కల్లా హంద్రీనీవా మొదటి దశ పనులు పూర్తి చేయాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా చురుగ్గా పని చేయాలన్నారు. ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయి ప్రసాద్, ఈ ఎన్ సి ఎం. వెంకటేశ్వరరావు, ప్రాజెక్టు సీఈలు, ఎస్ ఈలు, ఈ ఈలు మరియు ఏజెన్సీ ప్రతినిధులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఇదే సందర్భంలో మంత్రి రామానాయుడు, వైకాపా హయాంలో హంద్రీనీవా ప్రాజెక్టుకు సంబంధించి జరిగిన అన్యాయాన్ని ప్రస్తావించారు. 2014 19 టిడిపి పాలనలో హంద్రీనీవా కు రూ. 4000 కోట్లు ఖర్చు పెడితే జగన్ ఐదేళ్ల కాలంలో కేవలం రూ. 500 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారని మంత్రి నిమ్మల విమర్శించారు. హంద్రీనీవా పూర్తి కాకపోవడానికి, ఆ పాపానికి ముమ్మాటికి జగనే కారణమని దుయ్యబట్టారు. మాట్లాడితే రాయలసీమ బిడ్డని అని చెప్పుకునే జగన్ రాయలసీమ ద్రోహిగా చరిత్రలో మిగిలిపోయారన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు పరిధిలో ఆనాడు చంద్రబాబు ఏర్పాటు చేసిన 3,850 క్యూసెక్కుల సామర్థం గల మోటార్లను సైతం చేతకాని జగన్ ప్రభుత్వం వాడుకోలేకపోయింది అన్నారు. అంతెందుకు హంద్రీనీవా కరెంట్ బిల్లులు కూడా చెల్లించకుండా బకాయిలు పెట్టిన బాధ్యతారహిత ప్రభుత్వం వైకాపాదేనని మంత్రి నిమ్మల విమర్శించారు. . ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయి ప్రసాద్, ఇఎన్‌సి ఎం వెంకటేశ్వరరావు, ప్రాజెక్టు సిఇ, ఎస్ఇ పాల్గొన్నారు.



మంత్రి సవితకు వినతిపత్రం సమర్పిస్తున్న పూసల రవి

# సంచార జాతులకు 10శాతం రిజర్వేషన్లివ్వాలి

**విజయవాడ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** సంచార జాతుల వారికి 10శాతం రిజర్వేషన్లను ఇవ్వాలంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంచార జాతుల సంఘం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరింది. ఈ మేరకు బుధవారం సచివాలయంలో మంత్రి సవితకు ఏపి సంచార జాతులు మరియు దాసరి రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షుడు పూసల రవి వినతి పత్రం సమర్పించారు. స్వాతంత్ర్యానికి పూర్వం తమ జాతిని బ్రిటీష్ ప్రభుత్వం పలు రకాల నిర్భంధాలు విధించి పనులు చేయించుకునేవారని, స్వాతంత్ర్యం తరువాత సొంత ఊరు, ఇల్లు లేని తమ సంచార జాతులకు సంబంధించిన వృత్తులకు ఆదరణ తగ్గడంతో బిక్షాటన చేస్తూ 98శాతం దరిద్ర రేఖకు దిగువన వున్నారని, తమకు ఎస్సీ, ఎస్టీల మాదిరి 10శాతం రిజర్వేషన్లివ్వాలని, రాజ్యాంగ రక్షణ కల్పించాలని, ప్రత్యేక ఎస్టీ హోదా కల్పించాలని ఆమేరకు అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి పార్లమెంట్‌కు పంపాలని కోరారు.

# పాస్టర్ ప్రవీణ్‌కుమార్‌కు జగ్గయ్యపేట ఫుడ్‌ప్లాజా వద్ద ప్రమాదం జరిగినట్లు సిసి కెమెరాల్లో రికార్డు

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన క్రైస్తవ ఆధ్యాత్మిక ప్రబోధకులు, పాస్టర్ పగడాల ప్రవీణ్‌కుమార్ కేసులో కొత్త విషయాలు వెలుగుచూస్తున్నాయి. గత నెల 24వ తేదీన హైదరాబాద్ నుండి బయలుదేరిన ప్రవీణ్‌కుమార్ ఆరోజు మధ్యాహ్నం తెలంగాణాను దాటుకుని ఆంధ్రాలోకి 11 కిలోమీటర్లు ప్రయాణించిన తర్వాత ఎన్‌టిఆర్‌జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణ శివారులోని విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారి -65 పక్కనగల ఫుడ్‌ప్లాజా సమీపంలో ప్రయాణిస్తున్న బుల్లెట్ వాహనం ఒక క్లింకర్ లారీ వెనుక భాగాన్ని ఢీ కొరా పక్కకు ఒరిగి పడిపోయినట్లు సిసి కెమేరాల్లోని దృశ్యాలు బుధవారం వైరల్ అయ్యాయి. మధ్యాహ్నం గం.3.20ని లకు ఈప్రమాదం జరిగినట్లు ఈ దృశ్యాల ద్వారా తెలుస్తోంది. లారీని ఢీకొని బైక్ పక్కకు పడిపోయిన సందర్భంలో వెనుకనుండి వస్తున్న బస్సుడ్రైవర్ గమనించి చాకచక్యంగా బస్సును పక్కకు నడిపి దాటి పోయినట్లు కూడా స్పష్టంగా కన్పిస్తుంది. లేకుంటే అక్కడే ప్రవీణ్‌కుమార్‌కు పెనుముప్పు వాటిల్లేది. పడిపోయిన ప్రవీణ్‌కుమార్‌ను రోడ్డుపై వెళ్తున్న ఒక వ్యాన్, మరొక వాహనంలోనివారు గమనించి దగ్గరకు వెళ్ళిన తర్వాత ప్రవీణ్‌కుమార్ వాహనం పై నుండి లేచారు. వారు బుల్లెట్‌ను పైకిలేపి స్టాండ్‌వేసి మాట్లాడి వెళ్ళిపోయినట్లు దృశ్యాల్లో ఉంది. ఆ తర్వాత ప్రవీణ్‌కుమార్ తిరిగి తన వాహనంపై ఎక్కి ఐదారుసార్లు కిక్కుకొట్టి స్టార్ట్‌చేసుకుని అక్కడి నుండి వెళ్ళిపోయినట్లు రికార్డు అయ్యింది. కేసు దర్యాప్తు చేపట్టిన రాజమండ్రి పోలీసులు ప్రవీణ్‌కుమార్ హైదరాబాద్‌లో బయలు దేరినప్పటి నుండి కొనసాగిన ప్రయాణానికి సంబంధించిన పూర్తి ఆధారాలను సేకరిస్తున్న క్రమంలో వారం గడిచిన తర్వాత ఇక్కడి సిసి పుటేజిలోని ఈ దృశ్యాలు వెలుగుచూశాయి.



జగ్గయ్యపేట శివారులోని హైవేపై ఫుడ్‌ప్లాజా సమీపంలో సిసి కెమేరాలో రికార్డు అయిన లారీ



పోరుగర్జనలో ప్రసంగిస్తున్న కేశన శంకరరావు

# బిసిలకు 33శాతం రిజర్వేషన్లివ్వాలి: ఢిల్లీలో బిసిల ఉద్యమం

**విజయవాడ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** బిసిలకు 33శాతం రిజర్వేషన్లనివ్వాలని ఏపి బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు డిమాండ్ చేశారు. సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ తో కలిసి ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో బుధవారం జరిగిన బిసి ల పోరుగర్జనలో పాల్గొన్న ఆయన మహిళా రిజర్వేషన్ల బిల్లులో బిసి మహిళల వాటా తేల్చాలన్నారు. జాతీయ సమగ్ర జనగణనలో బిసి కులగణన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారన్నారు.

# ఎసిబి ముందు హాజరైన సమాచార శాఖ మాజీ కమిషనర్ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి

**విజయవాడ,ఏప్రిల్2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏసీబీ కార్యాలయానికి సమాచార శాఖ మాజీ కమిషనర్ తుమ్మా విజయ్ కుమార్‌రెడ్డి విచారణకు హాజరయ్యారు. విచారణకు తప్పనిసరిగా హాజరుకావాలని ఇటీవలే విజయ్ కుమార్‌ను హైకోర్టు ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలతో ఏసీబీ ఆఫీసుకు విజయ్ కుమార్ వచ్చారు. గత ప్రభుత్వంలో సమాచార శాఖ ద్వారా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారన్న ఆరోపణల నేపథ్యంలో ఏసీబీలో నమోదైన కేసుకు సంబంధించి బుధవారంఅప్పటి సమాచార కమిషనర్‌గా పనిచేసిన విజయ్ కుమార్ ఏసీబీ విచారణకు హాజరయ్యారు. ఇప్పటికే కమషనర్‌గా పనిచేసిన విజయ్ కుమార్‌పై కేసు నమోదు చేసినప్పటికీ ఆయన విచారణకు రాకపోవడంతో ఇటీవలే హైకోర్టు ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేసింది.

# విజయవాడ రైతు బజార్‌ను తనిఖీ చేసిన మంత్రి నాదెండ్ల మనోహార్



**విజయవాడ,ఏప్రిల్2,ప్రభాతవార్తప్రతినిధి:** వినియోగాలకు నాణ్యమైన సరుకులు సరసమైన ధరలకు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రైతు బజార్ నిర్వహిస్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈరోజు ఆటోనగర్ లో ఉన్న రైతు బజార్ ను మంత్రి ఆకస్మిక తనిఖీ చేశారు..తనిఖీలలో భాగంగా. అధికారులతో కలిసి ప్రతి షాప్ ను షాపులో ఉన్న సరుకులను పరిశీలించారు... వినియోగదారులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.. రైతు బజార్లో ఉన్న బియ్యం షాప్ లో బియ్యం పరిశీలించి, 26 కేజీల గల బియ్యం బస్తాలు దాదాపు 204 బియ్యం బస్తాలను రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు..ప్రభుత్వం రైతు బజార్‌లలో నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇస్తోంది. రైతు బజార్‌ల నిర్వహణపై మరింత కఠినమైన చర్యలు ఉంటాయన్నారు. ప్రజలు నాణ్యమైన ఉత్పత్తులు పొందేలా అన్ని చర్యలు కొనసాగుతాయి.

# రైళ్లను నిలిపి ప్రయాణికులను దోపిడీ చేసిన దొంగలు



**కావలి (నెల్లూరు), ఏప్రిల్ 2, ప్రభాతవార్త** రైళ్లను నిలిపివేసి దోపిడీ దొంగలు ప్రయాణీకులనుంచి బంగారం, నగదు దోపిడీ చేసిన ఉదంతం తీవ్రసంచలనం సృష్టించింది. ఒక్కసారిగా ప్రయాణీకులు కేకలతో భయకంపితులయ్యారు. ఈ సంఘటనపై రైల్వే డిఎస్పీ మురళీధర్ కావలి ఆర్‌పిఎఫ్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కావలి జిఆర్‌పిఎఫ్ స్టేషన్ పరిధిలో అల్లూరురోడ్డు పడుగుపాడు స్టేషన్ల మధ్య మంగళవారం అర్థరాత్రి 12 గంటలకు గుర్తుతెలియని దుండగులు రైళ్లను నిలిపివేసి నిద్రిస్తున్న ప్రయాణీకులనుంచి బంగారు నగలు, నగదు దోపిడీ చేశారన్నారు. చండీఘడ్ మధురై సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లో ముగ్గురు దుండగులు రైల్లోకి ప్రవేశించి ప్రయాణీకులను భయభ్రాంతులకు గురిచేశారన్నారు. వారివద్ద ఉన్న బంగారు నగలు, నగదు దోపిడి చేశారన్నారు. మరో ఇద్దరు రైలులోపలే ఉండి ఆ మగ్గురు దుండగులకు సహకరించినట్లు డిఎస్పీ తెలిపారు. ప్రయాణీకులను బెదిరించి ఇద్దరు మహిళల మెడల్లో 20 సవర్ల బంగారు నగలను దోపిడీ చేశారన్నారు. మరో వ్యక్తివద్ద ఉన్న బ్యాగును బలవంతంగా లాక్కున్నారన్నారు. దుండగులు ముందుగానే కేబుల్‌వైర్లను కట్‌చేసి సిగ్నల్స్‌ను మార్చి రైళ్లను నిలిపివేసినట్లు తెలిపారు. ఈ ఉదంతం రైల్వే చరిత్రలోనే తీవ్ర సంచలనం సృష్టించింది. ఇకపై ఇలాంటి సంఘటనలు జరగకుండా భద్రతను పెంచుతామని, నేరస్తులను త్వరలోనే పట్టుకుంటామని ఆయన తెలిపారు. గ్యాంగ్‌దోపిడీ దుండగులు పడుగుపాడు స్టేషన్‌లో ట్రాక్‌పై సమస్యను సృష్టించి 20 నిముషాలపాటు రైలును నిలిపివేశారు. ఎస్-4, ఎస్-5 కోచుల్లో మహిళల మెడల్లోని బంగారు నగలు దుండగులు దోపిడి చేశారు.



# సంపత్ వినయగర్‌లో చలివేంద్రం ప్రారంభం



**విశాఖపట్నం, ఏప్రిల్ 2, ప్రభాత వార్త :**
శ్రీ సంపత్ వినయగర్ దేవాలయం లో బుధవారం చలివేంద్రం ప్రారంభించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు మజ్జిగ పంపిణీ చేసారు. ఆలయానికి వచ్చిన భక్తులే కాకుండా ప్రజలు కూడా తమ దాహార్తిని తీర్చుకున్నారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అర్చకులు పి.మోహన్ స్వామి, ఫౌండర్ ట్రస్ట్ టీ. ఆర్.చోళన్ తో పాటు ఆలయ సహాయ కమీషనర్, కార్యనిర్వహణాధికారిణి కె.శిరీష చేతులమీదుగా జరిగింది. సిబ్బంది డి.ఎస్.ప్రసాద్, జి.గోవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కత్తిదూసిన ప్రేమోన్మాదం





ప్రేమోన్మాదం వెర్రితలలేసి యమపాశమవుతోంది. తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశల గొంతు కోస్తోంది.ఇష్టం లేకున్నా వెంటపడి ఉసురు తీస్తోంది. ఆడబిడ్డ కాలు బయట పెడితే తిరిగి వచ్చే వరకు ఆ అమ్మానాన్నలు గుండెలు గుప్పిట్లో పెట్టుకుని ఎదురు చూడాల్సిన దౌర్భాగ్య పరిస్థితి కళ్లకు కడుతోంది. బుధవారం విశాఖలో పట్టపగలే ఓ ప్రేమోన్మాది అత్యంత పాశవికంగా తల్లీ కూతుళ్లపై కత్తితో దాడి చేసాడు.. ఈ ఘటనలో ఒకరు ప్రాణాలు కోల్పోగా మరొకరు మృత్యువుతో పోరాడుతున్నారు. ఈ నేపథ్యంలో విశాఖ నగరం ఉలిక్కి పడింది .. ఇదే తరహాలో గతంలో న్యూ పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ప్రేమోన్మాద ఘటన గుర్తుకొస్తుంది..



- పెళ్ళికి నిరాకరించినందుకు విచక్షణారహితంగా కత్తితో దాడి
- తల్లి మృతి, యువతి పరిస్థితి విషమం
- శ్రీకాకుళం సమీపంలో నిందితుడు అరెస్టు
- ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించిన సీపీ శంఖబ్రత
- బాధితురాలి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసిన హోం మంత్రి అనిత
- నిందితుడిని నడిరోడ్డుపై ఉరి తీయాలనీ బాధితురాలి బందువుల డిమాండ్

**(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త ) :**
ప్రేమ పేరుతో రాక్షస చర్యలకు దిగి,మనసివ్వని నేరానికి ప్రాణాలు తీసున్న ఉన్మాదుల సంఖ్య సమాజంలో నేడు వేగంగాపెరుగుతోంది. ప్రేమ పేరుతో యువతులు వెంటపడుతున్న పోకిరీలు.. తమ ప్రేమను అంగీకరించని సందర్భాల్లో విచక్షణను కోల్పోయి మృగాల్లా ప్రవర్తిస్తున్నారు . తాజాగా మరో ప్రేమోన్మాద ఘటన చోటుచేసుకొంది. ప్రేమ పేరుతో ఓ యువకుడు సైకో లాగా ప్రవర్తించాడు. ఓ యువతిని

⏭ తరువాయి 8లో..




## ప్రేమోన్మాది ఘటనపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి



**( విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త )**
విశాఖపట్నంలో యువతిపై ప్రేమోన్మాది దాడిలో ఒకరు ప్రాణాలు కోల్పోవడం, మరొకరు ప్రాణాపాయ స్థితిలో ఉండటంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.. దాడిని అడ్డుకునే ప్రయత్నంలో నిందితుడి చేతిలో యువతి తల్లి నక్కా లక్ష్మి ప్రాణాలు కోల్పోవడం విచారకరం అన్నారు. ఈ ఘటనపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న యువతి ఆరోగ్య పరిస్థితిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. బాధిత యువతికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు సూచించారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు.



## ప్రేమోన్మాది ఘాతుకంపై హోంమంత్రి అనిత ఆగ్రహం

- కఠినంగా శిక్షించాలంటూ ఆదేశం

- వార్త 8లో..



## విశాఖ ఘటన దురదృష్టకరం

3 గంటల వ్యవధిలోనే నిందితున్ని అరెస్ట్ చేసాం
బాధితురాలికి కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం అందిస్తున్నాం
గత ప్రభుత్వం లేని దిశ చట్టంతో మహిళలను మోసం చేసింది
జిల్లా ఇన్చార్జి మంత్రి,రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి

- వార్త 8లో..



## ప్రేమోన్మాది దాడి అమానుషం

భీమిలి ఎమ్మెల్యే గంటా

⏭ వివరాలు 8లో..

## నక్కపల్లి వారపుసంతలో.. భారీ అగ్ని ప్రమాదం..

**కాలి బూడిదైన వ్యాపారస్తుల పాకలు...**
**రూ.15 లక్షలు ఆస్తి నష్టం.!**
**సహాయక చర్యల్లో అధికారులు, నాయకులు, గ్రామస్తులు..!**



**(నక్కపల్లి ,ప్రభాతవార్త)**
నక్కపల్లి జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న వారపు సంత బుధవారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురైంది.! ఏ విధంగా మంటలు వ్యాపించాయో ఎవరికీ అర్థం కావడం లేదు. ఒక్కసారిగా అగ్ని మంట ఒక పాక దగ్గర మొదలై వీస్తున్న గాలికి సంతలో ఉన్న 55 పాకలను ఒకేసారి చుట్టేసింది. సుమారు 15 లక్షలు ఆస్తి నష్టం జరిగి ఉండవచ్చు అంచనా వేస్తున్నారు.

⏭ తరువాయి 8లో..

## గ్రామస్తుల చిత్తశుద్ధికి మద్దతు

- సహకరించిన రైతులకు చేదోడు
- విఎంఆర్డిఏ కమిషనర్ విశ్వనాథన్ నిర్ణయానికి గ్రామస్తులు ఫిదా
- అందరి కోసం వీఎంఆర్డీఏ నినాదంతో చైర్మన్ ప్రణవ్ గోపాల్

**(విశాఖపట్నం - ప్రభాత వార్త)**
ల్యాండ్ పూలింగ్ పథకం ద్వారా అభివృద్ధికి ఇచ్చిన రామవరం, గంగసాని అగ్రహారం - 1,2 గ్రామాల రైతుల నిరీక్షణకు విఎంఆర్డిఏ కమిషనర్ విశ్వనాథన్ తెరదించారు.. గ్రామస్తుల చిత్తశుద్ధికి మద్దతు పలికారు.. సహకరించిన రైతులకు చేదోడుగా నిలిచారు..గత 9 సంవత్సరాలుగా ఫల సాయాన్ని వదులుకొంటూ సుమారు 245 ఎకరాలు భూములను ల్యాండ్ పూలింగ్ పథకం ద్వారా అభివృద్ధికి ఇచ్చిన భూమిలో పూజ చేసి పనులను ప్రారంభించారు.. ఈ సందర్భంగా వి.ఎం.ఆర్.డి.ఏ కమిషనర్ విశ్వనాథన్ మాట్లాడుతూ పనులను అత్యంత వేగముగా 6 నుంచి 9 నెలల మధ్య పూర్తి చేస్తామన్నారు. ఛైర్పర్సన్ ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతాయనడానికి రామవరం, గంగసాని అగ్రహారం లేఅవుట్లు అభివృద్ధి పనులు ఒక

⏭ తరువాయి 8లో..



## సాంకేతిక పరిజ్ఞానంతో అద్భుతాలు

**ఉప కులపతి సూర్య ప్రకాశరావు**
**ఘనంగా అవంతి ఇంజనీరింగ్ కళాశాల 25వ వార్షికోత్సవం**




అవంతి ఇంజనీరింగ్ కళాశాల 25వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. అవంతి విద్యాసంస్థల వ్యవస్థాపకులు మాజీ మంత్రి ముత్యంశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జాతీయన్యాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ సూర్య ప్రకాశరావు పాల్గొని ఇంజనీరింగ్ విద్యార్థులకు చట్టం

⏭ తరువాయి 8లో..

**మాకవరపాలెం, ఏప్రిల్ 2, ప్రభాత వార్త**
సాంకేతిక పరిజ్ఞానంతో అద్భుతాలు సాధించడంతో పాటు అదే సాంకేతిక విద్యను దుర్వినియోగం చేస్తే చట్టరీత్యా నేరం అన్న విషయం కూడా గ్రహించాలని దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి సూర్య ప్రకాశరావు అన్నారు. బుధవారం మాకవరపాలెం అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో టెక్ వైబ్ -2025 పేరుతో




## జనవాని కార్యక్రమానికి విశేష స్పందన...



**ఎలమంచిలి ,ఏప్రిల్ 02, ప్రభాతవార్త:**
నియోజకవర్గం రాంబిల్లి మండలం వెంకటాపురం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజల వద్ద నుండి అర్జీలను స్వీకరించారు. ప్రజల వద్ద నుండి స్వీకరించిన అర్జీలను స్వయంగా ఎమ్మెల్యే సుందర విజయకుమార్ తీసుకుని పరిష్కార మార్గాన్ని కూడా అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కారం చేశారు. ఈ సందర్భంగా సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రజలకు ఎటువంటి సమస్య రాకూడదని సమస్య అనేది ఉంటే వెంటనే పరిష్కారం చేసేందుకు ప్రయత్నం చేయడం జరుగుతుందని, ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగపరుచుకు ని సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు నాయకులు దిన్ బాబు, నూకన్న దొర ఎంపిటిసి సన్యాసిరావు మహిళా అధ్యక్షురాలు వడ్డీ దాసు, కార్యకర్తలు సర్పంచులు ఎంపీటీసీలు వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## రెవిన్యూ సేవలలో జాప్యం ఉండకూడదు

**పేదవారికి ఉచిత విద్యుత్ పంపిణీకి సోలారు యూనిట్ల ఏర్పాటు**
**జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్**



⏭ వివరాలు 8లో..

# రెవిన్యూ సేవలలో జాప్యం ఉండకూడదు

## పేదవారికి ఉచిత విద్యుత్ పంపిణీకి సోలారు యూనిట్ల ఏర్పాటు

### జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

అనకాపల్లి, ఏప్రిల్ 2, ప్రభాత వార్త :

రెవిన్యూకు సంబందించిన సేవలలో జాప్యం ఉండకూడదని, సేవలకు సంబంధించిన ధరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. బుధవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంనుండి రెవిన్యూ శాఖకు సంబంధించిన రీసర్వే, మ్యుటేషన్లు, ఇంటిస్థలాలు క్రమబద్ధీకరణ, నీటితీరువా వసూలు తదితర అంశాలపై తహశీల్దార్లతో జిల్లా కలెక్టరు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ సమీక్ష నిర్వహిస్తూ రెవిన్యూ సేవలకు సంబంధించిన ధరఖాస్తులపై గడువులోపల చర్యలు తీసుకోవాలని తెలిపారు. రీసర్వే పనులు వేగవంతం చేయాలని తెలిపారు. కొన్ని మండలాలలో ఆటో మ్యుటేషన్లు పెరగడం, ఎక్కువ మ్యుటేషన్లను తిరస్కరించడంపై నివేదిక అందజేయాలని తహశీల్దార్లను ఆదేశించారు. దీనిపై రెవిన్యూ డివిజినల్ అధికారులు రోజువారీ పర్యవేక్షణచేసి నివేదిక అందించాలని తెలిపారు. అభ్యంతరం లేని ప్రభుత్వ భూములలో తేది.15.10.2019 నాటికి ఇళ్లు కట్టుకొని, ప్రస్తుతం నివాసముంటూ, ఇంటికి సంబంధించిన ఆధార పత్రాలు కలిగి, ఎక్కడా ఇళ్లు లేని వారికి ప్రభుత్వం కల్పించిన క్రమబద్ధీకరణ పథకానికి సంబంధించిన ధరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు. కొత్తగా ఇంటి స్థలాలకొరకు ధరఖాస్తు చేసుకొన్నవారికి కేటాయించుటకు ప్రస్తుతం గల లేఅవుట్ లలో అందుబాటులో గల స్థలాల వివరాలు సేకరించి సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. రీ-సర్వే కు సంబంధించి వివరాలు నమోదు, హద్దులు నిర్ణయం భూయజమానులు సమక్షంలోనే చేయాలని, భూమిలేనివారికి భూమిఉన్నట్లు నమోదు చేసిన యెడల కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయకట్టు భూములకు నీటితీరువా వసూలు చేయాలని, జిల్లాలో సుమారు 17కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయని, వారంరోజులలో వసూలుపూర్తి చేయుటకు చర్యలుతీసుకోవాలన్నారు. కోర్టు కేసులకు సంబంధించి పెండింగు లేకుండా వెంటనే కోర్టులలో కౌంటర్లు దాఖలుచేయాలని జిల్లా కలెక్టరు తెలిపారు. సమాచార హక్కుచట్టం ద్వారా వచ్చే ధరఖాస్తులకు మీ దగ్గర గల సమాచారాన్ని వెంటనే గడువులోపల అందించాలన్నారు. పదవీ విరమణ చేయుచున్న ఉద్యోగులకు సంబంధించిన పెన్షను ప్రపోజల్స్ ముందుగానే పంపించాలని, వారికి అందించవలసిన ఆర్థిక ప్రయోజనాలను పదవీవిరమణ రోజునే అందించి, గౌరవప్రదంగా సాగనంపేలా చర్యలు తీసుకోవాలని తెలియజేసారు. జిల్లాను నాటుసారా రహిత జిల్లాగా మార్చాలని, అందుకుగాను నాటుసారా కు సంబంధించిన సమాచారాన్ని గ్రామ అధికారులు ఎక్సైజ్ శాఖకు అందించాలని, ఎక్సైజ్ శాఖ వారు దాడులు చేసినప్పుడు వారికి సహకరించాలని తెలిపారు. నాటు సారా తయారీ, రవాణా విక్రయాలు చేస్తూ, తరచూ నేరం చేసేవారిపై బైండోవరు చేయునపుడు కఠినంగా వ్యవహరించాలన్నారు. ముఖ్యమంత్రి వారి ఆదేశాల ప్రకారం ఉచిత విద్యుత్ పొందుతున్న ఎస్.సి., ఎస్.టి. వినియోగదారులకు ఉచిత కరెంటు అందించుటకు వారి ఇంటిపై సోలారు యూనిట్లు ఏర్పాటు చేయాలని, స్థలంలభ్యత లేని వారికి సరఫరాచేయుటకు ఏపిఇపిడిసిఎల్ ద్వారా సోలారు యునిట్ ఏర్పాటుకు కనీసం 50 సెంట్లు ఉండేవిధంగా భూమిని గుర్తించి వివరాలు అందించాలని తెలిపారు. అందుకుగాను లేఅవుట్ లలో సామాజిక అవసరాలకు విడిచిపెట్టిన స్థలాలను కూడా పరిశీలించాలని జిల్లా కలెక్టరు పేర్కొన్నారు. జాయింటు కలెక్టరు ఎమ్.జాహ్నవి మాట్లాడుతూ రెండవ విడత రీసర్వే చేపడుతున్న గ్రామాలలో గ్రామసభలు నిర్వహించాలని, రీ సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ముందుగా భూయజమానులకు నోటీసులు అందజేయాలని తెలిపారు. సర్వేకు అదనపు సిబ్బంది అవసరమైతే కేటాయించడం జరుగుతుందని తెలిపారు. వార్తాపత్రికలలో వచ్చే ప్రతికూల వార్తలపై వెంటనే చర్యలు తీసుకొని, నివేదికను అందజేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, సర్వే లేండు రికార్డ్సు సహాయ సంచాలకులు గోపాలకృష్ణ, కె.కె.ఆర్.సి. స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఎస్.వి.ఎస్. సుబ్బలక్ష్మి, జిల్లా పౌర సరఫరాల అధికారి కె.వి.ఎల్.ఎన్. మూర్తి, ఆర్.డి.ఒ.లు, కలెక్టరు కార్యాలయ సూపరింటెండెంట్ లు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

# ప్రేమోన్మాది దాడి అమానుషం

### భీమిలి ఎమ్మెల్యే గంటా

(విశాఖపట్నం - ప్రభాత వార్త)

మధురవాడ స్వయంకృషి నగర్ లో ప్రేమోన్మాది దాడి సంఘటన తీవ్రంగా కలచివేసిందనీ భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విచారణ వ్యక్తం చేశారు. ప్రేమ పేరుతో వేధిస్తున్న ఉన్మాది నవీన్ - నక్కా దీపికపై దాడి చేసి తీవ్రంగా గాయపరచడంతో పాటు అడ్డు వచ్చిన తల్లి లక్ష్మిపై దాడి చేసి హత్య చేయడం సభ్య సమాజం తలదించుకునే ఘటంన అన్నారు. తీవ్రంగా గాయపడిన దీపికకు మెరుగైన వైద్య సేవలందించి, బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకుంటాం అన్నారు.

# ప్రేమోన్మాది ఘాతుకంపై హోంమంత్రి అనిత ఆగ్రహం

- కఠినంగా శిక్షించాలంటూ ఆదేశం

(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త):

విశాఖలో ప్రేమోన్మాది ఘటన పై హెూంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు. ఈ ఎక్రమంలో ప్రేమోన్మాది ఘాతుకం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖపట్నంలో యువతిపై ప్రేమోన్మాది దాడిలో ఒకరు ప్రాణాలు కోల్పోవడం, మరొకరు ప్రాణాపాయ స్థితిలో ఉండటం పై హెూంమంత్రి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దాడిని అడ్డుకునే ప్రయత్నంలో నిందితుడి చేతిలో యువతి తల్లి నక్కా లక్ష్మి ప్రాణాలు కోల్పోవడం విచారకరం అన్నారు. ఈ ఘటన పై విశాఖ సీపీ శంఖబ్రత బాగ్చీతో హెం మంత్రి అనిత ఫోన్లో మాట్లాడారు. బాధితురాలి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఆ యువతికి మెరుగైన వైద్యం అందించాలని ఆమె సూచించారు. దాడికి పాల్పడిన నిందితుడిని పట్టుకుని కఠినంగా శిక్షించాలని పోలీసులను ఆదేశించారు.

# విశాఖ ఘటన దురదృష్టకరం

3 గంటల వ్యవధిలోనే నిందితున్ని అరెస్ట్ చేసాం

బాధితురాలికి కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం అందిస్తున్నాం

గత ప్రభుత్వం లేని దిశ చట్టంతో మహిళలను మోసం చేసింది

జిల్లా ఇన్చార్జి మంత్రి,రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి

(విశాఖ క్రైమ్ -బీప్రభాత వార్త)

విశాఖలో జరిగిన ప్రేమోన్మాద ఘటన దురదృష్టకరమని జిల్లా ఇన్చార్జి మంత్రి,రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు.ఘటన జరిగిన 3 గంటల్లోనే నిందితుడ్ని అరెస్టు చేశాం అన్నారు.మహిళల రక్షణ పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇదే నిదర్శనం అన్నారు.ఘటన జరిగిన వెంటనే జిల్లా ఇన్చార్జి మంత్రిగా తాను, హెూంమంత్రి అనిత సీపీతో మాట్లాడి చర్యలకు ఆదేశించాం అన్నారు.ఈ ఘటనను సీఎం స్వయంగా పర్యవేక్షిస్తున్నారని అన్నారు.దాడిలో గాయపడిన యువతికి కార్పొరేట్ హాస్పటల్లో మెరుగైన వైద్యం అందిస్తున్నాం అన్నారు.గత 5 ఏళ్ల వైసిపి పాలనలో మహిళలపై దాడులు దౌర్జన్యాలు, అఘాయిత్యాలు నిత్య కృత్యంగా మారాయన్నారు.లేని దిశ చట్టంతో మహిళలను మోసం చేసింది మీరు కాదా జగన్ ? అని ప్రశ్నించారు. చేతనైతే సలహాలు ఇవ్వాలే తప్పా విమర్శలు చేయడం సరికాదన్నారు.మహిళల రక్షణ, భద్రత అంశాల్లో ప్రభుత్వం రాజీపడే ప్రసక్తే లేదన్నారు.

# గ్రామస్తుల చిత్తశుద్ధికి మద్దతు



(7వ పేజీ నుంచి తరువాయి)

ఉదాహరణ మాత్రమేనని అన్నారు.భీమిలి శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో ఉడా అభివృద్ధి పరచిన ఎంవిపి కాలనీ లేఅవుట్, మిథిలాపురి కాలనీ లేఅవుట్లకు సరిసమానంగా రామవరం గంగసాని అగ్రహారం లేఅవుట్లు అన్ని ఆధునిక వసతులతో కూడిన అగ్రశేణి లేఅవుట్ గా తీర్చిదిద్దుతామన్నారు. భవిష్యత్తులో ఈ పరిసర ప్రాంతాలలో ఐటీ కంపెనీలు వచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని, అదేకనుక జరిగితే ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్ బలరామరాజు, కార్యనిర్వహక ఇంజినీర్ దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నక్కపల్లి వారపు సంతలో..

# భారీ అగ్ని ప్రమాదం..



(7వ పేజీ నుంచి తరువాయి)



సంతను అనుకొని పక్కనే ఉన్న అగ్నిమాపక కేంద్రంలో అందుబాటులోకి వాహనం లేకపోవడంతో ఈ అగ్ని మంటలకు కు సంతలో ఉన్న పాకలతోపాటు పక్కనే ఉన్న గడ్డి కుప్పలు కూడా కాలి బూడిదయ్యాయి. మరో రెండు రోజుల్లో వారపు సంత మొదలు కాబోతుంది. అటువంటి సమయంలో ఈ అగ్ని ప్రమాదం ఊహించిన రీతిలో జరగడం గ్రామంలో పెద్ద ఎత్తున చర్చనీయాంసమైంది. వారపు సంతను ఆనుకుని ఉన్న అల్లాడ సత్యనారాయణ, కోసూరి అప్పారావు గృహాలు ఉన్నాయి. ఈ పాకలకు మంటలు వ్యాపించడంతో ఒక్కసారిగా ఇండ్ల లోనుంచి భయంతో పరుగులు తీశారు. అనుకోని పరిస్థితుల్లో ఇంట్లో నుంచి ఇరు కుటుంబాలు చంటి బిడ్డలను తీసుకొని పరుగులు తీశారు. మంటలు ఎప్పటికీ అదుపు రాకపోవడంతో ఏమి చేయాలో తోచని పరిస్థితుల్లో జాతీయ రహదారిపైకి విషయం తెలిసిన వెంటనే అధికారులు ఇటు గ్రామస్తులు చేరుకొని ఏ విధంగా మంటలను అదుపు చేయాలో అర్థం కాక అటు అందుబాటులో ఫైర్ ఇంజన్ లేకపోవడంతో కొంతసేపు అందరిలో గందరగోళం చోటు చేసుకుంది. హుటా హుటిన విషయం తెలిసిన వెంటనే సిఐ కె. కుమారస్వామి, తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి ,ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ,మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, ఉప సర్పంచ్ వీసం రాజు, మాజీ జడ్పిటిసి కొప్పిశెట్టి కొండబాబు, సంత నిర్వాహకులు దేవవరపు కొండలరావు, కళాసిలి సంఘం నాయకులు అడ్డూరి అప్పారావు, వీఆర్వో కామరాజు, పంచాయతీ కార్యదర్శి మూర్తి లతోపాటు పలువురు గ్రామస్తులు సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసేందుకు శతవిధాలా ప్రయత్నాలు చేశారు. సీఐ కే .కుమారస్వామి, టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ తో సహా పలువురు హుటాహుటిన ఎలమంచిలి నుంచి ఫైర్ ఇంజన్ ను, హెటిరో నుంచి ఫైర్ ఇంజన్ ను రప్పించి మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. అప్పటికే పాకలు పూర్తిస్థాయిలో కాలి బూడిద అయ్యాయి. ఫైర్ స్టేషన్ పక్కనే ఉండి సమయానికి అందుబాటులో లేకపోవడంతో పెద్ద నష్టం చోటు చేసుకుందని ఇటు నాయకులు, అటు అధికారులు, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ రహదారిని ఆనుకొని వారపు సంత ఉండటం ఒక్కసారిగా అగ్ని మంటలు వ్యాపించడంతో రహదారంతా పొగ వ్యాపించింది. ముందస్తు చర్యలుగా భావించిన సిఐ కె. కుమారస్వామి, ఏఎస్ఐ సత్యనారాయణ తదితరులు ట్రాఫిక్ ను పక్క దారిలో మళ్లించారు. మంటలను అదుపు చేసేందుకు హెట్టిరో సేఫ్టీ జి ఎం కు ల్లయ్య రెడ్డి స్పందించి ఫైర్ ఇంజన్ ను పంపించడం, ఎలమంచిలి ఫైర్ సిబ్బంది స్పందించిన తీరు పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ అగ్నిప్రమాదం ఏ విధంగా జరిగింది అనేది సీఐ కె. కుమార్ స్వామి ఆధ్వర్యంలో దర్యాప్తు మొదలుపెట్టారు.

**అగ్ని ప్రమాదానికి గురైన వారపు సంత లో ప్రభుత్వమే షెడ్లు నిర్మించాలి- సిపిఎం**

. అనకాపల్లి జిల్లా, నక్కపల్లి లో శుక్రవారం నాడు జరిగే ఎండి చేపలు, గొర్రెలు,మేకలు, కూరగాయలు వారపు సంత రాష్ట్రంలో నే ఎంతో ప్రసిద్ధిగాంచినది, అయితే బుధవారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదానికి గురై వ్యాపారస్తులు నిర్మించుకున్న కమ్మలు పాకలు పూర్తిగా అగ్నికి దగ్ధం అయ్యాయి. దీని కారణంగా చిరు వ్యాపారులు పూర్తి గా నష్టం పోవడం జరిగింది, కావున ప్రభుత్వమే బాధ్యత తీసుకుని షెడ్లు నిర్మించి వ్యాపారులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మండల కార్యదర్శి ఎం.రాజేష్ కోరారు.

# సాంకేతిక పరిజ్ఞానంతో అద్భుతాలు

(7వ పేజీ నుంచి తరువాయి)

పరిధిలోని అంశాలను వివరించారు. విద్యార్థులు నేర్చుకున్న పరిజ్ఞానాన్ని దేశ అభ్యున్నతికి పాటుపడాలి తప్పా అదే సమయంలో చట్టాన్ని నిర్లక్ష్యం చేసి దోషులుగా మిగలకూడదని హితవు పలికారు. కార్యక్రమంలో అవంతి విద్యాసంస్థల అధినేత ముత్యం శెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు అధ్యాపకుల వద్ద నేర్చుకున్న పరిజ్ఞానంతో పాటు పరిశ్రమలు నేరుగా దర్శించడం వలన నేర్చుకున్న పరిజ్ఞానం వృద్ధి చెందుతుందన్నారు. విద్యార్థి దశలో సమయం వృథా కాకుండా పాఠ్య పుస్తకాలతో పాటు ఇతర అంశాలకు చెందిన పుస్తకాలు చదవడం వలన పరిజ్ఞానం మరింత బలపడుతుందన్నారు. ఈ విధంగా సంపాదించిన జ్ఞానాన్ని మీ అభివృద్ధి తో పాటు దేశానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని శ్రీనివాసరావు సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ బిందు మాధవి (జేఎన్టీయూ విజయనగరం) మాట్లాడుతూ విశ్వవిద్యాలయాల నుంచి ఉత్తమ ప్రతిభ సాధించి పట్టాలు సాధిస్తే సరిపోదని, వాస్తవిక సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించినప్పుడే మనం నిజమైన విజయం సాధించినట్లుగా భావించాలన్నారు. సమస్యలు వదిలిపెట్టకుండా సమర్ధవంతంగా ఎదుర్కోవాలన్నారు. సృజనాత్మకత నైతిక విలువలు కలిసి పనిచేయడం వలన అద్భుతమైన విజయాలు సాధించడం వచ్చిననే ప్రముఖులు చెప్పిన మాటలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎన్. రవికుమార్ (ఎన్ ఎస్ టి ఎల్ విశాఖపట్నం) మాట్లాడుతూ మనం విజయాలు సాధించేందుకు అపజయాలే మనల్ని ప్రేరేపిస్తాయని, ఏపీజే అబ్దుల్ కలాం తన మొదటి అపజయాన్నే విజయంగా మలుచుకున్న విషయాన్ని ఈ సందర్భంగా వివరించారు. భారతీయ సాంకేతికతను ఉపయోగించి దేశ రక్షణకు అవసరమైన ఆయుధాలు తయారు చేయడంలో ఎన్ ఎస్ టి ఎల్ ముందంజలో ఉందన్నారు. అవంతి ప్రిన్సిపాల్ సి.మోహన్ రావు మాట్లాడుతూ అవంతి ఇంజనీరింగ్ కళాశాల మాకవరపాలెం (తామరం) లో1999లో స్థాపించి 25 సంవత్సరాల పూర్తి చేసుకొని వేలాదిమంది ఇంజనీరింగ్ విద్యార్థులను తయారుచేసిందన్నారు. దినదినాభివృద్ధి చెందుతూ ఎన్బీఏ, నాక్,విద్య ప్రామాణిక సంస్థలతో ఉత్తమ రేటింగ్ సాధించి 2024 లో కళాశాల10 సంవత్సరాల పాటు స్వయం ప్రతిపత్తి హెూదా సాధించిందని తెలియజేశారు. విద్యార్థులకు ఉద్యోగ సాధన ఆధారిత శిక్షణ అందజేస్తూ ఎన్నో కుటుంబాలలో ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు అవకాశం కల్పించిన కళాశాలగా అవంతి కళాశాల నిలవడం గర్వంగా ఉందన్నారు. అవంతి కళాశాల 25వ వార్షికోత్సవానికి విచ్చేసిన ముఖ్య అతిథులకు సంస్థల అధినేత శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ మోహన్ రావు చేతుల మీదుగా సాలువతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. అవంతి వార్షికోత్సవాలు సందర్భంగా నిర్వహించిన క్రికెట్ వాలీబాల్ కోకో 400 మీటర్ల పరుగు పందెం షాట్ పుట్ లాంగ్ జంప్ వంటి పోటీల నిర్వహించారు. అవంతి విద్యాసంస్థల్లో చదివి ప్రముఖ కంపెనీలలో ఉద్యోగం సాధించిన విద్యార్థి విద్యార్థులకు ఈ సందర్భంగా నియామక పత్రాలను అందజేశారు. పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా జ్ఞాపికలు ప్రశంసా పత్రాలు అందజేశారు. వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ నేపథ్య గాయకురాలు మిస్ హారిక నారాయణన్ తో నిర్వహించిన సంగీత విభావరి విద్యార్థి విద్యార్థులను ఉర్రూతలూగించింది. కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు వివిధ దేశభక్తి గీతాలను వినోదంతో ఇతివృత్తం కూడిన నృత్యాలు ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో అవంతి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన అధ్యాపకులు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొనగా, అవంతి కళాశాల పరిపాలనాధికారి డేనియల్ రాజ్ తదితర పాల్గొన్నారు.

# సింహాచలం స్వామి చందనోత్సవానికి హోంమంత్రికి ఆహ్వానం



నక్కపల్లి - (ప్రభాత వార్త)

విశాఖపట్నంలోని సింహాచలం క్షేత్రంలో ఈ నెల 8న జరిగే వార్షిక తిరు కల్యాణోత్సవం, 30న జరిగే అప్పన్న స్వామి నిజరూప దర్శనం చందనోత్సవాలకు హాజరు కావాలని రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనితని ఆలయ ఈవో కొమ్ముల సుబ్బారావు ఆహ్వానించారు. బుధవారం విజయవాడలోని హెూంమంత్రి క్యాంపు కార్యాలయంలో కలిసి ఆమెకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా అప్పన్నస్వామి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాలను ఆలయ ఈవో హెూంమంత్రికి అందజేశారు.

# కత్తి దూసిన ప్రేమోన్మాదం

(7వ పేజీ నుంచి తరువాయి)

ప్రేమ పేరుతో బెదిరిస్తూ.. ఏకంగా ఆమె ఇంటికి వెళ్లి దాడి చేశాడు. నగరంలోని మధురవాడ స్వయం కృషి నగర్లో నివాసం ఉంటున్న యువతి, ఆమె తల్లిపై విచక్షణారహితంగా నిందితుడు కత్తితో దాడికి తెగబడ్డాడు. ఆ యువతిని రక్షించేందుకు యువతీ తల్లి విశ్వప్రయత్నాలు చేసింది. దీంతో నిందితుడు యువతి తల్లి పైన కత్తి పోట్లకు దిగాడు. ఈ క్రమంలోనే తీవ్ర గాయాలు అయిన ఆ యువతి తల్లి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ఈ ప్రేమోన్మాది కత్తి దాడిలో యువతికి కూడా తీవ్ర గాయాలు అయ్యాయి.వివరాల్లోకి వెళ్తే శ్రీకాకుళం జిల్లా ,పుర్లీ గ్రామానికి నక్కా దీపికా (20) విశాఖలోని ఓ కళాశాలలో డిగ్రీ చదువుతూ ఇంట్లోనే ఉంటుంది . కొంతకాలంగా ఓ యువకుడు ఆమెను ప్రేమ పేరుతో ఆరేళ్లుగా వేధిస్తున్నాడు. అయితే దీపిక అతని ప్రేమను తిరస్కరించింది. దీంతో కక్ష పెంచుకున్న యువకుడు బుధవారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో ఓ యువకుడు బాధితురాలు దీపిక ఇంట్లోకి చొరబడి కత్తితో దాడి చేశాడు.ఆ సమయంలో యువతీ పై దాడిని ఆమె తల్లి అడ్డుకోగా ప్రేమోన్మాది తల్లి పైన కూడా దాడి చేసాడు .. ఈ దాడిలో దీపిక తల్లి నక్కా లక్ష్మి (43) అక్కడికక్కడే మృతి చెందింది. దీపికకు తీవ్ర గాయాలయ్యాయి .. వెంటనే నిందితుడు అక్కడి నుండి పరారయ్యాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు .. పీఎంపాలెం పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని దీపికను చికిత్స నిమిత్తం స్థానిక గాయత్రీ ఆసుపత్రికి తరలించారు. నక్కా లక్ష్మి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కెజిహెచ్ కు తరలించారు. ఘటనాస్థలం నుంచి పరారైన నిందితుడు శ్రీకాకుళం జిల్లా ,వీరఘట్టం కు చెందిన నవీన్ ను పోలీసులు శ్రీకాకుళం సమీపంలో అరెస్ట్? చేశారు. ఆరు సంవత్సరాలుగా ప్రేమ,పెళ్లి పేరిట యువతిని వేధించినట్టు తెలుస్తుంది.మొదట పెళ్ళికి అంగీకరించినప్పటుకి అతని బిహేవియర్ వలన మరలా పెళ్ళికి నిరాకరించినట్టు తెలుస్తుంది ..దీంతో కోపం పెంచుకొన్న ప్రేమోన్మాది ఈ దారుణానికి ఒడిగట్టినట్టు తెలుస్తుంది. ఇదిలా ఉండగా విశాఖలో గతంలో న్యూ పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఘటన ఇంకా మరువకముందే తాజాగా మధురవాడలో జరిగిన మరో సంఘటన నేపథ్యంలో నగరంలో తీవ్ర కలకలం రేపుతోంది.

**ఘటన స్థలాన్ని పరిశీలించిన సీపీ శంఖబ్రత :**

విశాఖ నగరంలోని మధురవాడ ,స్వయం కృషి నగర్ లో జరిగిన ప్రేమోన్మాది ఘటన నేపథ్యంలో విశాఖ పోలీస్ కమిషనర్ ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.దాడికి గల కారణాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఘటనకు కారకుడైన నిందితుడిని వెంటనే అరెస్ట్ చేయాలనీ ఆదేశించారు.

**ప్రేమోన్మాది ఘటనపై స్పందించిన హెూంమంత్రి అనిత :**

విశాఖలో జరిగిన ప్రేమోన్మాది ఘటనపై హెూంమంత్రి అనిత స్పందించారు .. విశాఖ నగర పోలీస్ కమీషనర్ శంకబ్రత బాగ్చీతో ఫోన్ లో మాట్లాడారు. బాధితురాలు నక్క దివ్య ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు . దివ్యకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశించారు. ప్రేమోన్మాదికి కఠిన శిక్ష పడేలా చేయాలనీ పోలీసులను ఆదేశించారు. . దివ్య తల్లి లక్ష్మి మృతిపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు.

**నిందితుడు నవీన్ ను నడిరోడ్డుపై ఉరి తీయాలి : బాధితురాలి బంధువులు**

నిందితుడు నవీన్ ను నడిరోడ్డుపై ఉరి తీయాలనీ మృతురాలు లక్ష్మి చెల్లి డిమాండ్ చేసారు. .పెళ్లి చేస్తామని చెప్పిన కానీ దారుణంగా చంపాడనీ కన్నీరు పెట్టుకొంది .. నిందితుడిని కాళ్ళు, చేతులు నరికి కఠినంగా శిక్షించాలనంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రభుత్వం తక్షణమే స్పందించాలని ఆమె అన్నారు.

# ఆర్నెల్లలో రైతులకు అభివృద్ధి చేసిన ప్లాట్లు పంపిణీ

## మాదాపూర్, గచ్చిబౌలి స్థాయిలో ఆనందపురం అభివృద్ధి - ఐటీ కోసం తర్లువాడలో 200 ఎకరాలు

### ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

ఆనందపురం ఏప్రిల్ 2, ప్రభాతవార్త:




మండలంలోని గంగసాని అగ్రహారంలో వి.ఎం.ఆర్.డి.ఎ అభివృద్ధి చేస్తున్న లే అవుట్ లో ప్లాట్ల ను 6 నెలల్లో రైతులకు అందజేసి ఆదర్శంగా నిలవాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అధికారులకు సూచించారు. వి.ఎం.ఆర్.డి.ఎ. అభివృద్ధి చేయనున్న గంగసాని అగ్రహారం లే అవుట్ పనులకు బుధవారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 ఏళ్ల నుంచి పెండింగ్ లో ఉన్న రైతుల సమస్యకు రెండు రోజుల్లో పరిష్కారం చూపించామని తెలిపారు. 2016 లో వి.ఎం.ఆర్.డి.ఎ. సేకరించిన 245 ఎకరాల్లో మొదటి విడతగా రైతుల కోసం 85 ఎకరాల్లో అన్ని హంగులతో లే అవుట్ తయారవుతుందన్నారు. ఎన్నికల ప్రచారానికి రామవరం వచ్చినప్పుడు వి.ఎం.ఆర్.డి.ఎ. తీసుకున్న భూముల సమస్యతో పాటు జాతీయ రహదారి నుంచి 80 అడుగుల రోడ్డు కావాలని అడిగారని, ఇక్కడి ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ ఈ రెండు హామీలను తీర్చడం ఆనందంగా ఉందని తెలిపారు.

**తర్లువాడలో 15 వేల మంది యువతకు ఉపాధి**

10 వేల నుంచి 15 వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే ఐటీ పరిశ్రమను తర్లువాడ సమీపంలోని 200 ఎకరాల్లో అభివృద్ధి చేయనున్నట్టు గంటా చెప్పారు. ఇప్పటికే భూ సేకరణ పనులు ప్రారంభమయ్యాయని ఆయన వెల్లడించారు. హైదరాబాద్ లోని మాదాపూర్, గచ్చిబౌలి మాదిరిగా విశాఖలో ఆనందపురం ప్రాంతం శరవేగంతో అభివృద్ధి చెందుతుందన్నారు. గత ఎన్నికల్లో 93 వేల మెజారిటీ ఇచ్చిన భీమిలి ప్రజల రుణాన్ని అభివృద్ధి చేసి తీర్చుకుంటానని పేర్కొన్నారు. 8 వేల జీతం కోసం ఈ ప్రాంత మహిళలు 25 నుంచి 30 కిలో మీటర్ల దూరంలోని పారిశ్రామిక ప్రాంతానికి వెళ్తున్నారని, పరిశ్రమలు ఇక్కడ అందుబాటులోకి వస్తే ఈ ప్రాంత మహిళలకు మెరుగైన ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. వి.ఎం.ఆర్.డి.ఎ. కమిషనర్ విశ్వనాథన్ మాట్లాడుతూ భూములిచ్చిన రైతులకు నెల రోజుల్లో ఎల్.పి.ఓ.సి.లు ఇస్తామని ఆ తర్వాత 20 రోజులకు ప్లాట్లు రిజిస్ట్రేషన్లు పూర్తి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో వి.ఎం.ఆర్.డి.ఎ. చైర్మన్ ప్రణవ్ గోపాల్, మాజీ ఎమ్మెల్యే కర్రి సీతా రామ్, బీజేపీ భీమిలి ఇంచార్జ్ రామానాయుడు, రామవరం సర్పంచ్ ఎర్ర రాజు, కె.శ్రీకాంత్ రాజు, ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాపురంలో రేపు పవర్ కట్

మాధవధార :ఏప్రిల్ 02ప్రభాతవార్త

ఏపీఈపిడిసిఎల్ ఆపరేషన్ డివిజన్ జోన్ 2లో ఎన్ఎస్టిఎల్ సెక్షన్ లో 11 కేవి దుర్గా పురం ఫీడర్ లు నిర్వహణ పనుల నిమిత్తం శుక్రవారం నాడు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఆపరేషనల్ డివిజన్ జోన్ -2 ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి కె నాయుడు బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.దీంతో దుర్గా పురంలో శుక్రవారం నాడు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

# రూ.3.62 కోట్ల పనులకు గంటా శంకుస్థాపన



విశాఖపట్నం, ఏప్రిల్ 2: ప్రభాతవార్త

జీవీఎంసీ పరిధిలోని 3, 4 వార్డుల్లో రూ. 3.62 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు బుధవారం శంకుస్థాపన చేశారు. రూ. 1.91 కోట్ల వ్యయంతో దొరతోట నుంచి కె.జి.బి.వి. స్కూల్ వరకు నిర్మించనున్న బీటీ రోడ్డుకు శ్రీకారం చుట్టారు. అలాగే బాలాజీ హేచరీ నుంచి కె.నగరంపాలెం పరదేశమ్మ ఆలయం వరకు రూ.18.35 లక్షలతో రోడ్డు నిర్మించనున్నారు. కె.నగరంపాలెం పాత పంచాయతీ ఆఫీస్, పెద్ద ఉప్పాడ గ్రామం, టాస్ పార్క్ కాలనీ తదితర ప్రాంతాల్లో రూ. కోటితో రోడ్లు, డ్రెయిన్లు ప్రతిపాదించారు. గొల్లల తిమ్మాపురం లో రూ.49 లక్షలతో కళ్యాణమండపం నిర్మించనున్నామని ఎమ్మెల్యే వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో వి.ఎం.ఆర్.డి.ఎ. ఛైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్, జోనల్ కమిషనర్ ప్రేమ ప్రసన్న వాణి, కార్పొరేటర్లు గాడు చిన్ని కుమారి లక్ష్మి, గంటా అప్పలకొండ, కూటమి నాయకులు కె.రామానాయుడు, గంటా నూకరాజు, పాసి త్రినాధ్, గరికిన కింగ్, నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

**కళ్యాణ మండపాలను పరిశీలించిన గంటా**

భీమిలి కె.జి.బి.వి. స్కూల్ సమీపంలోని కొండ పైన నిర్మాణంలో ఆగిపోయిన కళ్యాణ మండపాలను ఎమ్మెల్యే గంటా పరిశీలించారు. గెయిల్ సంస్థ అందించిన రూ.3 కోట్ల సి.ఎస్.ఆర్. నిధులతో రెండు మండపాల నిర్మాణానికి ప్రతిపాదించారు. అయితే ఈ పనులు మధ్యలో ఆగిపోవడంతో మండపాలను సందర్శించారు.

# ఘర్షణలో తీవ్రంగా గాయపడిన భార్య

## చికిత్స పొందుతూ మృతి - పోలీసుల అదుపులో భర్త

(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త):



భార్య భర్తల మధ్య జరిగిన ఘర్షణలో గాయపడిన భార్య చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. వెంకటేశ్వరమెట్టకు చెందిన పోలిపల్లి రమాదేవికి, భీమన్నగర్ కు ఎచెందిన బంగార్రాజుతో వివాహమైంది. వీరిద్దరు డాన్స్ బేబీ డాన్స్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తుంటారు ..కొన్నిరోజులుగా వారి మధ్య గొడవలు జరుగుతున్నాయి.. ఈ మేరకు మూడు రోజుల క్రితం వెంకటేశ్వరమెట్ట తన పుట్టింటికి పిల్లలను తీసుకుని రమాదేవి వచ్చేసింది. విషయం తెలుసుకున్న భర్త బంగార్రాజు అక్కడికి వెళ్లి ఆమెను ఇంటికి రమ్మని పిలిచాడు. ఆమెరాకపోవటంతో ఆమెను ఇంటి నుంచి బయటకు తీసుకువచ్చి కొట్టాడు.దీంతో ఆమె పక్కనే గల విద్యుత్ స్తంభంపై పడటంతో తలకు తీవ్రంగా గాయమైంది.దీంతో ఆమెను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసారు. ఇదిలా ఉండగా రమాదేవి చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది..దీంతో పోలీసులు ఘటనకు కారకుడైన భర్త బంగార్రాజు ను అదుపులోకి తీసుకొన్నారు . సిఐ ఎర్రం నాయుడు నేతృత్వంలో దర్యాప్తు చేస్తున్నారు.

# పట్టాలు తప్పిన నాగవల్లి



విశాఖపట్నం, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

నాగావళి ఎక్స్ప్రెస్ బుధవారం పట్టాలు తప్పింది. విజయనగరం రైల్వే స్టేషన్ సమీపంలో ప్రయాణికులతో విశాఖపట్నం నుండి బయలుదేరి వెళుతున్న పట్టాల్లో తప్పడంతో ఒక్కసారిగా ప్రయాణికులు ఉలిక్కిపడ్డారు. విజయనగరం నుండి బొబ్బిలి వైపు వెళ్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. రైల్లోని చివరి రెండు భోగీలు వెంకటలక్ష్మి కూడలి వద్ద పట్టాలు తప్పయి. రైలు నెమ్మదిగా వెళ్లడంతో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. తక్షణమే స్పందించిన రైల్వే అధికారులు చివరి రెండు బోగీలను తప్పించి రైలు పంపించారు. దీంతో రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది.



## ముఖ్యమంత్రి సహాయ నిధి పంపిణీ

నక్కపల్లి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితమ్మ ఆదేశాలు మేరకు మండలానికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆ కుటుంబ సభ్యులకు టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. పార్టీ కార్యాలయంలో మండలంలోని చిన్న తీనార్ల గ్రామానికి చెందిన కోడ ముసలయ్యకి 98.299, రేబాక గ్రామంలో బవిరీశెట్టి సత్యవతికి రూ.81000వేలకు చెందిన చెక్కులను అందజేశారు. గరికిన నూకరాజు, కరణం సూరిబాబు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## అధికారులతో సమీక్ష నిర్వహించిన హోం మంత్రి అనిత

నక్కపల్లి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



మండలంలోని సారిపల్లిపాలెం మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద హోం మంత్రి వంగలపూడి అనిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. పాయకరావుపేట నియోజకవర్గంలో సమగ్ర రక్షిత మంచినీటి సరఫరా పథకంలో భాగంగా పనులు వేగవంతం చెయ్యమని మంత్రి ఆదేశించారు. నేషనల్ హైవే అధికారులు కూడా పైప్ లైన్ వేయడానికి అనుమతించడం జరిగింది. నక్కపల్లి, పాయకరావు పేట, ఎస్.రాయవరం మండలాల్లో సుమారు 140 గ్రామాలకు త్రాగునీటి సమస్య దీంతో తీరనుందని తెలిపారు. సుమారు రెండు సంవత్సరాలుగా ఉన్న సమస్యను హోం మంత్రి అనిత చొరవతో సమస్య పరిష్కారం అవుతుంది. ఈ సమీక్షా సమావేశంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, అనకాపల్లి జిల్లా ప్రత్యేక అధికారి గిరిష, గ్రామీణ నీటి పారుదల ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ రామస్వామి, నేషనల్ హైవే పీడీ, నర్సీపట్నం ఆర్డీఓ రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్పీసీలు మంజూరు చేయండి : తహశీల్దార్ వినతి

నక్కపల్లి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



మండలంలోని రాజయ్య పేట గ్రామ పంచాయతీ పరిధిలో గృహాలు కట్టుకున్న వారికి ఎల్పీసీలు మంజూరు చేయాలని టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వం తహశీల్దార్ ఆర్.నరసింహమూర్తికి ఆ గ్రామ నాయకులు వినతిపత్రం అందజేశారు. మూడువ వంతు గ్రామం ఫారెస్ట్కు సంబంధించిన భూమి ఉందని చెబుతూ దీన్ని దృష్టిలో ఉంచుకొని గృహ నిర్మాణాలు కొరకు ఎల్పిసిలు విఆర్ఓ మంజూరు చేయడం లేదని తహశీల్దార్కు వివరించారు. తహశీల్దార్కు వినతిపత్రం అందజేసిన వారిలో ఎంపీటీసీ పిక్కి సత్తియ్య, టిడిపి సీనియర్ నాయకులు పిక్కి రాంబాబు, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, మాజీ ఉప సర్పంచ్ సిరిపల్లి అప్పలరాజు, యజ్జల బంగారి తదితరులు ఉన్నారు.

## తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం...

### కార్యకర్తలకు అండగా ఉండే పార్టీ తెలుగుదేశం పార్టీ ప్రగడ నాగేశ్వరరావు..

ఎలమంచిలి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తల సమస్యలపై రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, నియోజవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఫిర్యాదుల సేకరించారు. మున్సిపాలిటీ పరిధిలోను మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమస్యలను ప్రగడ నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లగా త్వరలోనే పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త బోద్దపు త్రినాథ్ ప్రమాదవశాత్తు మరణించారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్త భీమా కింద వారి కుటుంబానికి రూ.5 లక్షలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రతి కార్యకర్త తెలుగుదేశం పార్టీ ఆశయాలకు ఆకాంక్షలు కనుగుణంగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కొలుకులూరి విజయబాబు, జిల్లా అధికార ప్రతినిధి కాంద్రకోట చిరంజీవి, పట్టణ అధ్యక్షులు గొర్ల నానాజీ, కార్యదర్శులు ఆర్డర్ రమణబాబు, ప్రస్తది చార్జీలు ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, శ్రీనివాసరావు, ఆడారి ఆదిమూర్తి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కొట్టూరు సాంబ, మాజీ జడ్పిటిసి రాజనా నారాయణమ్మ, కరణం రవికుమార్, నమ్మి రమణ, తదితరులు పాల్గొన్నారు.



## అనాధ శవంకు అంత్యక్రియలు

గొలుగొండ ఏప్రిల్ 2 ప్రభాతవార్త

మండలంలో లింగంపేట పంచాయతీ గైరంపేటలో యాచకుడుగా వచ్చిన ఒక సాధువు మృతి చెందాడు. స్థానికులు సర్పంచ్ తోకల సంతోష్ కుమార్ సమాచారం ఇవ్వడంతో కృష్ణా దేవి పేట పోలీసులకు వివరాలు తెలియజేసినట్లు సర్పంచ్. ఎస్ ఐ తారకేశ్వరరావు ఆదేశాలతో ఏఎస్ఐ గ్రామానికి చేరుకొని వివరాలను నమోదు చేసుకుని పంచినామా నిర్వహించారు. ఈ విషయాన్ని సామాజిక మాధ్యమాలలో కూడా తెలియజేశారు. యాచకుడు సాధువు కావడంతో ఎవరో రాకపోవడంతో పోలీసులు రెవెన్యూ అధికారులు ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. గైరంపేట స్మశాన వాటికలో ఈ అనాధ శవాన్ని అందరి సమక్షంలో కూచివేశారు.

## యాదవ కార్పొరేషన్ డైరెక్టర్గా ధూళి రంగనాయకులు ప్రమాణ స్వీకారం

ఎలమంచిలి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తనను నియమితులైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్గా ధూళి రంగనాయకులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు కింజరపు అచ్చెంనాయుడు, పౌరసరఫరా శాఖ మాత్యులు పార్థసారధి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగ నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. యాదవులకు ఉన్నత పదవులు ఇచ్చి గౌరవించిన చరిత్ర, అన్న ఎన్టీఆర్కే, చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని అన్నారు. యాదవ వర్గంలో తెలుగులు నింపిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ గా ధూళి రంగనాయకులు ప్రమాణ స్వీకారం సందర్భంగా నియోజకవర్గంలోని తెలుగు దేశం నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు.

## పౌర్ణమి సేవా సంస్థ సేవలు భేష్

అనకాపల్లి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



విద్యార్థుల భవిత్యవం కోసం పౌర్ణమి సేవా సంస్థ చేసేదుతున్న కార్యక్రమాలు అభినంద నీయమని విశ్రాంత సర్కిల్ ఇన్స్పెక్టర్ గోపాలరావు అన్నారు. స్థానిక కళ్యాణి నర్సింగ్ హోమ్ మేడపై పౌర్ణమి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్ ప్రారంభం జరిగింది. ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా విద్యార్థుల కోసం సొంత నిధులు వెచ్చించి సేవా కార్యక్రమాలు చేయడుతున్న సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ కేకేవీ నారాయణరావుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజిక సేవా కార్యకర్త పిల్లా నిర్మల, బుద్ధ సోమేష్, విశ్రాంత ఎంఈవో బోస్, ఆడికొటి, కాశీ, సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుప్రమాదంలో వ్యక్తి మృతి

మాకవరపాలెం ఏప్రిల్ 1, ప్రభాతవార్త



మాకవరపాలెం మండలం అవంతి కళాశాల సమీపంలో మెయిన్ రోడ్లో జరిగిన ప్రమాదంలో లాలం మణిబాబు(46) మృతి చెందాడు. ఈ మేరకు బుధవారం రాత్రి అవంతి ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో మెయిన్ రోడ్లో ఎదురు ఎదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో భీమబోయినపాలెం గ్రామానికి చెందిన లాలం మణిబాబు అనే వ్యక్తి తీవ్ర గాయాలయ్యాయి. నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి అంబులెన్స్ లో తరలించి ఉండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. సంఘటన స్థలాన్ని చేరుకున్న స్థానిక ఎస్సై పి.దామోదర నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పూర్వ సాంప్రదాయాలు నేటి తరానికి తెలియజేయాలి...

### లింగంపేట నూకాలమ్మ తల్లిని దర్శించుకున్న స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు దంపతులు



గొలుగొండ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

మన సంస్కృతి సాంప్రదాయాలు నేటి తరానికి తినేసేలా ప్రచారం చేయాలని పండగలు ప్రజల మధ్య సంబంధాలు పెంపొందిస్తాయని అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు అన్నారు. మండలంలో ప్రముఖ దేవాలయంగా వీరాజెల్లుతున్న లింగంపేట శ్రీ నూకాలమ్మ తల్లి అమ్మవారి దేవాలయాన్ని అయ్యన్న పద్మావతి దంపతులకు ఆలయ కమిటీ చైర్మన్ కొలమంచిలి వరలక్ష్మి స్వాగతం పలకగా మేళ తాళాలతో వేద పండితులు పూర్ణకుంభంతో ఆలయంలోకి ఆహ్వానించారు. సందర్భంగా అమ్మవారికి వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇటువంటి తీర్థ మహోత్సవాలు మరింతగా విరాజల్లాలని గ్రామాల్లో సాంప్రదాయాలను ఇముడింప చేయాలని ఆయన అన్నారు. పూర్వం తీర్థాలలో ప్రతి ఒక్కరు కలుసుకొని ముచ్చట్లు చెప్పుకుంటూ ఆహ్లాదంగా గడిపే వారిని గుర్తు చేశారు. నిర్వహించే ఉత్సవాల్లో ఎంతోమంది వృత్తుల వారు ఉపాధితో పాటు, వ్యాపారం సంతోషం ఆటలు అన్నీ కలగల్సి ఉంటాయని అన్నారు. తీర్థ మహోత్సవాలను ప్రోత్సహించాలని పండగల యొక్క ప్రాముఖ్యత మరింత విస్తృతం చేయాలని సూచించారు. అనంతరం ఆలయ పూజారి గోలకొండ త్రిమూర్తులు అయ్యన్న దంపతులను నూతన వస్త్రాలతో సత్కరించారు. పెద్దలతో కొంతసేపు ముచ్చటించి ఆలయానికి ఆదాయం పెరిగితేనే ఇటువంటి కార్యక్రమాలు దేదివిమానంగా నిర్వహించే అవకాశం ఉంటుందన్నారు. నియోజకవర్గంలో 11 పంచాయతీలు ఉన్నాయని ప్రతి గ్రామంలో శ్రీరామనవమి వేడుకలు వైభవంగా నిర్వహించాలని ఇందుకు ప్రజలంతా పార్టీలకతీతంగా గ్రామ శ్రేయస్సుకోసం పాటుపడాలన్నారు. అనంతరం సతీమణి పద్మావతి కలిసి తీర్థంలో వ్యాపారస్తులను కలుస్తూ కొన్ని వస్తువులను కొనుగోలు చేశారు. భార్య పద్మావతికి ప్రత్యేకంగా గాజులు కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు, మాజీ జెడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్, సీనియర్ నాయకులు చిటికెల సాంబమూర్తి, చోద్యం సర్పంచ్ ఆదపురెడ్డి గోపాలకృష్ణ, ఆలయ ఈవో దివ్య తేజ, ఈఓపిఆర్డి శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు మరిసా రమణ, పాలకొండ శ్రీకాంత్ వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన పార్టీ నాయకులు, విప్పలపాలెం ఆయకట్టు చైర్మన్ గొర్లి సత్యనారాయణ, భీమిరెడ్డి సత్యనారాయణ, గ్రామ యువకులు పలువురు ముఖ్య కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఎండిఓ 'దెందుకూరి' పర్యటన.!

నక్కపల్లి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త




మండలంలోని ప్రతిష్టాత్మంగా నిర్మించిన చెత్త నుంచి సంపద తయారుచేసే కేంద్రాలను ఎండిఓ దెందుకూరు సీతారామరాజు బుధవారం మండలంలోని నెల్లిపూడి, బంగారమ్మపేట, అమలాపురం గ్రామాల్లో పర్యటించి వాటి నిర్వహణకు సంబంధించి పరిశీలించారు. సచివాలయ సిబ్బందికి వీటి నిర్వహణపై పలు సూచనలు చేశారు. ఆయనతో ఇన్చార్జి ఈవో పిఆర్ డి.మజ్జి శ్రీనివాసరావు, పంచాయితీ కార్యదర్శులు ఉన్నారు.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి..

ఎలమంచిలి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

ఎలమంచిలి జాతీయ రహదారి రేగుపాలెం జంక్షన్ సమీపంలో తుని నుండి అనకాపల్లి వైపు వెళ్తున్న బైకును అదే రోడ్డులో వెళ్తున్న లారీ ఢీకొట్టడంతో బైక్ పై వెళ్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు రూరల్ ఏఎస్ఐ సత్యనారాయణ, ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.మృతి చెందిన వ్యక్తి రాంబిల్లి మండలం వాడ నరసాపురం గ్రామానికి చెందిన దానయ్య (45)గా గుర్తించారు. రూరల్ ఏఎస్ఐ సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఫ్లైఓవర్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



ఎలమంచిలి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

అచ్చుతాపురం జంక్షన్లో 243 కోట్ల వ్యయంతో ఫ్లై ఓవర్ నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ నాలుగు రోడ్ల జంక్షన్లో పిల్లర్స్ కాంక్రీట్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు

## డ్రంక్ అండ్ డ్రైవ్లో 21 మందికి జరిమాన

అగనంపూడి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

డ్రింక్ అండ్ డ్రైవ్లో 21 మందికి జరిమానా విధించినట్లు సౌత్ ట్రాఫిక్ రెస్పెక్టర్ తెలిపారు. వివరాలకు వెళితే దువ్వాడ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ ఒక మంది పట్టుకోవడం జరిగినది. వీరిని ఫస్ట్ స్పెషల్ జుడీషియల్ కోర్టు సెకండ్ క్లాస్ లో హాజరు పరచగా 20 మందికి 10000 రూపాయలు చొప్పున, ఒక్కరికి పది రోజులు రిమాండ్ విధించారు. వీరి నుంచి రెండు లక్షల రూపాయలు వసూలు చేసినట్లు తెలిపారు.

## నేడు రుణాలు పొందే లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు

కసింకోట ఏప్రిల్ 2, ప్రభాతవార్త

నేడు 3న గురువారం ఉదయం 9గంటల నుండి కసింకోట మండల పరిషత్ కార్యాలయంలో బీసీ, బ్రాహ్మణ, రెడ్డి, వైశ్య, ఈ బీసీ, కాపు కార్పొరేషన్ ద్వారా రుణాలు పొందుటకు లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వివి రవికుమార్ తెలిపారు. మండలంలోని 27 పంచాయతీలలో వివిధ రకాల యూనిట్లకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు సబ్సిడీపై రుణాలు పొందుటకు బ్యాంకు అధికారుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు మూడు సెట్లు ఆధార్ కార్డులు, కుల ధ్రువీకరణ, రేషన్ కార్డులు ధ్రువీకరణ, ఆదాయ ధృవీకరణ పత్రాలు, వాహనాలకు దరఖాస్తు చేసిన లబ్ధిదారులు లైసెన్సులు మూడు సెట్లు కాపీలతో హాజరవ్వాలని ఎంపీడీవో ఉదయకుమార్ కోరారు.

## మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



రాజవొమ్మంగి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

బుధవారం జడ్డంగి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెనుక ప్రాంతంలో యూత్ ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ను స్థానిక పెద్దలు ప్రారంభించారు. అమినాబాద్ రంప చోడవరం భాస్కర్ 11 జట్లు మధ్య పోటీ జరిగింది. రెండు పరుగులు తెడాతో అమి నాబాద్ జట్టు విజయం సాధించింది. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్గా ఆనంద్ 47 పరుగులతో నిలిచారు. ఈపోటీల్లో క్రికెట్ బాల్స్ను కొప్పిలి సత్యనారాయణ రెడ్డి ఇస్తున్నారని యువకులు తెలిపారు. అన్ని పోటీల్లో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ లకు షీల్డ్ ప్రోత్సా హాన్ని ఆద్య రమేష్ (కొత్త రమేష్, కొమరాపురం) ఇస్తున్నారన్నారు. జడ్డంగి ఎస్.వి.మార్ట్ వ్యాపారి ఊర కామేశ్వరరావు (నానాజీ) రూ.5 వేలు విలువైన కూల్ డ్రింకులను పంపిణీ చేశారు. సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, గ్రామపెద్దలు సింగిరెడ్డి రామకృష్ణ, గణజాల తాతారావు, జడ్డంగి ఎస్.ఐ.చిన్నబాబు, పి.హెచ్. సి డా.నాగార్జున, ఆద్య రమేష్, అడపా కామేశ్వరరావు, సింగిరెడ్డి రవి కొంగర దొరబాబు వాసంశెట్టి గంగాధర్, చెరుకుంపాలెం సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు, ఎస్.ఆర్.సి. గంగాధర్, వల్లూరి మణికంఠ రవితేజ క్రీడాకారులు పాల్గొన్నారు.

## సీళ్లు ఉన్న గోని సంచిలతోనే పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా

### అధికారులకు సవాల్గా మారిన బియ్యం అక్రమ దందా

ఆనందపురం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



ప్రజా ~~పంపిణీ పథకం (పిడిఎస్) బియ్యం~~ అక్రమ మార్గం పట్టకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని అధికారులు ప్రకటిస్తున్నా అక్రమ రవాణా యదేచ్ఛగా జరుగు తోంది. ప్రభుత్వ గోదాము నుంచి సీళ్లు ఉన్న గోని సంచెలతో వచ్చిన బియ్యాన్ని డిపోకు తరలించకుండా నేరుగా అక్రమ రవాణా చేస్తున్న వ్యవహారం పోలీసుల తనిఖీల్లో బయటపడింది. దీంతో అధికార యంత్రాంగానికి పెద్ద సవాలుగా మారింది. మండలంలోని భీమిలి క్రాస్ రోడ్డు వద్ద సోమవారం ఉదయం పోలీసులు నిర్వహించిన తనిఖీలలో సుమారు నాలుగువేల కిలోల పిడిఎస్ బియ్యం పట్టుబడింది. ఆనందపురం సిఐ చింతా వాసునాయుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నగరంలోని మద్దిలపాలెం ప్రాంతం నుంచి బొలెరో వాహనంలో ఆనందపురం వైపు పిడిఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నట్టు పోలీసులకు సమాచారం అందింది. ఈ మేరకు భీమిలి క్రాస్ రోడ్డు వద్ద ఎస్సై శివ తన సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు. ఈ మేరకు బొలెరో వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 80 గోని సంచెలలో తరలిస్తున్న సుమారు నాలుగువేల కిలోల పిడిఎస్ బియ్యం పట్టుబడింది. ఈ మేరకు వాహనాన్ని, బియ్యాన్ని ఆనందపురం పోలీస్ స్టేషన్ కు తరలించారు. వాహనాన్ని నడుపుతున్న తిమ్మాపురం విజ్ఞాన్ స్కూల్ ప్రాంతానికి చెందిన కుర్రాయి గోపాలకృష్ణ (24) ను అదుపులోకి తీసుకొని అతని పై 6ఎ కేసు నమోదు చేశారు. సివిల్ సప్లై డీటి శ్రీనివాసరావు సమక్షంలో బియ్యాన్ని తూకం వేయించి గంభీరంలో ఉన్న సివిల్ సప్లై గోదాముకు తరలించారు. ఈ సందర్భంగా సిఐ చింతా వాసునాయుడు మాట్లాడుతూ పిడిఎస్ బియ్యాన్ని కిలో రూ.12 కు కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలలో రూ.20 కు విక్రయిస్తున్నట్లు బయటపడిందని చెప్పారు. సీళ్ళు ఉన్న అసలు గోనెలతో బియ్యాన్ని ఎక్కడ నుంచి తెస్తున్నారు, ఎక్కడ విక్రయించడానికి తరలిస్తున్నారు అన్న విషయాలపై పూర్తిస్థాయిలో విచారణ జరుపుతున్నామని సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని సిఐ ఈ సందర్భంగా చెప్పారు.

## అరకులోయలో చైర్మన్ దొన్ను దొర ఆధ్వర్యంలో గ్రీవెన్స్



అరకులోయ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

అరకులోయ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ దొన్ను దొర క్యాంప్ కార్యాలయంలో బుధవారం గ్రీవెన్స్ కార్యక్రమం జరిగింది. నియోజక వర్గానికి చెందిన ప్రజలు పాల్గొని తమ సమస్య లను వివరించి పరిష్కరించాలని కోరారు. ప్రతి ఒక్కరి సమస్యను చైర్మన్ దొన్ను దొర సావధానంగా వింటూ వాటికి పరిష్కారం చూపారు. తన భర్తకు ఆపరేషన్ అయిందని అప్పు చేసి హాస్పటల్కు బిల్లు చెల్లించామని ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి తమకు సాయం అందించాలని ఓ మహిళ గ్రీవెన్స్ ద్వారా కోరారు. అలాగే తమ గ్రామంలో విద్యుత్ సౌకర్యం కోసం అదనపు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని, సిసి రోడ్లు నిర్మించాలని, డ్రైనేజీ సౌకర్యం లేక దోమలతో ఇబ్బందులు పడుతున్నామని పలువురు గ్రీవెన్స్ ద్వారా తెలియజేశారు. తమ గ్రామంలో సామాజిక భవనం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కొందరు యువకులు దొన్ను దొర దృష్టికి తీసుకువచ్చారు. మరికొన్ని రెవెన్యూ, ఎన్ఆర్జిఎస్కు సంబంధించిన సమస్యలను కూడా గ్రీవెన్స్లో పలువురు విన్నవించారు. అరకు నియోజవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి శెట్టి చిరంజీవి, హుకుంపేట మండలం పార్టీ ప్రెసిడెంట్ కొర్ర తులసి రావు, ముంచంగిపుట్టు మండలం పార్టీ ప్రెసిడెంట్ బలరాం, మాదల సర్పంచ్ వంతాల శ్రీనివాసరావు, పద్మాపురం మాజీ సర్పంచ్ లోకోయి మహదేవ్, సామల బాబుజ్జి, మాజీ ఎంపీపీ కొండలరావు, రాయల క్రిష్ణ, కొర్ర భీమన్న, సమర్ది లైకోన్, వార్డు నెంబర్ తెడబరికి అర్జున్, కొర్ర బాబురావు, భగత్ రామ్, సీనియర్ నాయకుడు శంకర్ నాయుడు, వంతల వెంకటరావు, యువ నాయకుడు మోహన్ రావు, కొర్ర శేఖర్, పూజారి లక్ష్మి, నారాయణ, మాజీ సర్పంచ్ గొంతుర్ల సుబ్బారావు, మాజీ ఎంపిటిసి కుమార్, ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి దృష్టికి గిరిజన సమస్యలు

డుంబ్రిగుడ రూరల్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



గిరిజన ప్రాంత సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రి లోకేష్కు విన్నవించడం జరిగిందని అరకు పార్లమెంట్ కోశాధికారి నాగేశ్వరరావు తెలిపారు. ఆయన మార్యద పూర్వకంగా కలిసి గిరిజన గ్రామాల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. అమలగుడలో కాజ్వే, పరిశీల గెడ్డలో వంతెన, ఇసుకగరువులో బీటీ రోడ్డు మంజూరు చేయాలని విన్నవించామని ఆయన తెలిపారు. టీఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు పవన్ కుమార్, సీనియర్ నాయకుడు నాయడు పాల్గొన్నారు.

## రేషన్ కార్డు లబ్ధిదారులందరూ విధిగా ఈకేవైసీ చేయించుకోవాలి..

### తహశీల్దార్ రవికుమార్



చింతపల్లి, మార్చి 2, ప్రభాతవార్త

మండలంలో రేషన్ కార్డు లబ్ధిదారులందరూ విధిగా ఈకేవైసీ చేయించుకోవాలని స్థానిక తహసీల్దార్ బి. రవి కుమార్ అన్నారు. బుధవారం రెవెన్యూ కార్యాలయంలో వీఆర్వో, రెవెన్యూ ఉద్యోగులతో తహశీల్దార్ సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలో 65,410మంది రేషన్ లబ్ధిదారులు ఉన్నారన్నారు. ఇప్పటి వరకు 58,400 మంది ఈకేవైసీ చేయించుకు న్నారన్నారు. ఇప్పటికి 7,011మంది ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. ఈకేవైసీ చేయించుకోవాల్సిన లబ్ధి దారుల జాబితా వీఆర్వో, రేషన్ డీలర్లు, సేల్స్మన్లు ప్రజలకు తెలియజేయడం జరిగిందన్నారు. ఈనెల 30తేదీలోగా లబ్ధిదారులు రేషన్ డీలర్ల వద్దకు వచ్చి ఈపోస్ మిషన్ ద్వారా ఈకేవైసీ చేయించు కోవాలన్నారు. ఈకేవైసీ చేయించుకున్న లబ్ధిదారులకు మాత్రమే మే రేషన్ పంపిణీ చేయడం జరుగు తుందన్నారు. అలాగే గిరిజన రైతులందరూ రైతు నమోదు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. వ్యవసాయ సహాయకులు, వీఆర్వోల వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వ రాయితీలు, పథకాలు అందుతాయన్నారు. ప్రధానంగా వారసత్వ భూములను హక్కుదారులు మ్యూటేషన్ చేయించుకోవాలన్నారు. మ్యూటేషన్ చేయించుకోకపోవడం వల్ల ప్రభుత్వ పథకాలు: హక్కుదారలు పొందలేకపోతున్నారన్నారు. అలాగే రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన 1,100 భూసమస్యల పిర్యాదులు, వినతులు పూర్తి స్థాయిలో పరిష్కరించామన్నారు. గిరిజన రైతులు మ్యూటేషన్, భూ సమస్యలపై రెవెన్యూ కార్యాలయంలో ఆర్జీలు పెట్టుకోవచ్చునన్నారు. ఉప తహశీల్దార్ చంద్రశేఖరరావు, ఆర్.ఐ.కృష్ణ మూర్తి పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్లపై వ్యాపారస్తులకు అవగాహన

హుకుంపేట, ఏప్రిల్ 2,ప్రభాతవార్త



ప్లాస్టిక్ కవర్ల వాడకం నిషేధించి ఆరోగ్యాలను కాపాడుకోవాలని డిప్యూటీ తహశీల్దార్ సిహెచ్ కృష్ణారావు వ్యాపారస్తులను కోరారు. మండల కేంద్రంలో బుధవారం వ్యాపారులకు ప్లాస్టిక్ కవర్లపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ప్లాస్టిక్ వాడడం వలన నీరు కలుస్తామని పంటలు సర్వనాశనం అవుతుందని దీని వలన మన ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. ప్లాస్టిక్ కవర్ల వాడకంపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని అందువలన వ్యాపారస్తులందరూ సహకరించి ప్లాస్టిక్ కవర్లకు బదులుగా కాగితాలు గానీ ఆకులను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. నేటి నుండి మూడు నాలుగు రోజుల వరకు సమయం ఇస్తామని ఆ తరువాత మండలంలో గ్రామాలలో నైనా ప్లాస్టిక్ కవర్లు అమ్మిన వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కావున గ్రామాలలో వ్యాపారులందరూ తమకు సహకరించి ప్లాస్టిక్ నిషేధాన్ని పాటించాలని కోరారు. ఆర్ఐలు, వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

## పిఆర్ అండ్ ఆర్డి కృష్ణతేజతో ఫీల్డ్ అసిస్టెంట్లు భేటీ

కొయ్యూరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



పిఆర్ అండ్ ఆర్డి కమీషనర్ కృష్ణతేజ పుట్టినరోజు సందర్భంగా బుధవారం రాష్ట్ర ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ నేతలు అమరావతిలో భేటీ అయ్యి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పిఆర్ అండ్ ఆర్డి కృష్ణతేజ స్వయంగా ఫీల్డ్ అసిస్టెంట్లు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కష్టపడి పనిచేస్తే తప్పకుండా మంచి జరుగుతుందని ఫీల్డ్ అసిస్టెంట్ నేతలకు ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ రాష్ట్ర డైరెక్టర్ షణ్ముఖ, జాయింట్ కమిషనర్ జె.సునీత శివప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టి.సత్యనారాయణ, సహాయ కార్యదర్శి బల్లా ప్రసాద్, బర్రె నాగేశ్వరరావు, పున్నారావు, కె.ప్రసాద్, రామకృష్ణ, సూర్యనారాయణ గోవిందు నాయుడు, శంకర్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిమ్మలగొంది ఘాట్లో వ్యాన్ బోల్తా

కొయ్యూరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



బుధవారం సాయంత్రం సుమారు ఐదు గంటల సమయంలో మండలంలోని మర్రివాడ పంచాయతీ మారు మూల నిమ్మలగొంది గ్రామంలో రోడ్డు ప్రమాదం సంభవించింది. గ్రామానికి వచ్చిన ఒక ప్రైవేటు బొలెరో వ్యాన్ కాఫీ, పసుపు బస్తాలు లోడ్ చేసుకొని, తిరిగి చింతపల్లి వెళ్లే ప్రయత్నంలో నిమ్మలగొంది ఊరి దాటాక గొప్పు వద్ద లోడు వ్యాను ఒక్కసారిగా వెనకకు పల్టీ కొట్టింది. ఈ రోడ్డు ప్రమాదంలో వ్యాన్తో పాటు వచ్చిన ఒక కూలికి ఒక కాలు చేతి మీద బలంగా గాయాలయ్యాయి. తమ గ్రామానికి రోడ్డు వేయడం శుభపరిణామం అని, అయితే ఇంకా నిధులు వెచ్చించి, దానిని సంపూర్తిగా నిర్మిస్తే ఇటువంటి ప్రమాదాలు సంభవించవని నిమ్మలగొంది గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు.

## జాతీయ ఇ.ఎం.టి దినోత్సవ కార్యక్రమం

రాజవొమ్మంగి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



జాతీయ అత్యవసర వైద్య సేవల నిపుణుల (ఇ.యం.టి) దినోత్సవంను బుధవారం జడ్డంగి పి.హెచ్.సి వద్ద నిర్వహించారు. జడ్డంగి ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డా.నాగార్జున వారి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కో ఆర్డినేటర్ అయిన శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు మెరుగైన అత్యవసరమైన వైద్యసేవలు అందించటంలో తమ ఫీడర్ అంబులెన్స్లు ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. రాత్రులు, పగలు అనే తేడా లేకుండా అన్ని వాతావరణ పరిస్థితులను తట్టుకొంటూ గిరిజన ప్రాంతాల్లో వైద్యసేవలు అందిం చడానికి కృషి చేస్తున్నారని అన్నారు. డోలిమోత లను నియంత్రించటానికి ప్రతి ఒక్క ఇ.యం.టి కూడా కృషి చెయ్యాలని సూచించారు. యం.పి.హెచ్.ఇ.ఓ. కోసూరి లక్ష్మణరావు, హెచ్.వి. చిన్నయ్యమ్మ, ఏడు మండలాల ఫీడర్ అంబులెన్సుల ఇ.యం.టి.లు వర్మ, రాజుబాబు, శ్రీను, సత్తిబాబు, విజయ్, లోవరాజు, అభిషేక్, సత్యనారాయణ, కుమారస్వామి పాల్గొన్నారు.

## జీలుగుచెట్టు నుండి జారిపడి గిరిజనుడు మృతి

రాజవొమ్మంగి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



గదుకకుర్తి పంచాయితీ బోనంగిపాలెం గ్రామానికి చెందిన చోడి రాజబాబు (54)సం. అనే గిరిజనుడు ఒకటో తేదీ సాయంత్రం సమయంలో జీలుగు కల్లు సేకరణకు చెట్టు ఎక్కి ఆకస్మాత్తుగా జారిపడటంతో చనిపోయినట్టు సర్పంచ్ సవిరాల చంద్రుడు తెలిపారు. ప్రతీ రోజు జీలుగు కల్లు చెట్టు నుండి తీసి అమ్ముకొని కుటుంబ పోషణ చేసుకొంటాడని సర్పంచ్ అన్నారు. బుధవారం అంత్యక్రియలు బోనంగి పాలెంలో జరిగాయి. రాజబాబుకు భార్య బుల్లెమ్మ, ఇద్దరు అమ్మాయిలు ఉన్నారని, అమ్మాయిలకు వివాహం అయ్యిందని స్థానికులు తెలిపారు.

## 12వ పిఆర్సి కమిషన్ ఆలస్యం అయితే వెంటనే ఐఆర్ ప్రకటించాలి

### అల్లూరి జిల్లా కలెక్టరేట్ వద్ద ఫాప్టో ఆధ్వర్యంలో ధర్నా

పాడేరు, ఏప్రిల్2, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫాప్టో) రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు వద్ద 12వ పిఆర్సి కమిటీ ఏర్పాటు చేయాలని, 12వ పిఆర్సి కమిషన్ ఆలస్యం అయితే వెంటనే ఐఆర్ ప్రకటించాలని, పెండింగ్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ బుధవారం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టరేట్ వద్ద ఫాప్టో ధర్నా నిర్వహించారు. ఫాప్టో భాగస్వామ్య సంఘాలు జిల్లా ఫాప్టో ఛైర్మన్‌రావుల జగన్ మోహనరావు మాట్లాడుతూ కారుణ్య నియామకాలు వెంటనే చేపట్టాలని, 2022 సంవత్సరం నుండి పెండింగ్లో ఉన్న సరెండర్ లీవ్స్ మంజూరు చేయాలని, ఎంటీఎస్ ఉపాధ్యాయులకు రెగ్యులర్ జీతాలు చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. సిపిఎస్, జిపిఎస్, యుపిఎస్ పెన్షన్ విధానాలను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని జిల్లా అధ్యక్షులు జగన్ మోహన్ రావు డిమాండ్ చేశారు.70 సంవత్సరాలు పైబడిన రిటైర్ అయిన ఉపాధ్యాయులకు అడిషనల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ చెల్లించాలన్నారు. అలాగే ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే నియామకం చేపట్టాలన్నారు. 11వ పిఆర్సి బకాయిలను వెంటనే చెల్లించాలని తదితర ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఫాప్టో తరఫున ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్ ద్వారా రెప్రజెంటేషన్ ఇచ్చి కోరామన్నారు. ఈ కార్యక్రమంలో ఫాప్టో భాగస్వామ్య సంఘాల జిల్లా ఫాప్టో ఛైర్మన్ రావుల, జగన్ మోహనరావు, వైస్ ఛైర్మన్ రావుల, పల్ల.వెంకటరమణ, కార్యదర్శి వి.మహేశ్వరరావు, జి.వికాస్, కె.రత్నరాజు, శాంతకుమారి, వివిధ సంఘాల జిల్లా నాయకులు మండల నాయకులు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదివాసి ప్రాంతంలో ఆదివాసులకు ఉద్యోగాలు లేనట్లేనా

### మహిళా శిశు సంక్షేమ మిషన్ వాత్సల్య నోటిఫికేషన్ తక్షణమే రద్దు చేయాలి -రాష్ట్ర గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ డిమాండ్

పాడేరు, ఏప్రిల్2, ప్రభాతవార్త




అల్లూరి జిల్లాలో మహిళ శిశు సంక్షేమ సాధికారత నోటిఫికేషన్‌లో ఆదివాసులకు ఉద్యోగాలు లేనట్లేనా? అంటే ఈ నోటిఫికేషన్ చూస్తే అవుననే చెప్పవచ్చు అని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాధాకృష్ణ మాట్లాడుతూ షెడ్యూల్ ఆదివాసి అల్లూరి జిల్లాలో మహిళ, శిశు సంక్షేమ శాఖ విడుదల చేసిన నోటిఫికేషన్‌లో ఆదివాసులకు ఒక పోస్టు కూడా కేటాయించకపోవడం తీవ్ర అన్యాయమని, గతంలో ఇప్పుడు తీసిన నోటిఫికేషన్లు చూస్తుంటే ఇకపై ఆదివాసి ప్రాంతంలో కూడా ఆదివాసులకు ఎటువంటి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేనట్లే కనిపిస్తున్నాయని. ఈ నోటిఫికేషన్ తక్షణమే రద్దుచేసి కొత్త నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా మహిళ, శిశు సంక్షేమ సాధికారత కార్యాలయం అల్లూరి జిల్లా మిషన్ వాత్సల్య నందు మంజూరైన పోస్టులకు గిరిజనేతరులకు భర్తీకి నోటిఫికేషన్ జారీ చేశారని, ఆదివాసులకు ఒక పోస్ట్ కూడా కేటాయించుకుండా అల్లూరి జిల్లా అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తున్నారని తక్షణమే నోటిఫికేషన్ రద్దు చేసి కొత్త నోటిఫికేషన్ విడుదల చేయాలని, లేనిపక్షంలో ఆందోళనలు చేయవలసి ఉంటుందని రాధాకృష్ణ హెచ్చరించారు.

## కీటక జనిత వ్యాధుల నియంత్రణకు పటిష్టమైన చర్యలు

### ఈనెల 15 నుండి మొదటి విడత పిచికారీ -మలేరియా నియంత్రణకు ముందస్తు చర్యలు : జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్

పాడేరు ఏప్రిల్ 2,ప్రభాతవార్త



కీటక జనిత వ్యాధుల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ పేర్కొన్నారు. జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమం కింద మలేరియా విభాగం, వైద్య ఆరోగ్య శాఖ, డిఆర్‌డిఏ, విద్యాశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, జల వనరులు, గిరిజన సంక్షేమ శాఖ, మత్స్య శాఖ, అటవీ శాఖ, పర్యాటక శాఖల అధికారులతో కీటక జనిత వ్యాధుల నియంత్రణపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత ఏడాది చేపట్టిన మలేరియా నివారణ చర్యలపై ఆరా తీసారు. జిల్లాలో మలేరియా, డెంగ్యూ మరణాలు జరగకూడదన్నారు. మలేరియా ప్రభావిత ప్రాంతాలలో ప్రత్యేక దృష్టి పెట్టి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. మలేరియా వ్యాప్తిని అరికట్టడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. మూడు ఐటిడిఏల పరిధిలో యాంటీలార్వా ఆపరేషన్, దోమల నివారణ మందులు పిచికారీ, దోమ తెరల వినియోగం పై కార్య చరణ ప్రణాళికలు తయారు చేసి ఆదిశగా నివారణ చర్యలు చేపట్టాలన్నారు. మలేరియాను నియంత్రించే బాధ్యత అధికారులపైనే ఉందన్నారు. వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, ఐసిడి ఎస్, గిరిజన సంక్షేమ (విద్య) పంచాయతీ రాజ్ శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఐటిడి ఏలలో మలేరియా నియంత్రణపై వర్కుషాపు నిర్వహించాలన్నారు. మలేరియా ప్రభావిత ప్రాంతాలను గుర్తించి సచివాలయాలకు అనుసంధానం చేసి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. దోమల మందు పిచికారీ పై ప్రజలను చైతన్యం చేయాలన్నారు. ప్రతీ ఇంటింటి లోపల బయట దోమల మందు పిచికారీ పనులు చేపట్టాలన్నారు. ఇంటి బయట దోమల మందు పిచికారీ పనులు చేయడం వలన ప్రయోజనం ఉందదన్నారు. గ్రామాలు సందర్శించే ముందుగానే ప్రకటించాలని చెప్పారు. మలేరియా జ్వరాలుంటే ప్రత్యేక శ్రద్ధతో వైద్య సేవలు అందించాలని సూచించారు. జ్వరాలున్న గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి వైద్యం అందించాలన్నారు. పాజిటివ్ కేసులున్న గ్రామాల్లో జ్వర బాధితులకి కాంటాక్టులో ఉన్న వారిని గుర్తించి ముందుగానే వైద్య అందించాలని చెప్పారు. ఐటిడిఏ పిఓ ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి మలేరియా రిజిష్టర్లను తనిఖీ చేయాలన్నారు. రిజిష్టర్లు సక్రమంగా నిర్వహించని సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. రక్తపూతల సేవకరణ, పరీక్షలు నిర్వహణ పక్కాగా జరగాలన్నారు. దోమల మందు పిచికారీ గ్రామాలో అంగన్వాడీ పర్కర్, ఎన్హెచ్ జి సభ్యులు, ఎంపిహెచ్ ఎ (మేల్), పంచాయతీ సెక్రటరీలతో కూడిని టాస్క్ పోర్సు బృందం భాగ స్వామ్యం కావాలన్నారు. జూన్ నాటికి దోమతెరలు జూన్ నాటికి వస్తాయని పేర్కొన్నారు. దోమ తెరలు పంపిణీ వినియోగం పై అవగాహన కల్పించాలన్నారు. దోమ తెరలు చేపలు పట్టడానికి, పశువుల శాలకు, మొక్కలకు వినియోగించ కుండా అవగాహన కల్పించాలని అన్నారు. యాంటీ లార్వల్ ఆపరేషన్ పక్కాగా నిర్వహించాల్సని బాధ్యత పంచాయతీ సిబ్బందిపైనే ఉందన్నారు. వెక్టర్ హైజీన్ యాప్ వైద్య సిబ్బంది పర్యటన వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రతీ వారం మలేరియా ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి వనరులున్న చోట నీటి వృథా జరగకుండా చూడాలన్నారు. నీటి నిల్వలు చేకుండా నీటిని తొలగింపు ప్రక్రియ జరగాలన్నారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, రెసిడెన్సియల్ కళాశాలలో నీటి నిల్వలు తొలగింపు పనులు నిర్వహించాలని సూచించారు. ఆశ్రమ పాఠశాలలకు దోమ తెరలు అమర్చాలన్నారు. విద్యార్థినీ, విద్యార్థులకు నైట్ డ్రెస్‌లు పంపిణీ చేయాలన్నారు.

జిల్లా మలేరియా అధికారి ఎం. తులసి మాట్లాడుతూ ఈనెల 15 వ తేదీ నుండి జూన్ 15 వరకు మొదటి విడత దోమల మందు పిచికారీ పనులు ప్రారంభిస్తామన్నారు. జూలై 1వ తేదీ నుండి ఆగస్టు 31 వరకు రెండవ విడత పిచికారీ పనులు నిర్వహిస్తామని చెప్పారు. అనంతరం కీటక జనిత వ్యాధుల నివారణపై రూపొందించిన గోడ పత్రికలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో పర్చువల్ గా ఐటిడి ఏ పి ఓలు డా. అభిషేక్ గౌడ, కె.సింహాచలం, అపూర్వ భరత్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జమాల్ భాషా, ప్రత్యక్షంగా జిల్లా సర్వజన ఆసుపత్రి సూపరిండెంట్ డా. విశ్వ మిత్ర, ఐసిడిఎస్ పిడి ఎన్.సూర్యలక్ష్మి, గ్రామ సచివాలయాల నోడల్ అధికారి పి.ఎస్. కుమార్, గిరిజన సంక్షేమ ఇంచార్జి ఉప సంచాలకులు ఎల్. రజని, జిల్లా విద్యాశాఖాధికారి పాల్గొన్నారు. పి.బ్రహ్మాజీ రావు తదితరులు పాల్గొన్నారు.

## హెూం మంత్రిని కలిసిన కురందాసు

నక్కపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త



రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనితను ఎస్. రాయవరం మండలం గుర్రాజు పేటకు చెందిన టిడిపి నాయకులు కురందాసు శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామానికి సంబంధించిన పలు సమస్యలు ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన మంత్రి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. శ్రీనుతో పాటు పలువురు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు యువకులు మంత్రిని కలిశారు.

## 4న పాడేరు డివిజన్‌లోనూ చింతపల్లి సెక్షన్ 33 కెవి ఫీడర్ మరమ్మతులు

### విద్యుత్ సరఫరాకు అంతరాయం


పాడేరు, ఏప్రిల్ 2,ప్రభాతవార్త

ఈ నెల 4వ తేదీ శుక్రవారం ఉదయం 9గంటల నుండి మధ్యానం 2గంటల వరకు పాడేరు డివిజన్ లోని చింతపల్లి సెక్షన్ 33 కెవి చింతపల్లి ఫీడెర్ మరమతుల నిమ్మితం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడ నుందని పాడేరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏఈఎన్ ఏం.అప్పారావు పేర్కొన్నారు. ఇందులో భాగంగా జి.కే. వీధి నుండి లంకపాకలు వరకు, కిండ్రంగి సబ్ స్టేషన్ వంట్లమామిడి ఫీడర్ మరమతుల నిమ్ముతం వంట్లమామిడి, మినుములూరు, మాల్కాపోలం, దల్లపల్లి, గ్రామాలకు, ముంచింగిపుట్టు సబ్ స్టేషన్‌లో మకవరం ఫీడర్ మరమతుల నిమ్ముతం మకవరం, కించయిపుట్టు గ్రామాలకు, చింతపల్లి సబ్ స్టేషన్ లోని అన్నవరం ఫీడర్ మరమతుల నిమ్ముతం అన్నవరం, లోతుగెడ్డ, బలపం గ్రామాలకు, జి.మాడుగుల సబ్ స్టేషన్‌లో కొక్కిరపల్లి ఫీడర్ మరమతుల నిమ్ముతం కొక్కిరపల్లి, పలమామిడి, వంజరి, గెమ్మెలి గ్రామాలకు, కొయ్యూరు సబ్ స్టేషన్‌లో కొయ్యూరు రూరల్ ఫీడర్ మరమతుల నిమ్ముతం ఆర్.కంతరం, నిమ్మలపాలెం, మంప గ్రామాలకు, అరకు సబ్ స్టేషన్‌లో హట్టగూడ ఫీడర్ మరమతుల నిమ్ముతం హట్టగూడ, మదాల, చినలబుడు, ఇరగాయి గ్రామాలకు, అనంతగిరి సబ్ స్టేషన్‌లో భీసుపురం ఫీడర్ మరమతుల నిమ్ముతం భీసుపురం, ఎగుసోభ, మర్ధగుడ, బారజోల గ్రామాలకు విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుందన్నారు వినియోగదారులు గమనించి సహకరించవలసిందిగా పాడేరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏఈఎన్ ఏం.అప్పారావు తెలియజేసారు.

## పి.ఎం.జన్‌మన్‌లో మంజూరు చేసిన పనులు వేగవంతం

### జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ ఆదేశం

పాడేరు, ఏప్రిల్2, ప్రభాతవార్త



మారు మూల గిరిజన గ్రామాలకు ప్రధాన మంత్రి జన్‌మన్ పథకంలో మంజూరు చేసిన రహదారుల నిర్మాణాలు మూడు నెలలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. మొబైల్ టవర్లు, రహదారుల నిర్మాణలపై బుధవారం ఆయన కార్యాలయం నుండి అటవీ శాఖ, రెవెన్యూ అధికారులు, పంచాయతీ రాజ్, గిరిజన సంక్షేమ శాఖ, పిఐయు ఇంజనీరింగ్ అధికారులు, బిఎస్ఎన్ఎల్, జియో, ఎయిర్ టెల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. రహదారుల నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పంచాయతీరాజ్, పి ఐయు, గిరిజన సంక్షేమ శాఖలకు రోడ్డు నిర్మాణాలకు పంపిన ప్రతిపాదనలు పరిశీలించి రోడ్డు నిర్మాణాలు చేపట్టాలన్నారు. పి.ఎం.జన్‌మన్ పథకంలో చింతపల్లి విభాగానికి 23 రహదారుల నిర్మాణాలు ప్రతిపాదనలు 20 రోడ్లను ఆమోదించడం జరిగిందన్నారు. మిగిలిన మూడు రోడ్లు పరిశీలించి ఆమోదించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గిరిజన సంక్షేమ శాఖ పాడేరు డివిజన్ పరిధిలో 7 రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదిం చగా 5 పనులను ఆమోదించడం జరిగిందన్నారు. మిగిలిన రెండు పరిశీలించి త్వరతగతిన రోడ్లు నిర్మాణాలు చేపట్టాలన్నారు. 1600 మొబైల్ టవర్లు మంజూరుమొబైల్ టవర్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేసి వినియోగ దారులకు నాణ్యమైన సేవలు అందించాలని జిల్లాలో 1600 మొబైల్ టవర్లు మంజూరు చేసామన్నారు. ఎక్కడ రేడియేషన్ ఎక్కువగా ఉంటుందో గుర్తించి ఎక్కువ గ్రామాలకు నెట్ వర్కు సౌకర్యం ఉండేలా సెల్ టవర్లు నిర్మించాలని సూచించారు. పంచాయతీరాజ్, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారుల సమన్వయం తో పనిచేయాలని బి.ఎస్.ఎన్.ఎల్ అధికారులకు సూచించారు. రహదారుల సమస్యలను డిఎల్‌సిలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. 43 జియోసెల్ టవర్ల నిర్మిణానికి స్థలాలు అనుకూలంగా లేవని జియో అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. సెల్ టవర్ల నిర్మాణానికి అనువుగా ఉండే ప్రత్యామ్నాయ స్థలాలు గుర్తించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, పాడేరు డిఎఫ్ఓ పి.వి.సందీప్ రెడ్డి, రంపచోడవరం పి.ఓ కె.సింహాచలం, గిరిజన సంక్షేమ శాఖ ఇఇలు కె.వేణుగోపాల్, జి.డేవిడ్. పంచాయితీరాజ్ ఎస్ఇ శ్రీనివాస్, ఇఇ టి.కొండయ్య పడాల్, అటవీ శాఖ అధికారులు జియో, ఎయిర్‌టెల్, బిఎస్ఎన్ ఎల్.అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈదులుపాలెం పీహెచ్‌సిని ఆకస్మికంగా డీఐఓ డా.ఎం.కిరణ్‌కుమార్ తనిఖీ

పాడేరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త




పాడేరు మండలం ఈదులుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిఐఓ డా.ఎం.కిరణ్ కుమార్ ఆకస్మికంగా బుధవారం తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా పలు రికార్డులను ఆస్పత్రి పరిధిలో గర్భిణీల వివరాలను నమోదు ఓపి తదితర విషయాలను అడిగి తెలుసు కున్నారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల కక్కీ సబ్ సెంటర్‌లో జరుగుతున్న రొటీన్ ఇమ్మ్యునై జేషన్ కార్యక్రమంను ఆకస్మికంగా తనిఖీ చేశారు తనిఖీలో భాగంగా బాలింతలకు తగు సూచనలు ఇచ్చారం అలాగే ఏ.ఎన్.ఎం.ల, ఎంఎల్‌హెచ్‌పిలకు వ్యాక్సినేషన్ కోసం తగు సూచనలు చేసారు.

## హైవే నిర్మాణంలో తాజంగి రిజర్వాయర్ వద్ద అడ్వాన్స్ పొసిసన్ ఇవ్వండి

### రిజర్వాయర్ నీటి సామర్థ్యం తగ్గకుండా చూడండి -హైవే అధికారులకు కలెక్టర్ ఆదేశం

పాడేరు, ఏప్రిల్2, ప్రభాతవార్త



జాతీయ రహదారి నిర్మాణంలో చింతపల్లి మండలం తాజంగి రిజర్వా యర్ మీదుగా వెళ్ళే రహదారి నిర్మాణం లో ఆలస్యాన్ని నివారించాలని అందుకు వీలుగా అడ్వాన్స్ పోసిసన్ ఇవ్వాలని రెవెన్యు అధికారులను కలెక్టర్ ఆదేశిం చారు. బుధవారం కలెక్టర్ చాంబర్‌లో జాతీయ రహదారులు, రెవిన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులతో జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ రహదారుల సంస్థ చేపట్టిన రహదారి విస్తరణ పనులలో డెబ్రిస్‌ను తాజంగి రిజర్వాయర్ వద్ద వేయటంతో నీటి మట్టం తగ్గి సేద్యానికి ఇబ్బంది కలుగుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారని, అక్కడ వేసిన డెబ్రిస్‌ను వెంటనే తొలగించాలని ఆదేశించారు. రహదారి నిర్మా ణం వల్ల ఎట్టి పరిస్థితులలో నీటి సామర్థ్యం తగ్గకుండా చూడాలని హెచ్చరించారు. రహదారి రిజర్వా యర్ లోకి వెళ్ళకుండా చూడాలన్నారు. ఎక్కడైనా, చెక్ డ్యాములు, పంట కాలువలు దెబ్బతింటే వాటిని వెంటనే సరిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. జాతీయ రహదారి నిర్మాణంలో రోడ్ ఓవర్ బ్రిడ్జల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, సివిల్ తగాదాలుంటే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అందుకు సంబంధించి ప్రతి శనివారం సమీక్షలు నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. అవసరమైన భూ సేకరణ ప్రతిపా దనలు వెంటనే పంపించి మంజూరు పొందాలని, రహదారి నిర్మాణాలు వేగవంతం చేసి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. సంయుక్త కలెక్టర్ డా.అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, జాతీయ రహదారుల సంస్థ విశాఖపట్నం పిడి రవి అరకు పిడి గుల్షన్ కుమార్, డిఎఫ్ఓ, సందీప్ రెడ్డి, ఎస్ఎంఐ డిఇఇ నాగేశ్వర రావు, వర్చువల్ విధానంలో రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ, పాల్గొన్నారు.

## గ్రామాల్లో నాటుసారా విక్రయాలకు అడ్డుకట్ట వేస్తాం

పాయకరావుపేట రూరల్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త



పాయకరావుపేట నియోజకవర్గంలో నాటుసారా విక్రయాలకు అడ్డుకట్ట వేస్తామని, ఇందుకు సంబంధించి అధికారులకు గట్టి ఆదేశాలు ఇస్తామని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. మంగళవారం మండలంలోని అరట్లకోటలో పర్యటించిన హెూం మంత్రి అనితకు స్థానిక యువకులు, మహిళలు గ్రామంలో నాటుసారా విక్రయాలు విపరీతంగా పెరిగిపోయాయని, నాటుసారా వల్ల పేదల బ్రతుకులు నాశనం అవుతున్నాయని, వెంటనే నాటుసారా విక్రయాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. మంత్రి అనిత మాట్లాడుతూ సంబంధిత అధికారులతో మాట్లాడి గ్రామంలో నాటుసారా విక్రయాలకు అడ్డుకట్ట వేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో 31 లక్షలు వెచ్చించి నూతనంగా నిర్మించిన రెండు సిసి రోడ్డులను మంత్రి ప్రారంభించారు. అనంతరం పేదలకు సామాజిక పెన్షన్లు పంపిణీ చేశారు. శ్రీ ప్రకాష్ విద్యా సంస్థలు సమకూర్చిన ఆర్థిక సహకారంతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించారు. సభా వేదిక వద్ద పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చి సందడి చేశారు. అంతకుముందు ఎస్ సి కోలనీలో డాక్టర్ బాబ్ సాహెబ్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు మంత్రి అనిత పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హెూం మంత్రి అనిత మాట్లాడుతూ అరట్లకోట గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. గ్రామంలో కళ్యాణ మండపం నిర్మిస్తామని, అవసరమైన పేదలకు ఇండ్ల స్థలాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కట్టా శ్రీను ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు, జనసేన పార్టీ పాయకరావుపేట నియోజకవర్గ ఇంఛార్జి గెడ్డం బుజ్జి, శ్రీ ప్రకాష్ విద్యా సంస్థలు అధినేత సిహెచ్‌వి కె.నరసింహారావు, సిహెచ్ విజయ ప్రకాష్, పార్టీ సీనియర్ నాయకులు గొర్రెల రాజు బాబు, తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు చింతకాయల రాంబాబు, కంకిపాటి వెంకటేశ్వరరావు, శ్రీ పాండురంగ స్వామి దేవస్థానం మాజీ ఛైర్మన్ యాళ్ల వరహాలబాబు, పార్టీ తెలుగు యువత నియోజకవర్గ ఇంఛార్జి చించలపు ప్రదీప్ (పద్దు), పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొంది కాశీ విశ్వనాథ్, కుందూరు కుమార్, తుమ్మల బాబ్జీ, జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తుమ్మల గణేష్, తహశీల్దార్ జి సత్యనారాయణ, ఎంపిడిఓ ఎ జయప్రకాశరావు, ఐకెపి ఎపిఎం కాలపురెడ్డి దేవత రెడ్డి, ఎన్ఆర్ఇజిఎస్ ఎపిఒ నానిబాబు, అరట్లకోట గ్రామ పంచాయతీ సర్పంచ్ పులగపూరి అప్పలనర్స, పంచాయతీ కార్యదర్శి ధూళి రమేష్, విఆర్వో యు శంకరరావు, వైస్ ప్రెసిడెంట్ తూము రమణ, మాజీ సర్పంచ్ నాళం భీమరాజు, బిజెపి నాయకులు వేముల వెంకటేశ్వరరావు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. సిఐ గంట్లాన అప్పన్న తమ సిబ్బందితో కలసి బందోబస్తు నిర్వహించారు. హెూం మంత్రి అనిత హాజరైన ఈ కార్యక్రమం విజయవంతం కావడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు.

## పాడేరు శ్రీ మోదకొండమ్మ ఆలయం హుండీ లెక్కింపు

పాడేరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల అరాధ్యదేవత, మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి ఆలయానికి సంబంధించి హుండీ లెక్కింపు ఆలయ కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు ఆదేశాలు మేరకు ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబు నాయుడు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు, గ్రామస్తులు లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. హుండీ లెక్కింపులో నగదు, బంగారం కొన్ని గ్రాములు, నగదు కొంత భక్తులు హుండీలో కానుకలుగా వేశారని ఆలయ ప్రధాన కార్యదర్శి కొటిబాబు నాయుడు తెలిపారు.ఈ లెక్కింపు కార్యక్రమంలో అలయ కమిటీ,ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆరిలోవ రాజేంద్రనగర్‌లో వ్యక్తి ఆత్మహత్య

ఆరిలోవ,ఏప్రిల్ 2, ప్రభాతవార్త

ఆరిలోవ పాత పోలీస్ స్టేషన్ ఎదురుగా గల రాజేంద్రనగర్లో ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆరిలోవ శాంతిభద్రతల ఎస్సై రాందాస్ తెలిపిన వివరాల ప్రకారం మచ్చ రాము(35) అనే వ్యక్తి రాజేంద్రనగర్లో ఒక అద్దె ఇంట్లో ఒంటరిగా నివసిస్తున్నాడు. అద్దెకు ఉంటున్న రూమ్ నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు 112కు ఇచ్చిన సమాచారం మేరకు బుధవారం సాయంత్రం పరిశీలించగా రాము అనే వ్యక్తి మృతదేహం ఉరి వేసుకుని దుర్వాసనతో ఉందన్నారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని ఎస్ఐ రామదాసు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించి సీఐ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.


యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయం - విజయనగరం
2వ అంతస్తు, లలిత టవర్స్, కలెక్టర్ ఆఫీసు దగ్గర, పవర్ హౌస్ ఎదురుగా, విజయనగరం-535003.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
[సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(1)]

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్, 2002 (చట్టం నెం.54/2002) ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రావికమతం బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, అందలి రూలు 3 తో కలిపి చదవవలసిన సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ 13.12.2024 తేదీన జారీచేసిన డిమాండ్ నోటీసు మీకు అందిన తేది నుండి 60 రోజుల లోపు నోటీసులో పేర్కొనబడిన బకాయి రూ. 12,89,185.42 (అక్షరాల పన్నెండు లక్షల ఎనభై తొమ్మిది వేల నూట ఎనభై ఐదు రూపాయలు మరియు నలభై రెండు పైసలు మాత్రమే) + URI మరియు ఇతర వ్యయాలు మరియు ఇతర ఛార్జీలను కలిపి మొత్తమును కలిపి మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీత(లు) / హామీదారు(లు): (1). శ్రీ సానుబిల్లి అప్పలనాయుడు, తండ్రి: యస్. అప్పలస్వామి, హెచ్. నెం: 5-99, దాసరయ్యపాలెం, రావికమతం మండలం, గుడివాడ, అనకాపల్లి, ఆంధ్రప్రదేశ్-531025. (2). శ్రీ సానుబిల్లి గణేష్, తండ్రి: యస్. అప్పలనాయుడు, హెచ్. నెం: 5-99, దాసరయ్యపాలెం, రావికమతం మండలం, గుడివాడ, అనకాపల్లి, ఆంధ్రప్రదేశ్-531025. (3). శ్రీ. సానుబిల్లి సూర్యనారాయణ, తండ్రి: యస్. అప్పలనాయుడు, డి. నెం: 44-16-7/9, చిన్నవీధి, అన్నపూర్ణమ్మపేట, రాజమండ్రి అర్బన్, రాజమండ్రి, తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్-533101 వారిని కోరుతూ డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీతలు & హామీదారులు సదరు బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని 29 మార్చి, 2025 వ తేదీన స్వాధీనపరచుకున్నారని ఋణగ్రహీతలు, హామీదారులు మరియు యావన్మంది ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు & హామీదారులను హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించి ఎట్టి లావాదేవీలు జరిపిన అవి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రావికమతం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బకాయి రూ. 12,62,501.83 (అక్షరాల పన్నెండు లక్షల అరవై రెండు వేల ఐదు వందల ఒకటి రూపాయలు ఎనభై మూడు పైసలు మాత్రమే) + తేదీ 28.03.2025 నుండి URI మరియు ఇతర వ్యయాలు మరియు ఛార్జీలను కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13, సబ్-సెక్షన్ (8) చట్ట ప్రకారము ఋణగ్రహీతలు మరియు హామీదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని కోరడమైనది.

తనఖా పెట్టిన ఆస్తి వివరములు:
ప్రైమరీ సెక్యూరిటీ: విశాఖపట్నం జిల్లా (ప్రస్తుతం అనకాపల్లి జిల్లా), చోడవరం ఎస్ఆర్ఓ, మాడుపాక గ్రామం మరియు గ్రామ పంచాయతీ, దాసరయ్యపాలెం, సర్వే నెం. 40-17 నందు ఎ. 0.10 సెంట్లులో నిర్మించిన ఆర్‌సిసి బిల్డింగ్. హద్దులు: తూర్పు: మారిశ రాజు యొక్క భూమి, దక్షిణం: రాజబాబు యొక్క భూమి, పడమర: కిరణం తాతలు యొక్క భూమి, ఉత్తరం: ఆర్ & బి రోడ్డు.

తేది: 29-03-2025
ప్రదేశం: రావికమతం
సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



పంజాబ్ నేషనల్ బ్యాంక్
punjab national bank
(భారత ప్రభుత్వరంగ సంస్థ)
సర్కిల్ శాస్త్రా సెంటర్, డి నెం.9-13-45/2/9/1, 3వ అంతస్తు, ఎమ్‌విఆర్ వినాయగర్ సెంటర్, వివిపి రోడ్డు, విశాఖపట్నం-530003.

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం పంజాబ్ నేషనల్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి M/s అనిల్ రోడ్ క్యారియర్స్ పేరున పొందిన క్యాష్ క్రెడిట్ (అకౌంట్ నెం. 0913250000408) ఋణసౌకర్యానికి సంబంధించి ఋణగ్రహీత: M/s అనిల్ రోడ్ క్యారియర్స్ (ప్రొప్రయిటర్: శ్రీ నెట్టిమి కోటేశ్వరరావు) మరియు హామీదారులు : శ్రీ నెట్టిమి ధరణి కుమార్ మరియు శ్రీ నెట్టిమి ఉదయ్ భాస్కర్ మరియు ఆయన హౌసింగ్ లోన్ అకౌంట్ నెం. 0913300126229 క్రింద పొందిన ఋణసౌకర్యానికి సంబంధించి ఋణగ్రహీత: శ్రీ నెట్టిమి కోటేశ్వరరావు వారిని నోటీసులో ఉదహరించబడిన తేది. 20.01.2025 నాటికి బకాయి క్యాష్ క్రెడిట్ అకౌంట్ నెం. 0913250000408 క్రింద రూ. 43,95,132.95, హౌసింగ్ లోన్ అకౌంట్ నెం. 0913300126229 క్రింద రూ. 14,45,666.18 కలిపి మొత్తం రూ. 58,40,799.13 (అక్షరాల యాభై ఎనిమిది లక్షల నలభై వేల ఏడు వందల తొంభై తొమ్మిది రూపాయలు మరియు పదమూడు పైసలు మాత్రమే) (ప్రిన్సిపల్ + వడ్డీ) మరియు తేది. 21.01.2025 నుండి మొత్తం చెల్లించే వరకు భవిష్యత్తు వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చులతో కలుపుకొని మొత్తమును నోటీసు తేది/నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది 20.01.2025న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది (తేది. 24.09.2024న నిరర్థక ఖాతాగా పరిగణించబడింది).

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ ఆస్తిని 28.03.2025 వ తేదీన స్వాధీనపరచుకున్నారని ఋణగ్రహీత మరియు ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

సబ్ సెక్షన్ (8), సెక్షన్ 13 చట్ట ప్రకారము ఋణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి/ఆస్తుల విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారికి తేది. 20.01.2025 నాటికి బకాయి రూ. 58,40,799.13 (అక్షరాల యాభై ఎనిమిది లక్షల నలభై వేల ఏడు వందల తొంభై తొమ్మిది రూపాయలు మరియు పదమూడు పైసలు మాత్రమే) మరియు తేది. 21.01.2025 నుండి మొత్తం చెల్లించే వరకు భవిష్యత్తు వడ్డీ. ఛార్జీలు మరియు ఖర్చులు కలుపుకొని మొత్తమునకు లోబడివుంటాయి.

తనఖాపెట్టిన ఆస్తి వివరములు:
క్యాష్ క్రెడిట్ & హౌసింగ్ లోన్‌కు సెక్యూరిటీ: శ్రీ నెట్టిమి కోటేశ్వరరావు పేరున గల ఆస్తి. విశాఖపట్నం-530018, విశాఖపట్నం జాయింట్ యస్ఆర్ఓ, జివియంసి పరిధి, కర్ణాల వీధి, అల్లీపురం వార్డు, డి.నెం. 33-10-1, పాత అసెస్‌మెంట్ నెంబర్ 100001/30262, కొత్త అసెస్‌మెంట్ నెంబర్ 1086193649, టి.యస్.నెం. 739 నందు మొత్తం 210.83 చ॥గ॥ లేదా 176.28 చ॥మీ॥ స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు స్థలం 20 చ॥గ॥ లేదా 16.72 చ॥మీ॥ల వాటాతో "ఆర్.కె. రెసిడెన్సీ" గ్రౌండ్ ఫ్లోర్‌లో 560 చ॥అ॥ ప్లింత్ ఏరియా (ఉమ్మడి ఏరియా మరియు బాల్కనీలు కలుపుకొని) కలిగిన ఫ్లాట్ నెం.1. హద్దులు: తూర్పు: మెట్లు & కె. త్రినాథరావు యొక్క ఆస్తి, దక్షిణం: ఫ్లాట్ నెం. 2, పడమర: కె. జగన్నాథరావు యొక్క ఆస్తి, ఉత్తరం: పార్కింగ్ ప్రదేశం & రోడ్డు.
క్యాష్ క్రెడిట్‌కు సెక్యూరిటీ : M/s అనిల్ రోడ్ క్యారియర్స్‌కు హామీదారు అయిన శ్రీ నెట్టిమి ధరణి కుమార్ పేరున గల ఆస్తి. జివియంసి పరిధి, విశాఖపట్నం-530018, మద్దిపాలెం గ్రామం, భాస్కర్ గార్డెన్స్, డి.నెం. 38-37-27/1, యస్.నెం. 101/1ఎ నందు 309 చ॥గ॥ విస్తీర్ణంలోని రెసిడెన్షియల్ భూమి మరియు అందులోని బిల్డింగ్. ఆస్తికి హద్దులు: తూర్పు: 30 అ॥ల రోడ్డు, దక్షిణం: అమ్మకందారుని యొక్క ఆస్తి, పడమర: బి. దేవరాజు యొక్క ఆస్తి, ఉత్తరం: బి. ఈశ్వరరావు యొక్క ఆస్తి. కొలతలు: తూర్పు భాగం: 51.00 అ॥లు లేదా 15.54 మీ॥, దక్షిణ భాగం: 57.00 అ॥లు లేదా 17.37 మీ॥, పడమర భాగం: 53.00 అ॥లు లేదా 16.15 మీ॥, ఉత్తర భాగం: 50.00 అ॥లు లేదా 15.24 మీ॥.

తేది: 28.03.2025
ప్రదేశం: విశాఖపట్నం
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్



SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్సడ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూల్స్ లోని రూల్ 8 (6) నిబంధనల అనుసరించి జారీ చేయడమైనది.

టు, ఋణగ్రహీతలు & హామీదారులు : 1. మెస్సర్స్ ఇండో ఇంజినీరింగ్ వర్క్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్ : శ్రీ ముక్కమాల శ్రీహరి రావు, డి.నెం. 7(బి), బి-బ్లాక్, ఎపిఐఐ, ఆటోనగర్, గాజువాక, విశాఖపట్నం - 530012. 2. మెస్సర్స్ ఇండో ఇంజినీరింగ్ వర్క్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్ : శ్రీ ముక్కమాల అమర్ రావు, తండ్రి : ఎమ్.శ్రీహరి రావు, డి.నెం. 50-50-29, బాలయ్య శాస్త్రి లే అవుట్, విశాఖపట్నం - 530013. 3. మెస్సర్స్ ఇండో ఇంజినీరింగ్ వర్క్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్ : శ్రీ ముక్కమాల శ్రీహరి రావు, డి.నెం. 49-53-1/3/3, ఫ్లాట్ నెం.103, విష్ణు హిల్ వ్యూ అపార్ట్‌మెంట్, బి.ఎస్. లే అవుట్, విశాఖపట్నం - 530013. 4. శ్రీ ముక్కమాల శ్రీహరి రావు, పార్ట్‌నర్ : మెస్సర్స్ ఇండో ఇంజినీరింగ్ వర్క్స్, డి.నెం. 49-53-1/3/3, ఫ్లాట్ నెం.103, విష్ణు హిల్ వ్యూ అపార్ట్‌మెంట్, బి.ఎస్. లే అవుట్, విశాఖపట్నం - 530013. 5. శ్రీ ముక్కమాల అమర్ రావు, తండ్రి : ఎమ్. శ్రీహరి రావు, డి.నెం. 49-53-1/3/3, ఫ్లాట్ నెం.103, విష్ణు హిల్ వ్యూ అపార్ట్‌మెంట్, బి.ఎస్. లే అవుట్, విశాఖపట్నం - 530013. హామీదారు : 6. డా॥ మండవ రాజశ్రీ రావు, వేరొక పేరు రాజశ్రీ, భర్త : శ్రీ కృష్ణ, డి.నెం. 8-6-5, ఎమ్ఆర్ఓ ఆఫీస్ వెనుక, గోళ్ళమూడి వారి వీధి, సత్తెనపల్లి, గుంటూరు జిల్లా - 522403.
సర్ / మేడమ్
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు దిగువ సంతకందారు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్సడ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి తేది.31-10-2023న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.19-10-2023 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.1,15,42,114.62 పై (అక్షరాల ఒక కోటి పదిహేను లక్షల నలభై రెండు వేల నూట పద్నాలుగు రూపాయల అరవై రెండు పైసలు మాత్రమే) + తేది.20.10.2023 నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.
మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.17.01.2024న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.21-01-2024న వార్త : గుంటూరు ఎడిషన్ (తెలుగు) మరియు టైమ్స్ ఆఫ్ ఇండియా : విజయవాడ ఎడిషన్ (ఇంగ్లీష్) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.
తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.31-10-2023న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

తనఖాలో గల స్థిరాస్తుల వివరములు
ఐటమ్ నెం.1: గుంటూరు జిల్లా, నరసన్నపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, సత్తెనపల్లి సబ్ డిస్ట్రిక్ట్, సత్తెనపల్లి టౌన్, మున్సిపల్ పరిధిలో, సత్తెనపల్లి, డి.నెం.218/బి2-ఎ.3.06, 2వ వార్డు, డి.నెం.2-1-44 దగ్గర, ప్లాట్ నెం.9 లోని 484 చ॥గ॥లు లేదా 406.56 చ॥మీ॥ల విస్తీర్ణం గల నివాస ఖాళీ స్థలం యావత్తు ఆస్తి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.2391/2001, తేది.16.07.2001 ప్రకారం డా॥ మండవ రాజశ్రీ, భర్త: శ్రీకృష్ణ గారి పేరున కలదు. హద్దులు: తూర్పు: పరిటాల లక్ష్మయ్య మొ॥ వారి స్థలం - 88 అ॥లు, దక్షిణం: మున్సిపల్ బజారు - 49.6 అ॥లు, పడమర: తుమ్మల గురునాథం మొ॥ వారి స్థలం - 88 అ॥లు, ఉత్తరం: రైల్వే రోడ్ లంక - 49.6 అ॥లు.,
ఐటమ్ నెం.2: సత్తెనపల్లి, డి.నెం.195/IAIAI - Ac.13.78, పాత డి.నెం.160, 1వ వార్డు, అసెస్మెంట్ నెం.1027000407, కొత్త డి.నెం. 8-7-71, 72 లోని 226.33 చ॥గ॥లు లేదా 189.25 చ॥మీ॥ల విస్తీర్ణం గల నివాస ఖాళీ స్థలం మరియు ఎసిసి షీట్ ఇల్లు యావత్తు ఆస్తి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.542/1975, తేది.25.03.1975 ప్రకారం మండవ వెంకటేశ్వర్లు గారి పేరున కలదు తదనంతరం సత్తెనపల్లి ఎస్ఆర్ఓ, BK-III/140 యొక్క రిజిష్టర్డు విల్ 41, తేది.18.06.2014 ప్రకారం ఆస్తి హోల్డర్ అయిన డా॥ మండవ రాజశ్రీ, భర్త : శ్రీకృష్ణ వాటాకు పడిపోయినది. హద్దులు: తూర్పు: గుండా కృష్ణ మూర్తి మొ॥ వారి వైపు గల ఈ ఐటమ్ యొక్క సొంత గోడ - 48.6 అ॥లు, దక్షిణం: మండవ రమాదేవి గారి సొంత గోడ - 42 అ॥లు, పడమర: సొంటినేని వెంకట శివ శంకర కుమార్ మొ॥ వారి స్థలం - 48.6 అ॥లు, ఉత్తరం: మున్సిపల్ బజారు - 42 అ॥లు.,

తేది: 29-03-2025, ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# ఎచ్చెర్ల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ద చూపుతా..

## ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్‌కు హామీ ఇచ్చిన సీఎం చంద్రబాబు



రణస్థలం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

ఎచ్చెర్ల నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ద చూపుతానని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావుకు హామీ ఇచ్చారు. బుధవారం ఎమ్మెల్యే ఎన్ఇఆర్ అమరావతి లో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. నియోజకవర్గంలో సాగునీటి ప్రాజెక్టు కాలువ నిర్మాణ పనులు త్వరితగతేనా పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ను ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యే ఎన్ఇఆర్ ఎచ్చెర్ల నియోజకవర్గ పరిస్థితిని చంద్రబాబుకు వివరించారు. చంద్రబాబును కలిసిన వారిలో కూటమి నాయకులు పిసిని జగన్నాధంనాయుడు, డీజీఎం ఆనంద రావు, పిన్నింటి వెంకటభానోజీనాయుడు, ముప్పిడి సురేష్, చౌదరి బాబ్జి, విశ్వక్‌సేన్, పిన్నింటి మధు బాబు, మండపాక కనకారావు, జీరు రామారావు, లుకలాపు అప్పలనాయుడు ఉన్నారు.

### ఎన్ఇఆర్‌నీ పనితీరు బేష్..

ఎచ్చెర్లలోనీ పనితీరు బేషుగ్గా ఉందయ్యా ఎన్ఇఆర్ అంటూ ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావును రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అభినందించారు. కూటిమి నాయకులను సమన్వయం చేసుకుంటూ నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి నీవు చేస్తున్న కృషి శేభాష్ అంటూ ఎన్ఇఆర్‌ను సీఎం చంద్రబాబు పొగిడారు. తాను త్వరంలో ఎచ్చెర్ల నియోజకవర్గంలో పర్యటిస్తానని ఎమ్మెల్యే ఎన్ఇఆర్‌కు ఈ సందర్భంగా చంద్రబాబు హామీ ఇచ్చారు.

# చంద్రబాబును కలిసిన భానోజినాయుడు

రణస్థలం, ఏప్రిల్ 2ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజినాయుడు బుధవారం అమరావతిలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడుకు సర్పంచులు ఎదుర్కోంటున్న సమస్యలను ఆయన వివరించగా సర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.

# ఇదేం ఖర్మరా బాబూ అంటూ లబోదిబో మంటున్న నెట్‌వర్క్ యూజర్స్

## -పట్టించుకోని జీయో, ఎయిర్‌టెల్, బిఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ ప్రతినిధులు -ఇన్‌కమింగ్, ఔట్‌గోయింగ్ సర్వీసులు ఆగిపోవడంతో కోపోద్రిక్తులు అవుతున్న వినియోగదారులు



కొత్తూరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

ఇటీవల వారం రోజులు క్రితం అర్ధరాత్రి కురిసిన అకాల వర్షం, భారీ ఈదురుగాలుల కారణంగా గులివిందలపేట, ఇరపాడు గ్రామాల్లో జియో, ఎయిర్‌టెల్, బిఎస్ఎన్ఎల్ టవర్ సిగ్నల్స్ పూర్తిగా ఆగిపోవడంతో నెట్‌వర్క్ యూజర్స్ పడుతున్న అవస్థలు వర్ణణాతీతమని గులివిందలపేటకు చెందిన పడాల నాగభూషణరావు స్థానిక విలేకర్లకు వెల్లడించారు. నెట్‌వర్క్ పని చేయక సమాచార లోపంతో అనేక విధాలుగా ఇబ్బంది పడుతున్నారని ఆయన ప్రకటనలో తెలియజేశారు. అత్యవసర సమయాల్లో కనీసం అంబులెన్స్‌కు కూడా ఫోన్ చేసుకోలేని దుస్థితి నెలకొంది. వెరశి రోగులను ద్విచక్ర వాహనాలపై ఆసుపత్రులకు తీసుకుని వెళ్లాల్సి వస్తోందని ఆయన అన్నారు. వారం రోజులు గడిచినా బంధువులు, స్నేహితుల నుంచి ఎటువంటి సమాచారం రావడం లేదు సరికదా చేద్దామన్నా అసలు సిగ్నల్స్ లేక చేయలేకపోతున్నారు. నెలవారీ వందలు, వేల రూపాయల్లో రీచార్జ్‌లు చేసుకుని సరైన నెట్‌వర్క్ లేకపోవడంతో ఇదే ఖర్మరా బాబు అని యూజర్స్ ముఖ్యంగా జియో, ఎయిర్‌టెల్, బిఎస్ఎన్ఎల్ కస్టమర్లు లబోదిబోమనడంతో పాటు కోపోద్రిక్తులౌతున్నారు. ఇప్పటికైనా సదరు కంపెనీ ప్రతినిధులు స్పందించి సిగ్నల్స్ లేక అసౌకర్యానికి గురవుతున్న గులివిందలపేట, ఇరపాడు గ్రామస్తుల సెల్‌ఫోన్ సిగ్నల్స్ సమస్యను పరిష్కరించాలని గులివిందలపేట గ్రామానికి చెందిన పడాల నాగభూషణం కోరారు.

# పోలిపల్లి పైడి తల్లమ్మ ఆలయంలో దొంగ కలకలం

## -చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు



రాజాం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

రాజాం పోలిపల్లి పైడితల్లమ్మ ఆలయంలో ఓ దొంగ తన చేతి వాటాన్ని ప్రదర్శించి దొంగతనానికి పాల్పడ్డాడు. పురోహితులకు సంబంధించిన పళ్లెంలో భక్తులు వేసిన నగదును అపహరించే క్రమంలో స్థానికులు గుర్తించి దొంగతనానికి పాల్పడిన వ్యక్తికి దేహశుద్ధి చేశారు. ఈ సందర్భంలో స్థానికులు మాట్లాడుతూ గతంలో కూడా ఈ దొంగతనానికి పాల్పడిన వ్యక్తి పలు చోట్ల దొంగతనానికి పాల్పడినట్లు తెలిపారు. అనంతరం ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఆ దొంగతనం చేసిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు.

# నేడు రాజాం పురపాలక సంఘం పరిధిలో బీసీ రుణాలకు ఇంటర్వ్యూలు

రాజాం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

రాజాం పరిపాలన సంఘం పరిధిలో బీసీ కార్పో రేషన్ ద్వారా రుణాలకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు నేడు సత్యనారాయణపురం సచివాలయంలో బ్యాంకర్ల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు పురపాలక కమిషనర్ రామప్పల నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ధరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు మీ యొక్క ధరఖాస్తులతో పాటు కుల, ఆదాయ, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, బ్యాంక్ ఖాతా వివరాలతో హాజరు కావాలని కోరారు.

# రేషన్ లబ్ధిదారులు తప్పనిసరిగా ఈకేవైసీ చేసుకోవాలి

రాజాం, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

రాజాం మండల పరిధిలో ఉన్న రేషన్ లబ్ధిదారులు తప్పనిసరిగా ఈకేవైసీ చేసుకోవాలని సివిల్ సప్లయ్ డిటి చిరంజీవి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డిటి మాట్లాడుతూ సుప్రీంకోర్టు అలాగే రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈకేవైసీ నమోదు కాని ప్రతి ఒక్క రేషన్‌దారుడు కూడా తప్పనిసరిగా చేసుకోవాలని కోరారు. మండల పరిధిలో రేషన్‌కార్డు కలిగిన వారిలో సుమారుగా 7వేలు మిగిలి ఉన్నారని తెలుపుతూ వీరందరూ కూడా ఏప్రిల్ 30 లోపు నమోదు చేసుకోవచ్చని సూచించారు. కావున మండల పరిధిలో ఉన్న రేషన్ కార్డుదారులు తమ సమీప సచివాలయంలో గాని, రేషన్ డీలర్ వద్ద ఈ పాస్ యంత్రం సహాయంతో ఈకేవైసీ చేయించుకోవచ్చునని సూచించారు.

# నవధాన్యాల సాగు విధానంపై రైతులకు అవగాహన



కొత్తూరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

మండల కేంద్రం కొత్తూరులో డిపిఎం రేవతి ఆధ్వర్యంలో రైతులతో బుధవారం విత్తన గుళికలు తయారీ దినోత్సవం జరిగినట్లు కొత్తూరు డివిజన్ మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ తెలిపారు. ఇందులో భాగంగా విత్తన గుళికలు తయారు చేయడం జరిగింది. ఈ విత్తన గుళికలు తయారీ విధానంపై కార్యక్రమానికి హాజరైన రైతులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అలాగే మారుతున్న వాతావరణానికి అనుగుణంగా విత్తన గుళికలు వేసుకోవడం వల్ల విత్తనాలు పాడవకుండా 6 నెలలు నిల్వ ఉంటాయన్నారు. దీంతో పాటు కొంత తేమ ఉన్న మొలకలు వస్తాయని రైతులకు వివరించారు. అదే విధంగా భూమిని 365 రోజులు ఏదైనా పంటలతో కప్పి ఉంచడానికి ఈ గుళికలు వల్ల సాధ్యమవుతుందన్నారు. కావున మార్చి, ఏప్రిల్ నెలలో పంటలు లేని పొలాల్లో ఈ గుళికలు వేసుకోవాలని రైతులకు సూచించడం జరిగింది. వీటితో పాటు నవధాన్యాలు సాగు వేయడం వలన కలిగే ప్రయోజనాలు గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. పీఎండిఎస్‌కు కావల్సిన లోన్ ప్రోసెస్ గురించి సిబ్బందికి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డిపిఎం రేవతి, మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, యూనిట్ ఇన్‌చార్జ్ చిన్నమ్మి, ఐసిఆర్‌పిలు రమణమ్మ, భూదేవి, చిన్న, ఫార్మర్ సైంటిస్ట్ సుభాషిణి, రైతులు గోవింద్, ఎండు, చౌదవరపు గోవిందరావు, కృష్ణమ్మ, ఇతర రైతులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదాల నివారణపై విద్యార్థులకు అవగాహన

సీతంపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



అగ్నిప్రమాదాలను నివారించే పద్ధతులు అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని పాలకొండ అగ్నిమాపక అధికారి జామి సర్వేశ్వరరావు తెలిపారు. బుధవారం హడ్డుబంగి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అగ్నిప్రమాదంలో చిక్కుకున్న, గాయపడిన వారిని సురక్షిత ప్రదేశానికి తరలించే పద్ధతులను వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.ఉమావాణి, హెచ్.కస్తూరి, బి.రోజా, యు.సుధారాణి, పి.అనసూయ, పి.సావిత్రి, ఎస్.మల్లి, కె.దశరధరావు, ఎం.సునీత, ఎస్.సుశీల, ఎన్.అప్పలమ్మ, వై.విజయలక్ష్మి, బి.నీలవేణిలు పాల్గొన్నారు.

# రేపటి నుంచి ఊడికలపాడులో శ్రీరామనవమి ఉత్సవాలు

కోటబొమ్మాళి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

మండలంలో గల చీపుర్లపాడు పంచాయతీ ఊడికలపాడు గ్రామంలో ఈ నెల 4వ తేదీ శుక్రవారం నుంచి 6వ తేదీ ఆదివారం వరకు శ్రీరామ నవమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ ధర్మకర్త సనపల కరుణ్‌కుమార్ అన్నారు. మొదటి రోజు శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మేళతాళాలతో కోలాటాల మధ్య స్వామి వారి తిరువీధి, అనంతరం గాయత్రి మహాయజ్ఞం నిర్వహించడం జరుగుతుందని, శనివారం మహిళలచే స్వామి వారికి కుంకుమపూజలు, ప్రత్యేక పూజలు, ఆదివారం ఉదయం 9 గంటల నుంచి వేద పండితులు సుసరాపు చంద్రశేఖరశర్మ ఆధ్వర్యం లో సీతా రామ కళ్యాణంను 15 మంది జంటలచే ఘనంగా నిర్వహించడం జరగుతుందని ఆయన తెలిపారు. ఈ మూడు రోజులు రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అలాగే ఆదివారం మధ్యాహ్నం 12 గంటల నుంచి మహాఅన్నసమారాధన నిర్వహించడం జరుగుతుందని భక్తులు పెద్దసంక్యలో పాల్గొని ప్రసాదం స్వీకరించాలని గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు కోరారు.



# ఎంపీడీఓగా జయంతిప్రసాద్

కోటబొమ్మాళి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా జయంతి ప్రసాద్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీఓగా పని చేసిన కె.ఫణీంద్రకుమార్ తన వ్యక్తిగత కారణాల వల్ల తమ విధులకు సెలవులు పెట్టడంతో ఆయన స్థానంలో సంతబొమ్మాళి ఎంపీడీఓగా పని చేస్తోన్న జయంతిప్రసాద్ ఎంపీడీఓ (ఎఫ్ఏసీ)గా బాధ్యతలు స్వీకరించారు. ఈయనకు మండల పరిషత్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

# జీఎంఆర్ కేర్ ఆసుపత్రి క్యాంటీన్‌లో ఆహార పదార్థాలు నాణ్యత పరిశీలన

రాజాం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆసుపత్రిలో రోగులకు అందించే ఆహారం పదార్థాలు నాణ్యత విషయంలో బుధవారం రాజాం జిఎంఆర్ ఆసుపత్రి క్యాంటీన్‌లో అలాగే స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో రోగులకు అందించే ఆహార పదార్థాల నాణ్యతను విజయనగరం జిల్లా ఆహార పదార్థాలు నాణ్యత భద్రత అధికారి వెంకటరమణ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. అనంతరం ఆసుపత్రిలో వండిన వంటకాలను అలాగే మిగతా ఆహారపదార్థాల శాంపిళ్లను సేకరించి నాణ్యత ప్రమాణాల దృష్ట్యా ప్రయోగశాలకు తరలిస్తున్నట్లు తెలిపారు.



# షిరిడిసాయి పాదాలు తాకిన సూర్యకిరణాలు

సంతబొమ్మాళి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

సంతబొమ్మాళిలో వెలసిన శ్రీ షిరిడిసాయిబాబా పాదాలను సూర్యకిరణాలు తాకిన అరుదైన సంఘటన బుధవారం జరిగింది. అప్పటికి ఆలయంలో ఉన్న సాయి భక్తులు ఆ దృశ్యాన్ని చూసి భక్తితో పరవశించిపోయారు. సంతబొమ్మాళి బీసీ కాలనీ చెరువు గట్టుపై ఇటీవల నూతనంగా నిర్మించిన సద్గురు శ్రీషిరిడిసాయి ఆలయం గత నెలలో ప్రతిష్ట మహోత్సవం జరిగింది. కళ్ల ముందు ఈ సుందర దృశ్యం చూసిన కొంత మంది భక్తులు తమ సెల్‌ఫోన్‌లో బంధించి సామాజిక మాధ్యమంలో పోస్ట్ చేశారు.

# సంతబొమ్మాళిలో ఆటిజం దినోత్సవ ర్యాలీ

సంతబొమ్మాళి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త



ప్రపంచ ఆటిజం దినోత్సవం సందర్భంగా సంతబొమ్మాళిలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. పిల్లల్లో వయసుకు తగ్గ మానసిక ఎదుగుదల లేకపోవడం వల్ల వచ్చే ఈ వ్యాధి రావడానికి కారణాలు, వాటి లక్షణాలు, ఆటిజం వైకల్యం తగ్గించడానికి తీసుకోవల్సిన జాగ్రత్తలు, మెలకువలు మండల విద్యాశాఖ అధికారులు జె.చిన్నవాడు, డి.అర్జునుడు వివరించారు. ఇలాంటి వారి కోసం, అలాగే దివ్యాంగుల కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలు గూర్చి వివరిస్తూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. సమాజానికి అవగాహన కలిగేలా నిర్వహించిన ర్యాలీలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కామరాజు, సహిత విద్య ఉపాధ్యాయులు బి.భాస్కరరావు, బి.అచ్యుతరావు, ఎస్.రాంబాబు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జీవనోపాధులతో ఆర్థికంగా ముందుకు వెళ్లండి

## -మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు లలిత కుమారి

వీరఘట్టం, ఏప్రిల్ 1 ప్రభాతవార్త



జీవనోపాదులతో ఆర్థికంగా ముందుకు సాగాలని, ఆ దిశలో సంఘాలు ఆలోచన చేయాలని మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు అన్నారు. బుధవారం స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో వీఓఏ, ఎన్యుమరేటర్లుకు శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ఆమె మాట్లాడారు. సంఘ సభ్యులకు జీవనోపాదులను గుర్తించి వారి అవసరాలకు కావల్సిన పెట్టుబడులకు వార్షిక ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు. ప్రస్తుత రోజుల్లో జీవనానికి అనుగుణంగా ప్రణాళికలను రచించుకోవాలని తద్వారా ఆర్థిక అభివృద్ధికి సాధ్యపడుతుందని ఆమె అన్నారు. ఈ కోణంలో ప్రతి సంఘ సభ్యులు ఆలోచన చేయాలని ఆమె సూచించారు. వీరఘట్టం మండలం అన్ని రంగాల్లో జిల్లాకే ప్రథమ స్థానంలో నిలబడే విధంగా అందరూ కృషి చేయాలని అన్నారు. ఏపీఎం కె.రాము మాట్లాడుతూ వీరఘట్టం మండలంలో 1750 స్వయంశక్తి సంఘాలు ఉండగా 10 సంఘాలకు ఒక ఎన్యుమరేటర్ చొప్పున 175 మందిని గుర్తించి కార్యాలయం నందు రెండు బ్యాచ్‌లుగా విడదీసి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. తర్వాత క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించి మొబైల్ నందు ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారిని చిన్నతల్లి ఎఫ్‌పీఓ సిసి ఆనంద్, సీసీ మురళి, మండల సిబ్బంది వీఓఏలు, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

# టెక్కలి బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా పినకాన అజయ్‌కుమార్



నందిగాం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

టెక్కలి బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా పినకాన అజయ్‌కుమార్ ఎన్నిక య్యారు. సీనియర్ న్యాయవాదులు పి.బాబూరావు, బి.గౌరీపతి, డివి వివేకానంద, ఎస్.దివాకర్ పర్యవేక్షణలో అసోసియేషన్ ఎన్నికలు మంగళవారం జరిగాయి. ఉపాధ్యక్షునిగా చంద్రశేఖర్ పట్నాయక్, కార్యదర్శిగా సంపతిరావు సూర్యరాజు, సహాయ కార్యదర్శిగా దాడి ధర్మారావును ఎన్నుకున్నారు.

# నీటి వడపోత యూనిట్లు ఏర్పాటు

శ్రీకాకుళం, ఏప్రిల్ 2 ప్రభాతవార్త



ప్రముఖ ఎఫ్ఎంసీజీ కంపెనీలలో ఒకటైన హిందూస్తాన్ కోలా బేవరేజెస్ (హెచ్‌సీసీబీ) తన సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా శ్రీకాకుళం జిల్లాలోని పలు చోట్ల నీడివడపోత యూనిట్లు (ఆర్ఓ ప్లాంట్), సోలార్ వీధిదీపాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలతో కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టింది. పలాస అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గౌతు శిరీష పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌతు శిరీష పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంచి ఆరోగ్యం, శ్రేయస్సు కోసం శుభ్రమైన తాగునీటిని పొందడం అనేది ఒక ప్రాథమిక అవసరం అన్నారు. ఎమ్మెల్యే గొండు శంకరరావు మాట్లాడుతూ కుందువానిపేట గ్రామంలో సౌరశక్తితో నడిచే వీధి దీపాల ఏర్పాటు మన సమాజాల జీవన నాణ్యతను మెరుగుపర్చడంలో ఒక ముఖ్యమైన అడుగు అన్నారు.



కంచిలి మండలం ఎక్కల గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ గ్రాంట్ 4లక్షలతో ఎక్కల కాలనీ నుంచి నెయ్యిల చెంచుల ఇల్లు వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణం బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో బుడ్డెపు కామేష్‌రెడ్డి, పైల దివాకర్, కాతిల చందు, మాజీ ఆర్మీ జీరు లోకనాథం, జీరు వెంకటరావు, కొనతాల శివ, కీలుగు వెంకటరావు, గ్రామపెద్దలు పాల్గొన్నారు. ప్రభాతవార్త-కంచిలి




# శ్రీకాకుళం వార్త


# ఇతర మతాల మనోభావాలు కించపరిచిన వారిపై చర్యలు తప్పవు

శ్రీకాకుళం, ఏప్రిల్ 2 ప్రభాతవార్త



మతసామరస్యానికి భంగం కలిగించేలా, ప్రజల మనోభావాలు దెబ్బతినే విధంగా ఇతర మతాల మనోభావాలు కించపరిచేలా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ మహేశ్వరరెడ్డి అన్నారు.కుల, మత రాజకీయ వర్గాల మధ్య మత విద్వేషాలు రగిల్చేలా, మతపరమైన అవాస్తవాలు ప్రచారం చేస్తూ జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులను ఎవరైనా పెట్టినట్లు గుర్తిస్తే వారిపై కేసులు నమోదు చేసి కఠిన శిక్షలు అమలు చేస్తామన్నారు. ప్రార్థనమందిరాలు నలువైపులా కనిపించే విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ప్రార్థనమందిరాల వద్ద రాత్రి పూట సెక్యూరిటీ గార్డులను నియమించాలని, ప్రార్థన మందిరాల్లో ఉన్న హుండీలకు భద్రతా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మత ఘర్షణలను ప్రేరేపించే అసత్య ప్రచారాలు, అపోహలు, వదంతులను నమ్మి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదని, ఇలాంటి విషయాలను ప్రజలు, అన్ని మతాల వారు ఖండించాలని అన్నారు. జిల్లాలో మీడియా ప్రతినిధులు సమన్వయం, సహకారాంతో నేరాలు అరికట్టడంతో పాటు చేధించడం జరుగుతుందని, ఇదే సహాయ సహకారం జిల్లా పోలీస్ వారికి అందించాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కోరారు.

# కంచిలిలో ప్రపంచ ఆటిజం దినోత్సవం



కంచిలి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

ప్రపంచ ఆటిజం దినోత్సవం సందర్భంగా కంచిలిలో బుధవారం భవిత కేంద్రం, స్థానిక జెడ్పీహెచ్ పాఠశాలలో దివ్యాంగ పిల్లలు వారి తల్లిదండ్రులు పాఠశాల విద్యార్థులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కంచిలి మండల విద్యాశాఖాధికారి సప్పటి శివరాంప్రసాద్, జెడ్పీహెచ్ఎస్ కంచిలి హెచ్ఎం ఎస్.సీతారామినాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు ఆటిజం కోసం వివరణ ఇస్తూ అందరితో ర్యాలీని కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ఉపాధ్యాయులు, స్పెషల్ ఎడ్యుకేటర్ సంతోష్, పీటీఐ ప్రసాద్, సిఆర్ఎంటి శ్రీలక్ష్మి హాజరయ్యారు.

# ఒరియా విద్యాభివృద్ధికి పాటుపడతా

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



ఒరియా విద్యాభివృద్ధికి పాటుపడతానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. స్థానిక మున్సిపల్ ఒరియా పాఠశాలలో ఒడిశా రాష్ట్ర అవతరణ దినోత్సవం ఉత్కళ్ దివస్ కార్యక్రమం జరిగింది. ఒరియా విద్యార్థులకు మేలు జరిగేలా జీఓ నెంబర్ 117పై మరోసారి చర్చిస్తామని చెప్పారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఎమ్మెల్యే అశోక్‌ను ఘనంగా సన్మానించారు. అంతకు ముందు 90వ ఉత్కళ్ దివస్ పతాకావిష్కరణ చేపట్టారు. సంబల్‌పురి ఒరియా డ్యాన్సు ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు కె.అప్పారావు, ఎస్.విశ్వనాథం, ఒరియా డీఐ దుర్గాప్రసాద్ చౌదరి, ఉత్తరాంధ్ర శ్రీకాకుళం ఒరియా మైనార్టీ సంఘం అధ్యక్షులు సత్యనారాయణపాడి, భాస్కర్‌పాడి, బృందావన్ దొళాయి, రఘునాథ్ గౌడో, శివప్రసాద్ పండా, కౌన్సిలర్ పరపటి మంజులత, తదితరులు పాల్గొన్నారు.



# మానసిక దివ్యాంగురాలికి ఆర్థికసాయం

ఇచ్ఛాపురం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

ఈదుపురం గ్రామానికి చెందిన తులసీ బెహరాని అనే మానసిక దివ్యాంగురాలు పుట్టుకతో అంధురాలు కూడా. ఈమెకు ఈదుపురం యూత్ 6వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో హంగేరీ బెహరా, పాల్, యాంగిచ్, జిత్తు విజయ్, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో బీసీ కార్పోరేషన్ రుణాల కోసం ఇంటర్వ్యూలు



ఇచ్ఛాపురం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

మండలంలో బీసీ కార్పోరేషన్ రుణాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాల యంలో ఎంపీడీఓ కె.రామారావు ఇంటర్వ్యూలు నిర్వహించారు. 413 మంది ధరఖాస్తుదారులకు గాను 402 మంది హాజరయ్యారు. బ్యాంకర్ల సమక్షంలో ఇంటర్వ్యూలు జరిగాయి.

# నేడు బీసీ కార్పోరేషన్ సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు



ఆముదాలవలస, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

ఆముదాలవలస మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం ఉదయం 10.30 గంటలకు బీసీ కార్పోరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. బీసీ కార్పోరేషన్ సబ్సిడీ రుణాలకు నేరుగా ధరఖాస్తు చేసుకున్న, ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకున్న 396 మంది తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. ఆన్‌లైన్ ధరఖాస్తు చేసిన ధృవపత్రాలను ఇంటర్వ్యూకు తమ వెంట తీసుకు రావాలని సూచించారు. వివిధ కేటగిరీలకు 64 యూనిట్లుకు సుమారు 144 లక్షల రూపాయల నిధులతో రుణాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజాదర్బార్

ఆముదాలవలస, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



ఆముదాలవలస టీడీపీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆదేశాల మేరకు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు బుధవారం నిర్వ హించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం నిర్వహిస్తుందని కాళింగ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గాల నుంచి పలువురు ప్రజలు తమ వినతులను అందజేశారు. వ్యక్తిగత, ప్రజాసమస్యల కోసం పలువురు ధరఖాస్తులు చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని చంద్రశేఖర్ తెలిపారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సుపరిపాలన అందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పని చేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని ఏ సమస్య ఉన్నా ప్రజలు నేరుగా ఎమ్మెల్యే కార్యాలయం దృష్టికి వినతులు ద్వారా తీసుకుని వస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యదర్శి మొదలవలస రమేష్, మండల అధ్యక్షులు నూకరాజు, హనుమంతు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రేపు వీరఘట్టం మండల సమావేశం

వీరఘట్టం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఈ నెల 4వ తేదీ ఉదయం 10.30 గంటలకు ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు అధ్యక్షతన వీరఘట్టం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వెంకటరమణ విలేకర్లకు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా, మండల ప్రజాపరిషత్ సభ్యులు, గ్రామ సర్పంచ్‌లు, అన్నిశాఖల మండల స్థాయి అధికారులు ఈ సమావేశానికి హాజరు కావల్సిందిగా ఆయన కోరారు.

## నరసాపురం గ్రామపంచాయితీలో ముమ్మరంగా పారిశుధ్యపనులు
### సర్పంచ్ వెంకట నాయుడు



రామభద్రపురం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

నర్సాపురం గ్రామంలో సర్పంచ్ కోట వెంకట నాయుడు ఆధ్వర్యంలో బుధవారం చురుగ్గా పారిశుధ్యం పనులు చేపడుతున్నారు. పంచాయతీ విస్తరణ అధికారి వెంకట రమణ ఆదేశాల ప్రకారం ఈ సీజన్లో పారిశుధ్యం పనులు చేపట్టాలని అందులో భాగంగాకాలువల పూడిక తీత పనులు చేపట్టారు. తీయించిన మట్టిని ట్రాక్టర్ ద్వారా ఊరు బయట వేయించి, కాలువల్లో బ్లీచింగ్ వంటి పౌడర్ జల్లించారు. గ్రామంలో కొళాయిల ద్వారా నీరు పుష్కలంగా తాగునీరు అందిస్తున్నామని తెలిపారు. నాలుగు రోజులపాటు గ్రామంలో కాలువలపూడికతీతల పనులు చేపడతామని నరసాపురం పంచాయతీ కార్యదర్శి మోహన్ తెలిపారు. కాలువల పూడిక తీతలే కాకుండా ఊరి ముందు ఉన్న అపారిశుధ్యంగా ఉన్న ప్రదేశాన్ని శుభ్రపరిచి బ్లీచింగ్ వంటివి జల్లి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా స్ప్రెయింగ్ చేయడం జరుగుతుందని వ్యాధులు ప్రబలకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు.

## బిఎల్ఓ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలి.. ఆర్డీవో సత్యవాణి

చీపురుపల్లి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



బూత్ లెవెల్ అధికారులు వారి వారి విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని చీపురుపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారిని జి.వి.సత్యవాణి అన్నారు. బుధవారం చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ భవనములు నరకమురుదం చీపురుపల్లి మండలాలకు సంబంధించిన బిఎల్ఓలకు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్డీవో బిఎల్ఓ ఉద్దేశించి ప్రసంగించారు. బిఎల్ఓలకు వస్తున్న అన్ని రకాల క్లైములను సకాలంలో పంపించే ఏర్పాటు చేయాలన్నారు. అర్హత గల ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి బూతులు వారీగా ఏవైనా సమస్యలు ఉంటే వాటిని పరిశీలించి పరిష్కార దిశగా ఉన్నతాధికారులకు నివేదికను అందజేయాలన్నారు. ఎన్నికల విధులను నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతగా పనిచేయాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి తహశీల్దార్ ఎన్.రాజారావు, మెరకముడుదాం తహశీల్దార్, అజు రఫీ ఖాన్, ఉప తహశీల్దార్ ఎం.హర్షవర్ధని ఎన్నికల సూపర్వైజర్లు, సిబ్బంది,బిఎల్వోలు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో ఉన్నత విద్యలను అభ్యసించాలి : హెచ్ఎం చంద్రశేఖర్ కుమార్



చీపురుపల్లి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

10వ తరగతి ఉత్తీర్ణులు అయిన తర్వాత ప్రతి ఒక్క విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలని చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.చంద్రశేఖర్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక పాఠశాల ప్రాంగణంలో 10వ తరగతి విద్యార్థులకు సంబంధించి ఫేర్వెల్ ఫంక్షన్ ను ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థిని ఉద్దేశించి ప్రసంగించారు. 10వ తరగతి ఫలితాలు తర్వాతే విద్యార్థులు వారి భవిష్యత్తును నిర్ణయం తీసుకొని ఉన్నత చదువులను అధిరోహించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఫేర్వెల్ కార్యక్రమం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎన్సిసి అధికారి ఎం.శ్రీనివాసరావు తదితర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## డిప్యూటీ ఇంజనీర్ నుంచి కమీషనర్గా వరప్రసాద్

సాలూరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



సాలూరు పట్టణ మున్సిపల్ కమీషనర్గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బి.వరప్రసాద్కు మున్సిపల్ వైస్ చైర్మన్ వంగపండు అప్పలనాయుడు అలాగే మాజీ వైస్ చైర్మన్ గిరిరఘు పుష్పగుచ్చం అందించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇంతకు ముందు ఇక్కడ విధులు నిర్వహించిన చెక్కా సత్యనారాయణకు జిల్లా కలెక్టర్ సరెండర్ చేయడంతో ఇదే మున్సిపాలిటీలో డిఇగా విధులు నిర్వహిస్తున్న వరప్రసాద్ను కమిషనర్గా నియమించారు. కమిషన్ ఛాంబర్లో ఉన్న వరప్రసాద్కు మున్సిపల్ తాజా మాజీ వైస్ చైర్మన్తో పాటుగా సిబ్బంది అలాగే కాంట్రాక్టర్లు తదితరులు శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం కొత్త కమిషనర్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని అలాగే మున్సిపాలిటీ సమస్యలు పరిష్కరించి విజయ పథంలో నడిపిస్తానని స్థానిక విలేకరులకు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే



పార్వతీపురం, ఏప్రిల్2, ప్రభాతవార్త

ప్రజా సమస్యలు పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, సమస్య విన్నవించిన వెంటనే పరిష్కరించడమే లక్ష్యం అని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. బుధవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజాదర్బార్లో ఆయన ప్రజల సమస్యలను వినతుల రూపంలో స్వీకరించారు. వివిధ గ్రామం, పట్టణాల నుంచి వచ్చిన వారి నుండి రోడ్లు, కాలువలు, పింఛన్లు, గృహాలు, భూ సమస్యలతో పాటు పలు రకాల వినతులను ప్రజల ద్వారా ఆయన స్వీకరించారు. వీటిపై ఆయన స్పందిస్తూ ఆయా సమస్యలకు సంబంధిత అధికారులతో మాట్లాడుతూ తక్షణమే కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కారం చూపించారు. మిగిలిన సమస్యలను పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే సూచించారు. ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించడానికి కూటమి ప్రభుత్వం ముందుంటుందని, ఎవరికి ఎటువంటి సమస్యలున్నా తెలియజేసిన వెంటనే పరిష్కారం చూపడానికి తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉన్న కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, దీన్ని ఎదుర్కోడానికే సేవా సంఘాలు ప్రజలు సహకారంతో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం
### ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి

గరుగుబిల్లి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ప్రభుత్వ విప్, కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గరుగుబిల్లి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని తోయక జగదీశ్వరి మాట్లాడుతూ 9 నెలల కూటమి పాలనలో రూ.3వేలు పెన్షన్ను రూ.4 వేలు చేసి, దివ్యాంగుల పెన్షన్ రూ.3వేల నుంచి రూ.6వేలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిది అని కొనియాడారు. అలాగే మహిళలకు ఉచిత గ్యాస్ సబ్సిడీ ఇచ్చి ఆదుకున్న ఘనత చంద్రబాబు నాయుడుదన్నారు. రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లను వేయించి వాహన చోదకులకు ఉపశమనం కల్పించిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. అలాగే రానున్న రోజుల్లో ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు అందేటట్టు మన కూటమి ప్రభుత్వం చూసుకుంటుందని హామీ ఇచ్చారు. ప్రతి ఊర్లోనా సిమెంట్ కాల్వలు, రహదారులు నిర్మించి గ్రామాల అభివృద్ధికి నా వంతు బాధ్యత తీసుకుంటానని గరుగుబిల్లి మండల ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం కార్యకర్తల నుంచి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి తగిన పరిష్కారం కొరకు ప్రభుత్వానికి పంపించి పరిష్కారం అయ్యేటట్టు చూస్తానని మండల ప్రజలకు హామీ ఇచ్చారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అక్కేన. మధుసూదన్ రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏఎంసీ చైర్మన్ కే.కళావతి, రాష్ట్ర నాయకులు ఎం.పురుషోత్తమ నాయుడు, ఎం.తవిటి నాయుడు, అంబటి రాంబాబు, విజయ అంకుశం, కోట సుమన్, ఎడ్ల శ్రీనివాసరావు, ఎం.నారాయణస్వామి, జి.లక్ష్మీ నాయుడు, బొత్స జగదీష్, ఎం.రామారావు, నల్ల తిరుపతి నాయుడు, కలమట అరుణ్ కుమార్, ఎం.సింహాచలం, ఆర్.గోవిందరావు, వై.శ్రీనివాసరావు బొంగు నారాయణస్వామి బోను తిరుపతిరావు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మామపై అల్లుడు దాడి ...

గజపతినగరం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



మండలంలోని పాతబగ్గాం గ్రామంలో కుటుంబ కలహాలు కారణంగా మంగళవారం రాత్రి మామపై అల్లుడు దాడి చేసిన సంఘటన చోటు చేసుకుంది. ఈ దాడిలో మామ సంగం రెడ్డి సత్యం తీవ్రంగా గాయపడగ, కుటుంబ సభ్యులు 108లో గజపతినగరం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం స్థానిక ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మామ సంగంరెడ్డి సత్యం ఇచ్చిన పిర్యాదుపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసారు.



## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్గా ఆదిబాబు..

శృంగవరపుకోట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన నామినేటెడ్ పదవుల జాబితాలో ఎస్.కోట నియోజకవర్గంలోని కొత్తవలస మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్గా ఎస్.కోట మండలం కిల్తంపాలెం పంచాయితీ రాజీపేట గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు తూర్పాటి ఆదిబాబును నియమించారు. ఈయన ఎస్.కోట టీడీపీ పార్టీలో బాగా సీనియర్ నాయకులుగా గుర్తింపు పొందారు.ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారికు ఆయన అత్యంత సుపరిచితులు. ఆది నుంచి ఆదిబాబు పార్టీని నమ్ముకోవడంతో పార్టీ ఆయనను గుర్తించి పదవని కట్టబెట్టారు. గత 2000లో టీడీపీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన నియోజకవర్గంలో సీనియర్ టీడీపీ నేత దోకుల జోగినాయుడను కొత్తవలస మార్కెట్ కమిటీ చైర్మన్గా నియమించారు. 2014లో బొడ్డవర గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకురాలు ఇందుకూరి సావిత్రిమ్మను మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్గా నియమించారు. అప్పుడు ఒక మహిళ సీనియర్ నాయకురాలిగా పార్టీ గుర్తించి ఆమెకు పదవిని కేటాయించింది.ఆతరువాత 2025లో ప్రస్తుతం అదే పదవి ఆదిబాబుకు దక్కింది. ఇక ఆదిబాబుకు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్గా పదవి దక్కడంపట్ల గ్రామ టీడీపీ నాయకులతో పాటు మండల టీడీపీ నేతలు కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. టీడీపీ పార్టీలో సీనియర్లకు ఎప్పుడూ ప్రాధాన్యత ఉంటుందని పార్టీ మరోసారి నిరూపించుకుంది.

## చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి-ఎమ్మెల్సీ

శృంగవరపుకోట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. ఎస్.కోటలోని ఫ్రెండ్స్ అకాడమీలో ఉగాది, రంజాన్ పండుగ వేడుకల్లో భాగంగా బాడ్మింటన్ చీఫ్ కోచ్ పోట్నూరు శ్రీరాములు ఆధ్వర్యంలో చిన్నారులకు నిర్వహించిన బాల్ బాడ్మింటన్ పోటీల్లో విజేతలకు అందించిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘురాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఏపీ టూరిజం బోర్డు డైరెక్టర్ ఇందుకూరి సుధారాజు,ఫ్రెండ్స్ రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ సత్యశేఖర్,ఆనల రమేష్,బాడ్మింటన్ కోచ్ మహ్మద్ ఖలిలుల్లా తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

దత్తిరాజేరు, ఏప్రిల్ 2 ప్రభాతవార్త



మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం బీసీ. కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహించారు 35 గ్రామపంచాయతీ లో 87 యూనిట్లు మంజూరుకు గాను 369 దరఖాస్తులుఆన్లైన్ చేయగా 312 మంది లబ్ధిదారులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారని ఇన్చార్జి ఎంపీడీవో పాలవలసశివాజీ. తెలిపారు. ఈ. ఇంటర్వ్యూలను మండల విద్యాశాఖ అధికారి, పంచాయతీ అధికారి బ్యాంక్ అధికారులు ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు చేపట్టారు ఇంటర్వ్యూ కి వచ్చిన లబ్ధిదారులకు మూడు కౌంటర్లు ఏర్పాటు చేసి పారదర్శకంగా దరఖాస్తులు తీసుకొన్నామన్నారు. ఇంటర్వ్యూకి వచ్చిన లబ్ధిదారులందరికి అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు చేశామని సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వరరావు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ రహదారి ప్రమాదంలో ఇద్దరికి గాయాలు



దత్తిరాజేరు, ఏప్రిల్ 2 ప్రభాతవార్త

మండల పరిధిలో గల పెదమానాపురం సంతోట వద్ద కారు శిలాఫలకాన్ని ఢీకొని ఇద్దరికీ గాయాలయ్యాయి. రామభద్రపురం నుండి విజయనగరం వైపు వెళ్తున్న కారు అదుపుతప్పి శిలాఫలకాన్ని ఢీకొండంతో బుధవారం ఈ సంఘటన చోటుచేసుకుంది. డొంకిన వలస గ్రామానికి చెందిన. గండి శంకరరావు పాలవలస గ్రామానికి చెందిన భాస్కరరావు ఇద్దరు వ్యక్తులకు గాయాలయ్యాయని పెదమాపురం పోలీసులు తెలిపారు గాయపడిన వ్యక్తులను గజపతినగరం ప్రభుత్వ ఆసుపత్రికి పంపించామన్నారు.

## నేడు మండల పరిషత్లో ఇంటర్వ్యూలు

మక్కువ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



బిసి కార్పొరేషన్ లోన్స్కి సంబందించి మక్కువ మండలములో 326 మంది ఆన్లైలో ధరఖాస్తు చేసుకున్నారు అని ఎంపీడీవో డిడి స్వరూపారని తెలిపారు. ధరఖాస్తుదారులందరికి గురువారం ఉదయం మండల పరిషత్ కార్యాలయములో ఇంటర్వూలు నిర్వహించబడును. కావున లబ్దిదారులందరూ ఒరిజినల్ సర్టిఫికేట్స్ తో సహా తప్పనిసరిగా హాజరు కావలెనను తెలిపారు. ఇంటర్వ్యూలు ఎంపిడిఓ, వివిధ శాఖల బ్యాంక్ మేనేజర్స్, బిసి కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో జరుగును అన్నారు.

### సిబ్బందికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేత...

ఎండతీవ్రత ఎక్కువ ఉన్నందువలన వడదెబ్బకు గురికాకుండా ఉండడానికి ఉపాధి హామీ వేతన దారులకు ఓఆర్ఎస్ పేకేట్స్ను ఎంపీడీవో పంపిణీ చేశారు. ఏ.పి.ఓ ఈశ్వరమ్మ, సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్, ఇంజనీరింగ్ కన్సల్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్స్, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.



## 10 లీటర్ల నాటుసారా స్వాధీనం వ్యక్తి అరెస్టు

కురుపాం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

ఎక్సేంజ్ ప్రొబిషన్ శాఖ ఆధ్వర్యంలో దాడులు చేయగా పది లీటర్ల నాటు సారా తో వ్యక్తిని పట్టుకొని అరెస్టు చేసినట్లు కురుపాం ఎక్సజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణారావు తెలిపారు బుధవారం ఆయన మాట్లాడుతూ చిన్న మేరంగి గ్రామానికి చెందిన వెలగాడ ప్రభాకర్ రావు పది లీటర్ల నోటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు అలాగే అతను తరలిస్తున్న మోటార్ బైక్ ని కూడా స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఎవరైనా అక్రముగా నాటు సారా తయారుచేసిన విక్రయం చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని సీఏ కృష్ణ రావు తెలిపారు ఈ దాడుల్లో ఎస్సై హరి తమ సిబ్బంది పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

## బిజెపి జిల్లా కార్యదర్శిగా అనిల్ కుమార్



కురుపాం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ మన్యం జిల్లా కార్యవర్గంలో జిల్లా సెక్రెటరీగా కురుపాం గ్రామానికి చెందినబోటు అనిల్ కుమార్ ను జిల్లా అధ్యక్షులు ద్వారపు రెడ్డి శ్రీనివాసరావు బుధవారం నియమించారు. ఈ సందర్భంగా బోటు అనిల్కుమార్ బిజెపి పార్టీ జిల్లా,మండల స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పార్టీ ఆశయాలకు సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటానని తెలిపారు. జిల్లా కార్యవర్గంలో సెక్రెటరీగా నియమించిన ద్వారపు రెడ్డి శ్రీనివాసరావుకి కృతజ్ఞతలు తెలిపారు.

## స్వయం సహాయక సంఘాలు సభ్యులు రుణాలను సక్రమంగా వినియోగించుకోవాలి



గరివిడి ఏప్రిల్,2 ప్రభాతవార్త

స్వయం సహాయక సంఘాల సభ్యులు రుణాలను సక్రమంగా వినియోగించుకోవాలని వెలుగు డిపిఎం జి.సీతారామయ్య కోరారు. స్వయం సహాయక సంఘాలు ప్రతి నిధులచేంజ్ చైతన్య పరిచే బాధ్యత వెలుగు సిబ్బంది దేనని ఆయనన్నారు. మండల సమాఖ్య కార్యాలయంలో బుధవారం వార్షిక రుణ,జీవనోపాధిల ప్రణాళిక పై వివోఏ, ఎస్హెచ్ జి సభ్యులు, స్వయం సహాయక సభ్యులతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 2025..26 ఆర్థిక సంవత్సరకి అవసరమైన పెట్టుబడి అంశాలపై సమావేశంలో చర్చించారు. ఏపీఎం పి.నారాయణ రావు,సీసీలు సత్యనారాయణ, ఆదినారాయణ, పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ లోన్స్కు డాక్యుమెంట్ వెరిఫికేషన్ : మండల అభివృద్ధి అధికారి జి.భాస్కరరావు

మెరకముడిదాం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



మండలంలో బీసీ సంక్షేమ లోన్స్కు సంబంధించి బుధవారం డాక్యుమెంట్ వెరిఫికేషన్ జరిగింది. 343 లబ్ధిదారులకు గాను డాక్యుమెంట్ వెరిఫికేషన్ కోసం 285 మంది హాజరయ్యారు. ఏపీజీవీబీ బ్యాంక్ మెరకముడిదాం, గర్భాం, వెదుళ్ల వలస, ఉత్తరావల్లి, యూనియన్ బ్యాంక్ చీపురుపల్లి, ఐఓబి పెరుమాలి బ్యాంక్ మేనేజర్లు హాజరయ్యారు.

# విజయనగరం పార్వతీపురం మన్యం వార్త



## బంగ్లాలో దర్బార్

విజయనగరం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త ప్రతినిధి

విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయ లక్ష్మీ గజపతి రాజు బుధవారం పార్టీ కార్యాలయంలో దర్బార్ నిర్వహించారు. నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తల వినతులను స్వీకరించారు. వారి సమస్యలను స్వయంగా విని, తెలుసుకుని పరిష్కరించే దిశగా కృషి చేస్తానని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ముగిసిన ప్రస్థానం..!!.

విజయనగరం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త ప్రతినిధి



విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు, భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు ద్వితీయ పుత్రుడు మజ్జి ప్రణీత్ బాబు ప్రస్థానం బుధవారం జరిగిన పెద్ద కర్మతో ముగిసింది. ఈ కార్యక్రమానికి వైసీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కో–ఆర్డినేటర్ కురసాల కన్నబాబు, మాజీ డిప్యూటీ సీఎంలు పీడిక రాజన్న దొర,బూడి నాయుడు, పాముల పుష్ప శ్రీవాణి, ధర్మాన కృష్ణ దాస్, మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి,మాజీ మంత్రి, విశాఖపట్నం జిల్లా వైసీపీ అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్, విశాఖపట్నం జడ్పీ చైర్మన్ సుభద్ర, మాజీ ఎమ్మెల్యేలు కరణం ధర్మశ్రీ, శంబంగి వెంకట చిన అప్పలనాయుడు,పెట్ల ఉమాశంకర్ గణేష్, అదీపురాజ్, కంబాల జోగులు, గొర్లె కిరణ్ కుమార్, నిమ్మక జయరాజు, కళావతి, తిప్పల నాగిరెడ్డి, తిప్పల గురుమూర్తి రెడ్డి,,తలారి వెంకట్రావు, భాగ్యలక్ష్మి, రాజాం అసెంబ్లీ ఇంచార్జ్ రాజేష్ ,మన్యం జిల్లా వైసీపీ అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్ రాజు, ఎమ్మెల్సీలు సురేష్ బాబు, పాలవలస విక్రాంత్, ఇందుకూరి రఘురాజు, మాజీ ఎమ్మెల్సీలు పీవీ మాధవ్, రఘువర్మతో పాటు ఉత్తరాంధ్రకు చెందిన అనేక మంది ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేషనల్ ట్యాలెంట్లో అద్భుత విజయం

బొబ్బిలి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త



జాతీయస్థాయిలో నిర్వహించే నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియడ్ ఫైనల్ లెవెల్ ఎగ్జామ్స్ లో స్థానిక బొబ్బిలి శ్రీ చైతన్య పాఠశాల అత్యద్భుత విజయాలను కైవసం చేసుకుంది. 433 మంది విద్యార్థులు హాజరవగా, ఇతర పాఠశాలలకు సాధ్యము కాని విధంగా అత్యధికంగా 258 మంది విద్యార్థులు ఫైనల్ లెవెల్లో సెలెక్ట్ అవడమే 1 గ్రాండ్ ప్రైజ్, ప్రథమ బహుమతి ఒకటి, ద్వితీయ బహుమతులు రెండు, తృతీయ బహుమతులు మూడు, నాలుగవ స్థానం బహుమతులు మూడు, 5వ స్థానం బహుమతులు నాలుగు, 67 కన్సలేషన్ ప్రైజ్లు, 258 గోల్డ్ మెడల్స్, 258 సర్టిఫికెట్లు, గెలుచుకొని యావత్ విద్యాలోకాన్నే అబ్బురపరిచింది. ఇంతటి ఘనవిజయాన్ని అందించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీకోట మురళీధర్, చంద్రశేఖర్రావు, దుర్గాప్రసాద్, సి ఇన్చార్జ్ ప్రసాద్, ఉప పీఠాధిపతి పాదాల నాయుడు, మ్యాథ్స్ ఫిజిక్స్ కెమిస్ట్రీ హెచ్ఓడీలు, సింహాచలం, శ్రీ చైతన్య పాఠశాలల ఎగ్జిక్యూటివ్ ఏజిఎం సురేష్ బాబు తదితరులు పాఠశాల విద్యార్దులను అభినందించారు.

## బొబ్బిలి చైర్మన్ రణం ఆసన్నం
### సొంతపార్టీ వర్గీయిలే అవిశ్వాసం పెట్టేదిశ.. క్యాంపు రాజకీయాలతో మున్సిపల్ కౌన్సిలర్లు..
### అవిశ్వాసంకు జిల్లా కలెక్టర్కు టిడిపి వినతి

బొబ్బిలి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త



బొబ్బిలి మున్సిపాలిటీలో చైర్మన్ గిరి వైసిపి 90శాతం కోల్పోయేదిశలో సొంతపార్టీ వర్గాలే పావులు కదుపుతున్నారు. బొబ్బిలి మున్సిపల్ ఎన్నికలనుంచి చైర్మన్ హాఠాత్తుగా వచ్చిపడ్డాని సర్వత్ర నోళ్ళున ములు కొన్నారు. పరిపాలన అధక్షతలేని వాన్ని అందలం ఎక్కించారని వేయినోళ్ళు ఆడి పోసుకొన్నారు. ఆదే మొదలు ఒక్కొక్క కౌన్సిలర్ సొంత డబ్బులేక, పార్టీ సొమ్ముతో కౌన్సిలర్లుగా గెలిచి మున్సిపల్ జానానుతన హస్తగం చేసుకోవాలని ఉవ్వలూరుతూ అదికార పార్టీకి చేదేడువాదోడుగా ఉండి చైర్మన్గా సావు వెంకట మురళీకృష్ణారావును జిల్లాపెద్దల ఆశీస్సులతో పట్టం కట్టారు. అక్కడనుంచి చైర్మన్పై మొదలు చర్మన్ పనితీరుబాగులేకో, వాటాలు కుదరకో ఎప్పటికప్పుడు కొంతమంది కౌన్సిర్లు తిరగబడి, బెదిరించి పురపాలను తనదైనశైలిలో చైర్మన్ను తనగుప్పిటిల్లో ఉంచుకొన్నారు. కొంతమంది చైర్మన్తో ఉంటు అటు లబ్ది ఇటు పోటు మొదలుపెట్టి వ్యతిరేకవర్గంతో సయోద్యకుదిరించుకొన్నారు. వైసిపి పోయి టిడిపి అధికారంలోకి వచ్చిననుంచి సదరు వ్యక్తులు ఎప్పటికప్పుడే తన స్వాలాబంకోం ప్రభుబక్తికో పావులు కదిపి చైర్మన్ పీఠం కదిలించేయందుకు చాపకిందనీరులాగ కధనానికి ఆజ్యం పోస్తూన్నారన్న ఆరోపనలేకపోలేదు.

## మాదకద్రవ్యాలకి విద్యార్థులు దూరంగా ఉండాలి



గరివిడి, ఏప్రిల్,2 ప్రభాతవార్త

విద్యార్థులు మాదకద్రవ్యాలకి దూరంగా ఉండాలని గరివిడి ఎస్ ఐ బి.లోకేశ్వర రావు సూచించారు. డ్రగ్స్ కి దూరంగా ఉండాలని విద్యార్థులే సమాజానికి చైతన్య పరచాలని ఆయన పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు నిర్వహిస్తున్న సంకల్ప రథ యాత్రలో భాగంగా కొండపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థులకు, కేజిబివి విద్యార్థులకు ఆయన డ్రగ్స్పై అవగాహన కల్పించారు ఈసందర్భంగా ఎస్ఐ విద్యార్థులకు పలు సూచనలు చేశారు.విద్యార్థే సమాజానికి మార్గదర్శిగా ఉండాలన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసై బతుకులు బుగ్గిపాలు చేసుకోకూడదని ఆయన ఉద్భోదించారు.

## రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలకు కాపు శంబాం విద్యార్థులు

గరివిడి ఏప్రిల్,2 ప్రభాతవార్త



మండలంలోని కాపు శంబాం ఉన్నత పాఠశాలకు చెందిన 13 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 4 నుండి 6 వరకు రాజమండ్రిలో జరగనున్న అండర్ 15, అండర్ 20 వయస్సు కలిగిన బాలబాలికలు రెజ్లింగ్ పోటీల్లో విద్యార్థులు పాల్గొన నున్నారు. కొండ వెలగాడ లో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో కాపు శంబాం విద్యార్థులు అత్యున్నత ప్రతిభ ప్రదర్శించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికవడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.రాము,సర్పంచ్ లెంక సుశీల, వ్యాయామ అధ్యాపకులు ఎం.ఉదయ్కుమార్, ఎస్.ఎం.సి.చైర్మన్ పిన్నింటి రామకృష్ణ తదితరులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

## టిడిపిలోకి చేరికలు
### కండువాలు కప్పి ఆహ్వానించిన మంత్రి కొండపల్లి



గజపతినగరం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

వైకాపా పార్టీకి బోండపల్లి మండలంలో షాక్ తగిలింది. వైకాపా మాజీ మండల పార్టీ అధ్యక్షులు, బి.రాజేరు సర్పంచ్ ఈదుబిల్లి కృష్ణ ఆధ్వర్యంలో వార్డు సభ్యులు, 50 కుటుంబాలు వైకాపా పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో బుధవారం చేరారు. అలాగే గొల్లుపాలెం గ్రామానికి చెందిన వైకాపా జిల్లా కార్యవర్గ సభ్యులు తోత్తడి సత్తిబాబు, ఉప సర్పంచ్ తోత్తడి దేవుడుబాబు ఆధ్వర్యంలో పలు కుటుంబాలు వైకాపా పార్టీని వీడి తెలుగు దేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. బోండపల్లి మండల పార్టీ అధ్యక్షుడు కోరాడ కృష్ణ, రాష్ట్ర టిడిపి కార్యదర్శి పి.వి.వి గోపాలరాజు, మాజీ ఎంపీపీలు మక్కువ శ్రీధర్, గంట్యాడ శ్రీదేవి, జి.గోవింద, బుచ్చిరాజు, రాంజీరాజు, నాయకులు పాల్గొన్నారు.

### ప్రజా దర్బార్లో వినతుల స్వీకరణ...

అంతకుముందు ఆయన పార్టీ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని పలువురు తమ సమస్యలపై మంత్రి కొండపల్లి శ్రీనివాస్కు వినతులు అందజేశారు. పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా అర్జీదారులకు హామీ ఇచ్చారు

# 'మెగా 157' పూజా కార్యక్రమం

మెగాస్టార్ చిరంజీవి హైలీ యాంటిసిపేటెడ్ ప్రాజెక్ట్ మెగా 157 ఉగాది సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమంతో గ్రాండ్‌గా ప్రారంభమైంది. ఈ చిత్రంపై అభిమా




నులు, ప్రేక్షకుల అంచనాలు భారీ స్థాయిలో ఉన్నాయి. బ్లాక్‌బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రవిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం చిరంజీవిని ఫుల్ లెంత్ హ్యూమర్ రోల్‌లో ప్రజెంట్ చేయనుంది. అనిల్ రవిపూడి పక్కా ఎంటర్‌టైనర్స్ తెరకెక్కించడంలో ప్రత్యేకమైన పట్టు కలిగిన దర్శకుడు మాత్రమే కాకుండా, సినిమాలను ప్రమోట్ చేయడంలోనూ డిఫరెంట్, క్రియేటివ్ ప్రమోషన్స్‌తో అలరిస్తుంటారు. ఇటీవల "సంక్రాంతికి వస్తున్నాం" చిత్రాన్ని విభిన్నమైన రీతిలో ప్రమోట్ చేసి విజయం సాధించిన అనిల్ రావిపూడి, అదే స్థాయిలో మెగా 157కి కూడా ఇన్నోవేటివ్ ప్రమోషన్లను ప్లాన్ చేస్తున్నారు. ఈ ప్రమోషన్‌లో భాగంగా, చిరంజీవి కెరీర్‌లోని ఐకానిక్ పాత్రలతో ఒక వినూత్నమైన వీడియోను విడుదల చేశారు. ఈ వీడియో మెగా అభిమానులకు నోస్టాల్జిక్ అనుభూతిని కలిగించడంతో పాటు, మెగా 157 మూవీ టీంని ఫన్ ఫుల్‌గా పరిచయం చేసింది. వీడియో ప్రారంభంలో, దర్శకత్వ విభాగం చిరంజీవి వినోదాత్మక టైమింగ్ చూసేందుకు ఎంతో ఉత్సాహంగా ఉన్నామని చెప్పారు. రచయితలు అజ్జు మహాకాళి, తిరుమల నాగ, ఉపేంద్ర తమ రైటింగ్ తో "డైమాండ్స్"లా పనిచేస్తామని సరదాగా చెప్పారు. రచయిత నారాయణ అయితే అనిల్ రవిపూడి తీసుకునే ప్రతి నిర్ణయాన్ని హిట్లర్ లా ప్రశ్నిస్తానని సరదాగా చెప్పారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్, రచయిత ఎస్. కృష్ణ ఈ సినిమా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాయడం ఖాయం అని అన్నారు. ప్రొడక్షన్ డిజైనర్ ఎ.ఎస్. ప్రకాష్ తనను తాను "మేస్త్రీ"గా పేర్కొంటూ ఎంట్రీఇచ్చారు. ఎడిటర్ తమ్మిరాజు అవసరం లేని సీన్స్ మాత్రమే కట్ చేస్తానని సరదాగా చెప్పారు. డి.ఓ.పీ సమీర్ రెడ్డి "జెట్ స్పీడ్"లో షూట్ చేస్తానని అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్ సెసిరోలియో మాస్టర్ పాటపాడుతూ ఎంట్రీ ఇచ్చారు. చిరంజీవి స్వయంగా "గోదారి గట్టు" పాట నుండి కొన్నిలైన్స్ ఆలపించడం అందరికీ సర్‌ప్రైజ్ ఇచ్చింది. నిర్మాతలు సాహు గరపాటి, సుష్మిత కొణిదెల ప్రేక్షకులకు బ్లాక్‌బస్టర్ ఫెస్టివల్ అందిస్తామని హామీ ఇచ్చారు. చిరంజీవి తనదైన శైలిలో సుష్మిత ఖికొణిదెలఖి ఇంటిపేరు నిలబెట్టాలి అని సరదాగా చెప్పడం ఆకట్టుకుంది. ఫైనల్‌గా, అనిల్ రవిపూడి తాను గ్యాంగ్ లీడర్‌గా వ్యవహరిస్తానని చెబుతూ, "రఫ్ఫాడిద్దాం..."అంటూ తన శైలిని ఆకట్టుకున్నారు. ఈ ఇన్నోవేటివ్ ప్రమోషనల్ వీడియో మెగా 157పై అంచనాలను పెంచారు.

లక్ష్మీ భాస్కర్, డాకు మహారాజ్ వంటి విజయ వంతమైన చిత్రాల తర్వాత ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నుంచి వచ్చిన హ్యాట్రిక్ సినిమా మ్యాడ్ స్క్వేర్. బ్లాక్ బస్టర్ చిత్రం మ్యాడ్‌కి సీక్వెల్‌గా రూపొందిన ఈ మ్యాడ్ స్క్వేర్‌లో నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ ప్రధాన పాత్రలు పోషించారు. కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్‌తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై హారిక సూర్యదేవర, సాయి సౌజన్య నిర్మించారు. ఈ చిత్రానికి సూర్యదేవర నాగవంశీ సమర్పకులు. భీమ్స్ సిసిరోలియో పాటలను స్వరపరచగా, తమన్ నేపథ్య సంగీతం అందించారు. భారీ అంచనాల నడుమ మ్యాడ్ స్క్వేర్ చిత్రం మార్చి 28న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. థియేటర్లలో నవ్వులు పూయిస్తున్న ఈ చిత్రం, భారీ వసూళ్లు సాధిస్తూ అఖండ విజయం దిశగా దూసుకుపోతోంది. ఈ నేపథ్యంలో తాజాగా ప్రెస్‌మీట్ నిర్వహించిన చిత్ర సమర్పకులు సూర్యదేవర నాగవంశీ, ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలపడంతో పాటు పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. సినిమా విడుదలైన నాలుగైదు రోజుల్లోనే మా డిస్ట్రిబ్యూటర్లు అందరూ లాభాల బాట పట్టడం సంతోషంగా ఉంది. డిస్ట్రిబ్యూటర్లను దృష్టిలో ఉంచుకొని, మొదటి వారాంతం

# 'మ్యాడ్ స్క్వేర్' ప్రేక్షకుల విజయం

కొన్ని చోట్ల టికెట్ ధరలను పెంచడం జరిగింది. మొదటి వారాంతం వచ్చిన వసూళ్లతో అందరూ సంతోషంగా ఉన్నాం. అందుకే ఈరోజు అన్ని చోట్లా సాధారణ టికెట్ ధరలతోనే సినిమాని అందుబాటులోకి తీసుకొస్తున్నాం. టెన్త్ క్లాస్ ఎగ్జామ్స్ కూడా అయిపోతున్నాయి కాబట్టి, కుటుంబ ప్రేక్షకులు మరింత మంది మా సినిమాని చూడాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నాం. సీక్వెల్ హైప్‌తో ఆడటానికి ఇది పెద్ద హీరో సినిమా కాదు, భారీ బడ్జెట్ సినిమా కాదు. అయినా ప్రేక్షకులు ఈ సినిమాకి బ్రహ్మరథం పడుతున్నారు. దానికి కారణం వినోదం. మేము స్వయంగా థియేటర్లకు వెళ్లి చూశాము. ప్రేక్షకులు సినిమా చూస్తూ, ఎంతో ఎంజాయ్ చేస్తున్నారు. సెకండ్ హాఫ్ డల్ అయిందని కొందరు అభిప్రాయపడ్డారు. కానీ, నిజానికి ప్రేక్షకులు సెకండ్ హాఫ్‌నే ఇంకా ఎక్కువ ఎంజాయ్ చేస్తున్నారు. సునీల్ ట్రాక్ అందరికీ బాగా నచ్చింది. మ్యాడ్ స్క్వేర్ విడుదలకు ముందే.. కథ, లాజిక్స్ ని పక్కన పెట్టి ఈ సినిమాని చూడమని మేము కోరాము. అందుకే ఈ స్థాయి వసూళ్లు వస్తున్నాయి. ఈ ఏడాది సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఎలాగైతే మూడు నాలుగు రోజుల్లో బ్రేక్ ఈవెన్ అయిందో.. మ్యాడ్ స్క్వేర్ కూడా నాలుగు రోజు ల్లోనే దాదాపు అన్ని ఏరియాల్లో బ్రేక్ ఈవెన్ అయింది. నాలుగు రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా దాదాపు రూ.70 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. రివ్యూ అనేది ఒకరి వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే. నచ్చితే నచ్చిందని రాస్తారు, లేదంటే నచ్చలేదని రాస్తారు. అందులో తప్పులేదు. అలా నిజాయితీగా ఇచ్చే రివ్యూ లను మేము స్వాగతిస్తాము. కానీ, కొందరు సినిమాని చంపేయాలనే ఉద్దేశంతో.. రివ్యూ రాసి ఊరుకోకుండా, అనవసరమైన వ్యాఖ్యలు చేస్తున్నారు. అది తప్పు. సినిమా బతికితేనే, అందరం బాగుంటాం అనే విషయాన్ని గ్రహించాలి.



టాలెంటెడ్ డైరెక్టర్ డాక్టర్ వీఎన్ ఆదిత్య రూపొందిస్తున్న గ్లోబల్ మూవీ "ఫణి". ఈ థ్రిల్లర్ సినిమాను ఓ. ఎం. జీ ప్రొడక్షన్స్ బ్యానర్ పై, ఏయు అండ్ ఐ స్టూడియో సమర్పణలో డాక్టర్ మీనాక్షి అనిపిండి నిర్మిస్తున్నారు. ఫణి సినిమాలో బ్యూటిఫుల్ హీరోయిన్ కేథరీన్ ట్రెసా లీడ్ రోల్‌లో నటిస్తున్నారు. మహేశ్ శ్రీరామ్ కీ రోల్ చేస్తున్నారు. హిందీతో పాటు తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, ఇతర ప్రపంచ భాషల్లో ఫణి సినిమాను

# 'ఫణి' మోషన్ పోస్టర్ లాంచ్

విడుదల చేయబోతున్నారు. హైదరాబాద్‌లో ఘనంగా జరిగిన ఈవెంట్‌లో దర్శకేంద్రుడు కె రాఘవేంద్రరావు చేతుల మీదుగా "ఫణి" సినిమా మోషన్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శకేంద్రుడు కె రాఘవేంద్రరావు మాట్లాడుతూ, ఆదిత్య అంటే సూర్యుడు. సూర్యుడు అన్ని దేశాల్లో ఉదయిస్తాడు. అలా



"ఫణి" సినిమాను గ్లోబల్ మూవీగా రూపొందిస్తున్నారు వీఎన్ ఆదిత్య. ఆదిత్య నా దగ్గర పనిచేయలేదు. కానీ నాకు ఇష్టమైన వాడు. అతను కొత్త వాళ్లతో సినిమా చేయగలడు, స్టార్స్ తోనూ రూపొందించగలడు. వారి సోదరి మీనాక్షి నిర్మాణంలో "ఫణి" సినిమా చేస్తున్నాడు. కేథరీన్ అంటే సరైనోడులో ఎమ్మెల్యే గుర్తొస్తుంది. ఈ సినిమాలో ఎలాంటి రోల్‌లో కనిపిస్తుందనే అనేది ఆసక్తి కలిగిస్తోంది. ఈ మూవీ టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్. "ఫణి" సినిమా మంచి విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నా అన్నారు. మూవీ ప్రెజెంటర్ పద్మనాభరెడ్డి మాట్లాడుతూ, "ఫణి" సినిమా మేకింగ్ టైమ్‌లో మా టీమ్ అందరిలో ఒక మంచి అనుబంధం ఏర్పడింది. మిగతా ఏ సినిమాకూ దొరకని సంతోషం ఈ చిత్రంతో కలిగాయి. మా మీనాక్షి మిగతా టీమ్ అంతా హ్యాపీగా మూవీ చేశాం. "ఫణి" సినిమా మీ అందరికీ నచ్చేలా ఉంటుంది. త్వరలోనే థియేటర్స్ ద్వారా ఘనంగా మీ ముందుకు తీసుకొస్తాం అన్నారు. కో ప్రొడ్యూసర్ శాస్త్రి అనిపిండి మాట్లాడుతూ, ఓ.ఎం.జీ ప్రొడక్షన్స్‌లో కో ప్రొడ్యూసర్‌గా వర్క్ చేయడం హ్యాపీగా ఉంది. ఇందాక పద్మనాభరెడ్డి చెప్పినట్లు డల్లాస్‌లో మా ప్రొడక్షన్‌ను అనౌన్స్ చేశాం. మూవీ ప్రొడక్షన్ ఎక్స్‌పీరియన్స్ సంతోషంగా ఉంది. మా బ్యానర్‌లో మరిన్ని మూవీస్ ప్రొడ్యూస్ చేయాలనే ఆలోచనలో ఉన్నాం అన్నారు. ప్రొడ్యూసర్, మ్యూజిక్ డైరెక్టర్ డా.మీనాక్షిఅనిపిండి మాట్లాడుతూ, మా "ఫణి" మూవీ మోషన్ పోస్టర్ రాఘవేంద్రరావు చేతుల మీదుగా రిలీజ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. మా ఓ.ఎం.జీ ప్రొడక్షన్స్‌లో ఫస్ట్ మూవీగా "ఫణి" సినిమాను నిర్మించాం. మొదట్లో చిన్న చిత్రంగా మొదలుపెట్టినా ఆ తర్వాత గ్లోబల్ మూవీగా తయారైంది. మా అన్నయ్య వీఎన్ ఆదిత్య సినిమాలు థియేటర్స్ లో చూడటమే నాకు తెలుసు. ఇలా వేదిక మీద మాట్లాడటం మొదటిసారి. "ఫణి" సినిమాలో కేథరీన్ నటనకు నేషనల్ అవార్డ్ వస్తుంది. ఆమె చేసిన ప్రతి సన్నివేశం చూస్తున్నప్పుడు మాలో కలిగిన ఫీలింగ్ ఇదే. ఈ చిత్రంలో కేథరీన్‌తో పాటు పాము క్యారెక్టర్ కీలకంగా ఉంటుంది. పామును కూడా మా అన్నయ్య ఆడిషన్ చేసే తీసుకున్నాడు. మహేశ్ శ్రీరామ్ మా ఫ్యామిలీ మెంబర్ లాంటివాడు. మా సంస్థలో మరిన్ని మూవీస్ నిర్మించాలని అనుకుంటున్నాం. మీ అందరి సపోర్ట్ దక్కుతుందని ఆశిస్తున్నాం. అన్నారు. రైటర్ పద్మ మాట్లాడుతూ, "ఫణి" సినిమా కోసం వీఎన్ ఆదిత్య పిలిచినప్పుడు రోమ్ కామ్ స్టోరీ గానీ లవ్ స్టోరీగాని చెబుతారని అనుకున్నా. కానీ ఆయన పాము కథ వినిపించారు. ఈ కథలో ఒక బ్యూటిఫుల్ ఇంటెన్షన్ ఉంది. ఈ భూమి మనదే కాదు ప్రకృతిది కూడా అనే మంచి పాయింట్ ఈ కథలో చెబుతున్నాం. కేథరీన్ అందంగా ఉండటమే కాదు అందంగా నటించింది. మా టీమ్ అందరూ "ఫణి" సినిమా కోసం ప్యాషనేట్ వర్క్ చేశారు అన్నారు. నటుడు కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ, ఎవరైనా వ్యక్తి లేదా సంస్థ కష్టాల్లో ఉన్నప్పుడు పాము సినిమాలు వచ్చి వారికి సక్సెస్ ఇచ్చిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఏవీఎం వారికి నోము, ఎంఎస్ రాజుకి దేవి..ఇలా వీఎన్ ఆదిత్యకి ఈ ఫణి సినిమా మంచి విజయాన్ని అందిస్తుందని ఆశిస్తున్నా. ఈ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తుండటం సంతోషంగా ఉంది అన్నారు. హీరో మహేశ్ శ్రీరామ్ మాట్లాడుతూ, "ఫణి" సినిమాలో అవకాశం కోసం దర్శకుడు వీఎన్ ఆదిత్య సంప్రదించినప్పుడు చాలా హ్యాపీగా అనిపించింది అన్నారు.

నేచురల్ స్టార్ నాని హైలీ యాంటిసిపేటెడ్ క్రైమ్ థ్రిల్లర్ హిట్: ది థర్డ్ కేస్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. విజనరీ డైరెక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం

# 'హిట్: ది థర్డ్ కేస్' న్యూ పోస్టర్



లో హిట్ సిరీస్‌లో మూడవ భాగంగా రాబోతున్న ఈ చిత్రం ఇప్పటికే గ్లింప్స్, టీజర్, ఫస్ట్ సింగిల్ ప్రేమ వెల్లువకు అద్భుతమైన స్పందనతో భారీ అంచనాలను నెలకొల్పింది. వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌పై ప్రశాంతి తిపిర్నేని, నాని యునానిమస్ ప్రొడక్షన్స్ ప్రొడక్షన్స్‌తో కలిసి నిర్మిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్న హిట్: ది థర్డ్ కేస్ మే 1, 2025న థియేటర్లలో విడుదల కానుంది.

ఈ సందర్భంగా మేకర్స్ 30 డేస్ కౌంట్ డౌన్ పోస్టర్ రిలీజ్ చేశారు. నాని ఇంటెన్స్ లుక్‌లో సిగరెట్ కాలుస్తూ గన్ గురి పెట్టిన ఈ పోస్టర్ అదిరిపోయింది. ప్రస్తుతం పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో నాని ఫెరోషియస్ క్యారెక్టర్ లో కనిపించబోతున్నారు. రీసెంట్‌గా రిలీజైన టీజర్ బోల్డ్ స్టోరీ టెల్లింగ్, నాని ఇంటెన్స్ పెర్ఫామెన్స్‌తో బజ్‌ను క్రియేట్ చేసింది. క్రైమ్ థ్రిల్లర్ జోనర్‌ని ఈ మూవీ రిడిఫైన్ చేసి ఆడియన్స్‌కు నెవర్ బిఫోర్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది. ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తోంది. టాప్ టెక్నిషియన్స్ ఈ సినిమాకి పని చేస్తున్నారు. సాను జాన్ వర్గీస్ సినిమాటోగ్రఫర్‌గా పని చేస్తున్నారు. మిక్కీ జె మేయర్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రానికి కార్తీక శ్రీనివాస్ ఆర్ ఎడిటింగ్, శ్రీ నాగేంద్ర తంగాల ప్రొడక్షన్ డిజైన్ చేశారు. తారాగణం: నాని, శ్రీనిధి శెట్టి, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: డా. శైలేష్ కొలను, నిర్మాత: ప్రశాంతి తిపిర్నేని.




## శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ 60వ మూవీ అనౌన్స్‌మెంట్

ప్రతిష్టాత్మక శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాతలు దిల్ రాజు, శిరీష్ తమ 60వ ప్రొడక్షన్‌ని అనౌన్స్ చేశారు. ఇది వారి విజయవంత చిత్ర నిర్మాణ ప్రయాణంలో మెయిన్ మైల్ స్టోన్‌ని సూచిస్తుంది. ఈ మూవీలో రౌడీ బాయ్స్, లవ్ మీ చిత్రాలలో



అద్భుతమైన నటనతో ఆకట్టుకున్న ఆశిష్ హీరోగా నటిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌తో న్యూ డైరెక్టర్ ఆదిత్యరావు గంగాసాని డెబ్యు చేస్తున్నారు. ఈ మూవీ హైదరాబాద్ ఓల్డ్ సిటీ నేపథ్యంలో సెట్ చేయబడింది, ఆశిష్ లోకల్ గాయ్‌గా కనిపిస్తున్నారు. ఈ నేపథ్యం కథకు రగ్గడ్ అండ్ గ్రిట్టీ ఎట్మాస్పియర్‌తో ఇంటెన్స్‌ని యాడ్ చేస్తోంది. ఇప్పటికే తన మునుపటి పాత్రలలో వెర్సటాలిటీని ప్రజెంట్ చేసిన ఆశిష్, ఈ చిత్రం కోసం పూర్తిగా మేకోవర్ కానున్నారు. మరింత ఇంటెన్స్, మాస్ ఓరియెంటెడ్ లుక్‌లో కనిపించబోతున్నారు. డెబ్యు డైరెక్టర్ ఆదిత్యరావు గంగాసాని ఈ సినిమా కోసం హైదరాబాద్ బ్యాక్ డ్రాప్‌లో అద్భుతమైన కథని రెడీ చేశారు. ఎక్స్‌యిట్మెంట్‌ని మరింత పెంచుతూ, నిర్మాతలు న్యూ ట్యాలెంట్ కోసం ముఖ్యంగా హైదరాబాద్ యాసని ఫ్లూయంట్‌గా మాట్లాడే వారి కోసం కాస్టింగ్ కాల్‌ని అనౌన్స్ చేశారు. ఈ నటీనటుల ఎంపిక అన్ని వయసుల నటులకు ఓపెన్‌గా వుంటుంది. ఇది ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో భాగం కావడానికి గొప్ప అవకాశం అందిస్తుంది. అద్భుతమైన ట్రాక్ రికార్డ్ గల శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ మరోసారి హై బడ్జెట్, హై ప్రొడక్షన్ వాల్యూస్ గల చిత్రాన్ని అందించడానికి సిద్ధంగా ఉంది. ఈ సినిమాకి సంబంధించిన ఇతర వివరాలను మేకర్స్ త్వరలో అనౌన్స్ చేస్తారు.

ప్రముఖ నటి, నిర్మాత నిహారిక కొణిదెల 2024లో విడుదలైన 'కమిటీ కుర్రోళ్లు' చిత్రంతో తిరుగులేని విజయాన్ని సొంతం చేసుకుని తెలుగు చిత్రపరిశ్రమలో సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్‌గా తన మార్క్‌ను క్రియేట్ చేశారు. ఈ సినిమాలో నటించిన నటీనటుల్లో ఎక్కువ మంది కొత్తవారే కావటం విశేషం. తాజాగా నిహారిక తన నిర్మాణ సంస్థ పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై రెండో చిత్రాన్ని ప్రారంభించనున్నారు. ఈ సినిమాకు మానస శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ చిత్రాల్లో అద్భుతమైన నటనతో ఆకట్టుకున్న ప్రతిభావంతుడైన యువ కథానాయకుడు సంగీత్ శోభన్ ఈ చిత్రంలో హీరోగా నటిస్తున్నారు. సంగీత్ సోలో హీరోగా నటించనున్న తొలి సినిమా ఇదే. మిగిలిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు రానున్న రోజుల్లో వెల్లడికానున్నాయి. ఇది వరకే నిహారిక రూపొందించిన వెబ్ ప్రాజెక్ట్స్‌లో హీరో సంగీత్ శోభన్, డైరెక్టర్ మానస శర్మ భాగమయ్యారు. జీ5తో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ రూపొందించిన వెబ్ సిరీస్ 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ'కి మానస శర్మ రచయితగా.. సోనీ లివ్ రూపొందించిన 'బెంచ్ లైఫ్'కి దర్శకురాలిగా పని చేశారు. తాజాగా పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ రూపొందించనున్న ఈ సినిమాతో మానస శర్మ ఫీచర్ ఫిల్మ్ డైరెక్టర్‌గా అంగేట్రం చేస్తున్నారు. ఇక

# పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ మరో సినిమా!



సంగీత్ శోభన్ విషయానికి వస్తే 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ'లో ప్రధాన పాత్రలో నటించారు. ఈ చిత్రానికి మానస శర్మ కథను అందించగా మహేష్ ఉప్పల కో రైటర్‌గా స్క్రీన్ ప్లే, డైలాగ్స్ అందించారు. మన్యం రమేష్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. నిహారిక కొణిదెల నిర్మిస్తోన్న ఈ చిత్రానికి సురేంద్ర కుమార్ నాయుడు ఫణి కందుకూరి (బియాండ్ మీడియా) పిఆర్వోగా, టికెట్ ఫ్యాక్టరీ మార్కెటింగ్ వ్యవహారాలను నిర్వహిస్తున్నారు.

# ఆకట్టుకుంటున్న ఓరి పిల్లడా సాంగ్

తెలుగు సినీ,మ్యూజిక్ లవర్స్ టేస్ట్ మారుతుంది. క్లాస్ మ్యూజిక్, ఇప్పుడు బోర్ కొడుతోంది. పాప్ సాంగ్స్ కన్నా, ఫోక్ సాంగ్స్ మీద మనసుపారేసుకుంటున్నారు జనాలు. పార్టీ సాంగ్స్ కన్నా మసాలా బీట్స్ కే ఎక్కువ ఎట్రాక్ట్ అవుతున్నారు ఆడియన్స్. అందుకే ఈ మధ్య కంపోజర్స్ అందరూ ఫోక్ మీద కాన్సన్ ట్రేట్ చేస్తున్నారు. ఇప్పుడు మన మ్యూజిషియన్స్ మాస్ మసాలా బీట్స్ మీద బాగా కాన్సన్ ట్రేట్ చేస్తున్నారు. ఆడియన్స్‌లో కాస్త జోష్ నింపేందుకు ఫోక్ మీద ఫోకస్ చేస్తున్నారు. స్టార్ హీరోలు కూడా తమ సినిమాల్లో ఫోక్ సాంగ్స్ ఉండేలా చూసుకుంటున్నారు. తాజాగా వెంకీ రొంపెల్లి నాయకుడిగా శిల్పా యాదవ్ నాయికగా ఓరి పిల్లడా అంటూ సాగుతున్న ఒక సాంగ్ రిలీజ్ చేశారు. జేహెచ్‌ఆర్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద నోమిక నిర్మాతగా వ్యవహరించిన ఈ సాంగ్‌ని గాయత్రి ఆలపించారు. అర్మాన్ మెరుగు లిరిక్స్ అందించడంతో పాటు సంగీతం అందించిన ఈ సాంగ్ కి కమ్లీ పటేల్ కెమెరా హ్యాండిల్ చేయగా నమృత్ కొరియోగ్రాఫర్‌గా వ్యవహరించారు. ఈ సాంగ్ ఆద్యంతం శ్రోతలను మాత్రమే కాదు వీక్షకులను కూడా ఆకట్టుకుంటుంది. బోడుప్పల్ పిల్ల యూట్యూబ్ ఛానల్‌లో రిలీజ్ చేయబడిన ఈ సాంగ్ ఇప్పుడు ట్రెండింగ్‌లోకి వెళుతోంది. ముఖ్యంగా సాంగ్‌లో ఉన్నవిజువల్స్ అయితే మంచి గ్రీనరీతో ఇన్స్‌టంట్ ప్లేసెంట్ ఫీలింగ్ కలిగిస్తున్నాయి. అలాగే లిరిక్స్ కూడా ఆకట్టుకునేలా ఉండడం గమనార్హం. ఇక శిల్పా యాదవ్ వెంకీ ఇద్దరి మధ్య కెమిస్ట్రీ కూడా బాగా వర్కౌట్ అయింది. అది స్క్రీన్ మీద చాలా మంచి ఫీల్ కలిగిస్తోంది.

నిర్మాత: నోమిక

నటీనటులు: శిల్పా యాదవ్, వెంకీ రొంపెల్లి, గాయని: గాయత్రి

సాహిత్యం అండ్ సంగీతం: అర్మాన్ మెరుగు, కెమెరా: కమ్లీ పటేల్, కొరియోగ్రాఫర్: నమృత్, ఎడిటింగ్ అండ్ డిఐ: శ్రీనివాస్, ప్రొడక్షన్: జేహెచ్‌ఆర్.



3-4pg10.qxd:3-4pg10.qxd 1/1/02 6:06 AM Page 1



# ఐపిఎల్‌తో హీరోలు

## దేశవాళీ టోర్నీల నీడన రాణింపు



**న్యూఢిల్లీ:** దేశవాళీ టోర్నీల నీడన మట్టిలో మాణిక్యాలు వెలుగులోకి వస్తున్నాయి. రంజీ, దులీప్ ట్రోఫీ, ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) వంటి వాటిలో రాణిస్తుండటంతో పలువురు ప్లేయర్లు హీరోలు అయిపోతున్నారు. దీంతో అంతర్జాతీయ వేదికలకు నిలయమైన టీమిండియాలో మెరికల్లాంటి ప్లేయర్లకు ఇట్టే స్థానం దక్కుతోంది. ప్రస్తుతం టీమిండియాలో స్థానం దక్కాలంటే రంజీ, దులీప్ ట్రోఫీ వంటి దేశవాళీ టోర్నీల్లో రాణించక తప్పదు. కానీ ఐపిఎల్‌తో ఇప్పుడు యువ క్రికెటర్లకు జట్టులో వైల్డ్ కార్డ్ ఎంట్రీ లభిస్తోంది. అంతేకాకుండా వీరిలో చాలా మంది టీమిండియాకు ఎంపికవుతున్నారు. ప్రధానంగా బ్యాటర్లు దేశవాళీ అనుభవంతో మైదానంలో అంతర్జాతీయ స్థాయి బౌలింగ్ వేసే వారిని సైతం అలవోకగా ఎదుర్కొంటున్నారు. అలా టీమిండియాలోకి అడుగుపెట్టి తమ స్థానాలు సుస్థిరం చేసుకుని హీరోలు అయిన వారిని గుర్చి తెలుసుకుంటే హైదరాబాద్‌కు చెందిన ఆటో డ్రైవర్ కొడుకు సిరాజ్ స్వయం కృషితో బౌలింగ్ మెరుగుపర్చుకున్నాడు. 2015లో తొలి సారి రంజీ ట్రోఫీ ఆడాడు. ఆ సీజనులో 41 వికెట్లు సాధించాడు. దీంతోసన్‌రైజర్స్ హైదారాబాద్ రూ.20 లక్షలకు కొనుగోలు చేసింది. అలా రాణిస్తూ ఆ తర్వాతి సీజన్‌లో అతడు రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుకు రూ.2.6 కోట్ల అమ్ముడయ్యాడు. అంతేకాకుండా టీమిండియా పేస్ దళంలో సిరాజ్ కీలకంగా మారాడు. అలాగే ఓ ప్రైవేటు కంపెనీలో సెక్యూరిటీ గార్డ్ కొడుకు రవీంద్ర జడేజా చాలా చిన్న స్థాయి నుండి ఎదిగాడు. క్రికెట్ కెరీర్ తొలి నాళ్లలో రోజుకు రూ.10తో అవసరాలు తీర్చుకునేవాడు. 2008 అండర్ 19వరల్డ్‌కప్‌లో అద్భుతంగా రాణించడంతో, అతడు ఐపిఎల్‌ఫ్రాంచైజీల కళ్లలో పడ్డాడు. రాజస్థాన్ రాయల్స్ అదే ఏడాది అతడిని కొనుగోలు చేసింది. ఇక కెరీర్‌లో జడ్డూ వెనుదిరిగి చూడాల్సిన అవసరం రాలేదు. 2023లో చెన్నై ఫ్రాంచైజీ అతడిని రూ.16 కోట్లకు సొంతం చేసుకుంది. ఇక మరో స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా కూడా పేద కుటుంబం నుండి వచ్చిన ప్లేయరే. అప్పట్లో అతడి తండ్రితో పాటు, హార్దిక్, చిన్నాచితకా పనులు చేసే వాడు. కొన్నాళ్లు మ్యాగీ నూడుల్స్ మాత్రమే తిని కడుపు నింపుకొన్న రోజులు ఉన్నాయి. దేశవాళీలో రాణించడంతో 2015లో ముంబయి ఇండియన్స్ అతడిని రూ.10 లక్షలకు కొనుగోలుచేసింది. అంచెలంచెలుగా రాణించడంతో 2022లో గుజరాత్ టైటాన్స్ రూ.15 కోట్లకు దక్కించుకుంది. కాగా రింకూ సింగ్ ప్రతిభ ఐపిఎల్‌తోనే వెలుగులోకి వచ్చింది. 2014లో దేశవాళీ క్రికెట్ నిమత్తం అతడిని 2017కు పంజాబ్ ఫ్రాంచైజీ కొనుగోలు చేసింది. తర్వాత కోల్‌కతా తరపున 2023లో గుజరాత్‌పై జరిగిన మ్యాచ్‌లో చివరిఓవర్లో ఏకంగా సిక్స్‌లు కొట్టి జట్టుకు విజయాన్ని అందించడంతో హాట్ ప్లేయర్‌గా మారాడు. అలాగే పేదరికంతో మైదానంలోని టెంట్‌లో ఉంటూ క్రికెట్ నేర్చుకునే యశస్వీ జైస్వాల్ పొట్టకూటి కోసం పానీ పూరీలు కూడా విక్రయించాడు. దేశవాళీ క్రికెట్‌లో మెరుపు మెరిపించడంతో 2020లో రాజస్థాన్ అతని తీసుకుంది. తదుపరి రాణించడంతో భారత్ తరపున టి20, టెస్టుల నిమిత్తం స్థానం సంపాదించాడు.



## వన్డేలోనూ పాకిస్థాన్ వైఫల్యం

### న్యూజిలాండ్‌పై 84 రన్స్ తేడాతో ఓటమి

**న్యూఢిల్లీ:** వరుస ఓటములతో చతికిల పడ్డ పాకిస్థాన్ జట్టు న్యూజిలాండ్‌తో రెండో వన్డేలోనూ మట్టి కరచింది. ఫలితంగా మరో మ్యాచ్ మిగిలి ఉండగానే ఆతిధ్య జట్టుకు సిరీస్‌ను సమర్పించుకుంది. తాజాగా న్యూజిలాండ్‌లో జరిగిన రెండో వన్డేలో 84 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. తాజాగా ఇరు జట్ల మధ్య రెండో వన్డే జరిగింది. హామిల్టన్ వేదికగా టాస్ గెలిచిన పాక్ తొలుత బౌలింగ్ ఎంచుకోగా, న్యూజిలాండ్ బ్యాటింగ్‌కు దిగింది. ఓపెనర్లలో రైస్ మరియూ 18 పరుగులకు పరిమితం కాగా, నిక్ కెల్లీ 31 పరుగులు చేశాడు. మిగిలిన వాళ్లలో హెన్రీ నికోల్స్ (22), మహ్మద్ అబ్బాస్ (41) ఫర్వాలేదనిపించగా, మిచెల్ హే దంచికొట్టాడు. ఈ వికెట్ కీపర్ బ్యాటర్ 78 బంతులు ఎదుర్కొని 7 ఫోర్లు, 7 సిక్సర్ల సాయంతో 99 పరుగులతో అజేయంగా దుమ్ముదులిపాడు. మిచెల్ ధనాధన్ ఇన్నింగ్స్ కారణంగా న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లు నష్టానికి 292 పరుగులు చేసింది. పాక్ బౌలర్లలో వసీం, సూఫియాన్ రెండేసి వికెట్లు తీయగా, ఫాహీమ్ అష్రఫ్, అకిఫ్ జావేద్, రవూఫ్ ఒక్కో తలా ఒక వికెట్ దక్కించుకున్నారు. ఇక లక్ష్య ఛేదనలో పాకిస్థాన్ అరంభం నుండే తడబడింది. కివీస్ పేసర్ల ధాటికి పాక్ టాపార్డర్ పేకమేడలా కుప్పకూలింది. ఓపెనర్లు అబ్దుల్లా షఫిక్, ఇమామ్ ఉల్ హక్, బాబర్ అజంలు ఒకే ఒక పరుగుకు, కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ (5) సింగిల్ డిజిట్ స్కోర్‌కే పెవిలియన్ చేరారు. సల్మాన్ ఆఘా 9 పరుగులకే నిష్క్రమించగా, తయ్యబ్ తహిర్ 13 పరుగులు చేశాడు. అయితే ఆల్‌రౌండర్ ఫాహీమ్ అష్రఫ్ బ్యాట్‌తో చెలరేగి 80 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌ల సాయంతో 73 పరుగులు సాధించాడు. అతడికి తోడుగా పేసర్ నసీం షా రాణించాడు. కేవలం 44 బంతుల్లో 51 పరుగులతో అలరించాడు. వీరిద్దరి అర్థ శతకాల కారణంగా పాక్ అవమానకర స్కోరు నుండి తప్పించుకుంది. మొత్తంగా 41.2 ఓవర్లలో 208 పరుగులకు ఆలౌట్ అయి 84 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. కాగా పాక్ టీమ్ 5 టీ20, 3 వన్డేలు ఆడేందుకు న్యూజిలాండ్‌లో పర్యటిస్తోంది. ఈ క్రమంలో కొత్త కెప్టెన్ సల్మాన్ ఆఘా నేతృత్వంలోని పాకిస్థాన్ జట్టు టీ20 సిరీస్‌ను 4-1తో ఘోర పరాభవాన్ని చవిచూసింది. అనంతరం పాక్ క్రికెట్ బోర్డు కెప్టెన్‌గా రిజ్వాన్‌కు బాధ్యత అప్పగించినా తొలి వన్డేలోనూ 73 పరుగుల తేడాతో చిత్తయింది. ఇప్పుడు రెండో వన్డేలోనూ ఓటమి కొనసాగింది.

## వరల్డ్ టాప్ 100లో హైదరాబాదీ స్నేహిత్



**ఢిల్లీ:** తెలంగాణ టేబుల్ టెన్నిస్ ప్లేయర్ సురావజ్జుల స్నేహిత్ వరల్డ్ టాప్-100 ర్యాంక్‌లోకి దూసుకొచ్చాడు. తెలుగు రాష్ట్రాల నుంచి ఈ ఘనత సాధించిన తొలి ప్యాడ్లర్ చరిత్ర సృష్టించాడు. చెన్నైలో జరిగిన డబ్ల్యూటిటి స్టార్ కంటెండర్‌లో రాణించిన యువ టేబుల్ టెన్నిస్ స్టార్ స్నేహిత్ ప్రపంచ ర్యాంకింగ్స్‌లో టాప్‌లోకి ఎగబాకాడు. ఈ టోర్నమెంట్లో స్నేహిత్ వరల్డ్ నంబర్ 29 యుకియా ఉడా (జపాన్)ను, ఆ తర్వాత ఇండియా లెజెండరీ ప్యాడ్లర్ శరత్ కమల్ ను ఓడించి ఔరా అనిపించాడు. ఈ టోర్నీ సింగిల్స్ విభాగంలో క్వార్టర్స్‌కు, డబుల్స్‌లో దిగ్గజ ఆటగాడు శరత్ కమల్‌తో కలిసి సెమీస్ చేరిన స్నేహిత్ 34 స్థానాలు మెరుగుపరుచుకుని 89వ ర్యాంకుకు చేరాడు. సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో ఓడినప్పటికీ శరత్ కమల్ తో కలిసి మెన్స్ డబుల్స్ సెమీఫైనల్స్‌కు చేరి ఆకట్టుకున్నాడు.

## ఐసిసి ర్యాంకులు.. బ్యాటింగ్‌లో అభిషేక్ రెండో స్థానం





### వన్డే బెస్ట్ బ్యాటర్‌గా గిల్

**న్యూఢిల్లీ:** నఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) ర్యాంకుల్లో కొందరు టాప్‌లోనే కొనసాగుతుండగా, పలువురు మాత్రం కిందికి పడిపోయారు. టి20ల్లో కివీస్‌కు చెందిన బౌలర్ జాకబ్ డఫీ 723 పాయింట్లతో అగ్రస్థానంలోకి దూసుకొచ్చాడు. ఇలా ఏ ఫార్మాట్‌లో అయినా టాప్ ర్యాంక్‌ను అందుకున్న కివీస్ పేస్ బౌలర్‌గా నిలిచాడు. నాలుగు స్థానాలను ఎగబాకి అగ్రస్థానంలోకి చేరాడు. ఇక భారత్ స్టార్ ఆటగాడు హార్థిక్ పాండ్యా 252 పాయింట్లతో టాప్ ఆల్‌రౌండర్‌గా కొనసాగుతున్నాడు. ఈ జాబితాలో టాప్ 10లో మరే ఇతర టీమిండియా ప్లేయర్ లేకపోవడం విశేషం. 12వ స్థానంలో అక్షర్ పటేల్ 161 పాయింట్లతో నిలిచాడు. బ్యాటింగ్ విభాగంలో మాత్రం టాప్ 10లోనే భారత్ నుండి ముగ్గురు బ్యాటర్లకు అవకాశం దక్కింది. 2వ స్థానంలో 829 పాయింట్లతో అభిషేక్ శర్మ, 804 పాయింట్లతో తిలక్ వర్మ 4వ స్థానంలో సూర్యకుమార్ యాదవ్ 739 పాయింట్లతో 5వ ర్యాంక్‌లో కొనసాగుతున్నారు. ఆసిస్ డేంజరస్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ 856 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. కాగా వన్డేల్లో భారత్ క్రికెటర్ శుభ్‌మన్ గిల్ 784 పాయింట్లతో అగ్రస్థానంలోనే కొనసాగుతున్నాడు. పాక్ ప్లేయర్ బాబర్ ఆజామ్ 777 పాయింట్లతో తర్వాత ప్లేస్‌లో ఉన్నాడు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ 756 పాయింట్లతో 3వ స్థానంలోను, 736 పాయింట్లతో విరాట్ కోహ్లీ 5వ స్థానంలో, 704 పాయింట్లతో శ్రేయస్ అయ్యర్ 8వ స్థానంలో నిలిచాడు. వన్డే బౌలర్లలో టాప్ 10లో కుల్‌దీప్ యాదవ్ ఒక్క స్థానం మెరుగుపరచుకుని 650 పాయింట్లతో 3వ ర్యాంక్‌కు, రవీంద్ర జడేజా 616 పాయింట్లతో ఒక ర్యాంకు పైకి చేరి 9వ స్థానంలో కొనసాగుతున్నాడు.

## భారత్ మహిళా హాకీ లెజెండ్ వందన గుడ్ బై



**న్యూఢిల్లీ:** భారత మహిళల హాకీ జట్టు లెజెండ్ 32 ఏళ్ల వందన కటారియా తన 15 ఏండ్ల సుదీర్ఘ కెరీర్‌కు వీడ్కోలు పలికింది. దేశం తరఫున 320 మ్యాచ్‌లలో 158 గోల్స్ చేసిన వందన, భారత మహిళా హాకీ జట్టుకు అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ప్లేయర్‌గా గుర్తింపు దక్కించుకుంది. 2009లో సీనియర్ జట్టులోకి వచ్చిన వందన 15 ఏండ్ల అంతర్జాతీయ కెరీర్‌లో భారత్ సాధించిన చరిత్రాత్మక విజయాల్లో కీలకపాత్ర పోషించింది. 2020 టోక్యో ఒలింపిక్స్‌లో నాలుగో స్థానంలో నిలిచిన భారత జట్టులో ఆమె సభ్యురాలు. ఆ మెగా టోర్నీలో వందన హ్యాట్రిక్ గోల్స్ చేసి భారత్ తరఫున ఒలింపిక్స్‌లో ఈ ఘనత సాధించిన తొలి మహిళా ప్లేయర్‌గా రికార్డుల కెక్కింది. అలాగే 2016 రియో ఒలింపిక్స్‌లో పోటీ పడ్డ భారత్ జట్టులో సైతం దందన మెంబర్‌గా ఉంది. ఆటకు వందన చేసిన సేవలకు గాను కేంద్ర ప్రభుత్వం ఆమెకు 2021లో అర్జున, 2022లో పద్మశ్రీ అవార్డులతో సత్కరించింది.

# వాణిజ్యం

## ఫోర్బ్స్ జాబితాలో మళ్లీ నంబర్ వన్ మస్క్

**వాషింగ్టన్, ఏప్రిల్ 2:** ప్రపంచ కుబేరుడు ఎలాన్‌మస్క్ మరోసారి సంపన్నుల జాబితాలో తొలి స్థానంలో నిలిచారు. ఫోర్బ్స్ సంస్థ విడుదల చేసిన సంపన్నుల జాబితా 2025లో ముందువరుసలో ఉన్నారు. 342 బిలియన్ డాలర్ల నికర విలువతో ఆయన అగ్రస్థానం దక్కించుకున్నారు. గతేడాదితో పోలిస్తే మస్క్ సంపద 147 బిలియన్ డాలర్లు పెరిగింది. ప్రపంచ కుబేరుడు మస్క్‌కు టెస్లా, స్పేస్‌ఎక్స్, ఎక్స్ వంటి ప్రపంచ ప్రసిద్ధ కంపెనీలు ఉన్నాయి. ప్రస్తుతం యూఎస్ 902 మంది సంపన్నులతో బిలియనీర్ హబ్‌గా కొనసాగుతోంది. చైనాలో 516 మంది బిలియనీర్లు ఉండగా, భారత్‌లో 205మంది ఉన్నారు. ప్రముఖ భారత వ్యాపారవేత్త ముకేశ్ అంబానీ 92.5 బిలియన్ డాలర్ల సంపదతో ఈ జాబితాలో 18వ స్థానంలో నిలిచారు. ఆసియాలో అత్యంత సంపన్న భారతీయుడిగా కొనసాగుతున్నారు. మరో భారత పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ 56.3 బిలియన్ డాలర్ల సంపదతో 28వ స్థానంలో ఉన్నారు. ఆసియాలో అత్యంత ధనవంతుడైన నాలుగో వ్యక్తి, దేశంలో అత్యంత ధనవంతుడైన రెండో వ్యక్తిగా నిలిచారు. చైనాకు చెందిన జాంగ్ యిమింగ్ 65.5 బిలియన్ డాలర్లతో ఈ జాబితాలోని బిలియనీర్లలో 23వ స్థానం దక్కించుకోగా అదే దేశానికి చెందిన జాంగ్ షాన్షాన్ 57.7 బిలియన్ డాలర్లతో 26వ స్థానంలో ఉన్నారు.



ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితా ప్రకారం.. ఈసారి 288 మంది కొత్త వ్యక్తులు ఇందులో చేరారు. వీరిలో రాక్ స్టార్ బ్రూస్ స్ప్రింగ్స్టీన్ (1.2 బిలియన్ డాలర్లు), బాలీవుడ్ సినీ నటుడు ఆర్నాల్డ్ స్క్వార్జెనెగర్ (1.1 బిలియన్ డాలర్లు) హాస్యనటుడు జెర్రీ సీన్ఫెల్డ్ (1.1 బిలియన్ డాలర్లు) ఉన్నారు. హెడ్జ్ ఫండ్ లెజెండ్ జిమ్ సైమన్స్ భార్య మార్లిన్ సైమన్స్ (31 బిలియన్ డాలర్లు) వీరిలో అందరికంటే సంపన్నమైన వ్యక్తిగా నిలిచారు. గతేడాది మే నెలలో ఆయన మరణించారు.

## లక్షకుపైగా 'ఇవి' ఆటోలు అమ్మిన మహీంద్రా

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:** మహీంద్రా లాస్ట్ మైల్ మొబిలిటీ లిమిటెడ్ (ఎంఎల్ఎంఎంఎల్) ఎలక్ట్రిక్ వాణిజ్య వాహనాల (ఇవి) తయారీ దారుగాతన ఆధిపత్యాన్ని సుస్థిరం చేసుకుంది ఎల్5 కేటగిరీలో కంపెనీ కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలిపింది. ఇప్పటి వరకు రెండు లక్షల కమర్షియల్ ఎలక్ట్రిక్ వాహనాలను విక్రయించినట్లు చెప్పింది. ఈ విభాగంలో ఎలక్ట్రిక్ వాహనాల వ్యాప్తిని 2024 ఆర్థిక సంవత్సరంలో 16.9శాతం నుంచి 24.2 శాతానికి పెంచినట్లు పేర్కొంది. సుస్థిర మొబిలిటీ, సృజనాత్మక ఉత్పత్తుల తయారీకి కంపెనీ కట్టుబడి ఉందని చెప్పింది. దేశ వ్యాప్తంగా లక్షకుపైగా ట్రియో మోడల్ ఎలక్ట్రిక్ ఆటోలను విక్రయించి ఈ విభాగంలో మొదటి స్థానంలో నిలిచామని స్పష్టం చేసింది. త్రీవీలర్ కమర్షియల్ వాహనాలకు సంబంధించి ఎల్5 కేటగిరీలో ఎంఎల్ఎంఎంఎల్ ముందంజలో ఉందని కంపెనీ పేర్కొంది. మహీంద్రాట్రియో, జోర్ గ్రాండ్ వంటి ఉత్పత్తులు ఈ వృద్ధికి కీలకంగా నిలిచాయని తెలిపింది. ట్రియో 1,00,000 యూనిట్లకు పైగా విక్రయించడంతో ఈ వాహనాలకు వినియోగదారుల్లో



విశ్వసనీయత నెలకొందని చెప్పింది. ఎల్5 ఎలక్ట్రిక్ వెహికల్ కేటగిరీలో 37.3శాతం మార్కెట్ వాటాతో ఎంఎల్ఎంఎంఎల్ ఆధిపత్యం వహిస్తున్నట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. దీన్ని కొనసాగించడానికి, వివిధ వ్యాపార అవసరాలను తీర్చడానికి రూపొందించిన ఎలక్ట్రిక్ వాహనాలైన మెటల్ బాడీ ట్రియో, మహీంద్రా జిఇఒ మోడళ్ల విక్రయాలు తోడ్పడుతున్నాయని పేర్కొన్నాయి.

## రూ.1.33 లక్షల కోట్ల సమీకరణ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:** దేశీయ కార్పొరేట్లు అర్హతగల సంస్థాగత ఇన్వెస్టర్లకు షేర్ల జారీ (క్విప్) ద్వారా మార్చితో ముగిసిన గత ఆర్థిక సంవత్సరం భారీగా నిధులు సమీకరించాయి. ప్రధానంగా దేశీయ స్టాక్ మార్కెట్ల దూకుడు ప్రభావంతో 2024-25లో 85 కంపెనీలు రూ.1,33,251 కోట్లు సమకూర్చుకున్నాయి. ఇది సరికొత్త రికార్డ్ కాగా, అంతకుముందు యేడాదిలో 64 కంపెనీలు క్విప్ ద్వారా అందుకున్న రూ.71,306 కోట్లతో పోలిస్తే ఇవి 87శాతం వృద్ధికావడం విశేషం. ప్రైమ్ డేటాబేస్ గణాంకాల ప్రకారం ఈక్విటీ మార్కెట్ దన్నుతో కంపెనీలు బ్యాలెన్స్ షీట్‌ను పటిష్టపరచుకోవడంతోపాటు విస్తరణకు అవసరమైన నిధులను సమకూర్చుకున్నాయి. వెరసి గతేడాది అటు విలువ లోనూ, ఇటు సంఖ్యలోనూ దేశీయ కార్పొరేట్లు క్విప్ నిధులలో సరికొత్త తెరతీసినట్లు జెఎమ్ ఫైనాన్షియల్ ఈక్విటీ కేపిటల్ మార్కెట్స్ హెడ్ నేహా అగర్వాల్ పేర్కొన్నారు. లిస్టెడ్ కంపెనీలు, ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్‌లు వేగవంతంగా పెట్టుబడులను సమకూర్చుకునేందుకు క్విప్ మార్గాన్ని ఎంచుకుంటాయి. ప్రధానంగా సంస్థాగత ఇన్వెస్టర్లకు షేర్ల కేటాయింపుల ద్వారా నిధులు సమీకరించే విషయం విదితమే. ఇందుకు సెబి తదితర మార్కెట్ నియంత్రణ సంస్థలకు ముందస్తుగా దరఖాస్తు చేయవలసిన అవసరం లేకపోవడంతో లిస్టెడ్ కంపెనీలు ఆసక్తి చూపుతుంటాయని విశ్లేషకులు వివరించారు. గతేడాది ప్రధానంగా ప్రభుత్వరంగ బ్యాంకులు, మెటల్స్, ఆటోమొబైల్స్, యుటిలిటీస్, రియల్ ఎస్టేట్ రంగాల కంపెనీలు అధికంగా క్విప్ చేపట్టాయి. నిధుల సమీకరణకు ఈక్విటీ ప్రధాన వనరుగా మారడంతో లిస్టెడ్ కంపెనీలు క్విప్‌నకు ఆసక్తి చూపినట్లు నిపుణులు తెలియచేశారు. తద్వారా వృద్ధి, విస్తరణ, ఇతర కంపెనీల కొనుగోళ్లు తదితరాలకు నిధులను వెచ్చించనున్నట్లు తెలియచేశారు. క్విప్ నిధుల సమీకరణలో డైవర్సిఫైడ్ దిగ్గజం వేదాంత గ్రూప్, ఫుడ్ డెలివరీ సంస్థ జొమాటో అగ్ర స్థానంలో నిలిచాయి. గత ఆర్థిక సంవత్సరంలో రెండు కంపెనీలు విడిగా రూ.8,500 కోట్లు చొప్పున సమీకరించాయి. ఈ బాటలో అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ రూ.8,373 కోట్లు, వరుణ్ బెవరేజెస్ రూ.7,500 కోట్లు, సంవర్ధన మదర్సన్ ఇంటర్నేషనల్ రూ.6,438 కోట్లు, గోద్రెజ్ ప్రాపర్టీస్ రూ.6,000 కోట్లు, ప్రెస్టీజ్ ఎస్టేట్స్ ప్రాజెక్ట్స్ రూ.5000 కోట్లు చొప్పున అందుకున్నాయి.



## స్విగ్గీకి రూ.158 కోట్ల జిఎస్‌టి నోటీసులు




**ముంబై, ఏప్రిల్ 2:** ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్ ఫామ్ స్విగ్గీకి ఆదాయపు పన్ను శాఖ నుంచి నోటీసులు అందాయి. కస్టమర్ల నుంచి వసూలు చేసిన డెలివరీ ఫీజుకు సంబంధించిన బకాయిలు చెల్లించాల్సి ఉందంటూ ఈ నోటీసులు వచ్చాయి. ఈ విషయాన్ని కంపెనీ ఎక్స్ఛేంజీఫైలింగ్‌లో పేర్కొంది. మొత్తం రూ.158.25 కోట్ల పన్ను చెల్లించాలని ఆదేశాలు వచ్చినట్లు పేర్కొంది. 2021 ఏప్రిల్ నుంచి 2022 మార్చి మధ్య కాలంలో డెలివరీ ఛార్జీలపై జిఎస్‌టి బకాయిలు 158.27 కోట్ల రూపాయలుగా పేర్కొంటూ తమకు నోటీసులు అందాయంటూ స్విగ్గీ పేర్కొంది. అయితే దీనిపై తాము సంబంధిత అధికారుల ముందు అప్పీల్ చేయనున్నట్లు తెలిపింది. ఆదాయపన్ను శాఖ నుంచి వచ్చిన ఆదేశాలు తమ ఆర్థిక కార్యకలా పాలపై ఎలాంటి ప్రభావం చూపవని పేర్కొంది. ఈ నేపథ్యంలో స్విగ్గీ షేర్లు రాణిస్తున్నాయి. 2.80శాతం లాభంతో 340.85 రూపాయల వద్ద ట్రేడవుతున్నాయి. కాగా స్విగ్గీకి గతంలోనూ ఈ తరహా జిఎస్‌టి బకాయిల నోటీసులు అందాయి.

## లావాదేవీల్లో యుపిఐ నయా రికార్డు

**ముంబై, ఏప్రిల్ 2:** ప్రముఖ యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్(యుపిఐ) ద్వారా లావాదేవీలు మార్చిలో రికార్డు స్థాయిలో రూ.24.77 లక్షల కోట్లకు చేరుకు న్నాయి. ఇది గతనెలతో పోలిస్తే 12.7 శాతం వృద్ధిని నమోదు చేసిందని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన డేటా తెలిపింది. ఫిబ్రవరిలో యుపిఐ లావాదేవీ విలువ రూ.21.96 లక్షల కోట్లుగా ఉంటే మార్చిలో లావాదేవీల విలువ రూ.24.77 లక్షల కోట్లుగా నమోదైందని ఎన్‌పిసిఐ తెలిపింది. గత యేడాది ఇదేనెలలో రూ.19.78 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. 2025 మార్చిలో రూ.24.8 లక్షల కోట్ల రికార్డు స్థాయిలో యుపిఐ లావాదేవీలు జరిగాయి. గత సంవత్సరంతో పోలిస్తే ఇవి విలువలో 25శాతం పెరుగుదలను, పరిమాణంలో 36శాతం వృద్ధిని నమోదు చేశాయని నిపుణులు చెబుతున్నారు. ఫిబ్రవరిలో యుపిఐ లావాదేవీలతో పోలిస్తేసగటున రోజువారీలావాదేవీలు రూ.79,903 కోట్లుగా నమోదయ్యాయి. ఈ డేటాను మార్చితో పోలిస్తే 1.9 శాతం పెరిగి, వాల్యూమ్‌లు 2.6శాతం పెరిగాయి. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియన్, ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ కలిపి తీసుకొచ్చిన ఎన్‌పిసిఐ భారతదేశంలో రిటైల్ చెల్లింపులు, సెటిల్‌మెంట్ వ్యవస్థలను నిర్వహించడంతో కీలక పాత్ర పోషిస్తుందని నిపుణులు చెబుతున్నారు.




## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఏప్రిల్ 2:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం లాభాల్లో ముగిసాయి. ఐటి, బ్యాంకింగ్ స్టాక్స్ కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ సహా మరికొన్ని దేశాలపై సుంకాలు ప్రకటించనున్న వేళ మన సూచీలు రాణించడం విశేషం. సెన్సెక్స్ 600 పాయింట్లు మేర రాణించగా, నిఫ్టీ 23,300 పాయింట్ల ఎగువన ముగిసింది. సెన్సెక్స్ 76,146.28 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమై, ఇంట్రాడేలో 76,064-76,680.35 పాయింట్ల మధ్య కదలాడిన సూచీ, చివరికి 592.93 పాయింట్ల లాభంతో 76,617.44 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 166.35 పాయిం ట్లు లాభపడి 23,332.35 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.85.51గా ఉంది. జొమాటో, టైటాన్ కంపెనీ, ఇండస్ ఇండ్ బ్యాంకు, మారుతి సుజుకి, టెక్ మహీంద్రా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. నెస్లే ఇండియా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎల్‌అండ్‌టి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయంగా బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 74.21 డాలర్ల వద్ద, బంగారం ఔన్సు 3163 డాలర్ల వద్ద ట్రేడయింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.